ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

20-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 201, పేజీలు : 10+6 వెల : 8.00

## రతన్ టాటాకు ఉద్యోగరత్న పురస్కారం

వాషింగ్టన్‌వైపు దూసుకొస్తున్న కార్చిచ్చు

5లో

# రాష్ట్రంలో హరిత ప్రగతి

## విశాఖపట్టణంలో వ్యర్థాల నుంచి విలువైన వస్తువుల తయారీ పైలట్ ప్రాజెక్టు

## రాష్ట్రంలో అరకు, అనంతగిరి, రంపచోడవరం ప్రాంతాల్లో ఎకో టూరిజం: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు19, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో సుస్థిర ప్రగతి కోసం హరిత విధానాలు అమలుచేసే దిశలో ఆంధ్రప్రదేశ్ చర్యలు చేపట్టింది. ఆరోగ్యవంతమైన వ్యవస్థతో పాటుగా హరిత విధానాలతో ఆర్థిక ప్రగతిని సాధించాలని ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. సుస్థిర ప్రగతి కోసం తీసుకుంటున్న చర్యల్లో హరిత విధానాలకు పెద్ద పీట వేయడం, తద్వారా అభివృద్ధికి, పర్యావరణ రక్షణకు మధ్య సమతుల్యత సాధించడం తదితర కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వ్యర్థాల నుంచి విలువైన వస్తువుల తయారీని పైలట్ ప్రాజెక్టు కింద విశాఖపట్నంలో చేపట్టాలని నిర్ణయించారు. గ్లోబల్ అలియన్స్ ఫర్ సస్టయిన్‌బుల్ ప్లానెట్ (జిఎఎస్‌పి) సంస్థతో ఇప్పటికే సిఎం జగన్ సమక్షంలో కీలక ఒప్పందం జరిగింది. సమాచార. పౌరసంబంధాలశాఖ నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి వ్యర్థాలనుంచి విలువైన వస్తువులను తయారు చేసే విషయంలో సిఎం జగన్ అధికారులకు ప్లాస్టిక్ వ్యర్థాలనుంచి విలువైన వస్తువుల తయారీ విషయంలో చర్యలు తీసుకుంటున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, రీసైక్లింగ్‌పై జిఎఎస్‌పి ప్రతినిధి, ప్రముఖ అంతర్జాతీయ డిజైనర్, పార్లే ఫర్ది ఓసియన్ ఫౌండర్ సైరిల్ గట్స్ ప్లాస్టిక్ సూచనలను అనుసరించి ప్రభుత్వం కీలక కార్యచరణను చేపట్టింది. వ్యర్థాలతో సముద్రాలు తీవ్రంగా కలుషితమైపోతున్నాయని, వీటి నుంచి సముద్రాలను, తద్వారా ధరిత్రిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యర్థాలను రీసైకిల్ చేయడంలో, అందులో పర్యావరణ అనుకూల విధానాలను పాటించడం చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 150 మిలియన్ టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు వస్తే వాటిలో కేవలం 9శాతం మాత్రమే రీసైక్లింగ్ చేస్తున్నారని, మిగతావన్నీ కూడా కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని వివరించారు.

ఈ వ్యర్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చడంలో హరిత విధానాలకు పెద్దపీట వేయడం ద్వారా కొత్త ఆర్థిక వ్యవస్థతో మంచి అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించార జిఎఎస్‌పి అనుబంధ సంస్థ పార్లే ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న విలువైన ఉత్పత్తులను ముఖ్యమంత్రి వివరించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంతో అనుసందానమై ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. తద్వారా బీచ్‌లను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇతర ≫2

## కొత్త అన్వేషణలకు భారత్ ఓ ల్యాబ్



### త్వరలోనే కృత్రిమమేధ తర్జుమా ప్లాట్‌ఫామ్ భాషిణి

### జి20 డిజిటల్‌ఎకానమి సదస్సులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కొత్తకొత్తపరిష్కారాలను గుర్తించడంలో భారత్ ఆదర్శ ప్రయోగశాల అని ప్రధానిమోడీ అన్నారు. భారత్‌లో అన్వేషించిన పరిష్కారాలను ప్రపంచంలో ఎక్కడైనా అమలుచేయవచ్చని అన్నారు. జి20 డిజిటల్ ఎకానమి వర్కింగ్ గ్రూప్ మంత్రులతో బెంగళూరు వేదికగా జరిగిన సమావేశంలో ప్రధాని వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ప్రపంచ సవాళ్లకు సురక్షితమైన సమగ్రపరిష్కారాన్ని అందిస్తుందని మోడీ పేర్కొన్నారు. భారత్ వైవిధ్యభరితమైన దేశం అని ఎన్నోభాషలు వందలాది మాండలికాలు ఉన్నాయన్నారు. ప్రపంచంలోని అన్ని మతాలకు సాంస్కృతిక పద్ధతులకు నిలయంగా మారింది. పురాతన సాంప్రదాయాలనుంచి నేటి సాంకేతికత వరకూ భారత్ ఎంతోప్రత్యేకమైనదని పరిష్కారాలను గుర్తించడంలో మనదేశం ఆదర్శవంతమైన ప్రయోగశాల అనిఅన్నారు. ఇక్కడ అన్వేషించినపరిష్కారాలు ప్రపంచంలో ఎక్కడయినా కచ్చితంగా అమలుచేసుకోవచ్చని, తర్వలో కృత్రిమ మేధ ఆధారిత భాషా తర్జుమా ప్లాట్‌ఫాం భాషినిని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అన్నిభాషలను అనువదించేందుకు ఇది ఉపకరిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. డిజిటల్ ఎకానమీ రంగంలో భారతప్రభుత్వంచేసిన ప్రయోగాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. తన అనుభవాలను ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధంగాఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలోప్రధానంగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సెక్యూరిటీ డిజిటల్ ఎకానమి, డిజిటల్‌స్కేలింగ్ అంశాలపై చర్చలు జరిగాయి. ఈ ≫2

# తిరుమలలో మరో చిరుత!

## మొదటి ఘాట్‌లో తిరిగినట్లు సమాచారం

### సిసికెమెరాల ట్రాప్‌లో కదలికలు

### బోనులు ఏర్పాటుదిశగా చర్యలు



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతంలో తిరుమల కాలినడక మార్గాలు, ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. తిరుమల అడవిలో దాదాపు వందకు పైగా చిరుతలు సంచారం ఉన్నట్లు అటవీశాఖ గణాంకాలు చెబుతున్నా వీటిల్లో ఐదు వరకు చిరుతలు అటు కాలినడక మార్గాలకు సమీపంలో ఇటు ఏకంగా తిరుమల ఘాట్‌రోడ్లపైకి దూసుకువచ్చేస్తున్నాయి. అడపాదడపా భక్తులపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన చిరుతలు పదిరోజుల క్రిందట నెల్లూరు జిల్లా కోవూరుమండలం పోతిరెడ్డిపాళెంకు చెందిన ఆరేళ్ల లక్షితపై కాలినడక మార్గంలో మెట్లపై లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో దాడిచేసి తలను పీక్కుతిని దారుణంగా చంపిన ఘటన విదితమే.

ఈ ఘటనతో టిటిడి, పోలీసు, అటవీశాఖ అధికా రులు ఆపరేషన్ చిరుత మొదలు పెట్టారు. భక్తులను భయపెడుతూ అవకాశం దొరికితే ఏకంగా దాడిచేసి చంపుకుతింటున్న ఘటనలు జరగడంతో చిరుతల సంచారంపై 300కుపైగా ట్రాప్ సిసికెమెరాలు ఏర్పాటు చేశారు. వాటి కదలికలను గమనిస్తూ పదివరకు బోనులు ఏర్పాటుచేసి చిరుతలను బంధించే ప్రక్రియ జరుగుతోంది. కొద్దికాలంలోనే మూడు చిరుతలు పట్టుబడటంతో చిరుతల సంచారం ఉండదనే భావిస్తున్న తరుణంలో శుక్రవారం రాత్రి ఏకంగా ఓ చిరుత మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం దాటిన తరువాత ఎలిఫెంట్‌ఆర్చి సమీపంలో సంచరించినట్లు ట్రాఫ్ సిసి కెమెరాల్లో గమనించారు. ఎలిఫెంట్ ఆర్చిసమీపంలో అడవిలో చిరుత కెమెరాకు చిక్కింది. కాలినడక మార్గంలోని ట్రాఫ్ కెమెరాల్లో ఈ చిరుత కనిపించింది.

దీంతో వెంటనే అప్రమత్తమైన భద్రత సిబ్బంది ఆ ప్రాంతంలోని అటవీశాఖ, పోలీసులకు సమాచారం అందించి అలర్ట్ చేశారు. చిరుతను టార్చిలైట్ల వెలుగుల్లో, భారీ శబ్ధాలతో అడవిలోకి దారిమళ్లించారు. ఇదే సమయంలో తిరుమల కొండపై స్పెషల్‌టైప్ కాటేజీల సమీపంలో ఎలుగుబంటి కదికలను గమనించారు. ఆప్రాంతంలో భక్తులసంచారం ఎక్కువగానే ఉంటుంది. ఇదే ≫2

## తిరుమల కాలినడక మార్గాల్లో శాశ్వత 'కంచె' ఆలోచన!

### మంత్రి పెద్దిరెడ్డి



**తిరుమల, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు పూర్తి భద్రత కల్పించడంలో భాగంగా కాలినడక మార్గాల్లో భక్తుల రక్షణకు ప్రభుత్వం, టిటిడి కృతనిశ్చయంతో ఉందని అటవీ, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి తెలిపారు. ఎక్కడా ≫2



## పాలిటెక్నిక్ విద్యార్థులకు సీట్ల కేటాయింపు

### పాలిసెట్ కన్వీనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ, ఆగస్టు19, ప్రభాతవార్తప్రతినిధి:** పాలిసెట్2023 ప్రవేశాలకు సంబంధించి శుక్రవారం విద్యార్దులకు సీట్లు కేటాయించినట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, పాలిసెట్ కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొత్తం 34,624 మంది విద్యార్దులు ఆప్షన్లు ఎంపిక చేసుకోగా, 34,122 మందికి సీట్లు కేటాయంచామన్నారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 10,456 సీట్లు, 181 ప్రవేటు పాలిటెక్నికల్‌లలో 23,666 సీట్లు భర్తీ చేసామన్నారు.

వీరంతా ఈ నెల 23వ తేది లోపు ఆయా కళాశాలల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాలిటెక్నిక్‌లలో 82 729 సీట్లు ఉండగా, తొలి విడుతలో మిగిలిన సీట్లను తుది విడుత కౌన్సిలింగ్‌లో భర్తీ చేస్తామని వివరించారు. సీట్లు పొందిన విద్యార్దులకు 23వ తేది నుండే క్లాసులు ప్రారంభవుతాయని చదలవాడ నాగరాణి తెలిపారు. త్వరలోనే ≫2



డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న ఉపేంద్రరెడ్డి

## బాలయ్య ఇలకాలో వైఎస్సార్సీ జయభేరి

### టిడిపి, వైఎస్సార్సీ అసమ్మతీయులకు ఝలక్

**హిందూపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చలివెందుల సర్పంచు స్థానానికి శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీ మద్దతుదారుడు జయభేరి మ్రోగించారు. వైఎస్సార్సీ ఇన్‌చార్జ్ దీపికావేణు పోల్ మేనేజ్‌మెంట్ సక్సెస్ కావడంతో అటు తెలుగుదేశంపార్టీకి, ఇటు వైఎస్సార్సీలోని అసమ్మతీయులకు ఝలక్ తగిలింది. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీ మద్దతుదారునిగా ఉపేంద్రరెడ్డి టిడిపి మద్దతుదారుడు రవీంద్రారెడ్డిపై 337 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గతంలో వైఎస్సార్సీ సర్పంచు సౌభాగ్యమ్మమృతితో ఉప ఎన్నికలు రాగా ఆమె కుమారుడు ఉపేంద్రరెడ్డి ≫2

## జగన్ సర్కార్‌కు రోజులు దగ్గర పడ్డాయి..

### విజయవాడ పాతబస్తీలో లోకేష్

### వెస్ట్ సీటు ఆర్యవైశ్యులకే!



**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ నారా అన్నారు. జె- ట్యాక్స్ ఇబ్బంది ఉండదన్నారు. బాలికలు, దళిత, బలహీన వర్గాలపై అత్యాచారాలకు పాల్పడుతున్న అరాచక శక్తులరు రానున్న తమ ప్రభుత్వంలో ఉక్కు పాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. యువగళం పాదయాత్రను చేస్తున్న లోకేష్ శనివారం మంగళవారం మధ్యాహ్నం తరువాత విజయవాడ చేరుకున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఆయనను ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి పెద్ద సంఖ్యలో చేరుకున్న టిడిపి, తెలుగుయువత, విద్యార్థి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాదయాత్ర విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్‌టౌన్ (పాతబస్తీ) చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఆయనకు ఆర్యవైశ్య సంఘాలు, ఇతర వ్యాపార సంఘాలు, మహిళా. యువజన సంఘాలు స్వాగతం పలికారు. ఆయనకు ఈ సంఘాల నాయకులు వినతి పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రభుత్వం రాజ్యమేలుతుందన్నారు. రకరాల పన్నులతో పాటు జె-ట్యాక్స్ కోసం వ్యాపారులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖలపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారన్నారు. నంద్యాల మండి మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకట సుబ్బయ్య కిరాతకంగా చంపిన రౌడీలు నడి రోడ్డులో దర్జాగా తిరుగుతున్నార ≫2

# దేశంలో వరదలకు 2038 మంది మృతి

## కేంద్ర హోంశాఖ నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశవ్యాప్తంగా ఈ వర్షాకాలంలో ఇప్పటివరకూ 2038 మంది మరణించినట్లు కేంద్ర హోంశాఖప్రకటించింది. ఈ సీజన్‌లో వర్షాలకు సంబంధించిన ఘటనల్లోనే ఎక్కువమంది దుర్మరణం పాలయ్యారు. వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటానికి సంబంధించి ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ఏప్రిల్ ఒకటినుంచి ఆగస్టు 17వ తేదీవరకూ దేశవ్యాప్తంగా ఉన్న డేటాను సేకరించి కేంద్ర హోంశాఖ ఈ నివేదికనున రూపొందించింది. వీరితోపాటు 101 మంది వరదల్లో గల్లంతుకాగా 1584 మందికి గాయాలయినట్లు పేర్కొంది. మొత్తంగా 2038 మందిచనిపోతే ఒక్క బీహార్‌లోనే ఎక్కువగా 518 మంది చనిపోయారు. హిమాచల్‌ప్రదేశ్ 330 మంది మృతులసంఖ్యలోరెండోస్థానంలో ఉంది. దేశంలోని అన్నిరాష్ట్రాల్లోకలిపి 335 జిల్లాలు ఈ వర్షాలు, విపత్తులకారణంగా నష్టపోయాయని హోంశాఖ వివరించింది.

మధ్యప్రదేశ్‌లోని 40 జిల్లాలు, ఆసస్సాంలోని 30 జిల్లాలు, యుపిలోని 27 జిల్లాలున్నాయి. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోని 12 జిల్లాలు ఉత్తరాఖండ్‌లోని ఏడుజిల్లాలు వర్షాలు వరదల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నట్లు కేంద్ర హోంశాఖ నివేదిక చెపుతోంది. కొండచరియలు విరిగిపడి జరిగిన ప్రమాదాల్లో 186 మంది చనిపోగా పిడుగుపాటుకారణంగా చనిపోయిన వారిసంఖ్య 506గా నమోదయింది. వర్షాల ప్రభావం అత్యధికంగా హిమాచల్‌ప్రదేశ్‌పైనే ఉంది. మొత్తం కొండ చరియలు విరిగి పడటంద్వారా 75 మందిచనిపోయారు. మండి జిల్లాలోని వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి సుకు పర్యటించి అక్కడిపరిస్థితులను తెలుసుకున్నారు. ఈ జలవిలయాన్ని రాష్ట్ర విపత్తుగా ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో పదివే లకోట్లు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విరివిగా ఆదుకోవాలనికోరారు. పంజాబ్‌లోనూ ఇటీవల శారీ వర్షాలు కురుస్తున్నాయి.

కపర్తులాజిల్లాలో భారీ వర్షాల్లో చిక్కుకున్న 300 మందిని సైన్యం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సురక్షితంగా కాపాడి బయటకు తెచ్చాయి. ఇప్పటివరకూ ఐదువేల ఎకరాల పంట నీటమునిగినట్లు అధికారులు గుర్తించారు. భాక్రా డ్యామ్ నిండటంతో గేట్లు ఎత్తి నీటిని దిగువన ఉన్న బియాస్ నదిలోకి విడుదల చేస్తున్నారు. దీనివల్ల హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, రూప్‌నగర్, కపుర్తలా జిల్లాల్లోని ప్రాంతాలు నీటమునిగాయి. పంజాబ్ వరద పరిస్థితిపై సీఎం భగవంత్‌మాన్ సమీక్షచేసారు.

## బిజెపి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన పురందేశ్వరి

**విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి భారతీయ జనతాపార్టీ నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పూరందేశ్వరి రాత్రి ప్రకటించారు. మొత్తం 26మంది ఈ కార్యవర్గంలో ఉంటారు. ప్రధాన కార్యదర్శులు కాశీ విశ్వనాథరాజు, బిట్ర శివన్నారాయణ, దయాకర్‌రెడ్డి, తపనా చౌదరిలను ఎంపిక చేశారు. మాధవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్‌రాజుతో పాటు మరో 11మంది రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. కార్యదర్శులుగా మరో మంది వ్యవహరిస్తారు., పార్టీ అధికార ప్రతినిధులుగా ఏడుగురి అవకాశం కల్పించారు. పార్టీ అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) అధ్యక్షులను ప్రకటించారు. యువమోర్చా అధ్యక్షునిగా మిట్టా వంశీ, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నిర్మలా కిశోర్, కిసాన్‌మోర్చా అధ్యక్షునిగా కుమారస్వామి, ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా గుడిసె దేవానంద్, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా గోపీ శ్రీనివాస్, ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా షేక్‌బాజీ, మీడియా ఇన్‌చార్జిగా పాతూరి నాగభూషణంలను ఎంపిక చేసారు.



## రేపు విజయవాడకు బండి సంజయ్

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణా బిజెపి మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ విజయవాడ రానున్నారు. ఎపి రాజకీయవర్గాల్లో ఇది సంచలనంగా మారింది. ఎపిలో బలీయమైన శక్తిగా ఎదిగేందుకు వ్యూహరచనలు చేస్తోంది. ఒక సామాజికవర్గంపై కీలకదృష్టిని పెట్టింది. ఇప్పటికే బిజెపితో సత్సంబంధాలు నేరుపుతున్న పవన్ కల్యాణ్ ఆ దిశలోనే పావులు కదుపుతున్నారు, రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఆ సామాజిక వర్గంతో మంచి సంబంధాలున్న బండి సంజయ్‌ను ఎపిపై దృష్టి పెట్టాలని బిజెపి అధిష్టానం ఆదేశించినట్లు సమాచారం.

ఆ క్రమంలోనే బండి సంజయ్‌ను ఓటరు నమోదు కార్యక్రమ ప్రక్రియను సమీక్షించేందుకు బండి సంజయ్ ఎపిరాజకీయాల్లో అడుగుపెట్ట నున్నారు. ఈ నెల21న బండి సంజయ్ ఓటరు నమోదు కార్యక్రమ ప్రక్రియను సమీక్షించడంతో పాటుగా ఉభయగోదావరి జిల్లాలకు చెందిన కొందరు కీలక సామాజిక వర్గనాయకులతో ప్రత్యేకంగా అంతరగత సమాలోచన చేస్తారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. బండి సంజయ్‌ను ఎపి బిజెపి ఇన్‌చార్జిగా కుడా నియమించే అవకాశా ≫2



అయోధ్యలో కొనసాగుతున్న రామమందిర నిర్మాణం పనులు శనివారం పరిశీలించిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# రాష్ట్రంలో హరిత ప్రగతి

≫ అంశాలపైన కూడా తగిన ప్రణాళికలు రూపొందించి నివేదించాలన్నారు. భవన నిర్మాణ మెటీరియల్, ఫర్నిచర్, వస్త్రాలు, షూలు ఇతరత్రా వినూత్న వస్తువుల తయారీపై సిఎంకు వివరించారు. అంతిమంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రీసైక్లింగ్ ద్వారా నూతన ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో అరకు, అనంతగిరి, రంపచోడవరం ప్రాంతాల్లో ఎకో టూరిజం విస్తృతి, అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై తగిన ప్రణాళిక తయారు చేయాలని సిఎం ఆదేశించారు. స్థానికులకు మంచి ఆదాయాలను ఇచ్చేదిగా ఈ ప్రణాళిక ఉండాలన్నారు. కర్బన వ్యర్థాలతో సారవంతంగా నిరుపయోగ భూములను మార్చడంతో పాటు, సేంద్రియ సహజ వ్యవసాయ ఉత్పత్తులు, వాటికి అంతర్జాతీయ మార్కెటింగ్ తదితర అంశాలపైన సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ మనం కలెక్ట్ చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగపడేలా చేయడం చాలా మంచి పరిణామం. సముద్ర తీరాలను శుభ్రం చేయడం, మరింత అందంగా తయారు చేయాలన్నది మంచి విధానం. ఇందులో మంచి అనుభవమున్న మీరు అంతర్జాతీయంగా ఇప్పటికే ఈ ప్రక్రియ చేపట్టారు. ఇందులో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.. నాన్ బయోడిగ్రేడబుల్ మెటీరియల్‌ను ఎలా రీసైక్లింగ్ లేదా రీయూజ్‌లోకి తేవాలన్న దానిపై సీరియస్‌గానే ఆలోచన చేస్తున్నాం. అందుకు మల్టీ నేషనల్ స్థాయిలో పనిచేస్తున్న మీలాంటి వారి అనుభవాన్ని కూడా ఉపయోగించుకోవాల్సి ఉంది. ఇది ఓ మంచి ప్రయత్నం. పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ కోసం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను ప్రాసెస్ చేస్తున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ నిర్ణయం తీసుకుంది. విశాఖను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసుకోవాలని సిఎం అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అమలవుతున్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమాన్ని అనుసంధానం చేసుకుంటూ విలువైన ఉత్పత్తుల తయారీని చేపట్టడంతో పాటు, బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచడంపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖపట్నంలో దీన్ని అమలు చేసి ఫలితాల ఆధారంగా మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ తరహా విధానాలపై దృష్టి పెడతామన్నారు. ఎకో టూరిజంపై ఉత్తరాఖండ్‌లో చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను ఎఎస్‌పి ప్రతినిధులు వివరించారు. వ్యవసాయ రంగంలో దేశ చరిత్రలో మొదటిసారిగా మేం ఒక కొత్త వ్యవస్థను తీసుకొచ్చాం. దాదాపు 13వేల గ్రామ పంచాయితీలు ఉంటే వాటిలో 10,777 రైతు భరోసా కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేశాం. అగ్రికల్చర్, హార్టీకల్చర్ అసిస్టెంట్లు అక్కడ ఉండి పనిచేస్తారు. ప్రతి ఆర్బీకేలో అక్కడే ఒక కియోస్క్‌ను కూడా ఏర్పాటు చేశాం. విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తూ రైతును చేయి పట్టుకుని నడిపించే బాధ్యత తీసుకున్నాం. విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందించడంతో పాటు నకిలీ, కల్తీలు లేకుండా చేయడానికి ఆర్బీకే కేంద్రంగా విక్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. నాణ్యత నిర్ధారణ కోసం, ప్రభుత్వమే విత్తనాలు, ఎరువులు నాణ్యత నిర్ధారించిన తర్వాతే రైతులకు అందిస్తున్నాం. అంటే విత్తనం నుంచి విక్రయం వరకు రైతులను దగ్గరుండి చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం చేస్తున్నాం. ఇందులో ఆర్బీకే కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో భాగంగానే గ్రామంలో ప్రతి పంటను ఇ-క్రాప్ ద్వారా ప్రతి ఎకరాను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి, జియో ట్యాగింగ్ చేస్తున్నాం. రైతుతో పాటు పండిస్తున్న పంట వివరాలు నమోదు చేస్తున్నాం. దీని ద్వారా రైతుకు ప్రభుత్వం తరపున అన్ని రాయితీలను అందించడానికి అవకాశం ఉంటుంది. పంట నష్టపోతే ఈ వివరాల సాయంతో పరిహారం కూడా చెల్లిస్తున్నాం. ఈ నేపథ్యంలో ఆర్బీకేలు భవిష్యత్తులో సహజసాగుకు కేంద్రాలుగా మారనున్నాయి.



శనివారం పాటియాలాలో ఆప్ ఎమ్మెల్యే హర్మీత్‌సింగ్ నివాసం వద్ద నిరసన ప్రదర్శన జరిపిన వరద బాధిత రైతులు

# ఆర్మీట్రక్ లోయలోపడి తొమ్మిది జవాన్ల మృతి

**లేహ్:** లడక్‌లోని ఖేరి సమీపంలో ఘోర ప్రమాదంచోటుచేసుకుంది. జవాన్లుప్రయాణిస్తున్న ఆర్మీ ట్రక్కు ఒకటిప్రమాదవశాత్తూ లోయలో పడిపోయింది. ఈదుర్ఘటనలో తొమ్మిది మందిప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకరు జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఎనిమిది మంది జవాన్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. లేహ్‌నుంచి 150 కిలోమీటర్ల దూరంలోని ఖేరీ ప్రాంతం వద్ద ఈదుర్ఘటనచోటుచేసుకుంది. ప్రమాదం జరిగినసమయంలో సైనిక వాహనంలో 10 మందిప్రయాణిస్తున్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సాయంత్రం 4.45 గంటల సమయంలో లేహ్‌నుంచి నైమా వెపు వెళుతుండగా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు లేహ్ సీనియర్ ఎస్పీ పిడి నిత్యా వెల్లడించారు. సమాచారం తెలియగానే పోలీస్ బృందం ఘటనా స్థలానికి వెళ్లిందని, గాయపడినసైనికులను ఆర్మీ ఆసుపత్రికి తరలించినట్లు ఆమెట వివరించారు. అప్పటికే ఎనిమిది మందిమృతిచెందగా తర్వాత మరో జవాను ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. ప్రస్తుతం గాయాలతో చికిత్స పొందుతున్న ఒక జవానుపరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

లడక్‌లోజరిగినప్రమాదంలో వీరసైనికులను కోల్పోవడంబాధాకరమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఈ విషాద సమయంలో యావత్‌దేశం మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అమరులైన జనవ్లాకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్‌చేసారు. లడక్‌లో జరిగినప్రమాదంపై యుపి సిఎం యోగి ఆదిత్య నాథ్ విచారం వ్యక్తంచేసారు. భారతమాత విరపుత్రులకు వినయకపూర్వకంగా నివాళులర్పి స్తున్నట్లు ట్వీట్‌చేసారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని గాయపడినసైనికులు త్వరగా కోలుకోవాలనిప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ తీరని బాధను తట్టుకునే శక్తిని మృతుల కుటుంబసభ్యులుప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు తెలిపారు.

# భారత్ ఓ ల్యాబ్

≫ అంశాలతో డిజిటల్ ఎకానమి ప్రపంచ వ్యాప్తంగా మరింత పరిపుష్టి అవుతుందని సురక్షిత మైన, సమ్మిళితమైన అందరికీ సమానస్థాయంలో ఫలాలు అందుతాయన్నారు. ఇప్పటికే దేశంలోని బెంగళూరు ఇన్నొవేషన్ హబ్‌గా మారింది. ప్రపంచంలోనే అత్యంతప్రముఖ టెక్ కంపెనీలన్నీ ఇక్కడ ఉన్నాయన్నారు. జి20 డిజిటల్ ఎకానమి మంత్రుల సమావేశం ప్రపంచదేశాల్లో డిజిటల్ ఎకానమి వృద్ధి, అమలుకు సంబంధించినపరిజ్ఞా నాన్ని పంచుకునేందుకు తోడ్పడుతున్నదని అన్నారు. భారత్‌లో 85 కోట్లమంది ఇంటర్నెట్ వినియోగదారులు కారుచౌక ధరలతో నెట్‌పొందు తున్నా రన్నారు. డేటా వేగం, పరిధి కూడా భారత డిజిటల్ పరివర్తనానికి నిదర్శనంగా నిలుస్తుంద న్నారు. అంతేకాకుండా దేశంలో అమలవుతున్న జన్‌ధన్‌బ్యాంకుఖాతాలు, ఆధార్, మొబైల్ వినియోగాలు (జామ్‌త్రయం) యుపిఐ చెల్లింపుల వ్యవస్థలు డిజిటల్ పరివర్తనానికి మార్పులన్నారు. ప్రతినెలా ఇపుడు పదిబిలియన్ లావాదేవీలు జరుగు తున్నాయన్నారు. ప్రపంచంలోజరిగే రియల్‌టైమ్ చెల్లింపుల్లో 45శాతం భారత్‌లోనే జరుగుతున్నాయ న్నారు. నేరుగా లబ్ది బదిలీచేయడంవల్ల వ్యవస్థలో లీకేజిలను అరికట్టగలుగుతున్నామన్నారు. పన్ను వ్యవస్థ పూర్తిగా డిజిటైజ్‌చేయడం వల్ల పారదర్శకత పెరిగిందని, సుపరిపాలన సాధ్యం అవుతున్నదని ప్రధాని అన్నారు. ప్రపంచ స్థాయిలో వర్చువల్ గ్లోబల్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా రిపాజిటరీని ఏర్పాటు చేయడం మంచిపరిణామం అన్నారు. ప్రపంచం మొత్తం ఒకే వ్యవస్థ అమలయితే మరింతగా డిజిటల్ ఎకానమీ వృద్ధిసాధిస్తుంద న్నారు. డిజిటల్ వృత్తినైపుణ్య మెరుగుపడేందుకు సెంటర్‌ఆఫ్ వర్చువల్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాలనిసూచించారు. అయితేప్రస్తుతం డిజిటల్ ఆర్థికవ్యవస్థకు సైబర్ హాని ఎక్కువ ఉందని, సవాళ్లు ఎ దురవు తున్నాయని మోడీ అన్నారు. జి20 సదస్సులో ఉన్నతస్థాయి సూత్రాలను సురక్షిత, నమ్మకమైన డిజిటల్ ఎకానమి ఏర్పాటుకు దేశాలు పరస్పరం సహకరించుకో వాలన్నారు.

# బండి సంజయ్

≫ లున్నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ విజయవాడ వస్తున్నారు. ఆయన అమరావతి రైతులను కలుసుకునే అవకాశం ఉంది. బండి సంజయ్ అనంతర పరిణామాల్లో ఉమ్మడి గోదావరి జిల్లాలు, విశాఖ, ఉత్తరాంధ్రలోను పర్యటించే అవకాశం ఉందంటున్నారు. ఆయన ఉత్తేజ పూరిత ప్రసంగాలు బిజెపి కార్యకర్తల్లో జోష్ తీసుకుని వచ్చే అవకాశాలున్నాయని ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# వైఎస్సార్సీ జయభేరి

≫ పోటీ చేశారు. టిడిపికి గట్టి పట్టు వున్న చలివెందులలో తమ గెలుపు ఖాయమని టిడిపి నాయకులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. అందుకు అనుగుణంగా రవీంద్రారెడ్డికి అన్ని రకాలుగా ఎమ్మెల్యే బాలయ్య సహకరించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరలో వుండడంతో కీలకమైన ఈ ఎన్నికల్లో గెలిచి టిడిపి సత్తా చూపి మానసికంగా వైసిపిని దెబ్బ కొట్టాలని బాలయ్య పన్నిన వ్యూహం బెడిసికొట్టింది. అయితే ఈ ఎన్నికల్లో ఓడిపోతే తమ సొంత పార్టీలో అసమ్మతినాయకులు పండుగ చేసుకుంటారని వారి నుండి కొత్త ఇబ్బందులు వస్తాయని ఊహించిన వైఎస్సార్సీ ఇన్‌చార్జ్ దీపికావేణు ఈ ఎన్నికలు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. దీపిక భర్త వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, తదితరుల బృందం ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసి విజయం సాధించారు. అన్ని రౌండ్లలోను వైసిపి ఆధిక్యత కనబరిచింది. చలివెందుల పోలింగ్ ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగింది. 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమై 5 గంటలకు ముగిసింది. మొత్తం 4 పోలింగ్‌స్టేషన్లలో 2514 ఓటర్లు వుండగా 2077 ఓట్లు (82.61 శాతం) పోలయ్యాయి. వైసిపి మద్దతుదారునికి మొదటి రౌండ్‌లో 228, రెండవ రౌండ్‌లో 25, మూడవ రౌండ్‌లో 24 ఓట్ల ఆధికత్యత రాగా మొత్తం మెజార్టీ 337 వచ్చింది. ఇదిలా వుండగా వైసిపికి చెందిన నాయకులు ఓటర్లకు డబ్బు పంచుతున్నారన్న ఆరోపణలు రావడంతో టిడిపి నాయకులు అడ్డుకోగా తోపులాట జరిగింది. అంతకుముందు రాచపల్లిలో మహిళా వాలంటీర్ వైసిపికి ఓటు వేయాలని ప్రచారం చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి కన్జక్షన్ నేతృత్వంలో సిఐలు ఈరన్న, శ్రీనివాసులు, వేణుగోపాల్, ఎస్‌ఐలు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# సీట్ల కేటాయింపు

≫ మలివిడుత కౌన్సిలింగ్‌కు సంబంధించిన వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన కోర్సుల పట్ల విద్యార్థులు మంచి ఆసక్తి కనబరుస్తున్నారని వివరించారు. ప్రభుత్వ నిర్దేశిత నిబంధనలను అనుసరించి ప్రైవేటు పాలిటెక్నికల్ కళాశాలల ఫీజులు అమలవుతున్నాయన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:19/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 743158
2nd Prize Rs.7000/- 86504
3rd Prize Rs.3500/-
09587 14311 48692 49576 59625
63113 67521 71523 83826 90768
4th Prize Rs.200/-
0101 1032 1129 1422 2385 2415 2522
2726 3126 7084
5th Prize Rs.100/-
1550 1620 1862 3494 4059 4622 6744
7579 8608 9727
6th Prize Rs.50/-
0078 1327 2979 4605 5908 7136 8900
0144 1621 2980 4700 6077 7213 9000
0203 1647 3041 4711 6218 7221 9188
0350 1710 3257 4732 6371 7250 9220
0439 1769 3505 4782 6383 7304 9227
0485 1857 3521 4909 6669 7396 9513
0688 1924 3653 5013 6717 7666 9570
0929 1966 3691 5034 6780 7727 9698
0996 2175 3864 5120 6800 7856 9845
1016 2188 3931 5280 6823 8170 9853
1090 2304 4043 5364 6827 8346
1153 2484 4049 5509 6859 8391
1251 2530 4131 5666 6938 8475
1283 2861 4197 5734 6960 8511
1285 2921 4301 5867 7104 8729

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 221575
2nd Prize Rs.7000/- 65013
3rd Prize Rs.3500/-
06111 12010 15153 19635 20036
39462 45298 52088 53476 96379
4th Prize Rs.200/-
0578 2203 2207 3842 4123 5537 5604
6123 7207 9743
5th Prize Rs.100/-
0357 2100 2208 2511 2807 3789 4527
7588 7740 9001
6th Prize Rs.50/-
0073 1150 2158 4042 5750 7077 8949
0110 1191 2259 4137 5788 7102 9010
0129 1261 2489 4157 5790 7112 9016
0201 1324 2554 4162 5990 7190 9123
0286 1478 2640 4181 6061 7239 9290
0310 1520 2652 4270 6062 7389 9469
0321 1659 2796 4296 6345 7504 9615
0364 1709 3070 4331 6367 7520 9861
0542 1817 3097 4340 6418 7564 9905
0559 1850 3187 4466 6431 8248 9926
0594 1873 3247 4503 6456 8265
0623 1875 3400 4792 6531 8406
0822 1881 3567 5056 6682 8410
0848 1992 3702 5137 6919 8456
0931 2156 4000 5306 6939 8551

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:19/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 813980
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
01007 13812 29068 30015 40564
47875 69211 70823 77897 88312
4th Prize Rs.200/-
0768 1081 3585 4005 4048 5514 6313
7816 8257 9139
5th Prize Rs.100/-
0133 0923 1066 3852 3913 4639 4758
7280 7479 9891
6th Prize Rs.50/-
0210 1365 2721 4667 6073 7592 9119
0213 1379 2727 4773 6204 7666 9124
0328 1515 2844 4867 6397 7749 9142
0588 1598 3420 5121 6483 7895 9154
0600 1611 3478 5172 6509 7979 9210
0704 1650 3575 5204 6524 8120 9236
0718 1667 3656 5353 6581 8211 9432
0740 1669 3807 5400 6698 8258 9534
0875 1770 3903 5577 6918 8266 9561
0983 1952 4000 5685 6963 8326 9969
1158 2165 4031 5826 7052 8769
1191 2214 4160 5836 7260 8780
1244 2349 4268 5931 7278 8797
1280 2523 4343 5948 7315 9072
1290 2538 4574 5963 7359 9106

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 372844
2nd Prize Rs.7000/- 07591
3rd Prize Rs.3500/-
01924 12537 19301 21669 27637
40457 55953 66244 83425 89221
4th Prize Rs.200/-
0904 1407 1559 3140 3494 5901 6441
7958 8811 9086
5th Prize Rs.100/-
1421 2572 3671 3985 4327 4770 5360
7063 7717 7906
6th Prize Rs.50/-
0195 1512 2602 3734 5433 7057 8649
0302 1636 2680 3743 5504 7164 8746
0347 1654 2707 3801 5580 7201 8929
0413 1692 2808 4006 5718 7205 9167
0581 1697 3082 4072 5814 7316 9275
0585 1771 3223 4110 5931 7686 9298
0729 1786 3306 4152 5942 7936 9600
0799 1973 3318 4248 6050 7996 9644
1083 2090 3339 4444 6190 8055 9778
1261 2183 3357 4524 6340 8227 9885
1301 2203 3438 4596 6356 8344
1313 2212 3472 4854 6426 8347
1423 2289 3616 4929 6446 8389
1464 2371 3682 5077 6696 8571
1490 2438 3727 5275 6739 8588

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:19/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 971270
2nd Prize Rs.7000/- 64231
3rd Prize Rs.3500/-
20420 23485 25597 28122 48621
54193 54920 80834 81106 90991
4th Prize Rs.200/-
1318 2713 3288 3684 3788 4597 4708
7357 7527 8362
5th Prize Rs.100/-
2635 3538 4538 5617 7229 7772 7784
7942 8855 9042
6th Prize Rs.50/-
0186 2231 3273 5375 6646 7480 9246
0671 2294 3534 5401 6725 7686 9419
0854 2310 3539 5583 6853 7838 9437
0858 2372 3646 5728 6872 7949 9440
1031 2416 3865 5770 6884 8057 9594
1094 2437 3910 5832 6963 8230 9680
1217 2457 4166 6096 7038 8266 9741
1242 2461 4456 6103 7039 8364 9833
1595 2722 4613 6219 7111 8397 9889
1685 2735 4718 6309 7163 8453 9942
1715 2867 4791 6314 7286 8654
1769 2880 4866 6324 7298 8776
1898 2901 4898 6422 7333 8854
2054 2987 5264 6557 7413 8925
2229 3019 5317 6567 7446 9009

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 262889
2nd Prize Rs.7000/- 20912
3rd Prize Rs.3500/-
08649 12833 14386 18389 48409
54638 64577 67553 77260 77795
4th Prize Rs.200/-
1274 2299 2506 5106 5168 6231 7617
8517 8542 9082
5th Prize Rs.100/-
0963 1179 3428 5810 5821 6657 6847
8956 9270 9690
6th Prize Rs.50/-
0003 1542 2839 4587 5611 7870 9049
0049 1576 2850 4597 5682 8069 9056
0060 1743 2906 4799 5883 8241 9188
0103 1849 3083 4835 6011 8250 9346
0484 1874 3175 4895 6431 8303 9567
0613 1944 3177 4951 6438 8371 9831
0767 2073 3233 5008 6456 8412 9883
1068 2122 3247 5120 6732 8434 9908
1116 2176 3307 5151 6750 8476 9922
1257 2249 3468 5259 7029 8529 9945
1294 2269 3502 5273 7068 8804
1326 2462 3791 5518 7176 8807
1349 2691 3822 5545 7209 8809
1350 2707 3868 5562 7443 8899
1420 2799 4150 5605 7520 8953

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:19/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 685707
2nd Prize Rs.7000/- 59759
3rd Prize Rs.3500/-
05649 10152 17515 24948 32252
47943 51514 75379 84673 92619
4th Prize Rs.200/-
0156 0506 1235 1496 2903 3120 3609
4052 5034 9371
5th Prize Rs.100/-
0326 0385 0481 2120 4368 4520 4711
7654 7983 9354
6th Prize Rs.50/-
0078 2275 3151 5108 7169 8073 9601
0211 2281 3401 5300 7217 8092 9733
0236 2338 3482 5474 7222 8093 9740
0589 2594 3747 5607 7268 8614 9792
0592 2656 3785 5679 7296 8678 9833
1140 2667 3913 5703 7441 8691 9844
1224 2708 4007 5764 7527 8997 9846
1345 2839 4009 5990 7554 9052 9900
1408 2870 4330 6081 7565 9059 9982
1686 2905 4401 6349 7603 9122 9997
2060 2965 4649 6394 7713 9141
2093 2976 4657 6576 7906 9162
2135 2991 4996 6748 7974 9205
2140 3000 5065 6900 8014 9297
2221 3055 5087 6949 8026 9475

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 984515
2nd Prize Rs.7000/- 29584
3rd Prize Rs.3500/-
20422 24961 30753 40664 43748
46865 55788 88538 94113 99336
4th Prize Rs.200/-
0609 0748 1932 3518 3990 5195 5919
6346 7749 9967
5th Prize Rs.100/-
1018 1740 2344 3904 7757 8074 8312
8380 8481 9997
6th Prize Rs.50/-
0155 1543 3013 4055 6369 7890 8863
0371 1567 3102 4104 6374 7916 8918
0428 1688 3165 4228 6452 7920 8924
0568 1778 3310 4361 6680 7966 9056
0646 2087 3336 4391 6737 8016 9187
0696 2121 3337 4539 7035 8135 9433
0725 2135 3349 4699 7038 8139 9837
0773 2227 3626 4785 7158 8435 9910
0790 2276 3724 5090 7163 8462 9917
0795 2445 3741 5141 7168 8533 9929
0963 2510 3774 5344 7200 8627
1124 2674 3841 5474 7277 8629
1209 2686 4028 5604 7546 8694
1266 2884 4034 5828 7580 8779
1358 2996 4036 6256 7690 8848

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:19/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 154829
2nd Prize Rs.7000/- 33846
3rd Prize Rs.3500/-
00286 04133 13059 27005 31031
59804 87080 87363 87762 99318
4th Prize Rs.200/-
3585 4359 4531 5398 6281 8785 9111
9595 9821 9986
5th Prize Rs.100/-
0296 2672 4320 4528 4557 6472 6628
7246 8627 9393
6th Prize Rs.50/-
0120 2418 3743 5323 6151 7754 8880
0246 2538 3777 5470 6197 7771 8890
0423 2642 3838 5598 6359 7775 8905
0513 2690 3920 5604 6375 8031 9135
0617 2718 3949 5611 6454 8076 9281
0784 2855 4207 5612 6531 8238 9374
1085 3005 4214 5682 6620 8393 9472
1228 3088 4253 5777 6697 8406 9494
1300 3098 4330 5827 6972 8427 9610
1692 3169 4640 5914 7151 8491 9809
1740 3222 4694 5919 7171 8525
1759 3241 4938 5929 7288 8598
1903 3385 4995 5995 7309 8692
2112 3459 5197 5996 7575 8815
2404 3544 5279 6103 7657 8841

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 538810
2nd Prize Rs.7000/- 52238
3rd Prize Rs.3500/-
02620 03010 13069 53151 57092
60574 79320 79859 80158 84210
4th Prize Rs.200/-
2651 3003 4021 4940 5972 6023 6272
6406 7115 8613
5th Prize Rs.100/-
0353 3318 4194 4645 5924 6370 6676
7197 8679 9330
6th Prize Rs.50/-
0057 1467 2334 4492 5918 7103 8581
0191 1492 2505 4771 5942 7241 8619
0240 1603 2541 4912 6028 7292 8746
0243 1636 2586 4944 6086 7432 8789
0305 1696 2605 5018 6335 7532 9339
0356 1761 2682 5063 6368 7626 9446
0640 1794 2700 5067 6369 7638 9495
0659 1819 3522 5202 6467 7686 9695
0670 2007 3618 5260 6476 7697 9753
0741 2047 3712 5267 6481 7800 9870
0977 2079 3717 5280 6688 7847
1010 2094 3917 5454 6707 8065
1046 2131 4275 5658 6849 8370
1136 2160 4362 5749 6858 8372
1437 2204 4481 5816 6995 8425

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:19/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 685928
2nd Prize Rs.7000/- 74426
3rd Prize Rs.3500/-
17921 28648 39105 41548 52235
52547 65731 74939 85337 96535
4th Prize Rs.200/-
0254 3603 3905 4612 4752 4791 5172
6038 8310 9954
5th Prize Rs.100/-
0483 0754 2824 3185 3569 3873 5233
5864 8655 9988
6th Prize Rs.50/-
0435 1845 3584 4839 6200 7644 9133
0510 1946 3688 4935 6261 7775 9149
0568 2304 3775 5034 6375 7777 9278
0597 2329 3790 5184 6531 7809 9285
0699 2751 3809 5248 6593 7910 9373
0801 2753 3813 5291 6665 7953 9622
0841 2903 3815 5462 6823 8056 9644
0851 2912 4073 5544 6884 8241 9754
0932 2930 4161 5601 6900 8479 9951
0933 3102 4240 5614 6958 8719 9981
0945 3110 4376 5617 7054 8894
1012 3117 4389 5767 7073 8972
1248 3264 4532 5844 7149 8991
1502 3352 4552 6178 7230 9035
1640 3545 4765 6194 7341 9122

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 638115
2nd Prize Rs.7000/- 51332
3rd Prize Rs.3500/-
16662 27348 38768 49497 49954
51511 62668 73873 84628 95570
4th Prize Rs.200/-
1173 1253 4253 4387 4792 6153 6168
8228 8911 9008
5th Prize Rs.100/-
1783 2654 4261 4552 5220 5709 6495
6911 7652 8398
6th Prize Rs.50/-
0099 1595 2667 4941 6523 7721 9250
0129 1787 2783 4946 6596 7727 9283
0195 1939 2922 5024 6624 8103 9293
0469 1966 2985 5052 6762 8260 9346
0574 1993 3048 5056 6811 8328 9438
0757 2145 3109 5161 6833 8464 9518
0790 2157 3610 5381 7017 8556 9688
0870 2267 3688 5389 7047 8645 9789
0980 2396 3893 5480 7195 8754 9842
1018 2437 3912 5545 7282 8757 9947
1151 2461 4097 5801 7369 8996
1334 2517 4553 5812 7418 9019
1376 2551 4579 6088 7586 9082
1416 2560 4871 6223 7647 9120
1448 2637 4875 6398 7672 9190

# తిరుమలలో మరో చిరుత!

≫ ప్రాంతంలో ఇఒ బంగ్లా కూడా ఉండ టంతో అటవీఅధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇప్పటికే తిరుమలలో కాలినడక మార్గాల్లో చిరుతలు, ఎలుగుబంట్లు కదలికలపై టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ అధికారి శ్రీనివాసులు స్వయంగా భక్తుల భద్రతపై సమీక్షిస్తున్నారు.

**కదలికల ప్రాంతాల్లో బోనులు:**

తిరుమల కాలినడక మార్గంలో, కొండపై ఉన్న సిసికెమెరాల్లో చిరుత, ఎలుగు బంటి కదలికలు గమనిస్తున్న అటవీఅధికారులు ఆయా ప్రాంతాల్లో వాటిని పట్టుకునేందుకు బోనులు ఏర్పాటుకు అటవీ సిబ్బంది సిద్ధమయ్యారు. శేషాచలం అడవుల్లో భక్తుల సంచారం మార్గాల్లో ఐదు వరకు చిరుతలు సంచరిస్తున్నట్లు గుర్తించారు. వీటిల్లో మూడు చిరుతలను పట్టి బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇందులో రెండు మేన్‌ఈటర్ చిరుతలు ఉన్నాయి. ట్రాఫ్ కెమెరాల్లో కనుగొన్న చిరుతలను పట్టుకునేందుకు అవసరమైన బోనులు మహారాష్ట్ర నుండి తెప్పించారు. చిరుతల జాడను గుర్తిస్తూ పట్టివేసే చర్యలు తీవ్రతరం చేశారు. అంతేగాక చిరుతలను బంధించడంలో ప్రత్యేక అనుభవం, నైపుణ్యం ఉన్న శ్రీశైలం నుంచి అటవీఅధికారుల బృందం తిరుమలలో మకాం వేసింది. ఇక్కడి అటవీఅధికారులతో కలసి చిరుతలను బంధించడంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే జూన్ 24వతేదీ ఒక చిరుతపులి, ఆగస్టు 14న మరో చిరుతను, 17వతేదీ మూడో చిరుతను కాలినడకమార్గంలో బోనుల్లో బంధించారు. తాజాగా మొదటిఘాట్‌లో చిరుత పులి సంచారం కనిపించడంతో సాయంత్రం 6గంటల నుండి ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలను నిషేధించారు. భద్రత వలయంలో తిరుమల కాలినడక మార్గాలు, ఘాట్‌రోడ్లు ఉన్నాయి.

# శాశ్వత 'కంచె' ఆలోచన!

≫ సిబ్బంది కొరత లేదని, అవసరమైన మేరకు సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. తిరుమల నడకమార్గాలు, ఘాట్‌రోడ్లలో చిరుతల దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపడు తున్నామని మంత్రి తెలిపారు.

ఇప్పటివరకు దొరికిన రెండు చిరుతలను తిరుపతి జూపార్కులోనే ఉంచుతామన్నారు. నడకమార్గాల్లో శాశ్వతప్రాతిపదికన కంచె ఏర్పాటుచేసే దిశగా టిటిడి, అటవీశాఖ ఆలోచన చేస్తోందని వెల్లడించారు. ఇటీవల టిటిడి అటవీప్రాంతంలో ఆరేళ్ల బాలికపై చిరుత దాడిచేసి చంపిన ఘటన జరిగింది. చిరుతదాడిలో మృతిచెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున 5లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించామన్నారు.

జరిగిన ఘటన చాలా బాధాకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున టిటిడికి పూర్తిసహాయసహకారాలందిస్తామని స్పష్టం చేశారు. కాలినడక మార్గాల్లో చిరుతల కదలికలపై పట్టి బంధించడం, భక్తుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై టిటిడి నివేదిక వచ్చిన తరువాత తదుపరి కార్యాచరణ ఉంటుందని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

# రోజులు దగ్గర పడ్డాయి..

≫ న్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారాలను ప్రోత్స హిస్తామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, చిరు వ్యాపారులకు రాయితీ రుణాలను అందజేస్తామన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. టిడిపి పాలనలో ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవం ,అందిన అవకాశాలు మరువలేనివన్నారు. ఎన్నికల్లో సీట్లు, నామినేటెడ్ పదవులు, వివిధ స్థానాల్లో పదువులు ఇచ్చి ప్రోత్స హించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ పెట్టి నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుదన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక మా కార్పొ రేషన్ నిధులు కేటాయించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం అవకాశాలివ్వా లన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును ఆర్యవైశ్యులకు కేటాయించాలన్నారు. మంత్రివర్గంలో, పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత నివ్వాలని పలువురు ఆర్యవైశ్యనాయకులు లోకేష్‌కు వినతి పత్రం అందజేసారు. ఆ దిశలో ఆలోచన చేస్తామని లోకేష్ హామీని ఇచ్చారు. లోకేష్ పాద యాత్ర విజయవాడలో కొనసాగుతుంది. ఆయన ఈ రాత్రికి గన్నవరంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం అక్కడ బసచేసి, ముందుకు సాగుతారు.

## వారం - వర్జ్యం

20-8-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
చవితి రా.08-29; హస్త రా.01-52
వర్జ్యం ఉ.09-00 ల 10-43
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**వృషభం:** పనులు పూర్తవుతాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** ఆర్థికంగా బాగుంటుంది. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** వ్యవసాయదారులకు సామాన్యం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. అకారణంగా మానసిక ఆందోళన చెందుతారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. కార్య సిద్ధి.

**మకరం:** వ్యాపారులకు శ్రమ అధికం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** విదేశీ వస్తువులు కొనుగోలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** శుభ కార్య చర్చలు ఫలించే సూచనలున్నాయి. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# నవంబర్ నెల ఆర్జితసేవ కోటావిడుదల

**తిరుమల, ఆగస్టు 19ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఆన్‌లైన్‌లో 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవా టిక్కెట్ల కోటా సామాన్యభక్తులు ప్రశాంతంగా టిక్కెట్లు అందుకుంటున్నారు. శనివారం రానున్న నవంబర్ నెలకు సంబంధించి ఆర్జిత సేవలు, దర్శన కోటాను విడుదల చేసింది. నవంబర్‌నెలకు సంబంధించి సుప్రభాతం, తోమాల,అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ కోసం బుకింగ్ మొదలైంది. సోమవారం ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి వాటిని ఖరారుచేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటిక్కెట్లను 22న ఉదయం 10గంటలకు విడుదల చేస్తున్నారు. వర్చువల్‌టిక్కెట్లను 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షణటోకెన్లు 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. శ్రీవాణిట్రస్టు బ్రేక్ టిక్కెట్లు ఉదయం 11గంటలకు . వృద్ధులు దివ్యాంగులు కోటాను మధ్యాహ్నం 3గంటలకు, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 24వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. ఇక తిరుమల,తిరుపతిలో వసతికోసం గదుల ముందస్తు బుకింగ్‌ను 25వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేస్తుంది. భక్తులు తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది.

# అలిపిరి తనిఖీకేంద్రానికి బాంబు బెదిరింపు!

## ఫోన్‌చేసి బెదిరించిన వ్యక్తి అరెస్టు



**తిరుమల, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులు మొదట ప్రవేశమార్గం అలిపిరి తనిఖీకేంద్రంలో బాంబు పెట్టామని, 15వ తేదీ సాయంత్రం 3గంటలకు బాంబు పేలుతుందని, వందమందివరకు చనిపోతారని ఫోన్‌కాల్‌చేసి బెదిరించిన వ్యక్తిని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడు సేలం వల్లపట్టిపోస్టు స్వామినాథపురంకు చెందిన బి.బాలాజీ(39)ఈనెల 15వ తేదీ ఉదయం 11.25గంటల ప్రాంతంలో అలిపిరి తనిఖీకేంద్రంలోని ల్యాండ్‌లైన్‌కు ఫోన్‌చేసి బాంబు పెట్టామని, బాంబుపేలి వందమంది వరకు చనిపోతారని ఫేక్‌కాల్‌తోబెదిరించాడు. దీంతో అప్రమత్తమైన టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులు వరుసగా రెండురోజులపాటు నిశితతనిఖీలు, పరిసరాల్లో గట్టి భద్రత చర్యలు తీసుకున్నారు. బాంబు డిస్పోజల్ టీమ్‌తో నిశితంగా పరిశీలించి ఉత్తుత్తి ఫోన్ కాల్‌గా తేల్చారు. ఈ బెదిరింపు కాల్‌చేసిన వ్యక్తిని శనివారం తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఎవరైనా ఇలాంటి ఆకతాయి పనులకు, భక్తులకు, టిటిడికి హాని తలపెట్టినా కఠినంగా చర్యలు తీసుకుంటామని తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య తెలిపారు.

# అమెరికానుంచి తెలుగు విద్యార్థులు వెనక్కి?

## పరిస్థితి ఆరాతీసిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా నుంచి కొంత మంది తెలుగు విద్యార్థులను వెనక్కి పంపిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆరా తీసారు. విద్యార్థుల వివరాలు తెలుసుకుని త్వరితగతిన వారి సమస్యను పరిష్కరించాలని,ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని సూచించారు.అమెరికా నుంచి 21 మంది భారతీయ విద్యార్థులను మన దేశానికి పంపించారు.ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో వీరిలో పలువురు తెలుగువారున్నట్లు సమాచారం ఉండటంతో వారి వివరాలతోపాటు పూర్తి సమాచారాన్ని సేకరించాలని సిఎం జగన్మోహనరెడ్డి సిఎంఒ అధికారులను ఆదేశించారు.విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు కుడా జరపాలని సిఎంఒ అధికారులను సిఎం జగన్ సూచించారు. ఉన్నత విద్య నిమిత్తం అమెరికా చేరుకున్న పలువురు విద్యార్థులు తాము అన్ని డాక్యుమెంట్లును సమర్పించిన తరువాత అక్కడి అధికారులు తమను వెనక్కు వెళ్లాలని ఆదేశించారని ఇండియా తిరిగి వచ్చిన విద్యార్థులు వాపోయారు.ఇమిగ్రేషన్ అధికారుల అడిగిన అన్ని పత్రాలు ఇచ్చామన్నారు. వాటిని తనిఖీ చేసి, తమను కొద్ది సేపు విచారించారని విద్యార్థులు తెలిపారు.వీరిలో అనేక మంది అమెరికాలోని అట్లాంటా,చికాగో,శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయాలలో దిగిన తరువాత ఈ పరిస్థితిని ఎదుర్కొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపుకోసం వైఎస్సార్సీ అధికార దుర్వినియోగం



శనివారం మీడియాతో మాట్లాడుతున్న నక్కా ఆనంద్‌బాబు

## ఓటర్లను వలంటీర్లు ప్రలోభపెడుతుంటే ఎన్నికల కమిషన్ స్పందించదా?

### మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శ

**అమరావతి, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూడ అధికార పార్టీ నిసిగ్గుగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ప్రజాస్వామ్యంలో ఎన్నికలను అవహేళనగా, ఫార్సుగా మార్చిన ప్రభుత్వ తీరుతో పాలకులకు కనీస ఇంగిత జ్ఞానం కూడ లేదని స్పష్టమైందని అన్నారు. ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం 34 పంచాయతీలు, 234 వార్డుల్లో ఉప ఎన్నికలు జరిగాయన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంకారంతో వైఎస్సార్సీ నేతలు దిగజారి ప్రవర్తించారన్నారు.. ఉప ఎన్నికల్లో పోలీసు వ్యవస్థను, వాలంటీర్లను వైఎస్సార్సీ ఇష్టానుసారంగా దుర్వినియోగం చేసిందన్నారు. ఈచిన్నపాటి ఎన్నికలే అధికార పార్టీ ఇలా వ్యవహరిస్తే 7,8 నెలల్లో జరిగే సాధారణ ఎననఇకల్లో పరిస్థితి ఎలాఉంటుందో చెప్పాల్సిన పనిలేదన్నారు. దెందులూరు నియోజకవర్గంలో వీరమ్మకుంట పంచాయతీ ఉప ఎన్నికల జరుగుతుంటే, స్థానిక వైఎస్సార్సీ ఎమ్మెల్యే పోలింగ్‌బూత్‌లో కూర్చొని మరీ దగ్గరుండి తన పార్టీ వారితో రిగ్గింగ్‌చేయించారని ఆరోపించారు. అక్కడి డిఎస్పీ తానే స్వయంగా పోలింగ్‌బూత్‌లోకి తీసుకెళ్లటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలోని పాకాల పంచాయతీ ఉప ఎన్నిక జరుగుతుంటే, స్థానిక టిడిపి ఎమ్మెల్యే వీరాంజనేయస్వామిని గృహనిర్బంధంలో పెట్టిన పోలీసులు అబ్బయ్యచౌదరిని పోలింగ్‌బూత్‌వద్ద ఎలా కూర్చొపెట్టారన్నారు. టిడిపిఎమ్మెల్యేను గ్రామంలోకిఅడుగుపెట్టనివ్వని పోలీసులు, వైఎస్సార్సీ ఎమ్మెల్యేను మాత్రం పోలింగ్ బూత్‌లోకి తీసుకెళ్లటం సిగ్గుచేటు కాదా అన్నారు.

**వాలంటీర్లు ఓటర్లను ప్రలోభపెడుతుంటే ఎన్నికల కమిషన్ స్పందించదా?**

ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురంలో వాలంటీర్లు నేరుగా ఓటర్లను ప్రలోభపెట్టారని, వారి నిర్వాకానికి సంబంధించిన ఫొటోలు ప్రసారమాధ్యమాల్లో వైరల్ అయ్యాయని అన్నారు. ఈ విధంగా ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొని అధికార పార్టీకి పనిచేస్తుంటే ఎన్నికల కమిషన్ స్పందించదా? అని ప్రశ్నించారు. అధికార మదంతో వ్యవస్థల్ని నొక్కిపెట్టి, త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడ గెలవచ్చని కలలు కంటున్న అధికార పార్టీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధిచెబుతారని ఆనంద్ బాబు పేర్కొన్నారు.

# కుప్పం నుండి గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తాం

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

### అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్సీ నేతలను వదిలిపెట్టం!

**కుప్పం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును కుప్పంనుంచి ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేస్తామని ఎమ్మెల్సీ, టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మల్లానూరులో జరిగిన సైకిల్ యాత్ర సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో మరలా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం మొదలైందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు వైపు చూస్తున్నారన్నారు. దేశానికి, రాష్ట్రానికి మహోన్నతమైన సేవలు అందిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఓట్లు వేసి గెలిపించడం కుప్పం ప్రజల అదృష్టమన్నారు. నాలుగున్నర ఏళ్ల వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు టిడిపి పాలనలో 12వేల కోట్లు ఖర్చు చేస్తే సిఎం జగన్‌రెడ్డి కేవలం 2800 కోట్లు ఖర్చు చేశారన్నారు. కుప్పంలో 90శాతం పూర్తయిన హంద్రీ-నీవా పూర్తి చేయలేదన్నారు. అభివృద్ధి గురించి వైఎస్సార్సీ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుందన్నారు. కుప్పంలో గ్రానైట్,ఇసుక, గ్రావెల్ దోచుకుంటోంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు.మల్లానూరులో సైతం ఓ వైఎస్సార్సీ నాయకుడు దోచుకుంటున్నాడని పేర్కొన్నారు. టిడిపి మద్దతుదారుల షాపులు కూల్చారన్నారు. మరో ఆర్నెల్లలో టిడిపి అధికారంలో రావడం ఖాయమన్నారు.అన్యాయాలకు పాల్పడిన వైఎస్సార్సీ నేతలను వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు ఉంటే వైఎస్సార్సీ నాయకుల ఆటలు సాగవని ఇక్కడ నుంచి ఓడించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కుప్పంకు చంద్రబాబు చేసింది ఏమీ లేదనే అబద్దాలు చెబుతున్నారన్నారు.

కుప్పంలో ప్రజలను బెదిరించి భయపెట్టడం చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కోఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్, సంక్షేమ విభాగం కన్వీనర్ త్రిలోక్,యూనిట్ ఇన్‌చార్జ్ రామచంద్ర, మాజీ ఎంపిపిలు సాంబశివం, డా॥ వెంకటేష్, నేతలు సంజీవి, కన్నన్, విభూషణ్, మోహన్, రాష్ట్ర తెలుగుయువత సభ్యుడు మణి, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, మండల యువత అధ్యక్షుడు సుబ్బు, బిసి సెల్ అధ్యక్షుడు మురళి, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలులో లలితా జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభం



జ్యోతిప్రజ్వలన గావిస్తున్న ముఖ్య అతిథులు

**కర్నూలు విద్య, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని మేదం కాంపౌండ్‌లో నూతనంగా నిర్మించిన లలితా జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభోత్సవానికి లలితా జుయెల్లర్స్ అధినేత కిరణ్‌కుమార్ అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్, పార్లమెంటు సభ్యులు ఎస్ సంజీవ్‌కుమార్, పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఉమా మహేశ్వరమ్మ, నగర ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్, నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ సిద్దారేణుక, వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మీలు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి లలితా జ్యుయెల్లర్స్‌నూతన షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎస్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ వ్యాపార ప్రారంభోత్సవాలకు నేను మొదటి నుండి దూరంగానే ఉంటాను కానీ లలిత జ్యుయెల్లర్స్ కిరణ్ ఒక మాములు స్థాయి నుండి 51 షోరూంలు పెట్టేస్థాయికి ఎదగడం అతని స్వయంకృషితో ఎదగడాన్ని అభినందిస్తు నేను ఈకార్యక్రమానికి పాల్గొన్నానన్నారు.

అనంతరం ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో లలితా జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభోత్సవానికి నగర ఎమ్మెల్యేగా ఆహ్వానిస్తు అదే విధంగా కర్నూలు నగరంలో స్వర్ణకారులు ఎంతో మంది ఈ వృత్తిని నమ్ముకొని ఉన్నారని వారి అర్హతను వారి నైపుణ్యాన్ని గుర్తించి వారిని మీ షోరూంలో ఉద్యోగులుగా చేర్చుకొని వారికి న్యాయంచేయాల్సిందిగా కిరణ్‌ను కోరుతున్నామన్నారు. తనందరం పాణ్యంఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన బంగారం, అభరణాలను వినియోగదారులకు నచ్చేవిధంగా తయారుచేస్తున్నారు.

అదేవిధంగా అతితక్కువ కాలంలో లలితా జ్యుయెల్లర్స్ మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ కర్నూలుకు ఎంతో మంది వ్యాపారస్థులు కర్నూలు నగరాన్ని నమ్ముకొని వచ్చి అభివృద్ధి చెందుతున్నందున ప్రముఖ వ్యాపార సంస్థలు కర్నూలు నగరానికి వస్తున్నాయని లలితా జ్యుయెల్లర్స్ కూడ అత్యధిక లాభాలు గడించి మంచి పేరు సంపాదించుకోవాలని మేయర్ బివై రామయ్య పేర్కొన్నారు.

# శనీశ్వరునికి షోడశాభిషేకాలు



## అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి


**శ్రీకాళహస్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 90 మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగాయి. రాహుకేతుదోష నివారణ పూజలు 3581లు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు.ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



అగ్నికుల్ తొలి ప్రయోగం అగ్ని బాణ్‌ను తరలిస్తున్న దృశ్యం

# షార్ నుంచి 'అగ్ని బాణ్' మినీ రాకెట్ ప్రయోగానికి సన్నాహాలు

## ప్రైవేటు నుంచి రెండో ప్రయోగం ఇది

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రాకెట్ల తయారీ, ప్రయోగాలకు ఇప్పటికే ప్రైవేటు వారికి అవకాశాలు ఇస్తోంది. గతంలో తెలంగాణకు చెందిన స్కైరూట్ వారు తమ తొలి ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అప్పట్లోనే తమిళనాడుకు చెందిన అగ్నికుల్ స్టార్టప్‌కు మరో అవకాశం ఇచ్చారు. అయితే ఎందువల్లనో ఆ ప్రయోగం ఆలస్యమైంది. షార్ తీరంలో అగ్నికుల్ కాస్మస్ సంస్థకు లాంచ్‌ప్యాడ్ నిర్మించుకునేందుకు ఇస్రోపెద్దలు స్థలం కూడా కేటాయించి ఉన్నారు. కొన్నిరోజుల క్రితం ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ లాంచ్ ప్యాడ్‌ను ప్రారంభించారు. ప్రస్తుతానికి అక్కడి నుంచి అగ్నికుల్ కాస్మోస్ వారు తమ తొలి ప్రయోగానికి రంగం సిద్ధం చేస్తున్నారు. అగ్నిబాణ్ పేరిట ఈ సబ్ ఆర్బిటల్ టెక్నాలజీ డెమానుస్ట్రేటర్ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15న నూతన స్టార్టప్ సంస్థ కొన్ని పరిశీలనలు చేపట్టింది. ఈ స్మాల్ శాటిలైట్‌ను అతి త్వరలోనే భూమికి తక్కువ దూరపు కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఇందులో ఎటువంటి ఉపగ్రహాలు ప్రయోగించడం లేదు. ఇస్రో వాణిజ్య విభాగం ఇన్‌స్పేస్ సంస్థ ఆహ్వానం మేరకు ఇస్రో సహకారంతో ఈ ప్రయోగాన్ని చేపడుతున్నామని, తాము ఇంతదూరం రావడానికి వారే కారణమని అగ్నికుల్ కాస్మోస్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయో దశతో నింగికి ఎగురుతుంది. త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ 6కెఎన్ సెమీ క్రయోదశ సాయంతో అగ్నిబాణ్ రాకెట్ భూమి నుంచి నిట్టనిలువుగా నింగి వైపు దూసుకెళుతుంది. గతంలో సింగిల్ స్టేజ్ రాకెట్లు భూమి నుంచి ఏటవాలుగా ప్రయోగించేవారు. శ్రీహరికోట శాస్త్రవేత్తలకు ఈరాకెట్ ప్రయోగం మరో కొత్త అనుభూతిని ఇస్తుందనడంలో సందేహం లేదు. ఎందుకంటే గతంలో ప్రయోగించిన స్కైరూట్ ప్రైవేటు రాకెట్ మన రాకెట్ ప్రయోగ వేదికల నుంచి ప్రయోగించారు. ఇది కేవలం ప్రైవేటు సంస్థ వారు సొంతంగా నిర్మించుకున్న రాకెట్ ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నారు. అయితే దాని ప్రయాణం, పరిశోధన వంటివి షార్ శాస్త్రవేత్తల సహకారంతోనే జరగనున్నట్లు తెలిసింది. ఈ ప్రయోగం తేదీపై ఇంకా స్పష్టత లేదని షార్ వర్గాలు వెల్లడించాయి.

# బాల్యవివాహాలను అరికట్టడంలో విఫలమైన అధికారులపై చర్యలు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్య వివాహాలను అరికట్టడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు.బాల్యవివాహాలను ప్రోత్సహించే కుటుంబాలకు సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని వెల్లడించారు.

సచివాలయంలో ప్రభుత్వ విభాగాల నిర్వహణలో అనుసరించాలని అంతర్గత వ్యూహాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహరరెడ్డి సమీక్షను నిర్వహించారు,బాల్య వివాహాల కట్టడిపై ఆయన కీలకంగా పలు అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.బాల్య వివాహాలు చేస్తే ప్రభుత్వ పథకాలు రావని తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.బాల్య వివాహాల నియంత్రణలో విఫలమైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.బాల్య వివా హాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేసారు..బాల్య వివాహిలు జరగకుండా ఖాజీలు,పాస్టర్లు, పురోహితులకు తగిన ఆదేశాలివ్వాలన్నారు.

వివాహ రిజిస్ట్రేషన్‌కు ఉన్న 60 రోజుల గడువును 6నెలలకు పెంచే చట్ట సవరణ తెస్తామన్నారు.ఈ అంశంలో స్త్రీ,శిశు సంక్షమం,సెర్ప్,విద్య, ఆరోగ్య శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేసే స్వచ్ఛంధ సంస్థల సహకారం తీసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబు, పవన్‌లు విడిగా పోటీచేసినా, కలిసి పోటీ చేసినా

# అది రాజకీయ కుట్రలో భాగమే!: సజ్జల



**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన చీఫ్ పవన్‌లు విడిగా పోటీచేసినా, కలిసి పోటీ చేసినా అదంతా రాజకీయ కుట్రలో భాగమేనని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ 2014లో టిడిపి, జనసేనలు వైకాంగ్రెస్ పార్టీని కేంద్రీకరించి బిజెపితో కలిసి పోటీ చేసారన్నారు. 2019లో విడివిడిగా టిడిపి, జెఎస్పీ పోటీ చేసాయన్నారు.ఈ ఎన్నికల్లో పవన్ నూతన అజెండా దిగాడన్నారు.

చంద్రబాబు గద్దె దిగకుండా చేయాలనే ఉద్దేశంతో వ్యవహరించాడన్నారు.అధికారంలో ఉన్న టిడిపిపై కాకుండా 2019లో పవన్ విపక్షంలో ఉన్న తమ పార్టీపై ఆరోపణలకు దిగారన్నారు. టిడిపి విజయాన్ని అందించేందుకు అనేక విధాలుగా ప్రయత్నించాడన్నారు. ఆయన కుట్ర కని పెట్టి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పార న్నారు. పవన్ వెనుక చంద్రబాబు ఉన్నాడన్నారు.చంద్రబాబు చేప్పేదే పవన్ చేస్తాడన్నారు.విశాఖపట్టణం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, సిఎం జగన్ పాలనలో ప్రశాంతంగా ఉందన్నారు.చంద్రబాబు హయంలోనే ఘోరాలు జరిగాయని విమర్శించారు. విశాఖకు రాజధాని రాకుండా చేయాలని పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో కరెంటు చార్జీలు ఎంత ఉండేవో అందరికి తెలుసునన్నారు.చంద్రబాబు మాట్లాడే మాటలు విజన్‌లా ఉన్నాయని ఏద్దేవా చేసారు.

చంద్రబాబును చూస్తే నవ్వొస్తుందన్నారు. దిశ యాప్ తాను కనిపెట్టానంటారు,సెల్‌ఫోన్‌లో టార్చిలైట్ టెక్నాలాజీ తానే కనిపెట్టానని అంటారు.తనని తాను తిట్టుకోవాల్సింది పోయి జగన్‌ను తిడుతునారన్నారు. తమ పార్టీ చేయలేని వాగ్దానాలు ఇవ్వలేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నూటికి 98.5శాతం అమలు చేసిందన్నారు.ఒక పక్క ప్రజలు సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ సంతృప్తి పడుతుంటే, చంద్రబాబు ప్రజలకు మంచి జరగలేదని మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సంక్షేమ మంటే పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇవ్వకుండా వ్యవస్థలు ద్వారా అడ్డుకోవడమా? అన్నారు. విపక్షనేత చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రతి ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

**MUNICIPAL CORPORATION:TIRUPATI**

**EXPRESSION OF INTEREST**

Invitation for Expression of Interest (EOI) from Organizations/ Consulting firms for Purchase of Double Decker AC Electrical Bus in Tirupati Municipal Corporation

**Roc No.933/TO/Engg/2023-24, Dt. -08-2023**

**Eligibility Criteria:**

The Organisation/ Consulting firms registered in India shall have/are eligible to participate in this Expression of Interest.

Applications for EOI must be clearly marked as "**Expression of Interest for Purchase of Double Decker AC Electrical Bus in Tirupati Municipal Corporation.**

Interest Agencies who are having financial capablity and Technical Competency to perform this Assignment can obtain the details and the Request for Proposal (RFP) documents from the office of the Commissioner, MCT by paying Rs.10,000/- (Rupees of Ten Thousand only) Non - Refundable in the favour of DD Drawn in favour of the Commissioner, Municipal Corporation,Tirupati payable at any Nationalized bank in Tirupati.

**Issue of Tender Schedule : 20-08-2023 to -08-2023**

**Receipt of Bids : 06-09-2023 upto 3.00PM**

**Opening of Bids : 06-09-2023 @ 4.00PM**

Commissioner MCT reserves the right to reject or cancel any or all the bids without assigning reasons thereof.

**Commissioner, Municipal Corporation, Tirupati**

20-8Pg4 :Layout 1 1/1/02 6:44 AM Page 1



శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పులులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుం డా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి అనే అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలోఉన్న వన్య మృగాలు బయటకు రావడానికి మనం చేస్తున్న తప్పిదాలే ఇందుకు ప్రధాన కారణం. అభివృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతో చేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. వీటితో నీటి కొరత, ఆహార కొరత వేధిస్తుండడంతో బయటకు వస్తున్నాయి. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంది. అడవుల ఆక్రమణలు సైతం పెరిగిపోతున్నాయి. ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వమే అడవులను ధ్వంసం చేస్తుంది. ప్రత్యామ్యాయంగా చెట్లను నాటుతున్నామంటూ, కోట్లాది రూపా




యలు వెచ్చిస్తున్నామంటూ ప్రకటనలు చేస్తుంది. అయితే ప్రకృతి సిద్ధంగా ఉన్న అడవులకు, ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లో మాత్రమే భద్రతఉంటుంది. అలా కాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు. వీటితో పాటు అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటు చేసి అడవులను వాణిజ్య, ఆదాయ మార్గాలుగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలుబయటకు వస్తున్నాయి. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడువుల చెట్ల నరికివేత కూడా విపరీతంగాపెరిగింది. అటవీచట్టాలు ఎన్నిఉన్నప్పటికీ అమలు చేయడంలో విఫలంకావడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి.

# జనవాసాల్లోకి వన్య మృగాలు

**తిరుమలరావు**

అభివృద్ధి పేరుతో సాగిస్తున్న ప్రకృతి విధ్వంసం మానవ మనుగడను ప్రశ్నార్థకంగా చేస్తుంది. పర్యావరణ మార్పులతో పాటు వనాల్లోని ఉండాల్సిన జీవాలు జనాల్లోకి వస్తున్నాయి. అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం అంటూ ముందుకు వెళ్తూ జంతు, జీవరాశులకు నష్టం చేకూరుస్తున్నాడు. ఈ క్రమంలో ప్రకృతి విధ్వంసం కావడంతో, అడవుల్లో ఉండాల్సిన జీవరాశులు జనావాసాల మధ్య తిరుగుతున్నాయి. ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్నో మానవ మరణాలకు కారణం అవుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం తిరుమలలో జరిగిన సంఘటన ఉదాహరణగానే చెప్పొచ్చు. చిన్నారి మరణానికి కారణం ఎవరు అంటే అధికారుల వద్ద సమాధానం దొరకదు. తిరుమలకు కాలినడకన వెళ్తున్న చిన్నారిని చిరుత లాక్కెల్లి ముఖభాగాన్ని తినడంతో పాటు కాలిని తీవ్ర గాయపరిచినట్లు గుర్తించారు. ఇలంటి సంఘటనలు ఈ రహదారి వెంట కొత్తేమి కాదు. చాలా సంఘటనలు జరిగినప్పటికీ అధికారులు కట్టుదిట్టమైన భద్రతలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వెళ్తువెత్తుతున్నాయి. సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. తిరుమలలో చిరుత ప్రాణాలు తీస్తే కరీంనగర్ జిల్లాలో ఓ ఎలుగుబంటి హల్ చేసి చేసింది. రాత్రి సమయంలో వచ్చిన ఎలుగుబంటి, మరుసటి రోజు సాయంత్రం వరకు హల్‌చల్ చేసింది. ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో మత్తుమందు ఇచ్చి బుల్లెట్‌ను ఉపయోగించి దాన్ని బంధించి అడవుల్లోకి పంపించారు. ఇక శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేపట్టడంతో తరుచుగా మొసళ్లు బయటకు వస్తున్నాయి. నల్లవూరు ముక్కాల్ సెంటర్‌లో మొసళ్ల కారణంగా చేపల వేటకు వెళ్లేవారు, దోభిలు ఇతరులు అక్కడి వెళ్లేందుకు భయాందోళనకు గురౌతున్నారు. ఈ విషయంలో చాలాసార్లు ఫిర్యాదుల అందాయి. అయితే రక్షణ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొంటున్నారు. ఇక శ్రీకాకుళంలో ఏనుగుల దాడులు అందరికి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. అడవులలో ఉండాల్సిన వన్యమృగాలు జనాల్లోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌవ్వడంతో పాటు ప్రాణాలను సైతం కోల్పోయితున్నారు. మరికొన్ని ప్రాంతాలలో అయితే సాధు జంతువులపై దాడి చేసి చంపి తింటున్నాయి. దీంతో వాటిపైన ఆధారపడిన కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. అటవీ పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితులు నెలకొన్నాయి. అడవులలోని వన్యమృగాలు ఇటీవల కాలంలో తరచుగా





వస్తున్నప్పటి దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రపంచ వ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప, ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామీకరణకు అటవీ ప్రాంతాలను ఎంచుకోవడం ద్వారా ప్రస్తుతం అటవీ ప్రాంతం 14శాతం నుంచి ఆరుశాతానికి పడిపోయింది. వన్య ప్రాణులు సహజసిద్ధంగా ఏర్పరుచుకునన నఆవాసాలు కూడా ద్వంసం అయ్యాయి. దీంతో వన్యప్రాణులు జనావాసాల మీదకు వచ్చి దాడి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశంలోన ప్రతి సంవత్సరం ఏనుగులు దాడుల వల్ల 1500 మంది మృత్యువాత పడుతుండగా, పులుల దాడుల వల్ల 100 మంది మరణిస్తున్నారు. వేలాది పశువులు, పంటల ధ్వంసం కారణంగా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పులులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి అనే అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలో ఉన్న వన్య మృగాలు బయటకు రావడానికి మనం చేస్తున్న తప్పిదాలే ఇందుకు ప్రధాన కారణం. అభివృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతో చేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. వీటితో నీటి కొరత, ఆహార కొరత వేధిస్తుండడంతో బయటకు వస్తున్నాయి. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణం తగిపోతుంది. అడవుల ఆక్రమణలు సైతం పెరిగిపోతున్నాయి. ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వమే అడవులను ధ్వంసం చేస్తుంది. ప్రత్యామ్యాయంగా చెట్లను నాటుతున్నామంటూ, కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామంటూ ప్రకటనలు చేస్తుంది. అయితే ప్రకృతి సిద్ధంగా ఉన్న అడవులకు, ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లో మాత్రమే భద్రత ఉంటుంది. అలా కాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు. వీటితో పాటు అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటు చేసి అడవులను వాణిజ్య, ఆదాయ మార్గాలుగాఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలు బయటకు వస్తున్నాయి. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడువుల చెట్ల నరికివేత కూడా విపరీతంగా పెరిగింది. అటవీచట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలం కావడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. అటవీ ప్రాంతాలు, పులులు ఉన్న ప్రాంతాలలో వాటికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంతోపాటు పులులు ఉన్న ప్రాంతాలలో కలుపు మొక్కలను తొలగించడం ద్వారా పొడవైన గడ్డిని వేగవంతంగా పెరిగేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇది మంచి మేతగా తయారవడంతో పాటు పులులకు ఆశ్రయాన్ని అందించడంలో సహాయపడుతుందని, ఈ విధంగా చేయాలని కార్యాచరణను అటవీశాఖ అధికారులు చేశారు. ఇప్పుడు అది మరిచిపోయారు. చిన్నచిన్న మొక్కల నివారణలో భాగంగా ఏపుగా పెరిగిన వాటిని కాల్చివేస్తున్నారు. ఈ సమయంలో అడవుల్లో మంటలు వస్తున్నాయి. అంతేకాకుండా క్రూరమృగాలకు ఆహారమైన జంతువుల సంఖ్య కూడా అడవులలో తగ్గిపోతుంది. క్రూరమృగాలకు ఆహారమైన జంతువులను మానవులు వేటాడుతున్నారు. దీంతో అక్కడ ఆహారం దొరకపోవడంతో క్రూరమృగాలు జనాల మధ్యకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. అటవీనఅధికారులు సాసర్ పిట్స్ వంటి నీటి వనరుల కూడా అంతంత మాత్రమేంగానే ఉన్నాయి. ఇలా చేయడం ద్వారా సరిహద్దు గ్రామాలలో మానవ నివాసాలు ఉన్న ప్రాంతాలలో పులులు నిరోధించేందుకు సహాయపడతాయి. కానీ ఇవి ఎక్కువ లేకపోవడంతో గ్రామాలమీదకు వస్తున్నాయి. అటవీశాఖ అధికారులు క్రూర మృగాలు సంచరించే ప్రాంతాలపై పూర్తిస్థాయిలో నిఘాఉంచాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఎప్పటికప్పుడు సిసి కెమెరాలను ద్వారా పర్యవేక్షించడం ద్వారా మనుషులపై దాడులు నివారించడంతో, వాటికి అవసరమైన ఆహారపదార్థాలను అడువుల్లో అందుబాటు ఉండాల్సిన బాధ్యత అటవీశాఖ ఉంది. అడవులలో జంతు అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన శిక్షలతో పాటు అడవులలో పర్యటనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

---

మహారాష్ట్ర

# లోగుట్టు..

**ఎ.వి.వి ప్రసాద్**

ఔనంటే కాదనిలే, కాదంటే ఔననిలే.. రాజకీయ నాయకులకు కూడా ఇది వర్తిస్తుందనే చెప్పాలి. ఫలానావారితో తనకు శత్రుత్వం లేదనో, లేకఫలానా వారితో చేతులు కలుపుతాననో ఎవరైనా పదేపదే అంటే వారు కచ్చితంగా 'తీపి పూత మాత్రలు' తిని పిస్తున్నారనే అర్థం చేసుకోవాలి. ఇప్పుడు అలాంటి చర్చల్లో నానుతున్న నేత శరద్‌పవార్. ప్రధానమంత్రి అయ్యేందుకు అర్హత దేశంలో తనకు మాత్రమే ఉన్నదనుకొంటున్న పవార్, ఆ మార్గంలో చాలాసార్లు పావులు కదిపారు. అయితే ప్రతిసారి భంగపడుతూనే ఉన్నారు. ఆయన ఎన్సీపి అనే పార్టీని నడుపుతున్నది కూడా దానికోసమే. మహారాష్ట్రలో ఆయనకు గణనీయమైన ప్రజాదరణే ఉన్నా, జాతీయ స్థాయిలో ప్రధాని పదవి సాధించడానికి అది చాలకపోవడంతో కనీసం రాష్ట్రపతి అయినా అయితే బాగుంటుందనే ఆలోచనతో కనిపిస్తున్నారు. బిజెపిని సమూలంగా పెకలించివేయాలనే అభిప్రాయంతో గతంలో కనిపించిన పవార్, ఇప్పుడు ఆ పార్టీతో కలిసి నడవడానికి సిద్ధపడుతున్నారంటే దాని పరమార్థం ఏమిటో తెలికగానే అంచనా వేయవచ్చు. తాను ఎంతో బలంగా పెంచాననుకుంటున్న ఎన్సీపీని అజిత్‌పవార్ రెండు ముక్కలు చేసి తన వద్దనున్న మెజారిటీ ముక్కతో కలిసి బిజెపికి అండగా నిలబడడంతో ఇది పవార్ కొత్త వ్యూహమా? అనే సందేహాన్ని కూడా చాలా మంది వెలిబుచ్చారు. మూడు వంతుల మంది ఎమ్మెల్యేలను తనతో తీసుకొని బిజెపితో చేతులు కలిపారు అజిత్. అజిత్ అలా ఎందుకు చేశారో తనకు తెలియదనీ, పార్టీలో చీలిక తెచ్చిన అజిత్ చాలా తప్పు చేశారనీ వ్యాఖ్యానించిన శరద్‌పవార్ ఆయనను పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించలేదో తెలియదు. పోనీ తమదే అసలైన ఎన్సీపీ అని ప్రకటించుకొన్న అజిత్ కూడా శరద్‌పవార్ జోలికి పోకుండా తమ మార్గదర్శి ఇప్పటికీ ఆయనే అంటూ ప్రశంసల జల్లుకురిపించారు. ఇది నిజంగా చోద్యమే. ఎన్సీపీలోని చీలిక వర్గంతో కలిసి బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో చేరిన అజిత్ డిప్యూటీ సిఎం పోస్టుతోపాటు తన అనుచరులందరికీ కీలకమైన పదవులు కూడా సాధించారు. అటువంటి ఏ సందర్భంలో కూడా అజిత్‌ను శరద్‌పవార్ నిశితంగా విమర్శించకపోవడం గమనించవలసిన అంశం. తన సోదరుని కుమారుడనే అభిమానమో, లేక మరొకటో గాని మొత్తానికి అజిత్ ఆకాంక్షలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి. అందుకు పరోక్షంగానైనా శరద్‌పవార్ ఆశీస్సులున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. శరద్‌పవార్ బిజెపికి ప్రత్యక్షమద్దతు ఇస్తే అది ఆయన ప్రతిష్టను బంగాళా ఖాతంలో కలుపుతుంది గనుక, అజిత్‌ను ముందుకు కదిపి ఆయన వినోదం తిలకిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. శరద్‌పవార్ గతవారం మూడు పర్యాయాలు అజిత్‌పవార్‌తో భేటీ అయినట్లుగా వచ్చిన



శరద్‌పవార్

వార్తలు రెండు గ్రూపులలోగాని కార్యకర్తలను అయోమయంలో పడేస్తున్నాయి. బిజెపితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఒకవంక చెబుతూనే, మరోవంక ఆయా పార్టీల ముఖ్యులతో పవార్ చర్చలు జరుపుతున్నారన్నది కూడా బహిరంగ రహస్యమే. సాధారణ కార్యకర్తలు సైతం ఆశ్చర్యపోయేవిధంగా పవార్ కదలికలు సాగుతున్నాయి. ఏ ఎన్నికలొచ్చినా ఈ పరోక్షమద్దతే కీలక పాత్ర వహిస్తోంది. 2024లో మార్పు తీసుకురావడంపైనే తామంతా దృష్టి పెట్టి పనిచేస్తున్నామని చెబుతున్నారు. రాష్ట్రపతి పదవి ఇవ్వడానికి బిజెపి అంగీకరించని పక్షంలో, కీలకమంత్రి పదవులైనా ఇవ్వాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. పుణేలోని ఓ వ్యాపారి నివా సంలో శరద్, అజిత్‌లు గత శనివారం నుంచి మూడుసార్లు రహస్యంగా భేటీ అయ్యారని తెలుస్తోం ది. ఒక కుటుంబ పెద్దగా మాత్రమే అజిత్‌తో తాను మాట్లాడుతాననీ, అంతకుమించిన అవగాహన ఏదీ తామిద్దరిమధ్య లేదనీ పవార్ అంటున్నారు. పైకి కనిపించే కథ అలాగే ఉన్నా, లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ఘనవిజయం సాధించడానికి పవార్ రూపొందించిన వ్యూహంలో భాగంగానే కథ అంతా నడుస్తున్నదని కూడా భావించవలసి వస్తుంది. అజిత్‌తో పవార్ 'రహస్య' చర్చల ప్రభావం క్రమంగా మిగిలిన పార్టీలపై కూడా పడుతోంది. ఎంవిఎ (మహా వికాస్ అఘాడి)లో భాగస్వాములైన పవార్ నాయకత్వంలోని ఎన్సీపి, ఉద్ధవ్ నాయకత్వంలోని శివసేనలు తమ నుంచి మరికొందరు సభ్యులు జారిపోకుండా జాగ్రత్త పడుతున్నట్లు కూడా కనిపిస్తోంది. అసలే ఉద్రిక్తంగా మారుతున్న రాజకీయాలు మరింత అయోమయానికి గురి చేస్తున్నాయి. తాను బిజెపికి దూరం అంటూనే పవార్ మరింత దగ్గరగా జరుగుతున్నారనే విమర్శలు అందుకే ఎక్కువవుతున్నాయి. కొత్తగా ఏర్పడిన 'ఇండియా' కూటమిలో కూడా పవార్ పట్ల అపోహాలు పెరుగుతున్నాయి. ఆయన ప్రత్యక్షంగాని, పరోక్షంగాగని బిజెపికి మద్దతు ఇస్తే కూటమి బలహీనపడుతుందనే అభిప్రాయం వినబడుతోంది. త్వరలో జరిగే మూడో సమావేశంలో పవార్, కేజ్రీవాల్ మొదలైన తటస్థ నేతలపై కూటమి ఒక గట్టి నిర్ణయం తీసుకోవచ్చని కూడా భావిస్తున్నారు. పవార్, కేజ్రీవాల్‌ను కూటమి నుంచి బయటకు తేవడం బిజెపి వ్యూహంలో భాగం కావచ్చు. ప్రధాని మోడీని ఒకరోజు విమర్శించడం, మర్నాడు సానుకూలంగా వ్యవహరించడంతో పవార్ వ్యూహమేమిటో తెలియక ఆయన వర్గం, అజిత్ వర్గం కార్యకర్తలు కూడాతలలు పట్టుకొంటున్నారు. రాజకీయాలు వేరయినా తాము ఒకే కుటుంబమనే అభిప్రాయం అందరిలో కలిగించ డానికి అటు శరద్, ఇటు అజిత్ కూడా ప్రయత్నిస్తున్నారనీ, దీనిని బట్టి అజిత్ మాదిరిగానే శరద్‌పవార్ కూడా బిజెపికి పరోక్షంగానైనా మద్దతు ఇస్తున్నారనే అభిప్రాయమే సర్వత్రా వ్యక్తమవుతోంది. ●

---

అమెరికా

# ట్రంప్‌ను వెంటాడుతున్న జార్జియా కేసు

**గన్ని మోహన్**

అమెరికా మాజీ అధ్యక్షుడు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం అయినప్పటినుంచి ఆయన్ను కేసులు వెంటాడుతున్నాయి. ఒకసారి కోర్టులో లొంగిపోయి విడుదలయినా మళ్లీ మరో కేసు ఆయన్ను వెంటాడుతోంది. ట్రంప్ ఎన్నికల్లో పోటీచేస్తానని ప్రకటించినప్పటి నుంచీ ఆయనపై ప్రత్యర్థులు పోలీస్ జాగిలాల మాదిరిగా వెంటపడి తరుముకుంటున్నట్లే కనిపిస్తోంది. తాజాగా 2020లో జార్జియా ఎన్నికల ఫలితాలను చెల్లనివిగా చేసేందుకు కుట్రలుచేసారన్న అభియోగాలపై ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఈకేసుకు సంబంధించి ఆయన ఫుల్టన్ కౌంటీ జైలుకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈనెల 25వ తేదీలోపు ఆయన లొంగిపోవాలని ఇప్పటికే జ్యూరీ ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని షురూచేసుకున్న డొనాల్డ్ ట్రంప్ తనదైనశైలిలోప్రచారానికి దూసుకుపోతున్నారు. జార్జియా ఎన్నికలకు సంబంధించి ట్రంప్‌తోపాటు మరో 18మందిని ఈకేసులో నిందితులుగా నమోదు చేసారు. ఫుల్టన్ కౌంటీ జిల్లా అటార్నీ ఫానివిల్లిస్ ట్రంప్‌తోపాటు మరో 18మంది కూడా ఈనెల 25వ తేదీలోపు లొంగిపోవాలని ఆదేశాలుజారీచేసారు. ఇందుకు సంబంధించి ట్రంప్ తరపు న్యాయవాదులు, జడ్జి విల్లిస్‌పరంగా ఉన్న ప్రాసిక్యూటర్లు ఆయన లొంగిపోయే గడువును మరోవారం పెంచేందుకు చర్చలు జరుపుతున్నారు. ఈనెల 25వ తేదీ కాకుండా మరో వారంరోజులకుపైబడి గడువు పొడిగించేవిధంగా ఇరుపక్షాలమధ్య ఇపుడు పతాకస్థాయిలో చర్చలుజరుగుతున్నాయి. ఒపక్క లొంగిపోవాలన్న ఉత్తర్వులు తనను వెంటాడుతున్నా ట్రంప్‌మాత్రం జంకూగొంకూలేకుండా తనదైనశైలిలో తన అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటూ పోతున్నారు. అయితే ఈలోపు మళ్లీ ఆయన నిర్ణయం మార్చుకున్నా ఆశ్చర్యపోనవసరంలేదు. మొత్తం 91 అభియోగాలను ట్రంప్ ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిపైనా వేరువేరుగా కేసులు నడుస్తున్నాయి. ఇపుడు రానున్న ప్రాసిక్యూషన్ కేసులో కూడా ఆయన జార్జియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాలను తారుమారుచేసే కుట్రలుచేసారని, జార్జియా లెక్కింపు చెల్లదన్నట్లు నిరూపించేందుకు అక్రమ మార్గాలు అనుసరించారన్నది ప్రధాన అభియోగం. జార్జియా కేసుకు ముందే ఆయన మరో మూడు కేసులు ఎదుర్కొన్నారు. వీటిలో ఒక మోడల్ అయితే తనపైలైంగిక దాడిచేసారన్నది జార్జియా కేసులోట్రంప్‌తోపాటు 19మంది వ్యక్తులు కూడా 2020 ఎన్నికలను చెల్లనివిగా చేసేందుకు కుట్రలుచేసారని ఏకైక అభియోగం. ఫుల్టన్ కౌంటీ షరీఫ్‌పాట్ లాబట్ అయితే ట్రంప్ ఇతర నిందితులనుంచి ముందు వేలిముద్రలు తీసుకోవాలని చూస్తుంటే వచ్చే ఆరునెలల్లోపే ఈకేసు విచారణను పూర్తి చేయాలని జడ్జి విల్లిస్ భావిస్తున్నారు. అదే జరిగితే జార్జియా పరిధిలో మొట్టమొదటిసారి ఒక అమెరికా మాజీ అద్యక్షుడిని ప్రాసిక్యూషన్‌చేసే కేసు నమోదైనట్లు రికార్డు సాధించినట్లవుతుంది. అలాగే విల్లిస్ కూడా మొట్టమొదటి ప్రాసిక్యూటర్‌గా నమోదవుతారు.



ట్రంప్

కేవలం ఈకేసులే కాకుండా అమెరికా చట్టసభ భవనంపై రిపబ్లికన్ మద్దతుదారులు దాడిచేసి విధ్వంసం చేసిన కేసును కూడా ఎదుర్కొన్నారు. అలాగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ఎన్నికయ్యేందుకు రష్యా ఇంటెలిజెన్స్ సేవలు కూడా విస్తృతంగా పనిచేసాయన్న అభియోగాలు కూడా ఆయనపై నమోదయ్యాయి. రిపబ్లికన్ల అభ్యర్థిగా ఆయన మళ్లీ ఎన్నిక కావాలంటే ప్రచారంలో ఆయనకున్న ప్రాధాన్యం కూడా చూడాల్సి ఉంటుంది. ప్రజల్లో రిపబ్లికన్ల పట్ల ఉన్న ధోరణులు కూడా కొంత ప్రభావితంచేస్తాయి. ఇక అన్నింటికంటే అధ్యక్షభవనం నుంచి అత్యంత రహస్యపత్రాలను తీసుకెళ్లారనే అభియోగాలుకూడా ఉన్నాయి. మొట్టమొదటి కేసు ఆయనపై న్యూయార్క్ బిజినెస్ డాక్యుమెంట్లకేసు ఒకటి ఉంది. వచ్చే ఏడాది మార్చిలో ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత మేనెలలో ఈ రహస్యపత్రాల బహిర్గతం కేసుకూడా విచారణకు రావాల్సి ఉంటుంది. ఇపుడున్న ఫెడరల్‌క్రిమినల్‌కేసుల్లోట్రంప్ పాత్ర రుజువైతే దీర్ఘకాలిక శిక్షలు కూడా ఉంటాయి. గరిష్టమైన జరిమానా కూడా విధిస్తారని అమెరికా న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. కనిష్టంగా ఐదేళ్ల జైలు ఉంటుందని అయితే ఇతర నిందితులవలే కాకుండా పెరోల్‌కు అర్హులవుతారు. ట్రంప్ తరహాలోనే గతంలో సోషలిస్టుపార్టీ నామినీ యూగెన్ డెబ్స్‌నుప్రాసిక్యూట్‌చేసారు. విద్రోహకార్యకలాపాల చట్టంపరిధిలో ఆయన్ను మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకించారని విచారణచేసారు. ట్రంప్‌కు ఉన్న సానుకూలం అంశం ఏమిటంటే రాష్ట్రం బయట ఉన్న వ్యక్తులను అనుమానితులను అరెస్టుచేసేందుకు వీలులేదు. ఈ వెసులుబాటుఉన్నాకూడా బయటున్నంత మాత్రాన ఫెడరల్ అధికారులు అనుమానితులు దేశంలో ఎక్కడఉన్నా అదుపులోనికి తీసుకునేవెసులుబాటు ఉండటంతో ట్రంప్ ఒకవేళ జార్జియాకు బయట ఉన్నప్పటికీ అవసరంఅనుకుంటే న్యాయమూర్తి అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీచేసేప్రమాదం కూడా లేకపోలేదు. ఇపుడుట్రంప్‌పై కొలంబియా, ఫ్లోరిడా, ప్రస్తుత కేసు ఫుల్టన్ కౌంటీ జార్జియా, న్యూయార్క్ కౌంటీ అక్కడే మరోసివిల్‌కేసులు కూడా ఉన్నాయి. అలాగే న్యూయార్క్ సుప్రీంకోర్టులోకూడా ట్రంప్ మరో సివిల్ కేసును ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన చరిత్ర కలిగిన నాయకులే కావాలని ప్రతిపౌరుడు కోరుకుంటారు. అమెరికాఫస్ట్, అమెరికన్లే ఫస్ట్ అనేనినాదంతో అధికారంలోకివచ్చిన తర్వాతట్రంప్ తర్వాత ఎన్నికల్లోఘోరంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. నల్లజాతీయుల నిరసనలతోపాటు, రహస్యపత్రాలను బహిర్గంచేసిన కేసు, ఎన్నికలు ఫలితాలు తారుమారుచేసేందుకు కుట్రలు వంటివి ప్రధానంగా ఆయన ఎదుర్కొంటున్న కీలక కేసులు. వీటి నుంచే ఆయన ముందు బయటపడాలి. అందుకే ఇపుడు ఒపక్కఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటూనే మరోపక్క ఈకేసులనుంచి బయటపడే వ్యూహాలను ట్రంప్ అమలు చేయాల్సిందే. ●

---

# వ్యవసాయరంగంపై కృత్రిమ మేధ ప్రభావం

**ఎన్.సీతారామయ్య**

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి వ్యవసాయ రంగం దేశానికే వెన్నుముక వంటిది. అటువంటి వ్యవసాయ రంగం నేడు సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కుతుంది. వ్యవసాయరంగంలో మొదట నాగలిపోయి ట్రాక్టర్ వచ్చినప్పుడు యంత్రాలు సాగు చేస్తాయా? అన్నవాళ్లున్నారు. ట్రాక్టర్లకు హార్వెస్టర్లు, స్ప్రేయర్లు, ఇప్పుడు డ్రోన్స్లూ తోడవడంతో రైతులు ఈ పద్ధతులకు అలవాటు పడ్డారు. ఆధునిక యంత్ర పరికరాల రాకతో వ్యవసాయ రంగం నేడు కొంత పుంజుకున్నది. కానీ తర్వాతి తరాలు మాత్రం వ్యవసాయం అంటే అమ్మో అంటున్నారు. ఇలాంటి సమయం కృత్రిమ మేధ సాంకేతికతలు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తెరపైకి వచ్చింది. వ్యవసాయ రంగంపైనా దీని ప్రభావం నేడు చూపుతున్నది. ఇప్పటికే కొన్ని కృత్రిమ మేధ సాంకేతికత ఆధారిత పరికరాలు అందుబాటులోకి వచ్చాయి వ్యవసాయ రంగంలోకి. దీనివల్ల రైతులకు ఏం మేలు జరుగుతుంది? వ్యవసాయ రంగానికి అంతిమంగా వచ్చేది లాభమా? నష్టమా? అన్న చర్చ సాగుతోంది. మనదేశ స్థూల జాతీయోత్పత్తిలో ఇప్పటికీ వ్యవసాయం వాటా దాదాపు యాభై శాతంపైనే ఆధారపడి ఉన్నది. కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. అయితే రుతుపవనాలు, మార్కెట్ పరిస్థితులు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించకపోవడం వంటి అనేక కారణాలతో వ్యవసాయం ఇప్పటికీ ఆశలజూదంగానే మిగిలిపోయింది. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని విస్తృతపరిచి రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలని తలచి వ్యవసాయరంగానికి అనేక రకరకాల పథకాలు పెట్టి తద్వారా లాభాలు చేకూరుస్తున్నప్పటికీ వ్యవసాయం అనేది అంత లాభసాటిగా ఉండడం లేదు. ఈ కారణంగానే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు డ్రోన్లు, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీల వాడకం మొదలైంది. అయితే గత యేడాది విడుదలైన 'చాట్ జిపిటి' ఈ ప్రస్థానాన్ని ఒక అడుగు ముందుకు తీసుకెళ్లిందని చెప్పాలి. మైక్రోసాఫ్ట్‌కు చెందిన అజ్యూర్ ఓపెన్ ఎఐ సర్వీస్ ద్వారా చాట్ జిపిటి ఆధారంగా తయారైన జుగల్ బందీ, చాట్‌బొట్ వీటిలో ఒకటి. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వేర్వేరు సంక్షేమ, సహాయ పథకాల వివరాలను అందిస్తుంది సాఫ్ట్‌వేర్. వాట్సాప్ ద్వారా కూడా అందుకోగల ఈ చాట్‌బోట్ ఇంగ్లీషులో ఉన్న ప్రభుత్వ సమాచారాన్ని పది భాషల్లోకి అనువదించి మరీ రైతులకు అందిస్తూండటం విశేషం. చాట్ జిపిటి వంటి కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్‌లకు వ్యవసాయంతో ఏం పని?అని చాలా మంది అనుకోవచ్చు. కానీ దీని చేరికతో సాగు అన్ని రకాలుగా మెరుగవుతుందన్నది నిపుణుల అంచనా. సమాచారం ఎంత ఎక్కువగా ఉన్నాసెకన్లలో దానిని విశ్లేషించి రైతులకు ఉపయోగపడే కొత్త సమాచారాన్ని అందించగలగడం దీనితో సాధ్యం. నీరు, ఎరువులు, కీటకనాశనుల వంటి వనరులను అవసరమైనంత మాత్రమే వాడేలా చేయడం, పంట దిగుబడులు పెంచడం కోసం తోడ్పడగలదు. ఎప్పటికప్పుడు మారిపోయే వాతావరణాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని తగిన సలహా సూచనలు ఇవ్వగలదు. వందేళ్ల వాతావరణ సమాచారం, మట్టికూర్పు, పంటకు ఆశించే చీడపీడలన్నింటిని పరిగణనలోకి తీసుకుని వేసిన పంట ఎంత బాగా పండుతుంది అని కచ్చితంగా చెప్పగలదు. దీన్నే అంచనా విశ్లేషణ అంటారు. ఒకవేళ నష్టం జరిగే అవకాశముంటే దాన్ని వీలైనంత తగ్గించుకునే సూచనలు అందుతాయి. పరిస్థితులు, అవసరాలకు తగ్గట్టుగా సూచించగలదు. వేర్వేరు మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించి విశ్లేషించడం, సొంతంగా పంటల తాలూకు సిమ్యులేషన్లు తయారు చేసుకుని అత్యున్నత సాగు పద్ధతులు, పంటలను అంచనా వేయడం సాధ్యమవుతుంది. దీనిద్వారా పంట దిగుబడులు, వ్యవసాయరంగ ఉత్పాదకత గణనీయంగా పెరిగే అవకాశం ఏర్పడుతుంది. ప్రిసిషన్ అగ్రికల్చర్ అనగా జనరేటివ్ ఏఐ ద్వారా వ్యవసాయంలో వ్యర్థాలను గణనీయంగా తగ్గించగల ప్రిసిషన్ వ్యవసాయంలో సాధ్యమవుతుంది. ఉదాహరణకు పంట పొలం మొత్తం తిరిగే డ్రోన్లు కలుపును గుర్తిస్తే అతి తక్కువ కలుపు నాశనులతో వాటిని తొలగించే ప్లాన్‌ను ఏఐ అందివ్వగలదన్న మాట. అలాగే ఏయే మొక్కలకు నీరు అవసరం? వేటికి ఎండ కావాలన్న, సూక్ష్మ వివరాలను కూడా ప్రిసిషన్ అగ్రికల్చర్ ద్వారా గుర్తించి అందించవచ్చు. ఉపగ్రహ ఛాయా చిత్రాలు, వాతావరణ సమాచారం, మట్టికూర్పు, వంటివన్నీ పరిగణించడం ద్వారా చేసే ప్రిసిషన్ అగ్రికల్చర్ ద్వారా ఖర్చులు తగ్గుతాయి. దిగుబడులు పెరుగుతాయి. వాతావరణ మార్పుల నేపథ్యంలో కరవు, కాటకాలు, వరదల వంటివి పెరిగాయి. ఈ ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మనగలిగిన కొత్త వంగడాల అవసరం పెరిగింది.



**నిప్పు, విద్యుత్, ఎలాగైతే మానవజాతి అభివృద్ధిని కీలక మలుపులు తిప్పాయో అలాగే కృత్రిమేధ కూడా అన్ని అంటారు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్. మనిషి యంత్రమూ చేయీచేయీ కలిపి ఆడుతూ పాడుతూ పనిచేసే రోజులు వచ్చేశాయంటా రాయన. కృత్రిమమేధ సాయంతో యంత్రాలు ఇప్పుడు చదవగలవు, రాయగలవు, మాట్లాడగలవు. మనిషి చేసే ఎన్నో పనుల్ని అవి చేయగలుగుతున్నాయి. కాబట్టి వాటికి ఆ పనులు అప్పజెప్పి మనుషులు అంతకన్నా పైస్థాయిలో సృజనాత్మకత, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరమైన పనులు చేసుకోవాలన్నది నిపుణుల సూచన. అంటే ఇక ముందు ఎఐ అన్ని రంగాల్లోనూ మనకి కుడిభుజంగా మారనుందన్నమాట. ఏదిఏమైనా ఈ కృత్రిమ మేధ సాంకేతికత పద్ధతి ద్వారా అయినా మనదేశానికి వెన్ను ముక అయిన రైతన్నకు వ్యవసాయం లాభసాటిగా జరగాలి, రైతులకు వ్యవసాయంలో నష్టం వచ్చినా ఆత్మహత్యలు జరగకూడదు. రైతు కుటుంబాల్లో మరింతగా అభివృద్ధి జరగాలి.**

సంప్రదాయ పద్ధతుల్లో జరిగే పరిశోధనల ద్వారా ఈ వంగడాల సృష్టికి కూడా కాలం పడుతుంది. కానీ జనరేటివ్ ఏఐను ఉపయోగిస్తే అధిక దిగుబడులిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకోగల వంగడాలను వేగంగా సృష్టించడం సాధ్యమని నిపుణులు చెప్తున్నారు. జన్యు సమాచారాన్ని విశ్లేషించి ఏ రకమైన జన్యువులను తొలగిస్తే, చేరిస్తే లాభదాయకమో ఈ కృత్రిమ మేధ సాంకేతికతలు వేగంగా గుర్తించగలవు. ఇప్పటికే బెంగళూరుకు చెందిన ఒక కంపెనీ సిద్ధం చేసిన కిసాన్ ఎఐ (కిసాన్ జిపిటి) ఇప్పటికే పది భారతీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు సంబంధిత కార్యక్రమాలు, పథకాల వివరాలను అందిస్తోంది. దీంతోపాటే దిగుబడులు, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవసరమైన సలహా, సూచనలు ఇస్తోంది. ప్రతినెలా కనీసం 40వేల మంది రైతులు కిసాన్ ఎఐ ద్వారా లబ్ధి పొందుతున్నట్టు, దాన్ని అభివృద్ధి చేసిన ప్రతీక్ దేశాయ్ తెలిపారు. డిజిటల్ గ్రీన్ పేరున్న అంతర్జాతీయ సంస్థ గూయీ ఎఐతో జట్టుకట్టి వాతావరణ మార్పులను తట్టుకునేలా రైతులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూండగా ఒడిశా వ్యవసాయశాఖ అమాకృష్ ఎఐ ద్వారా పంటల నిర్వహణలో రైతులకు సమాచారం అందిస్తోంది. ప్రభుత్వ పథకాల వివరాలు, నలభైకు పైగా వాణిజ్య, సహకార బ్యాంకులు రైతులకు అందించే రుణ పథకాల వివరాలను ఈ చాట్‌బోట్ ద్వారా అందిస్తోంది. ఇప్పటికే మిర్చి, పసుపు, పరికరాలు మిర్చి, పసుపు పంటల్లో నాణ్యతను తేల్చేందుకు కృత్రిమ మేధ ఆధారిత పరికరాలను ఇప్పటికే వినియోగిస్తున్నారు. ఈ పంటలు ఏవైనా తెగుళ్లకు గురయ్యాయా? వాటిలోని రసాయనాల శాతం, రంగు, తేమ శాతం వంటి వాటిని నిమిషాల్లో తేల్చేస్తున్నారు. ఈ అంశాల ఆధారంగా మిర్చి, పసుపు పంటలకు గ్రేడింగ్ ఇస్తున్నారు. నిప్పు, విద్యుత్, ఎలాగైతే మానవజాతి అభివృద్ధిని కీలక మలుపులు తిప్పాయో అలాగే కృత్రిమేధ కూడా అన్ని అంటారు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్. మనిషి యంత్రమూ చేయీచేయీ కలిపి ఆడుతూ పాడుతూ పనిచేసే రోజులు వచ్చేశాయంటారాయన. కృత్రిమమేధ సాయంతో యంత్రాలు ఇప్పుడు చదవగలవు, రాయగలవు, మాట్లాడగలవు. మనిషి చేసే ఎన్నో పనుల్ని అవి చేయగలుగుతున్నాయి. కాబట్టి వాటికి ఆ పనులు అప్పజెప్పి మనుషులు అంతకన్నా పైస్థాయిలో సృజనాత్మకత, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరమైన పనులు చేసుకోవాలన్నది నిపుణుల సూచన. అంటే ఇక ముందు ఎఐ అన్ని రంగాల్లోనూ మనకి కుడిభుజంగా మారనుందన్నమాట. ఏదిఏమైనా ఈ కృత్రిమ మేధ సాంకేతికత పద్ధతి ద్వారా అయినా మనదేశానికి వెన్ను ముక అయిన రైతన్నకు వ్యవసాయం లాభసాటిగా జరగాలి, రైతులకు వ్యవసాయంలో నష్టం వచ్చినా ఆత్మహత్యలు జరగకూడదు. రైతు కుటుంబాలు మరింతగా అభివృద్ధి జరగాలి. ●

20-08Pg5EXMNWJQE:Layout 1 1/1/02 6:47 AM Page 1



## కొవిడ్ తర్వాత యువతలో ఆకస్మిక మరణాలెందుకు?

# కారణాలపై ఐసిఎంఆర్ అన్వేషణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారత్‌తో పాటు పలు దేశాల్ని తీవ్రంగా కుదిపేసిన కొవిడ్ మహమ్మారి ప్రభావం బాగా తగ్గినా ఇంకా మరణాలు మాత్రం ఆగడం లేదు. ముఖ్యంగా యువతలో పెరుగుతున్న ఆకస్మిక మరణాలు పలు దేశాల్ని కలవరపెడుతున్నాయి. గతంలో కొవిడ్ బారినపడి కోలుకున్న యువతలో ఆకస్మికంగా మరణాలు చోటు చేసుకోవడం వారి కుటుంబాల్లో విషాదం నింపుతోంది. అలాగే దేశంలో ఇలాంటి కేసులు కూడా పెరుగుతుండడంతో కేంద్రం దీనిపై దృష్టిసారిస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) భారత్‌లో కొవిడ్ తర్వాత యువకుల ఆకస్మిక మరణాలకు కారణాన్ని అర్థం చేసుకోవడానికి రెండు అధ్యయనాలను నిర్వహిస్తోంది. ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహ్ల్ 18 నుంచి 45 సంవత్సరా వయస్సు గల వ్యక్తుల్లో చోటు చేసుకుంటున్న మరణాలను పరిశీలిస్తున్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన డబ్ల్యూహెచ్ఒ సదస్సులో మాట్లాడుతూ ఎలాంటి కారణాలు లేకుండా మరణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఎలాంటి తక్షణ కరణాలులేకుండా దేశంలోని యువతలో చోట చేసుకుంటున్న మరణాలపై ఐసిఎంఆర్ రెండు అధ్యయనాలు చేస్తుంది. ఈ అధ్యయనాలు కొవిడ్-19 వ్యాప్తి పరిణామాలను అర్థం చేసుకోవడంలో సహాయపడతాయని ఐసిఎంఆర్ చెబుతోంది. ఈ కారణాలు తెలిస్తే రాబోయే మరణాలను నిరోధించే అవకాశం ఉంటుందని ఐసిఎంఆర్ చెబుతోంది. ఎలాంటి ఇతర తీవ్ర వ్యాధులు లేకుండా చోటు చేసుకుంటున్న ఆకస్మిక మరణాలపైనే ఈ అధ్యయనాలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఐసిఎంఆర్ ఢిల్లీ ఎయిమ్స్‌లోని 50 ఇలా మరణించిన మృతదేహాలపై అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం 100 మృతదేహాలపై ఈ అధ్యయనాలు చేయాలని ఐసిఎంఆర్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ శవాల పోస్టుమార్టం రిపోర్టులను, కొవిడ్ తర్వాత పరిస్థితులతో పోల్చి చూడడం ద్వారా కరణాలు తెలుసుకుంటున్నట్లు ఐసిఎంఆర్ చెబుతోంది. కొవిడ్ తర్వాత యువతలో ఆకస్మిక మరణాలలో మానక శరీరాల్లో చోటు చేసుకున్న మార్పుల్ని కూడా తెలుసుకుంటోంది. మరో అధ్యయనంలో గత యేడాదిలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సులో ఆకస్మిక మరణాల డేటాను తీసుకునిఁ, వారు ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఏం జరిగిందో తెలుసుకుంటున్నారు.

## ఆయుష్మాన్ భారత్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసలు



**గాంధీనగర్, ఆగస్టు 19:** గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన జీ20 సదస్సు ఆరోగ్య శాఖ మంత్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా.టెడ్రోస్ అధనం ఘెబ్రేయేసుస్ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కొనియాడారు. జీ20 సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సును ఇంతటి స్థాయిలో నిర్వహిస్తున్నందుకు ముందుగా భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యం విషయంలో భారతదేశం అనుసరిస్తోన్న విధానాలను కొనియాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రశంసలు కురిపించారు. నేనొక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌కి వెళ్లాను. అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కనీసం వెయ్యి గృహాల వరకు సేవలందిస్తుండడం చూసి ఆశ్చర్యపోయాను. గుజరాత్‌లోని టెలి మెడిసిన్ సౌకర్యం కూడా చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది., వైద్య రంగంలో డిజిటల్ సేవలు ఒక విప్లవాత్మక మార్పుని చెబుతూ జీ20 సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి మన్సుఖ్ మండవియా మాట్లాడుతూ ఈ సమావేశాలకు సుమారు 70 దేశాల నుంచి ఆరోగ్యశాఖ మంత్రులు, ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. జీ20 ప్రెసిడెన్సీ సదస్సు ద్వారా భారతదేశంలో మేము అవలంబిస్తున్న ఆరోగ్య విధానాల గురించి ప్రజలకు తెలియచేశామని మోడీ ప్రభుత్వం ఆరోగ్యానికి ఏ స్థాయిలో ప్రాధాన్యత నిచ్చిందో చెప్పే ప్రయత్నంచేశారు. ఆగస్టు 17న మొదలైన ఈ సమావేశాలు ఆగస్టు 19 వరకు విజయవంతంగా జరిగాయి. ఈ సమావేశం ప్రధానంగా మూడు అంశాలపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. అత్యవసర ఆరోగ్య సమస్యల నివారణ, యాంటీ మైక్రో బయాల్ రెసిస్టెన్స్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిస్థి తులకు తగ్గట్టుగా స్పందించి సిద్ధపడడం, సురక్షితమైన, ప్రభావవంతమైన, నాణ్యమైన సేవలందించే విధంగా ఫార్మసీరంగాన్ని బలోపేతంచేయడం గురించి ప్రస్తావించినట్లు తెలిపారు.

## రతన్ టాటాకు 'ఉద్యోగరత్న' పురస్కారం

**ముంబయి, ఆగస్టు 19:** టాటాగ్రూప్‌ఛైర్మన్‌రతన్ టాటాకు మహారాష్ట్ర ప్రభుత్వంం ఉద్యోగరత్న' పురస్కారంప్రధానంచేసింది. ముంబయిలోని ఆయన నివాసంలోనే ఆయనకు ఈ పురస్కారం ప్రధానం చేసారు. ఈ కార్య క్రమంలో ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్‌లుపాల్గొని రతన్ టాటా సేవలను కొని యాడారు. ఈ ఏడాది మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఉద్యోగ్‌రత్న అవార్డును టాటాగ్రూప్‌ఛైర్మన్‌కే అందించాలనినిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును మహారాష్ట్రప్రభుత్వం ఈ ఏడాదే ప్రవేశపెట్టింది.



మొట్టమొదటి పురస్కార గ్రహీత రతన్‌టాటా కావడం అదృష్టం అని అన్నారు. ఈపురస్కారం కింద ఒక షాల్, ప్రశంసాపత్రం, మహారాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిసంస్థపరిధిలో ఒక మెమోంటోను అందచేస్తారు. పారిశ్రామిక పితామహుడు రతన్‌టాటా ఆయన స్థాపించిన టాటాగ్రూప్‌తో దేశానికి ఎనలేని సేవలు అందించారని సీఎం ఏక్‌నాథ్‌షిండే పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని స్వీకరించినందుకు ఆయనకు మహారాష్ట్రప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అస్వస్థత కారణంగా ఆదివారం జరిగే ఈ పురస్కారప్రధాన కార్యక్రమానికి రతన్ టాటా హాజరుకాలేనని స్పష్టంచేసారు. అందువల్లనే ఈ పురస్కారాన్ని శనివారం ఆయన నివాసానికి వెళ్లి అందచేసారు. ఉప్పునుంచి ఉక్కువరకూ అన్ని రంగాల్లోను పరిశ్రమలు స్థాపించి సుమారు వందకుపైగా దేశాల్లో టాటాగ్రూప్ విస్తరించింది.

2021-22లో టాటా కంపెనీల సమిష్టి రాబడులు 128 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

## ప్రొఫెషనల్ బైక్ రేసర్ అవతారంలో రాహుల్‌గాంధీ



**లేహ్, ఆగస్టు 19:** కాంగ్రెస్ ఎంపి, పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ బైక్ రేసర్ అవతారం ఎత్తారు. లడఖ్ పర్యటనలో ఉన్న ఆయన బైక్‌పై భారత్,చైనా సరిహద్దులోని పాంగాంగ్ సరస్సుకు బయల్దేరారు. ఓ ప్రొఫెసనల్ బైకర్ ఎలాంటి దుస్తులు, ఉపకరణాలు ధరిస్తారో రాహుల్ అవన్నీ ధరించి బైక్ రైడింగ్ చేశారు. హిమాలయ పర్వతశ్రేణుల్లో రాహుల్ బైక్ విహారం అందరినీ విపరీతంగా ఆకర్షించింది. ఆగస్టు 20వ తేదీ దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి. తన తండ్రి జయంతిని రాహుల్ గాంధీ పాంగాంగ్ సరస్సు వద్ద నిర్వహించనున్నారు. ఇక్కడి పర్యాటక శిబిరంలో రాహుల్ నేడు బస చేయనున్నారు. బైక్ రైడింగ్‌కు ముందు రాహుల్ మీడియాతో మాట్లాడుతూ పాంగాంగ్ సరస్సు రమణీయత గురించి తన తండ్రి చెబుతుండగా విన్నానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ బైక్ రైడింగ్ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పారు. శనివారం రాత్రికి పాంగాంగ్ సరస్సు వద్ద ఉన్న టూరిస్టు క్యాంప్‌లో బస చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఆగస్టు 20న తన తండ్రి మాజీ ప్రధాన ఇరాజీవ్‌గాంధీ జయంతిని రాహుల్ ఈసరస్సు వద్దనే చేసుకుంటారు. గత గురువారం రాహుల్ లేహ్ పర్యటనకు వచ్చారు. తొలుత రెండు రోజలపాటు అక్కడే ఉండాలనిభావించినా ఈనెల 25 వరకూ తన పర్యటనను పొడిగించుకున్నారు. 2019లో 370వ అధికరణం రద్దుచేసిన తర్వాత రాహుల్ లఢక్‌కు రావడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆయన లేహ్‌లోని యువతతో ముచ్చటించారు. సెప్టెంబరు 10న లడాక్ ఆటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కార్గిల్‌ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానిక నేషనల్ కాన్ఫరెన్స్‌పార్టీతో పొత్తుపెట్టు కుంది. ఈ క్రమంలో రాహుల్ లేహ్‌పర్యటనకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పర్యటనలో భాగంగా ఆయన స్థానిక కాంగ్రెస్‌నేతలతో సమావేశాలు నిర్వహిస్తారు.

## ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే ఆ దేశ ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉండాలి



అమెరికా అధ్యక్ష అభ్యర్థి వివేక్ రామస్వామి

**వాషింగ్టన్, ఆగస్టు 19:** రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న తీవ్రస్థాయి ప్రతిష్టంభనకు ముగింపు పలికేలా తన ప్రణాళికను రిపబ్లికన్ నేత వివేక్ రామస్వామి ప్రతిపాదించారు. అందుకోసం రష్యా ఓడిపోకుండా, అమెరికా రిపబ్లికన్ నేత వివేక్ రామస్వామి ప్రతిపాదించారు. అందుకోసం రష్యా ఓడిపోకుండా అమెరికా గెలిచేలా తమ లక్ష్యం ఉండాలని సూచించారు. వివేక్ అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి వ్యక్తి. వివేక్ రామస్వామితో జరిగిన ఇంటర్వ్యూను ఓ పాత్రికేయుడు పోస్టు చేశాడు. అలాగే ఆయన చెప్పిన మాటలను రాసుకొచ్చారు. ఇంటర్వ్యూలో భాగంగా రామస్వామి మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు చెందిన ప్రాంతాలు రష్యా ఆధీనంలో ఉండటానికి అనుమతిస్తానని, నాటోలో ఉక్రెయిన్ చేరకుండా నిరోధిస్తానంటూ తన వైఖరి స్పష్టం చేశారు. అలాగే మాస్కోలో పుతిన్‌ను కలుసుకుంటానని చెప్పారు అని పాత్రికేయుడు వెల్లడించారు. దీనికి వివేక్ స్పందిస్తూ ఈ నిబంధనల కింద నేను ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తాను. చైనాతో ఉన్న సైనిక పొత్తు నుంచి పుతిన్ బయటకు రావాల్సి ఉంటుంది. అలాగే రష్యా ఓడిపోయేలా కాకుండా అమెరికా గెలిచేలా మన లక్ష్యం ఉండాలి అని రామస్వామి ఆ పోస్టుకు బదులిచ్చాడు. అలాగే రామస్వామి మాట్లాడుతూ రష్యా,చైనా సైనిక కూటమి ప్రస్తుతం అమెరికా ఎదుర్కొంటున్న ఏకైక సైనిక ముప్పు అమెరికా, చైనా కంటే హైపర్‌సోనిక్ అణ్వాస్త్ర సామర్థ్యంలో రష్యా ఎంతో ముందుంది. నావికా దళం సామర్థ్యంలో మనకంటే చైనా ముందు వరుసలో ఉంది. దీని గురించి ఎవరూ మాట్లాడటం లేదు. అన్నింటికంటే దారుణ విషయం ఏమిటంటే ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తోన్న సహకారం రష్యాను చైనాకు దగ్గర చేస్తోంది అని బైడెన్ ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. అలాగే ఒకవేళ అధ్యక్షుడినైతే మాస్కోలో పర్యటిస్తానని, చైనాతో సైనిక భాగస్వామ్యం నుంచి రష్యాను బయటకు తీసుకువస్తానని చెప్పారు.

## ఎన్నికలకు ముందే ఇంధన ధరలు తగ్గిస్తున్నామనడం అపోహ

### కేంద్ర మంత్రి హార్దీప్‌సింగ్ పూరి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గిస్తుందనడం అపోహ మాత్రమేనని కేంద్ర మంత్రి హార్దీప్‌సింగ్ పూరి అన్నారు. శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఆజ్‌తక్ జీ20 సమ్మిట్‌లో పూరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు ఇంధన ధరలను తగ్గిస్తారా? అని మీడియా ప్రతి నిధులు ప్రశ్నించగా ఆ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేద న్నారు. అదంతా మీడియా చేసిన ప్రచారమే అన్నారు. ఇంధన ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, కానీ అంతర్జాతీయ ముడిచమురు ధరలు పెరగడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. అంతర్జాతీయ చమురు ధరలు, రవాణా ఖర్చులు, రిఫైనింగ్ వ్యయం, పన్నులు వంటి అనేక అంశాలు ఇంధన ధరలను నిర్దేశిస్తాయన్నారు. ఇలాంటి అంశాలను ప్రభుత్వం ఎలా నిర్వహిస్తుందనే దానిపైనే ఇంధన ధరలు ఆధారపడి ఉంటాయన్నారు. మహమ్మారి అనంతరం 2022లో చమురు ధరలు పెరిగిన సమయంలో ధరలు తగ్గించాలని చమురు సరఫరా చేసే దేశాలను కోరడానికి బదులుగా, ఎక్సైజ్ పన్ను తగ్గించి వినియోగదారులకు ఉపశమనం కల్పించామన్నారు. అంతేకాకుండా బిజెపి పాలిత రాష్ట్రాల్లోప్రభుత్వం ఇంధనంపై వ్యాట్‌ను తగ్గించిందన్నారు. త ద్వారా ధరలు రూ.8 నుండి రూ.11కు తగ్గాయన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపక్ష కూటమి ఇండియాలో ఎందుకు భాగస్వామి అయ్యారో చెప్పాలని నిలదీశారు.



## అమెరికాలో ఆగిన తైవాన్ ఉపాధ్యక్షుడు, రెచ్చిపోయిన చైనా

**బీజింగ్, ఆగస్టు 19:** చైనా, తైవాన్ మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ద్వీపం చుట్టూ బీజింగ్ శనివారం సైనిక డ్రిల్స్‌ను ప్రారంభించింది. తైవాన్ ఉపాధ్యక్షుడు విలియం లాయ్ చెంగ్ తె అమెరికాలో ఆగడమే ఇందు క్కారణం. వేర్పాటు వాదులు, విదేశీ శక్తుల కవ్వింపు చర్యలపై హెచ్చరికగానే ఈ డ్రిల్స్ చేపట్టినట్లు చైనా రక్షణ మంత్రి వెల్లడించారు. శాశ్వత స్వతంత్ర దేశంగా ప్రకటించుకునేందుకు ప్రయత్నిస్తున్న తైవాన్ పశ్చిమదేశాలతో తమ దౌత్యబంధాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల పరాగ్వే పర్యటనకు వెళ్లిన తైవాన్ ఉపాధ్యక్షుడు విలియం లాయ్ మధ్యలో శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ నగరాల్లో ఆగారు. అంతేగాక అమెరికా మీడియా సంస్థ బ్లూమ్‌బర్గ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో తైవాన్ స్వతంత్ర దేశం అని లాయ్ పేర్కొన్నారు. ఇక పర్యాగ్వేలోనూ అమెరికా అధికారులతో ఆయన చర్చలు జరిపారు. అయితే ఈ ద్వీపం తమ దేశంలోని భాగమని చెబుతున్న చైనా లాయ్ పర్యటనపై గుర్రుమంది. ఇది పూర్తిగా అమెరికా, తైవాన్ అధికారిక డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ కలిసి చేస్తున్న రెచ్చగొట్టే చర్యే అని బీజింగ్ మండిపడింది. తమ భూభాగంలోని ప్రాంతాలకు విదేశాలతో సంబంధాలు నెరిపే హక్కు లేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తైవాన్ చుట్టూ సైనిక విన్యాసాలను ప్రారంభించింది. సైనిక బోట్లు, విమానాలను మోహరించింది. సైనికులతో డ్రిల్స్ చేపట్టింది. క్షిపణులను మోసే బోట్లు, యుద్ధ విమానాలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నట్లు బీజింగ్ మీడియా వర్గాలు వెల్లడించాయి.



## వాషింగ్టన్ వైపు దూసుకొస్తున్న కార్చిచ్చు!

**వాషింగ్టన్, ఆగస్టు 19:** ఉత్తర అమెరికా దేశాలను కార్చిచ్చు వణికిస్తోంది. బలమైన గాలుల కారణంగా వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే హవాయి ద్వీపంలో భీభత్సం సృష్టించిన ఈ కార్చిచ్చు ఇప్పుడు అగ్రదేశం అమెరికా రాజధాని వాషింగ్టన్ వైపు దూసుకొస్తోంది. దీంతో వెంటనే ఖాళీ చేయాలని పలు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వాషింగ్టన్‌లోని స్పోకాన్ కౌంటీ సమీపంలో మొదలైన ఈ కార్చిచ్చు కొన్ని గంటల వ్యవధిలోనే 500 నుంచి 3వేల ఎకరాలను విస్తరించింది. బలమైన గాలులే అందుకు కారణమయ్యాయని వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ వెల్లడించాఇంది. దీనివల్ల ఇప్పటికే కొన్ని ఇళ్లు కాలిపోయి ఆస్తినష్టం కూడా సంభవించినట్లు తెలిపింది. దాంతో కౌంటీలోని మెడికల్ లేక్ పట్టణ ప్రజలకు లెవెల్ 3 అలర్ట్ జారీ అయింది. వెంటనే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని దీని అర్థం. ఈ కార్చిచ్చు దూసుకొస్తుండడంతో మెడికల్ లేక్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు, రోగులను తరలించేందుకు ప్రభుత్వం నేషనల్ గార్డ్ ట్రూప్స్‌ను రంగంలోకి దింపింది. ఫోర్ లేక్స్ పట్టణానికి కూడా లెవెల్ 3 ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే స్పోకాన్ కౌంటీలోని 13వేల మంది ప్రజలున్న చెనెయ్ నగరానికి లెవెల్ 2 అలర్ట్ ఇచ్చారు. సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లడానికి సిద్ధంగా ఉండాలని దీనర్థం.

భారీగా నమోదైన ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు, బలమైన గాలులు అగ్నికీలల వ్యాప్తికి కారణమవుతాయని జాతీయ వాతావరణ విభాగం తెలిపింది. కెనడాలో అత్యంత వేగంగా వ్యాపిస్తున్న కార్చిచ్చులు వేలాది మంది ఇతర ప్రాంతాలకు తరలిపోయేట్టు చేస్తున్నారు.

ఈ దేశంలోని నార్త్‌వెస్ట్ టెరిటరీస్‌లో 200పైగా కార్చిచ్చులు రాజుకున్నాయి.



## అటక్ జైలులో నా భర్తకు ప్రాణహాని ఉంది

### ఇమ్రాన్ భార్య బుస్రాబీబీ



**ఇస్లామాబాద్, ఆగస్టు 19:** తోషాఖానా కేసులో దోషిగా తేలిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం పంజాబ్‌ప్రావిన్స్‌లోని అటక్ జైలులో ఖైదీగా ఉన్నారు. లయితే తన భర్త ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఆయనపై విషప్రయోగం జరగవచ్చని ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ ఆందోళన వ్యక్తంచేసారు. ఆయన్ను మెరుగైన వసతులున్న జైలుకు తరలించాలని డిమాండ్‌చేస్తూ పంజాబ్ హోంశాఖకార్యదర్శికి లేఖరాసారు. ఇమ్రాన్‌ను అటక్‌జైలునుంచి రావల్పిండిలోని ఆదియాలకు తరలించాలని సంబంధిత అధికారులను కోర్టు ఆదేశించిన అంశాన్ని కూడా ఆమెగుర్తుచేసారు. సరైన కారణాలు లేకుండా నాభర్తను అటక్‌జైలులో బంధించారని, చట్టప్రకారం ఆయన్ను ఆదియాలా జైలుకు తరలించాలి. ఆయన సామాజిక రాజకీయ హోదా దృష్ట్యా జైలులో బిక్లాస్ సౌకర్యాలు కల్పించాలని, ఇమ్రాన్‌పై గతంలో రెండుసార్లు హత్యప్రయత్నంజరిగిన అంశాన్ని కూడా ఆమె గుర్తుచేసారు. వాటితో సంబంధం ఉన్నవారిని ఇంకా అరెస్టుచేయలేదని ఆయనప్రాణాలకు ఇప్పటికీ ప్రమాదం ఉందని ఆమె అన్నారు. అటక్‌జైలులో ఆయనపై విషప్రయోగంజరిగే అవకాశం ఉందని బుష్రాబీబీ తన లేఖలో ఆందోళన వ్యక్తంచేసారు. ఈనేపథ్యంలో ఇంట్లోమాత్రమే వండిన ఆహారం తినేందుకు ఇమ్రాన్‌కు అనుమతి ఇవ్వాలనికోరారు. జైలు నిబంధనలప్రకారం తన భర్తకు 48 గంటల్లోగా అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అయితే వాటి ఊసేలేదని ఆమె తన లేఖలో ఆరోపించారు. ఆయనకు మెరుగైన సౌకర్యాలు ఎందుకు నిరాకరించారనేదానిపై విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. ఇదిలా ఉండగా జైలులో ఉన్న ఇమ్రాన్‌ను బుష్రాబీబీ ఇటీవలే కలుసుకున్నారు. అనంతరం ఆమెమాట్లాడుతూ దారుణమైన పరిస్థితులమధ్య తనభర్తను ఉంచారని, సిక్లాస్ జైలు సౌకర్యాలు కల్పించారని విమర్శించారు. మరోవైపు ఇమ్రాన్‌ఖాన్‌కు విధించిన శిక్షను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈనెల 22న డివిజన్‌బెంచ్ విచారణ చేయనున్నది.

## బిజెపికోసం ఆరెస్సెస్ తన వ్యక్తులను ప్రతిసంస్థలో చేరుస్తోంది: రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లడఖ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ రోజు ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలోని ప్రతి సంస్థలో తన మనుషులను ఆరెస్సెస్ చొప్పిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపికి మాతృసంస్థ ఆరెస్సెస్సేనని చెప్పారు. బిజెపి కోసం ఆరెస్సెస్ అన్ని వ్యవస్థల్లో తన మనుషులను పెడుతోందని అన్నారు. కేంద్ర మంత్రులెవరూ వారి శాఖలను నడపడం లేదని, ఆయా శాఖల్లో ఆరెస్సెస్ నియమించిన వాళ్లు వాటిని నడుపుతున్నారని చెప్పారు. వారు సూచించిన విధంగానే శాఖలు నడుస్తున్నాయని అన్నారు. శాఖల్లో ఏం జరగాలనేది వారే సూచిస్తారని ఈ విషయాన్ని మంత్రులను అడిగినా చెపుతారని వ్యాఖ్యానించారు.



## సోషల్‌మీడియా పోస్టులకు వారే బాధ్యత వహించాలి

### తమిళనాడు మాజీ ఎమ్మెల్యే పోస్టుపై అప్పీల్ తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** సోషల్‌మీడియాలోపోస్టులు పెడితే వాటి తీవ్రత, రీచ్ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సుప్రీంకోర్టుహెచ్చరించింది. ఎదురయ్యే పర్యవసానాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టంచేసింది. 2018లతో మహిళా జర్నలిస్టులను కించపరిచేలా నటుడు తమిళనాడుకు చెరెందిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీశేఖర్ ఫేస్‌బుక్‌లోపెట్టినపోస్టుపై పోలీసులు కేసునమోదుచేసారు. ఈ కేసును కొట్టివేయాలనికోరుతూ ఆయనవేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు జులై 14న తిరస్కరించింది. దీనితో ఆయన సుప్రీంను ఆశ్రయించాడు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ పికెమిశ్రాల ధర్మాసనం విచారణచేపట్టి ఆయన అభ్యర్థనను తోసిపుచ్చింది. అదేసమయంలో సోషల్‌మీడియా చందాదారులకు కీలకసూచనలుచేసింది. ఎవరైనా సోషల్‌మీడియాను ఉపయోగిస్తే దాని ప్రభావం రీచ్‌గురించి జాగ్రత్తగా ఉండాలని పిటిషనర్ న్యాయవాదికి సూచించింది. తన క్లయంట్‌కంటి అనారోగ్యానికి మందులు వేసుకోవడం వల్ల ఆరోజున చేసిన పోస్ట్‌లోని విషయాలు చదవలేకపోయాడని మాజీ ఎమ్మెల్యే తరపు లాయర్ వాదించారు. ధర్మాసనం తీవ్రంగాపరిగణించి సోషల్‌మీడియా ఉపయోగించేటపుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 2018లో మహిళా జర్నలిస్టులను కించపరిచేలా అభ్యంతరకరపోస్ట్‌పెట్టినట్లు హైకోర్టుతన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్ట్‌పై మహిళా జర్నలిస్టులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ తమిళనాడులోని పలుప్రాంతాల్లోపోలీసులకు ఫిర్యాదుచేసారు. అయితే పోస్టుచేసిన కొన్ని గంటల్లోనే మాజీ ఎమ్మెల్యే ఫేస్‌బుక్‌నుంచి తొలగించారు. దీనిపై హైకోర్టు క్షమాపణలుచెపుతూ అఫిడవిట్ దాఖలుచేయాలని ఆదేశించింది. ఫేస్‌బుక్‌పోస్టు చదవితే మహిళా జర్నలిస్టులను కించపరిచేవిగా ఉన్నాయని, ఇవిచాలా నీచమైన పదాలని అన్నాడు. తమిళనాడులో మొత్తం పత్రికలకు వ్యతిరేకంగా కంటెంట్ అవమానకరంగా ఉందన్నాడు. ప్రస్తుతం మనం సోషల్‌మీడియా యుగంలో ఉన్నామని ప్రపంచంలోని ప్రతి వ్యక్తి జీవితాన్ని ప్రభావితంచేస్తోందని సోషల్‌మీడియాలోపెట్టే ఏ సందేశం అయినా ప్రపంచం నలుమూలలకు క్షణాల్లో చేరుతున్నదని పెట్టే పోస్టులు, ప్రకటనలపరంగా బాధ్యతాయుతంగా ఉండాలనిమద్రాసు హైకోర్టు వ్యాఖ్యానించింది.



## జమ్ముకాశ్మీర్‌నుంచి కన్యాకుమారికి ఎక్స్‌ప్రెస్‌వే

### నాలుగు సొరంగాలు నిర్మాణం

### కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

**శ్రీనగర్, ఆగస్టు 19:** కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకూ నిర్మించనున్న ఎక్స్‌ప్రెస్ హైవేరోడ్డు భారత్ కల అని 2024 సంవత్సరానికల్లా పూర్తిచేయాలన్న లక్ష్యంతో ఉన్నట్లుకేంద్ర హైవే రవాణా మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. వచ్చే ఏడాదిప్రారంభంలోనే ఈ భారీ హైవే ప్రారంభం అవుతుందన్నారు. అలాగే రోహతంగ్‌నుంచి లడక్‌కు నాలుగు సొరంగాలనుకూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. లేహ్‌నుంచి కార్గిల్‌వరకూ నేరుగా వచ్చి జోజిలా, జడ్‌మోర్చ్ సొరంగాలకు చేరుకోవచ్చన్నారు. ఈ కొత్త రోడ్డువల్లఢిల్లీనుంచి చెన్నై మధ్యదూరాన్నిఇ 1312 కిలోమీటర్లు తగ్గిస్తుందన్నారు. రోడ్డురవాణా హైవేలపై పార్లమెంటరీ సంప్రదింపులకమిటీ రరెండోసమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగానే తన మంత్రిత్వశాఖపరిధిలోజరిగే ప్రాజెక్టులను ఆయన వివరించారు. 2014లో బిజెపి ప్రభుత్వం వచ్చిందని, జమ్ముకాశ్మీర్‌లో మౌలికవసరుల కల్పనకు తాము రోడ్‌మాప్ రూపొందించా మన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకూ 1.25 లక్షలకోట్ల పనులను జమ్ముకాశ్మీర్‌లోచేపట్టామని, ఈప్రాజెక్టులన్నీ పూర్తి అయితే జమ్ముకాశ్మీర్‌కు పర్యాటకులు నాలుగురెట్లుపెరుగుతారన్నారు. స్విట్జర్లాండ్‌కువెళ్లే పర్యాటకులంతా ఇక జమ్ముకాశ్మీర్‌కే వస్తారన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం రోడ్డుపక్కన టూరిస్టు సౌకర్యాలకోసం 13 ఎకరాల భూమిని ఎంపికచేసిందన్నారు. పర్యాటకరంగం వృద్ధిలోకి వస్తే ఉపాధిపెరుగుతుందని, రానున్న కొన్నేళ్లలోనే జమ్ముకాశ్మీర్ రోడ్‌నెట్‌వర్క్‌ను అమెరికా ప్రమాణాలస్థాయిలో రూపొందించనున్నట్లు తెలిపారు.

## అమెరికాలో ఫ్లోరిడా, కాలిఫోర్నియాకు హారికేన్ ముప్పు!

### వారాంతంలో భారీ వర్షాలు

**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాకు ఈ వారాంతం హారికేన్ల ముప్పు పొంచి ఉంది. ముఖ్యంగా కాలిఫోర్నియాతో పాటు దక్షిణ ఫ్లోరిడా ప్రాంతాలకు ఈ వారాంతంలో హారికేన్ల కారణంగా భారీ వర్షాలు ముంచెత్తే ప్రమాదం పొంచి ఉందని జాతీయ హారికేన్ సెంటర్ తాజాగా ప్రకటించింది. దీంతో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని హెచ్చరికలు చేస్తున్నారు. వాస్తవానికి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇక్కడ హారికేన్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కానీ వాతావరణ మార్పు కారణంగా ముందే ఈ ప్రభావం కనిపిస్తోంది. అట్లాంటిక్ మహాసముద్రం గుండా కదులుతున్న నాలుగు ఉష్ణమండల వ్యవస్థలు క్రమంగా బలపడుతూ ఉన్నాయి. గల్ఫ్ ఆఫ్ మెక్సికోలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న ఈ వ్యవస్థల కారణంగా దక్షిణ ఫ్లోరిడాలో భారీ వర్షాలు తప్పవని నేషనల్ హారికేన్ సెంటర్ తెలిపింది. మయామి-డేడ్, బ్రోవార్డ్‌తో సహా ఫ్లోరిడా కీస్, సౌత్ ఫ్లోరిడా, కొన్ని ప్రాంతాలలో 10 నుంచి 15 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గత నెలలో వీచిన హారికేన్ల కారణంగా ఎదురైన వరద పరిస్థితులు తిరిగి పునరావృతం కావొచ్చని అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నారు. వాస్తవానికి అట్లాంటిక్ హారికేన్ సీజన్ సెప్టెంబర్ 10 కల్లా టాప్‌లో ఉంటుంది. వీటి రాక ఆగస్టు మధ్య, అక్టోబర్ మధ్య ఉంటుంది. కాబో వెర్డే దీవులకు పశ్చిమాన కొన్ని వందల మైళ్ల దూరంలో తూర్పు ఉష్ణమండల అట్లాంటిక్‌లో అల్పపీడన ప్రాంతం జల్లులు, ఉరుములతో కూడిన గాలి వానల సంకేతాలను ఇస్తోంది. ఈ వారాంతంలో సౌత్ ఫ్లోరిడా మీదుగా కదిలే ఉష్ణమండల వ్యవస్థ పైకి ప్రయాణిస్తున్నందున అధిక వర్షపాతానికి కారణమవుతుందని అంచనా వేస్తున్నారు. కానీ అది వచ్చే వారం అభివృద్ధి చెందితే మాత్రం రాష్ట్రం దాటి పశ్చిమ గల్ఫ్ ఆఫ్ మెక్సికో తీర ప్రాంతంలోకి వెళ్లిపోతుందని అంచనా. నేషనల్ హారికేవ్ సెంటర్ మధ్య, తూర్పు అట్లాంటిక్, గల్ఫ్ ఆఫ్ మెక్సికో అంతా అనేక ఉష్ణమండల వ్యవస్థలను ట్రాక్ చేస్తోంది.



## లండన్ ఆసుపత్రిలో పసికందులను చంపేస్తున్న నర్సును పట్టిచ్చిన భారత వైద్యుడు

**లండన్, ఆగస్టు 19:** ఆసుపత్రిలో పసికందుల ప్రాణాలు తీస్తున్న నర్సును లండన్ కోర్టు నిందితురాలిగా నిర్ధారించింది. మొత్తం ఏడుగురు చిన్నారుల హత్యలో దోషిగా తేల్చింది. మరో ఆరుగురు పసికందులపై హత్యాయత్నంచేసినట్లు కోర్టు పేర్కొంది. నిందితురాలికి ఈ నెల 21న శిక్ష ఖరారు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కేసులో హంతకురాలిగా న్యాయస్థానం ముందు దోషిగా నిలబెట్టడంలో భారత సంతతి వైద్యుడు డాక్టర్ రవి జయరాం వాంగ్మూలం కీలకంగా మారింది. లండన్‌లోని చెస్టర్ సిటీలో ఉన్న చెస్టర్ ఆసుపత్రిలో ఈ ఘోరం చోటు చేసుకుంది. 2015లో ఆసుపత్రిలో జన్మించిన ముగ్గురు పసికందులు చనిపోయారు.

తెలంగాణ ప్రభుత్వం
కొంపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు ప్రకటన నం.49/E1/KMC/2023-24, తేదీ: 19.08.2023 ప్రకారం ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద, MGF/LRS నిధుల పనులకు కొంపల్లి మునిసిపాలిటీ కమిషనర్ టెండర్ ప్రకటన ఆహ్వానిస్తున్నారు. పనుల వివరాలు ఈ క్రింది విధంగా: 1) మొత్తం పనుల సంఖ్య: (3) నం. పనులు. 2) మొత్తం పనుల విలువ: రూ.14.50 లక్షలు. 3) బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 19.08.2023 ఉ.11.30 గం.వద్ద. 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 23.08.2023 మ.3.30 గం.వద్ద. 5) బిడ్ తెరుచు తేదీ: 23.08.2023 సా.4.00 గం.వద్ద. 6) కార్యాలయం పేరు, చిరునామా: మునిసిపల్ కమిషనర్‌ను సంప్రదించవలసిన కార్యాలయం: కొంపల్లి మునిసిపాలిటీ సెల్ నం.9491388409/7997994234.
DIPR.No.5535-PP/CL/Advt/1/2023-24, తేదీ: 19.08.2023 సం/- కమిషనర్, కొంపల్లి మునిసిపాలిటీ

20-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:47 AM Page 1



# 2500 కి.మీ మైలురాయి చేరుకున్న 'యువగళం'


శనివారం ప్రకాశం బ్యారేజ్‌కు చేరుకున్న పాదయాత్రలో అభివాదం చేస్తున్న నారా లోకేష్

- మంగళగిరిలో 20 వేల ఇళ్ల నిర్మాణానికి శిలాఫలకం
- కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన పాదయాత్ర
- లోకేష్‌కు నేతల ఘనస్వాగతం

**అమరావతి, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన' యువగళం' పాదయాత్ర 188 రోజైన శనివారం 2500 కిలోమీటర్ల మైలురాయికి చేరుకుంది.. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో ఈ మైలురాయికి చేరుకోవటం సంతోషంగా ఉందని లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఇళ్లలేని 20 వేల మంది నిరుపేదలకు ఇళ్ల నిర్మిస్తామని హామీనిస్తూ శిలాఫలకంను ఆవిష్కరించారు.. దీంతోపాటు అసైన్డ్, కొండవాగు, అటవీ, రైల్వే ఇతర భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తానని లోకేష్ హామీనిచ్చారు. కొండవీటి వాగు వద్ద బోట్ అసోసియేషన్ ప్రతినిధుల ఘనస్వాగతం కొండవీటివాగు వద్ద లోకేష్‌కు బోట్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. వైకాపా ప్రభుత్వంలో తాము నష్టపోయిన తీరును వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి తమకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పూర్తయిన యువగళం పాదయాత్ర శనివారం ప్రకాశం బ్యారేజ్ వద్ద వీడ్కోలు పలికారు.. పసుపు, ఎరుపు రంగు బెలూన్లతో కృష్ణాజిల్లా నాయకులు స్వాగతం పలికారు. భారీగా తరలివచ్చిన జనంతో జనసంద్రంగా ప్రకాశం బ్యారేజ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

# కుప్పం నుండి గెలిపించి చంద్రబాబును మరలా ముఖ్యమంత్రి చేస్తాం

- అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్సీ నేతలను వదిలిపెట్టం !!
- ఎమ్మెల్సీ డా|| కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఆగస్టు 19 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కుప్పంనుంచి ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి మరలా రాష్ట్రానికి ముఖ్యమం త్రిని చేస్తామని ఎమ్మెల్సీ, తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా|| కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మల్లానూరులో జరిగిన సైకిల్ యాత్ర సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో మరలా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం మొదలైందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు వైపు చూస్తున్నారన్నారు. దేశానికి, రాష్ట్రానికి మహోన్నతమైన సేవలు అందిస్తున్న తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు ఓట్లు వేసి గెలిపించడం కుప్పం ప్రజల అదృష్టమన్నారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు తెదేపా పాలనలో 12వేల కోట్లు ఖర్చు చేస్తే సిఎం జగన్‌రెడ్డి కేవలం 2800 కోట్లు ఖర్చు చేశారన్నారు. కుప్పంలో 90శాతం పూర్తయిన హంద్రీ-నీవా పూర్తి చేయలేదన్నారు. అభివృద్ధి గురించి వైకాపా నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. కుప్పంలో గ్రానైట్, ఇసుక, గ్రావెల్ దోచుకుంటోంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. మల్లానూరులో సైతం ఓ వైకాపా నాయకుడు దోచుకుంటున్నాడని పేర్కొన్నారు. తెదేపా మద్దతుదారుల షాపులు కూల్చారన్నారు. మరో ఆర్నెల్లలో తెదేపా అధికారంలో రావడం ఖాయమన్నారు. అన్యాయాలకు పాల్పడిన వైకాపా నేతలను వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి డా|| బిఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబు ఉంటే వైకాపా నాయకుల ఆటలు సాగవని ఇక్కడ నుంచి ఓడించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కుప్పంకు చంద్రబాబు చేసింది ఏమీ లేదనే అబద్ధాలు చెబుతున్నారన్నారు. కుప్పంలో ప్రజలను బెదిరించి భయపెట్టడం చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేత డా|| బిఆర్ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కోఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్, సంక్షేమ విభాగం కన్వీనర్ త్రిలోక్, యూనిట్ ఇన్‌చార్జ్ రామచంద్ర, మాజీ ఎంపిపిలు సాంబశివం, డా|| వెంకటేష్, నేతలు సంజీవి, కన్నన్, విభూషణ్, మోహన్, రాష్ట్ర తెలుగుయువత సభ్యుడు మణి, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, మండల యువత అధ్యక్షుడు సుబ్బు, బిసి సెల్ అధ్యక్షుడు మురళి, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాస్ కృషి విజ్ఞాన కేంద్రానికి ప్రశంసా పత్రాలు

**రేణిగుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రానికి భారతీయ వ్యవసాయ సాంకేతిక పరిశోధనా, వినియోగ సంస్థ(ఐసీఏఆర్, ఏటీఏఆర్ఐ) 2022-23 సంవత్సరానికి వివిధ విభాగాల్లో 6 ప్రశంసా పత్రాలు వచ్చాయని కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త



అవార్డులు అందుకుంటున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం

హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 17 నుంచి 19 వరకు తమిళనాడు వ్యవసాయ విశ్వ విద్యాలయం, కోయంబత్తూరులో జరిగిన జోన్- 10(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి) కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ సమావేశంలో డా. గీతాలక్ష్మి, ఉప కులపతి, తమిళనాడు వ్యవసాయ విశ్వ విద్యాలయం, డా. షేక్ ఎన్.మీర, డైరెక్టర్ ఐసీఏఆర్ ఆటారి, హైదరాబాద్, డా. వెంకట సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ ఐసీఏఆర్ ఆటారి, జోన్-11, నాలుగు రాష్ట్రాల వ్యవసాయ విశ్వ విద్యాలయాల విస్తరణ సంచాలకులు, ఆటారి శాస్త్రవేత్తలు నాలుగు రాష్ట్రాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. మూడు రోజుల సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల కేవీకేలు 2022-23 సంవత్సరంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలప్రగతిని వివరించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తయారు చేసిన కేవీకే దత్తత రైతుల విజయగాథలు, టామోటాలోప్లాస్టిక్ మల్చింగ్ ప్రచురణలను సమావేశంలో విడుదల చేశారు.


కార్యక్రమం ముగింపు సమావేశంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లాలో భూసార పరీక్ష ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి రైతులు అవలంభించే విధంగా కృషి చేసినందుకు ఉత్తమ భూసార పరీక్ష కేంద్రం, నూనె గింజలు అపరాల పంటల్లో రైతుల ఆదాయం పెంచే దిశగా కార్యక్రమాలు చేపట్టినందుకు ఉత్తమ సామూహిక మొదటి తరహా ప్రదర్శనా క్షేత్రాలు, వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి జిల్లాలో ఎక్కువ మంది రైతులు వినియోగించుకునేలా చేసినందుకు ఉత్తమ వ్యవసాయ డ్రోన్ ప్రాజెక్టు, ఉత్తమ రైతు చిత్రం, ఉత్తమ రైతుల సలహాలుకు సంబంధించి మొత్తం ఆరు ప్రశంసా ప్రతాలను డా. షేక్, ఎన్.మీర డైరెక్టర్ఐసీఏఆర్ ఆటారి, హైదరాబాద్ డా.గీతాలక్ష్మి, తమిళనాడు వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉపకులపతి, విస్తరణ సంచాలకులు చేతుల మీదుగా అందుకున్నట్లు డా. శ్రీనివాసులు తెలిపారు. కృషి చేసిన విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సిబ్బందిని రాస్ జనరల్ సెక్రటరీ, ఎస్.వెంకటరత్నం అభినందించారు.

# ఎపిపిఎస్‌సి గ్రూప్-1 2023లో శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమీ విద్యార్థికి స్టేట్ మొదటి ర్యాంక్


భానుశ్రీలక్ష్మి


బొడెల సుజిత


గోపిశెట్టి మనోహార్


వెల్లపనేని జ్యోతి


శ్రీసాయి హార్ష


బి. రమ్యకీర్తన

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన 2023 ఏపీపీఎస్‌సీ గ్రూప్-1 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమీ విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. స్టేట్ మొదటి ర్యాంక్‌తోపాటు మంచి సెలక్షన్స్ సాధించి శ్రీచైతన్య ఔన్నత్యాన్ని మరోమారు చాటారు. గతంలో శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమీలో ఇంటర్, డిగ్రీలో ఇంటిగ్రేటెడ్ కోర్సు చదివిన భానుశ్రీ లక్ష్మీ గ్రూప్-1 మంది ర్యాంక్ కైవసం చేసుకుని డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపి కవ్వగా, బోడెల సుజిత అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా, గోపిశెట్టి మనోహర్ ఆర్‌టీ వోగా, వెల్లప నేని జ్యోతి ఎంపీ డీవోగా, శ్రీసాయి హార్ష ఎంపీడీవోగా, బీ రమ్యకీర్తన(స్టాఫ్) మున్సిపల్ కమిషనర్‌గా సెలక్షన్స్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ శ్రీచైతన్య ఐఎఎస్ అకాడమీలో ఇంటర్, డిగ్రీలలో ఇంటిగ్రేటెడ్ కోర్సు చదివిన విద్యార్థులు గ్రూప్-1లోనూ టాపర్స్‌గా నిలిచి వివిధ సర్వీసులకు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ విజేతలకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# పెన్నహోబిళ క్షేత్రంలో ఉచిత సామూహిక వివాహాలు


శ్రీవారి ఆలయ గోపురంవద్ద నూతన వధూవరులు

-పైలా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కటైన 42 జంటలు
జంటలకు కుట్టుమిషన్ల పంపిణీ,
- హాజరైన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు

**ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ తదియ శనివారం ఉచిత సామూహిక వివాహాల సందడి నెలకొంది. పైలా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రమాదేవి దంపతులు నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 42 జంటలు వేదమంత్రాల సాక్షిగా ఒక్కటయ్యాయి. ప్రధాన ఆలయంవద్ద జరిగిన వివాహ వేడుకలో నిర్వహకులైన పైలా నరసింహయ్య దంపతులు ఫౌండేషన తరపున స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా బంగారు తాలిబొట్లు మెట్టెలు, పెళ్లి బట్టలు వధూవరులకు అందించగా వేద పండితుల మంత్రోశ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ వివాహ ఘట్టం పూర్తి అయింది. అనంతరం ప్రతి జంటకు భోగాపురంలోని అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ సౌజన్యంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. పెళ్లిళ్లకు హాజరైన వధూవరుల కుటుంబీకులు, బంధువులకు స్థానిక టీటీడీ కళ్యాణ మండటంలో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశారు. నూతన వధూవరులను ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, అనంతపురం అర్బన్, రాప్తాడు, గుంతకల్లు, శింగనమల ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, రజక కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ మీసాల రంగన్న, అనంతపురం నగర మేయర్ వసీం. వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు తరలివచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉచిత వివాహాల నిర్వాహకులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సామూహిక వివాహాల కార్యక్రమం నిర్వహించామని ఇక్కడ ఒక్కటైన జంటలు అన్యోన్యంగా జీవిస్తూ ఆనందంగా ఉండాలని లక్ష్మినరసింహస్వామిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇతర వక్తలు మాట్లాడుతూ పైలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైలా నరసింహయ్య బృహత్తరమైన ఎంతో పుణ్యకార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారని ఆయన సేవా ట్రస్టు ద్వారా చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, వైసీపీ ముఖ్య నాయకులు వెన్నపూస రవీంద్రరెడ్డి, రమేష్‌రెడ్డి, వి.ఆర్.రామిరెడ్డి, పామిడి వీరాంజినేయులు, ఎగ్గుల శ్రీనివాసులు, పెన్నోబిలేసు, ధనుంజయ యాదవ్, కృష్ణవేణి, శ్రీదేవి, శోభాబాయి ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ ఆహారం, మానవ సంబంధాలతో హాయిగా జీవించండి : ప్రకృతివనం ప్రసాద్



**పుత్తూరురూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆర్గానిక్ ఆహారం తీసుకోవడం, మానవ సంబంధాలను పెంచుకోవడం ద్వారా హాయిగా జీవితం సాగించాలని ప్రకృతి ఆహార నిపుణులు ప్రకృతివనం ప్రసాద్ సూచించారు. పుత్తూరు ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పుత్తూరులోని అసోసియేషన్ కార్యాలయంలో ప్రకృతి ఆహారంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసాద్ మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడం, మనసుకు నచ్చిన పనులు చేయడం వల్ల హ్యాపి హార్మోన్స్ ఉత్పత్తి అవుతాయని, ఇవి మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహదంచేస్తాయని చెప్పారు. పంటల సాగుకు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం కోల్పోయిందని, ఈ ఉత్పత్తుల్లో పోషకాలు ఉండవని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల ద్వారా సహజ సిద్ధంగా పండించిన పంట ఉత్పత్తుల్లోపోషకాలు మెండుగా ఉంటాయన్నారు. మంచి ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. సిరి ధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, అరికెలు, సామలు, కొర్రలు, ఊదలతో ఆహారం తీసుకోవాలన్నారు. గూట్లో దీపం- నోట్లో ముద్ద అన్న చందంగా సాయంత్రం 6 గంటల కల్లా రాత్రి భోజనం పూర్తి చేయాలన్నారు. ఆయా కాలాలకు సంబంధించి సీజనల్ ఫలాలు తీసుకోవాలని, వర్షపు నీటిని ఆల్కలైన్ వాటర్‌గా తయారు చేసుకుని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త శోభారాజు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.భాస్కర్‌రాజు, కార్యదర్శి పి.కుప్పయ్య, పీఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ కె.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.చంద్రమోహన్, ఈసీ సభ్యులు, ఆర్.సి.కె.రాజు, అసోసియేషన్ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, యుగంధర్‌రాజు పాల్గొన్నారు.

# డ్రాపవుట్స్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు

- విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు గుంటూరు కలెక్టర్ ఆదేశం



ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాలో పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్స్ అయిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.. శనివారం ఆయన పాఠశాలల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఈఆర్), మధ్యాహ్నభోజనం, నాడు-నేడు పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో జీఈఆర్ నూరుశాతం ఉండేలా ప్రధానోపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత పాఠశాల్లోని విద్యార్థుల్లో ఎక్కువ మంది రక్తహీనతతో ఉన్నట్టు వైద్యారోగ్యశాఖ నిర్వహిస్తున్న వైద్యపరీక్షల్లో గుర్తించారని, పాఠశాలల్లో ప్రతిరోజు మధ్యాహ్నం అందించే జగనన్న గోరుముద్ద పౌష్టికాహారం విద్యార్థులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా మంజూరుచేసిన విద్యుత్, మంచినీటి సౌకర్యం, మరుగుడొడ్లు, కిచెన్‌షెడ్లు , అదనపు తరగతి గదుల నిర్మాణం పెండింగ్ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన పనులకు నిధుల మంజూరు కోసం బిల్లులను పెండింగ్ లేకుండా అన్‌లైన్‌లో అప్లోడ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి శైలజ, ఎపిసి సమగ్ర శిక్ష ఎపిసి జి విజయలక్ష్మి, డిప్యూటీ డిసిఓలు వెంకటేశ్వరరావు, నిర్మాలాదేవి, సమగ్ర శిక్ష ఇఇ నాగజ్యోతి, ఏఓ శ్రీనివాసరావు, ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహూల్‌గాంధీతోనే నా ప్రయాణం

తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్‌లో టిడిపి కల్చర్ : సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** నా రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ అది నాయకుడు రాహూల్‌గాంధీతోనే తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. తనపై తప్పుడు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప్రచారం జరుగుతోందని ఈ సాంప్రదాయం బాగోలేదని ఆయన ఆవేదన చెందారు. శనివారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జగ్గారెడ్డి ఉండద్దా? ఇది ఎవరిదైనా వ్యూహమా? జగ్గారెడ్డి కాంగ్రెస్‌ల ఉండద్దని ఎవరు ప్రచారం చేస్తున్నారు. మా క్యారెక్టర్‌ను ఎందుకు తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. జగ్గారెడ్డి పార్టీనుంచి పోతుండని ప్రచారం చేసి మీడియాలో పెట్టడానికి ఎవరు డబ్బులు ఇస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నేను వీటికి సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో మాట్లాడితే నడిరోడ్డు మీద బట్టలు ఇప్పి నిలబెడుతా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇపుడున్న లీడర్లలో సోషల్ మీడియా ఎక్స్పర్ట్ ఎవరు ఇదంతా టిడిపి కల్చర్. ఇదంతా టిడిపి నుంచి వచ్చిందే. మా పార్టీలోకి ఏ పార్టీవాళ్ళు వచ్చినా కాంగ్రెస్‌వాళ్ళే . ఈ రోజు పిసిసి సమావేశం అది డైరెక్షన్ మీటింగ్ నేను పిఎసి, పిఈసి సమావేశాకు అటెండ్ అవుతున్నా. నామీద అబద్దపు ప్రచారం చేసే మూర్ఖులు దద్దమ్మలు వీటిని బంద్ చేయాలి. 19 సంవత్సరాలకే నేను మునిసిపల్ లీడర్‌ను అయ్యాను. జగ్గారెడ్డి పేరు తగ్గించాలని వార్తలు వేస్తే డ్యామేజి జరుగుతుందని చూస్తున్నారు. బిఆర్ఎస్‌లోకి రావద్దని సంగారెడ్డిలో నిరసన తెలుపుతున్న వారంతా నా దగ్గర నుంచి పోయినోళ్లే వాళ్ళను లీడర్‌లుగా మలిచింది నేనే. ముఖ్యమంత్రిని మంత్రులను కలవద్దా వినతి పత్రాలు ఇచ్చి ఫండ్స్ అడుగద్దా ఇదేం సాంప్రదాయం అని ఆయన అన్నారు. రాహూల్ గాంధీతో సంగారెడ్డికి కార్యక్రమం పెట్టి ఆహ్వానిస్తాను. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని 50 సీట్లలో బలమైన అభ్యర్థులు వున్నారని ఆయన తెలిపారు. 30 సీట్లలో సెండ్ పొజిషన్‌లో వున్నామని గట్టి ప్రయత్నం చేస్తే మొదటి స్థానంకు చేరుకోవచ్చని ఆయన అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ రెండు మాత్రమే వున్నాయి. ఒకపుడు హరీశ్‌రావు కూడా బి ఫారమ్ అమ్ముకొన్నారని అన్నారు.

# ప్రతిష్టాత్మకంగా 48వ అఖిలభారత సంగీత నృత్య వారోత్సవాలు ప్రభుత్వ సలహాదారు కెవి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 19, ప్రభాతవార్త :** 1958లో ప్రముఖులు వేమరాజు నరసింహారావు చేత ప్రారంభింపబడి వారి పిదప వేమరాజు విజయకుమార్ గత ఆరున్నర దశాబ్ధాలుగా ఆయన ఆశయాలను ప్రతిఫలించేరీతిలో కార్యక్రమాలను చేపడుతుండడం అభినందించదగ్గ విషయమని, జాతీయ సమైక్యతను కాపాడుతూ అచల భారత స్థాయిలో సంగీత నృత్య పోటీలు-ప్రదర్శనలు నిర్వహిస్తూ గొప్ప చరిత్ర సృష్టించిన నవ్యనాటక సమితి, ఈ నెల 26 శనివారం నుండి సెప్టెంబరు 2 శనివారం వరకు ప్రతిష్టాత్మకంగా 48వ అచల భారత సంగీత నృత్య పోటీల వారోత్సవాలను నిర్వహిస్తుందని శనివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. ఈ సందర్భంగా డా. కె.వి.రమణాచారి నవ్యనాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, జి.వసుంధర, సుధామాల తదితరులతో కలిసి సంగీత నృత్యోత్సవాల ఆహ్వానపత్రికను ఆవిష్కరించి ప్రసంగిస్తూ 8రోజులపాటు 3 విభాగాలుగా సంగీతంలో కర్ణాటక, హిందూస్థానీ; నృత్యాల్లో భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్‌లలో జరిగే ఈ సంగీత నృత్య పోటీలకుగాను జాతీయస్థాయిలో 4వందలకుపైగా దరఖాస్తులు రావడం ఒక రికార్డ్ అని, అఖిల భారత స్థాయిలో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతోపాటు న్యూఢిల్లీ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుండి కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలు ఈ నెల 26న ఉదయం 10గంటలకు తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవుల పల్లి రామానుజరావు కళామందిరంలో ప్రఖ్యాత కూచిపూడి నృత్యకళాకారిణి, పద్మభూషణ్ డా. స్వప్నసుందరి (న్యూఢిల్లీ) ప్రారంభి స్తారని, నృత్య కార్యక్రమాలు ఇక్కడ, సంగీత కార్యక్రమాలు సుల్తాన్‌బజార్, కోఠిలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరుగుతాయని వివరించారు. సెప్టెంబరు 2 రవీంద్రభారతిలో 48వ అఖిల భారత సంగీత నృత్యోత్సవాల ముగింపు సమావేశాలు జరుగుతాయని డా. కె.వి.రమణాచారి తెలిపారు.



11లో

# కుమ్మేసిన కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్

రెండో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ విజయం




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 20 ఆగస్టు 2023



# భారత శిక్షా స్మృతికి (ఐపీసీ)కి 186 ఏళ్ల చరిత్ర

**-ఎట్టకేలకు కొత్త న్యాయ విచారణ చట్టాల రూపకల్పనకు శ్రీకారం**
**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

కాలం చెల్లిన చట్టాలను రద్దుచేయడం లేదా వాటి స్థానంలో కొత్తవి తీసుకురావడం మార్పులు అవసరమైన చట్టాలను సవరించడం మారుతున్న కాలానికి అవసరాలకు అనుగుణంగా కొత్త చట్టాలు చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సాధారణమని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. 186 ఏళ్ళ చరిత్ర కలిగిన భారత శిక్షా స్మృతికి (ఐపీసీ)కి ఎట్టకేలకు కొత్త న్యాయ విచారణ చట్టాల రూపకల్పనకు కేంద్రం శ్రీకారం చుట్టడంపై విజయసాయిరెడ్డి ఆయన అభిప్రాయాలను శనివారం వెల్లడించారు. భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్-ఐపీసీ) 1860, నేర విచారణ ప్రక్రయిఆ స్మృతి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్-సీఆర్పీసీ) 1898 భారత సాక్ష్య చట్టం (ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్) 1872ల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చే ప్రక్రియ మిగతా 11లో

# గ్రోత్ సెంటర్ భూములపై రామోజీకి మంత్రి బొత్స సవాల్

**-ప్రత్యేక హోదాను ప్యాకేజి కోసం తాకట్టుపెట్టింది చంద్రబాబే - చంద్రబాబు పాలన ఏమి బాగుందో పవన్ చెప్పాలి**
**-సిఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారు**

జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

రామోజీలా దోచుకుతినడం, పేదవారి రక్తం తాగే అలవాటు తనకు లేదని ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరిశ్రమలకు ప్రభుత్వం రాయితీల మీద భూమి ఇస్తుందన్నారు. గ్రోత్ సెటర్ ద్వారా ఇథనాల్ ప్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, కావాలంటే మాకు ఇచ్చిన భూములు అదేరేటుకు రామోజీకి ఇస్తాం.రామోజీ అక్కడే పరిశ్రమ స్థాపించాలన్నారు. గ్రోత్ సెంటర్ భూములకు 2018లో జిఒ ఇచ్చింది టిడిపి ప్రభుత్వమే. వినేవాడు ఉంటే చంద్రబాబు ఏమైనా చెప్తారు.అంటూ మంత్రి బొత్స మండిపడ్డారు. సిఎంజగన్ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి సిఎం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబులా దళారులను పెట్టి



దోచుకోలేదన్నారు. ముగ్గురు మూడు దిక్కులు తిరిగి ప్రభుత్వంపై అక్కసు వెళ్ళగక్కుతున్నారని, ...చంద్రబాబు, పవన్, లోకేష్ ఎందుకు సహనం కోల్పోతున్నారంటు మంత్రి ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను ప్యాకేజికోసం తాకట్టు పెట్టింది చంద్రబాబే..ప్రత్యేక హోదా రాస్ట్రానికి కావాలి. హోదానుమేము తాకట్టు పెట్టలేదు. మీలాగా స్వీట్లు పంచుకోలేదు. రైతుల ఆత్మహత్యలు మీ హయాంలో జరగలేదా చంద్రబాబు. ఎదుట వారుఏమనుకుంటారనే సిగ్గుకూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు పాలన ఏమి బాగుందో పవన్ చెప్పాలి. పచ్చకామెర్లు వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందంటూ మంత్రి బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు.

# పోర్టు అథారిటీని సందర్శించిన నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారి సభ్యులు

**టీంకు సాదర స్వాగతం పలికిన డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్**




11లో



# రాష్ట్ర బీజేపీ కార్యవర్గంలో విశాఖకు పెద్దపీట

**పలువురికి కీలక పదవులు - ప్రధాన కార్యదర్శిగా కాశీవిశ్వనాధరాజు,**
**ఉపాధ్యక్షులుగా మాధవ్, విష్ణుకుమార్‌రాజు - కోశాధికారిగా ఎం.నాగేంద్ర**






విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రకటించారు. అందులో విశాఖపట్నానికి పెద్దపీట వేశారు. నగరానికి చెందిన కాశీ విశ్వనాధరాజు, ప్రధాన కార్యదర్శిగా తీసుకున్నారు. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా వున్న మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను ఉపాధ్యక్షునిగా నియమించారు. ఇప్పటివరకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వున్న విష్ణుకుమార్ రాజును అదే పదవిలో కొనసాగించారు ఇంకా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వున్న ఎం నాగేంధ్రకు కోశాధికారి పదవి ఇచ్చారు. రాష్ట్ర బీజేపీ ఎం.అధ్యక్షుడు మిగతా 11లో

# జగనన్నకు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అంటున్న అవంతి



11లో

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఆకస్మిక ఎన్నికలు 2023

11లో

# మన నేల.... మనదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

**దేశవ్యాప్తంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75ఏళ్ళ స్వాతంత్ర్యం**



11లో



# ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్షంలో దుమారం

**- యలమంచిలి నాలుగు మండలాల ఇన్‌చార్జిలు రాజీనామా చేయాలని ఆదేశాలు - ప్రస్తుత పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి సహకరించడం లేదని ఆరోపణ - షాక్‌లో తెలుగు తమ్ముళ్లు - మరో ఐదు రోజుల్లో మళ్లీ సమావేశం**

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఒక్కసారిగా కలవరం మొదలైంది ఇప్పటికే పోత్తుల అంశం తేలకపోవడంతో కలిసి వస్తుందనుకున్న జనసేన వేగం పెంచడంతో టీడీపీ అభ్యర్థుల్లో కలవరం మొదలయ్యింది. ఎక్కడ పోత్తులో భాగంగా తమ సీటు ఎసరు పెడతారని భావిస్తున్నారో అక్కడి టీడీపీ ఇన్‌చార్జిల్లో అభద్రతా భావం పెరిగింది. విశాఖజిల్లాలో ని అసెంబ్లీ సీటుని పోత్తులో భాగంగా జనసేన ఆశిస్తున్న నియోజకవర్గాల యలమంచిలి పేరు భాగానే వినిపిస్తోంది దీనికి ప్రధాన కారణమూ లేకపోలేదు ఇక్కడి యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్ ఆ పార్టీలో కీలక పదవిలో ఉండటంతో పాటు అధినేత పవన్ కు సన్నిహితంగా మెలుగుతున్నారనే ప్రచారం ఉంది ఈ తలనొప్పితో బాధపడుతున్న యలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పరోక్షంగా తన నియోకవర్గంలోని మండలాల ఇన్‌చార్జిలకు షాక్ ఇచ్చారు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని సీనియర్ నేత పిలుపు ఈ పరిణామల నేపథ్యంలో అటు ఇన్‌చార్జిలు ఇటు మండలా ఇన్‌చార్జిలకు నెలకొన్న సందిగ్ధతకు తోడు శుక్రవారం యలమంచిలి నియోజకవర్గంలో జరిగిన పరిణామం టీడీపీ శ్రేణులను విస్మయపరించింది. మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ పప్పల చలపతిరావు టీడీపీ సమావేశంలో నాలుగు మండలాల ఇన్‌చార్జిలను రాజీనామా చేయమని కోరారు. మండల పార్టీ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోండని సూచించారు. గత కొద్ది రోజుల నుంచి నియోజకవర్గం మూడు మండలాలకు చెందిన మండల ఇన్‌చార్జిలతో నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడకు మిగతా 11లో

# ఆరోగ్యమే మహాభాగ్యం... ఆరోగ్యంగా ఉన్నవాడు ఏదైనా సాధించగలడు

**ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఆడారి**



11లో

# 3 వికెట్ల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకున్న రాయలసీమ కింగ్స్

**- ఏపీఎల్-2 మ్యాచ్‌లో తలపడిన బెజవాడ టైగర్స్, రాయలసీమ కింగ్స్ జట్లు**
**- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రాయలసీమ కింగ్స్ బ్యాట్స్మెన్ కె హెచ్ వీరారెడ్డి**



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏసిఏ విడిసిఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఏపీఎల్ సీజన్-2 లీగ్ మిగతా 11లో

# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



11లో



# శ్రీరాంపురం 8వ వార్డు సభ్యునిగా నూకరాజు గెలుపు



పాయకరావుపేటరూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామసచివాలయంలో శనివారం జరిగిన 8వవార్డుసభ్యుని ఉపఎన్నికలో 6ఓట్లతో వైకాపా బలపరచిన అభ్యర్ధి మేడిశెట్టినూకరాజు గెలుపొందారు. ఇక్కడ జరిగినఎన్నికకు సంభందించిన లెక్కింపులో 184ఓట్లు పోలవ్వగా ఇందులో 10చెల్లని ఓట్లు ఉన్నాయి. 90 ఓట్లు నూకరాజుకు రాగా మరోపోటీఅభ్యర్ధి బత్తిననాగేశ్వరరావుకు 84ఓట్లు వచ్చాయి. దీంతో 6ఓట్లు తేడాతో గెలుపొందిన మేడిశెట్టినూకరాజు 8వవార్డుసభ్యునిగా ప్రకటించారు. ఈసందర్భంగా వైసిపినాయకులు మాట్లాడుతూ ఈగెలుపు దివంగత వైకాపానాయకులు గంగిరెడ్లవెంకటరమణకు అంకితంగా తెలిపారు. జిల్లావ్యవసాయసలహామండలిచైర్మన్ చిక్కాలరామారావుకు, ఎమ్మెల్యే గొల్లబాబూరావుతోపాటుగా వార్డుసభ్యులు మేడిశెట్టినూకరాజు గెలుపులో తోడ్పడిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు. అలాగే గెలుపొందిన మేడిశెట్టినూకరాజును సౌత్‌సెంట్రల్ రైల్వేజెడ్ఆర్‌యుసిసి మెంబర్‌తునివైకాపా దళితనాయకులు బోడపాటిశ్రీను ఈసందర్భంగా అభినందించారు.

# నీళ్ళులేక జగనన్న హౌసింగ్ లబ్ధిదారులు ఇంటినిర్మాణంలో ఇక్కట్లు

## లబ్ధిదారుల సమస్యలను పట్టించుకోని అధికారులు

## సకాలంలో ఇల్లు నిర్మించుకోకపోతే పట్టాలు క్యాన్సిల్ చేస్తామని వార్నింగ్

## అధికారుల వార్నింగ్‌తో ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

పాయకరావుపేట, ఆగష్టు 19 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామం జగనన్న హౌసింగ్‌కోలనీలో నీళ్ళులేక లబ్ధిదారులు నానాఅవస్థలు పడుతున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత సుమారు 1500లకు పైగా లబ్ధిదారులకు పిఎల్‌పురంగ్రామంలో ఇంటిపట్టాలు ఇచ్చారు. వీరందరికీ ఇల్లుకూడా మంజూరు చేసారు.ఇందులో కొంతమంది మాత్రమే ఇల్లు నిర్మించుకోగా చాలామంది ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంది. గత కొద్దికాలంగా దశలవారీగా వారి ఆర్ధికస్తోమతును బట్టి కొంతమంది ఇల్లు నిర్మించుకుంటున్నారు.అయితే సుమారు రెండునెలల క్రితం హౌసింగ్ లబ్ధిదారులకు వాటర్‌సప్లైచేసే బోరు లబ్ధిదారులు అందరికీ పూర్తిస్థాయిలో నీటిని సప్లైచేయలేకపోతుంది. దిగువప్రాంతంలో ఉన్నవారికి కాస్తనీరు వస్తుండగా ఎగువప్రాంతంలో ఉన్నవారికి ఈబోరుద్వారా నీరు అందడంలేదని ఆందోళన చెందుతున్నారు. బోరు కెపాసిటీ సరిపోకపోవడంవల్లేతమకు నీరు అందడంలేదని, నీరులేక ఇళ్ళనిర్మాణాలు చేయలేకపోతున్నామని లబ్ధిదారులు తమ ఆవేదన వక్తంచేస్తున్నారు. నీళ్ళకోసం అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆ,అధికారులకి చెప్పండి,,ఈఅధికారికి చెప్పండంటూ ప్రతిఒక్కరూ తప్పించుకుంటున్నారని బద్దానూరిబాబు అనే లబ్ధిదారుడు ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి ఈబోరు మరమ్మత్తులు చేపట్టి ఇల్లునిర్మించేందుకు త్రాగునీరు అందించేందుకు కృషిచేయాలని కోరుతున్నారు.అధికారులు నీళ్ళు సప్లై చేయకుండా గృహనిర్మాణం ఎలా చేపడతామని సకాలంలో ఇల్లు నిర్మించుకోకపోతే ఇంటి పట్టాతోపాటుగా ఇల్లుకూడా క్యాన్సిల్ చేస్థామనిఅధికారులు హెచ్చరిస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వెంకన్న ఆలయానికి శ్రావణంశోభ



నక్కపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త

ప్రసిద్ధపుణ్యక్షేత్రం ఉత్తరాంధ్రా జిల్లాల భక్తుల కొంగుబంగారం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామి వారి ఆలయం శనివారంనాడు నిజశ్రావణమాసశోభతో కళకళలాడింది. నిజశ్రావణమాసం మొదటిశనివారం కావడంతో సుదూరప్రాంతాలనుండి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీనిలో భాగంగా తెల్లవారుజామున కొండపైగల మూలవిరాట్‌కు అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాలకృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకములు అర్చనాది కార్యక్రమాలు పూర్తిచేసి భక్తులు అందరికీ దర్శన సౌకర్యం ఏర్పాటుచేసారు.కొండదిగువున గల ఆలయక్షేత్రపాలకుడు నారదమహాముని ప్రతిష్టితమైన శ్రీవేణుగోపాల స్వామివారి సన్నిదిలోనూ ఉపాలయాలలోనూ దేవస్థానం ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటివెంకటశేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారుల సూచనల మేరకు పూర్తిగా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం సుమారు 1000మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో టీటీడీ విజయవాడ జోన్ డిప్యూటీ ఈవో వెంకటయ్య, ఋషికొండ దేవస్థానం సూఫరింటెండెంటు వెంకటరమణ, దేవస్థానం సిబ్బంది గురవయ్య, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రేవళ్ల,పెదమాకవరం వార్డులలో వైసిపి విజయం

## నడింపాలెంలో టిడిపి ఏకగ్రీవం.. వైసిపిపక్షానే ప్రజలు-ఎంపిపి





కొయ్యూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

శనివారం మండలంలోని రేవళ్ల,పెదమాకవరంలలో జరిగిన వార్డుమెంబర్ల ఎన్నికల్లో వైసిపి విజయకేతనం ఎగురవేసింది. మండలంలోని నడింపాలెంలోని ఆరోవార్డు, పెదమాకవరం ఒకటోవార్డు, రేవళ్లలో ఐదోవార్డులకుగాను ఎన్నికలు జరగాల్సి ఉండగా, నడింపాలెం పంచాయితీల్లో వైసిపిమద్దతుదారు అభ్యర్థిని విత్‌డ్రా చేసుకోవడంతో టిడిపికి ఏకగ్రీవమైంది. రేవళ్లలో ఓటరులిస్టులను తారుమారు చేయడంతో టిడిపి ఎన్నికల బహిష్కరిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ నామినేషన్ మాత్రం ఉపసంహరించుకోకపోవడంతో ఇక పెదమాకవరం,రేవళ్ల పంచాయితీల్లో ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీనితో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరక్కుండా, జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు, మంప ఎస్‌ఐ రాజారావు, లోకేష్‌కుమార్ తీసుకున్న ముందుజాగ్రత్తచర్యలు నేపధ్యంలో శనివారం రెండువార్డు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రేవళ్ల ఐదోవార్డులో మొత్తం 139 ఓట్లు ఉండగా, ఇందులో 76 ఓట్లు పోలవగా వైసిపిమద్దతుదారురాలుగా ఉన్న గొట్టుపల్లి బాలరాజులమ్మ 69 ఓట్లు సాధించి గెలుపొందారు. టిడిపి అభ్యర్థిని దుర్గాభవానికి 6, 1 చెల్లని ఓటు పోలయ్యాయి. ఇక పెదమాకవరం ఒకటోవార్డులో మొత్తం 103 ఓట్లు ఉండగా, ఇందులో 65 ఓట్లు పోలవగా, వైసిపిమద్దతుఅభ్యర్థిని నర్సి పద్మలత 43ఓట్లతో గెలవగా, టిడిపి అభ్యర్థిని నర్సి జయలక్ష్మికి 22ఓట్లు సాధించారు. ఇదిలా ఉండగా రేవళ్లలో నైతికంగా తమదేగెలుపని, ఓట్లును మార్పుచేయడంద్వారానే వైసిపి గెలిచిందని టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రురామమూర్తి తదితరులు ఆరోపిస్తుండగా, నడింపాలెంలో తమ అభ్యర్థినినేతే టిడిపినేతలు రహస్యంగా విత్‌డ్రాచేయించారని, ఇది దుర్మార్గపుచర్యని,లేకుంటే అక్కడ కూడా తామే గెలుపొంది ఉండేవారమని ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, మండలసచివాలయకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, పాటిశివకొర్ తదితరులు ఆరోపిస్తున్నారు. కాగా ప్రజలు వైసిపివైపే ఉన్నారనడానికి వార్డుమెంబర్ల గెలుపే నిదర్శనమని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. కాగా ఎంపిడిఒ లాలంసీతయ్య నేతృత్వంలో రేవళ్లలో ఆర్ఓగా పిఆర్ఎఇ సిహెచ్.రామకృష్ణ, పెదమాకవరంలో ఆర్ఓగా మండల విద్యాశాఖాధికారి ఎల్.రాంబాబు వ్యవహరించారు.

# రేవులకోటలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ సేవలు

## ప్రారంభించిన యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్

కొయ్యూరు, ఆగస్టు19, ప్రభాతవార్త



ఐకమారుమూల యు.చీడిపాలెం పంచాయితీ, రేవులకోటలో ఎయిర్‌టెల్ సెల్‌సేవలు అందుబాటులోకి వచ్చాయి. శనివారం యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ సెల్‌టవర్ సేవలను ప్రారంభించారు. తమకు సెల్‌సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని పరిసరగ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సర్పంచ్ దడాల రమేష్ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో 5 ఎయిర్‌టెల్ సెల్‌టవర్లు, ఆరు బిఎస్ఎన్ఎల్, 2జియో టవర్లు మంజూరై, దాదాపు నిర్మాణం పూర్తయ్యాయని, వీటిని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ టవర్ల నిర్మాణం పూర్తయి, సేవలు అందుబాటులోకి వస్తే, గ్రామాలు ఆన్‌లైన్‌సేవలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. వైద్యపరంగాను ఇబ్బందులు కూడా కొంతవరకు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిరంజీవి, వెల్ఫేర్ అసిస్టెంటు పద్మనాభం, వాలంటీర్లు రాజు, నాగేష్, బుద్ధు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 9వేల అర్జీలు : మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, ఆగస్టు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయ, కుల,ధ్రువపత్రాలు కావాలంటూ 9 వేలు అర్జీలు వచ్చాయని మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. వీటిలో 7,500 ధ్రువపత్రాలను అర్జీదారులకు అందించామన్నారు. మిగతా ధ్రువపత్రాలు కూడా పూర్తి అయ్యాయన్నారు, లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

# అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రామంలో శనివారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.లిఖిత బి.పి., సుగర్, గర్భిణీలు కలిపి 40 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.లిఖిత, యం.యల్.హెచ్.పి దేవి, ఎఎన్ఎమ్‌లు గంగాభవాని, మహేశ్వరి, యంపిహెచ్ఇఒ గొడుగు నాగవాసు, 104 డిఇఒ శ్రీనివాస్, ఆశవర్కరు గోరా నూకరత్నం పాల్గొన్నారు

## 21 నుండి ప్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలు ఇవే : 104 డిఇఓ శ్రీనివాస్

రాజవొమ్మంగి మండలంలో 21 తేదీ నుండి జరిగే ప్యామిలీ డాక్టరు కార్యక్రమ వివరాలను డిఇఒ శ్రీనివాస్ తెలిపారు. 21 తేదీన చీడిపాలెం, 22 తేదీన చెరుకుంపాలెం, 23న ఎ.వనకరాయి, 24న కరుదేవపాలెం, కొండలింగంపర్తి, 25 తేదీన మారేడుబాక, 26న ఒకుర్తి, ఒగిపాలెం 28 తేదీన లోదొడ్డి గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈగ్రామాలకు చెందినవారు గ్రామాల్లో అందించే వైద్యసేవలను పొందాలని జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి, డా.యామిని ప్రియ తెలియజేస్తున్నారు.

# వరుణుడు కరుణ కోసం రైతన్న ఎదురుచూపు : బీటలు వారుతున్న పొలాలు

రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 5,600 ఎకరాలల్లో వరి సాగుకు 3వేల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యాయి. బడదనాంపల్లి పంచాయతీలో వరినారుమళ్ళు ఎండిపోతున్నాయి. లక్కవరప్పాడు గ్రామంలో రాజబాబు అనే రైతు, మరో రైతుచెంది వరి నాట్లు వేసిన పొలంలో బీటలు వచ్చాయి. తంటికొండ పంచాయతీ మల్లవరంలో ఒక ఎకరం కూడా నాట్లు పడలేదు. వట్టిగడ్డ గ్రామంలో 150 ఎకరాలకు కేవలం 20 ఎకరాలు మాత్రమే నాట్లు పడ్డాయి. సింగంపల్లి గ్రామంలో 70 ఎకరాలకు 20 ఎకరాల్లో నాట్లు పడ్డాయని సచివాలయ వ్యవసయా సహాయకులు నూకరత్నంను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. శరభవరం సచివాలయం పరిధిలో శరభవరం, కొండపల్లి పంచాయతీల్లో 756 ఎకరాలకు 180 ఎకరాల్లో వరి నాట్లు ఇప్పటివరకూ పూర్తి అయ్యినట్లు సచివాలయ వ్యవసాయ సహాయకులు రాజేశ్వరి అన్నారు. కాని వరుణుడు కరుణ కోసం రైతన్న ఎదురుచూస్తున్నాడు. కనీస నీటి వసతి లేని ప్రాంతాల్లో వరి పొలాల్లో బీటలు వస్తున్నాయి. కనీస వర్షపాతం కూడా లేదు.

## వర్షపాతం వివరాలు ఇలా..

రాజవొమ్మంగి మండల ఇన్‌చార్జి ఏయస్‌ఓ చైతన్య తెలిపిన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి నెలలో 11.2 మి.మీ సాదారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కనీసం వర్షపాతం లేదు. ఫిబ్రవరి నెలలో 17.1 మీ.మీ సాదారణ వర్షపాతంకు 0.1 మీ.మీ, మార్చి నెలలో 17.1 సాధారణ వర్షపాతంకు 136.4 మీ.మీ అధికంగా నమోదు అయ్యింది, ఏప్రిల్ నెలలో 38.0 మి.మీకు 33.3 మీ.మీ, మేనెలలో 117.2 మి.మీసాదారణ వర్షపాతంకు 162.9 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. జూన్ నెలలో 202.4 మి.మీ.కు 162.9 మి.మీ, జూలై నెలలో 318.3 మి.మీ సాదారణ వర్షపాతంకు 224.4 మి.మీ, అగష్టు నెలలో 19 తేదీ వరకూ 29.2 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. అగష్టు నెలలో 190.2 మి.మీ సాదారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. సాగునీటి వసతి ఉన్న ప్రాంతాల్లో నాట్లు పడ్డాయి, రైతన్న వర్షం కోసం ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నాడు.

# 21న కొయ్యూరులో పర్యటించనున్న రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు



కొయ్యూరు, అగష్టు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో ఈనెల 21 తేదీన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు గొండు సీతారాం పర్యటించనున్నట్లు అల్లూరి జిల్లా కన్వీనర్ డా.బాకా లవకుశ, కొయ్యూరు చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం కన్వీర్ అచ్యుత్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు మండలకేంద్రానికి చేరుకున్న సీతారాం తొమ్మిది గంటలకు ట్రైబుల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, కె.జి.బి.వి. స్కూల్ సందర్శిస్తారన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలలకు అందిస్తున్న వైద్య సదుపాయాలుపై సమీక్షా సమావేశం జరుగుతుందన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో 12 గంటలకు బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రజాప్రతినిధులు, వార్డుమహిళా సంరక్షణ కార్యదర్శులు, స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల అధికారులుతో సమావేశంలో పలు అంశాలుపై సమీక్ష ఉంటుందన్నారు. సాయంత్రం ఆకస్మిక పర్యటన జరిపి రోడ్డు మార్గం గుండా మంగళగిరి కార్యాలయానికి బయలుదేరి వెళ్తారన్నారు.

# లోకులగాంధీ వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు

## ట్రస్టు జనరల్‌సెక్రటరీ ఎం.మురళీకృష్ణ వెల్లడి



కొయ్యూరు, ఆగస్టు19, ప్రభాతవార్త

ఈనెల21న శరభన్నపాలెంలో నిర్వహించనున్న లోకులగాంధీ 2వ వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు లోకులగాంధీట్రస్టు జనరల్‌సెక్రటరీ మురళీకృష్ణ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి వేడుకలను అన్నిరాజకీయ, వివిధ ప్రజాసంఘాలనాయకులను ఆహ్వానించినట్టు మురళీకృష్ణ వివరించారు. ఈ వర్ధంతి వేడుకలసందర్భంగా మెగారక్తదానశిబిరం నిర్వహించడంతోపాటు , సెకెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.ఈ వర్ధంతి వేడుకలలో పార్టీలకతీతంగా అంతాపాల్గొని, దివంగత లోకులగాంధీకి ఘననివాళి అర్పించాలని ఆయన కోరారు.

# సమస్య ఏదైనా పరిష్కారమయ్యేవరకు సీపీఐ పోరాటం




చోడవరం, ఆగష్టు 19, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో 17వ తేదీన స్టీల్‌ప్లాంట్ వద్ద బయలు దేరిన సీపీఐ బస్సు ప్రచార జాత పార్వతీపురం వెళ్లి అక్కడ నుంచి తిరిగి అనకాపల్లి జిల్లాకు ఈ రోజు విచేసిన సందర్భంలో చోడవరం నుంచి సుమారుగా 40మంది పైప సీపీఐ కార్యకర్తలు వెళ్లి చోడవరం నియోజకవర్గంలో ట్రాన్స్ జెండర్ లో పడుతున్న ఇబ్బందులను వారికి నేటికీ కూడా సొంతిల్లు లేకుండా అదే విధంగా రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు లేక ప్రభుత్వ ద్వారా వచ్చిన రాయితీలను ఆందట్లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వినతిపత్రం ఇచ్చి వున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ట్రాన్సెండర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీసం ట్రాన్స్‌జెండర్‌కు ఇల్లు నిర్మించి ఇవ్వడంలో గాని రేషన్ కార్డులు మంజూరు చేయడంలో గాని ఆరోగ్యపరమైన సమస్యలపై నిరంతరం ఇబ్బంది పడుతున్న ట్రాన్స్‌జెండర్‌కు సరైన వైద్య సదుపాయాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తానని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి మేము ట్రాన్స్‌జెండర్ తరపున వుంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తూ రాష్ట్రంలో రావణకాష్టంలా వుందని రాష్ట్రం అప్పుల పాలన ఊరికి పోయిందిన కనీసం రోడ్ల మరమ్మతులు చేయడం వైఫల్యం చెందిందని చోడవరంలో వున్న షుగర్ ఫ్యాక్టరీ అప్పుడు పోయిందని నేటికీ రైతులకు గాని కార్మికులకు గాని పేమెంట్లు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిదన్నారు. చోడవరం నుంచి అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, నేమాల నర్సింగరావు, గోవాడ కనకమహాలక్ష్మీ, సోమధుల దేవి, ట్రాన్స్‌జెండర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, వరహాలు, విద్యార్థి సంఘం నాయకులు శ్రీదర్ సత్తిబాబు, ఫణి శ్రీనివాసరావు, కాంతం తదితరులు పాల్గొన్నారు.

# 120 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంక్‌కు అందించిన శ్రీప్రకాష్ విద్యార్థులు

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థ 47వ వ్యవస్థాపక దినోత్సవం ముగింపువేడుకలను పురస్కరించుకుని శ్రీప్రకాష్ డిగ్రీ, ఎన్‌సిసిఎన్ఎస్ఎస్ విభాగాలు రోటరాక్టు క్లబ్ విద్యార్థులు సుమారు 120యూనిట్ల రక్తాన్ని రోటరాక్టు బ్లడ్ బ్యాంకు కాకినాడ అలాగే మదర్‌బ్లడ్‌బ్యాంకు తునివారికి అందచేసారు. శ్రీప్రకాష్ పాయకరావుపేట,తుని, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం విద్యార్థులకు ఏర్పాటుచేసినగాతా రహే మేరా దిల్ పాటలపోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హంగేరి దేశంనుండి ప్రముఖపఖ్వాజ్ విద్వాంసులు బలాజ్స్‌విరాగ్ అలాగే టిఇరాణి న్యాయనిర్ణేతగా హాజరయ్యారు. కార్యక్రమంలో అంతర్జాతీయయోగాగురువు వబ్బలరెడ్డి దుర్గాప్రసాద్‌ని శ్రీప్రకాష్ విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శియోగాద్వారా సమాజానికి ఆయనచేసిన సేవలకు గాను సన్మానించారు. ముగింపు పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పోటీలు 3రౌండ్‌లలో జరిగాయి. ఈసంధర్భంగాహాజరైన తల్లిదండ్రులతో ముఖ్యఅతిది పఖ్వాజ్ విద్వాంసులు బలాజ్స్‌విరాగ్ మాట్లాడుతూప్రపంచంలో ఎన్నోరకాల సంగీతాలు ఉన్నా భారతీయసంగీతం పట్ల మక్కువకలిగి పాతశైలి పఖ్వాజ్ సంగీతం యొక్క మాధుర్యాన్ని అలాగే దాని ఉనికిని పరిరక్షించడానికి రాబోయే తరాలవారికి దీనిపట్ల మక్కువ కలిగేలా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థ యాజమాన్యం నరసింహారావు మాట్లాడుతూ తమవిద్యాసంస్థలు 47సంవత్సరాలుగాసర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్నాయని అందువల్లే తమవిద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలలోనే కాకుండా జాతీయస్థాయి ప్రతిభాపరీక్షలనందు అలాగే పోటీలయందు ప్రతిభచూపుతున్నారని తెలిపారు. అనంతరం హాజరైనఅతిధులకు విద్యాసంస్థల సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్ జ్ఞాపికలు అ ందచేసారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంవివిఎస్‌మూర్తి, కన్వీనర్ సీతారాణి, ఏపిపిఎస్‌సి సభ్యుడు సోనీవుడ్ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు డివిజన్‌లో మూడు సర్పంచ్ ఎన్నికల్లో రెండు వైసిపి ఒకటి టిడిపి కైవసం

## పంచాయితీ ఎన్నికల్లో వైసిపి బలపరిచిన ఇద్దరు సర్పంచ్‌లు ఘనవిజయం

## సీలేరు పంచాయి సర్పంచ్ పీఠం వైసిపి కైవశం

## పెదకోడాపల్లి సర్పంచ్ పదవి వైసిపి కైవశం

## శోభకోట సర్పంచ్ టిడిపి కైవశం

## పాడేరు నియోజకవర్గంలో సత్తాచాటిన ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి





పాడేరు,ఆగస్ట్ 19,ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ఉత్తర్వుల ఆదేశాలు ప్రకారం అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న పాడేరు,అరకు,రంపచోడవరం మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో పంచాయితీ సర్పంచ్ పదవులకు,వార్డు మెంబర్ల పదవులకు అల్లూరి జిల్లాలో శనివారం ఎన్నికలు అధికారులు ఎన్నికలు నిర్వహించారు.అల్లూరి జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పదవులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవశం చేసుకుంది. పాడేరు నియోజకవర్గంలో జికెవీధి మండలం సీలేరు గ్రామ పంచాయితీ పంచాయితీ సర్పంచ్ పీఠాన్ని వైసిపి కైవశం చేసుకుంది. అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి బలపరిచిన సీలేరు సర్పంచ్ అభ్యర్ధి పాంగి దుర్గో 140 ఓట్లు మెజార్టీతో తెలుగుదేశం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్ధిపై ఘన విజయం సాధించారు.అలాగే పెదబయిలు మండలం పెదకోడాపల్లి గ్రామ పంచాయితీ సర ్పంచ్ అభ్యర్ధిగా వైసిపి బలపరిచిన బట్టిచిట్టిబాబు సమీప అభ్యర్ధిపై 154 ఓట్లు మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెదకోడాపల్లి సర్పంచ్‌గా బిట్టి చిట్టిబాబు విజయం సాధించారు.అలాగే హుకుంపేట మండలం శోభకోట గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పలాసి శశిభూషన్‌నాయుడు గెలుపొందారు.శశిభూషన్‌నాయుడును తెలుగుదేశం పార్టీ బలపరచగా సమీప వైసిపి బలపరిచిన సర్పంచ్ పై టిడిపి బలపరిచిన పలాసి శశిభూషన్‌నాయుడు శోభకోట సర్పంచ్‌గా ఘనవిజయం సాధించారు.అల్లూరి జిల్లాలో జరిగిన గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండు సర్పంచ్ పదవులను కైవశం చేసుకోగా ఒక సర్పంచ్ పదవిని టిడిపి కైవశం చేసుకుంది.అయితే విశాఖ ఏజెన్సీలో మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతునే ఉందని చెప్పవచ్చు.అరకుఅసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో మాత్రం అధికాన పార్టీ వైసిపికి ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి గట్టిపోటీ ఇచ్చింది.ఉప ఎన్నికల్లో సర్పంచ్ పదవులకు,వార్డు మెంబర్లు పదవులకు నువ్వానేలా అన్నట్టుగా టిడిపి పోటీ ఇచ్చింది.వార్డుల్లో మాత్రం టిడిపి అరకు నియోజకవర్గంలో పైచేయిగా నిలిచిందని ఫలితాలు బట్టీ తేటతెల్లమయింది.పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ పార్టీకి సీలేరు సర్పంచ్ ఎన్నికల్లో తన సత్తాను చాటింది.ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నియోజవక్గంలో తనకు ఉన్న పట్టును ఈ ఎన్నికల్లో మళ్లీ నిరూపించుకున్నారు.అలాగే పాడేరు నియోజవర్గంలో జరిగిన ఒక సర్పంచ్ పదవితో పాటు పి.మాకవరం,రేవళ్లు వార్డు మెంబర్ల పదవులను వైసిపి బలపరిచిన వార్డు మెంబర్లు గెలుపొందారు.నియోజవక్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లోఉన్న ఆధరణ తగ్గలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో నాలుగు పంచాయితీ సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించగా అందులో రంపచోడవరం మండలం ఆకూరు సర్పంచ్‌గా కత్తుల సరస్వతీ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా శనివారం జరిగిన మూడు సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు.అల్లూరి జిల్లాలో మొత్తం 14 గ్రామ పంచాయితీ వార్డులకు ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో పాడేరు డివిజన్‌లో చింతపల్లి నాల్గవ వార్డు మెంబర్‌గా రేమలి ఝాన్సీరాణి,కుడుముసారా తొమ్మిదవ వార్డు మెంబర్‌గా పాంగిసీలావతి,హుకుంపేట మండలం బారామసి మూడవ వార్డు మెంబర్‌గా బారబోయిని మహేశ్వరరావు,కొయ్యూరు మండలం పి.మాకవరపాలెం ఒకటవ వార్డు మెంబర్‌గా నార్సీ పద్మలత,రేవళ్ల ఐదవ వార్డు మెంబర్‌గా గొట్టుపల్లిబాలరాజులమ్మ,పెదబయిలు మండలం ఇంజరి నాల్గవ వార్డు మెంబర్‌గా కొర్రా విజయ,అలాగే ఇంజరి 12వ వార్డు మెంబర్‌గా వంతాల చిలకమ్మ గెలుపొందారు.సర్పంచ్‌లుగా,వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపొందిన ధృవకరణ పత్రాలను అందజేసారు.అలాగే రంపచోడవరం,చింతూరు డివిజన్ పరిధిలో వెంకటయ్యపాలెం పంచాయితీ వార్డు మెంబర్‌గా కుంచలపతివెంకట కృష్ణ అరుణ్ మెహన్,మంథపల్లి వార్డు మెంబర్‌గా పరసీతారత్నం,డిన్ పాలెం వార్డు మెంబర్‌గా కుండ్ల సన్యాసిరెడ్డి,దేవీపట్నం వార్డు మెంబర్‌గా కారం వెంకటలక్ష్మి,తుమ్మల వార్డు మెంబర్‌గా కొవ్వాసిబాబురావు,కొత్తపల్లి వార్డు మెంబర్‌గా కారంసుబ్బారావు,గూడూరు వార్డుమెంబర్‌గా సోడే సూరయ్య ఎన్నికల్లో గెలుపొందారు.అల్లూరి సీతారామరాజు జిల్లా లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయితీ సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికల పోలింగ్‌లో 8,925 మంది ఓటర్లు ఉండగా ఇందులో 5,218 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినిమోగించుకున్నారు.దీంతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా 58.46 శాతం ఓటర్లు తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకున్నారని పాడేరు డివిజన్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ తెలిచజేసారు.ఈ ఎన్నికల్లో పోలింగ్‌కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాలు వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అసౌకర్యాలు అవకతవకలు జరగకుండా ఎన్నికల అధికారులు పకడ్బంధీగా పోలింగ్ నిర్వహించి ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా నిర్వహించారు.దీంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.





# కాలుష్య రహిత వాహనాలను ప్రారంభించిన సాగర్ సిమ్మెంట్ యజమాన్యం

## నూతనంగా ఇన్నాపవర్ సిమ్మెంట్‌ను లాంఛనంగా ప్రారంభించిన కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సమ్మిడి శ్రీకాంత్ రెడ్డి

కశింకోట ఆగష్టు 19, ప్రభాతవార్త



సాగర్ సిమ్మెంట్ యజామాన్యం కేవలం వ్యాపార దృక్పదిజం తోనే కాకుండా పర్యావరణ పరిరక్షణ కు కాలుష్య నివారణకు కృషి చేస్తున్నామని సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సమ్మిడి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మండలం లోని సాగర్ సిమ్మెంట్ ఫ్యాక్టరీలో ఇన్నా పవర్ సిమ్మెంట నూతన బ్రాండ్ ను కాలుష్య రహిత వాహనాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట తమిళనాడు లో ప్రారంభించిన ఈ నూతన సిమ్మెంట్ ను నేడు ఆంధ్ర లో ప్రారంభించారు.దీనివలన కోస్తా ప్రాంతంలో బాగా ఉపయోగపడుతుంది అన్నారు.ముఖ్యంగా ప్లయాస్ వాడడం వలన పర్యావరణ పరి రక్షణకు ఉపయోగపడుతుంది అన్నారు.అదేవిధంగా చైనా నుండి రప్పించిన ఒక కోటి యాభై లక్షల విలువ గల విద్యుత్ రవాణ ట్రక్ లు తీసుకు వచ్చామని దీనివలన వాతవరణం లో ఏటువంటి కార్బన్ పదార్థాలు కలవవు తెలిపారు.కాబట్టే రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు తమవంతుగా రోడ్ టాక్స్‌దిగుమతి ఛార్జీలు లేకుండా చేశాయన్నారు.ఈ కార్య క్రమంలో గ్రూప్ ప్రెసిడెంట్ కట్ట గణేష్,సీనియర్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరావు,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఈ.సీ.ఎస్ పాలిటెక్నిక్‌లో అడ్మిషన్ కొరకు దరఖాస్తులు ప్రారంభం




కశింకోట ఆగష్టు 19, ప్రభాతవార్త

స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఈ.సీ.ఎస్ పాలిటెక్నిక్ లో 50 శాతం అడ్మిషన్ల కు దరఖాస్తుల శనివార ం అనగా 19/8/2023 తేది నుండి ప్రారంభం అయ్యింది అని కళాశాల ప్రిన్సిపల్ కే.శివ తెలియజేశారు. కావున ఆర్.ఈ.సీ.ఎస్ పాలిటెక్నిక్ లో అడ్మిషన్ కావలసిన వారు ఈ దరఖాస్తు తీసుకుని దాన్ని పూరించి కాలేజీలో సబ్మిట్ చేయవలెనని తెలియజేశారు.కళాశాలలో 4 బ్రాంచ్‌లు మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ సివిల్ కలవు కలవు అని ఆసక్తి గల మన పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు అని తెలియజేశారు. కార్యక్రమంలో విభాగ అదిపతులు గణేష్, పి.రమణ కుమార్, కే.శివరాం మరియు సిబ్బంది పాల్గొన్నారు .కావున ఆసక్తి గలవారుఈ నెంబర్లను సంప్రదించగలరు. 9505504220, 7207905646 ,7207905645,9063297220 మరియు 08924220056.

# దూసరపాములో పారిశుధ్య నిర్మూలన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ పర్యవేక్షణలో పారిశుద్య నిర్మూలనా కార్యక్రమాలు శనివారం జరిగాయి. పోతురాజు మాష్టారు వీధిలో సిసి రోడ్డుకు ఇరుప్రక్కల డ్రయిన్లలో పూడికపోయిన చెత్తను తొలగింపు పనులను చేసారు. తొలగించిన చెత్తను ట్రాక్టరుపై సుదూర ప్రాంతానికి తరలించారు. డ్రెయిన్లలో ప్లాస్టిక్, వ్యర్థపదార్థాలను వేయరాదని గ్రామస్థులకు సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం, సచివాలయ కన్వీనర్లు మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, కనిగిరి పరంజ్యోతి రాజు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ పర్యటనలో ఆగని ముత్తంశెట్టి పయనం

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆర్జికే హౌసింగ్ కోలనీ సచవాలయం లో రెండోవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని రెండవ రోజు పర్యటనకు వచ్చేసిన ఆయన స్థానికులు అడుగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. పర్యటనలో భాగంగా 7క్లస్టర్స్ 477ఇళ్లు గడపగడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన ను ముత్తంశెట్టి వివరించడం జరిగింది. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడుగగా



అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దేకే పాలన అందిసు‌్తన్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. టెక్కలి జానకమ్మ అనే మహిళకు సంక్షేమం క్రింద ఈ నాలుగేళ్వలో 9,18,156 రూ అందినందుకు సంతోషంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలపడం జరిగింది దీర్ఘకాలిక సమస్యలు ఏమైన ఉన్నాయా అని ప్రజలను అవంతి అడుగగా షిపియార్డ్ లే అవుట్ మిధిలాపురి, ఉడాకోలనీ లలో రెండు రోజు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు స్పీడ్ బ్రాకర్ నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యార్ధం ఇచ్చే సమయం పెంచాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని బిటి రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయడం. సమస్యలు విన్న ముత్తంశెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టిన అవంతి కి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వార్డు వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం సిబ్బంది గృహ సారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ చిత్రాలు అపురూపం....అద్భుతం

## -విశాఖలో ఫోటో జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం : డా. ఎం ఆర్ ఎన్ వర్మ



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సాగర తీరాన గల విశాఖ మ్యూజియంలో రెండురోజులు పాటు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ నన్ను ఎంతో అకట్టుకుంది విశాఖ ఫోటో జర్నలిస్ట ల సేవలకు వారి వృత్తి నైపుణ్యాలిని అద్దం పట్టే విధంగా ఏర్పాటు చేసిన చిత్రాలు సృజనాత్మకంగా ఉన్నాయి. ఎండనక...వాననక..విపత్తులకు చెదరక మేడలో కెమెరా ధరించి ప్రజల మేలు కాంక్షించే మన ఫోటో జర్నలిస్టులు తీసిన చిత్రాలు ఒకదానికి మించి ఒకటి ఉన్నాయి. ఒక ఫోటోగ్రాఫర్ లో సృజనాత్మకత సేవాతత్పరత, కళాకారుడు చిత్రకారుడు ఉంటారనడానికి నిండు నిదర్శనంగా ప్రదర్శనలో చిత్రాలు నిలిచాయి. ఓ జర్నలిస్టు గా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన చిత్రాలు నా మదిని కదిలించాయి ప్రమాదకర సంఘటలను సైతం ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చూపాలనే తపన తో వృత్తి ధర్మాన్ని పాటిస్తూ వారు అందిస్తున్న సేవలు అభినందనీయం అందుకే మన ఫోటో జర్నలిస్టులకు ఎక్కడ పోటీలు జరిగినా ఎక్కువ బహుమతులు అందుతాయి. అటువంటి వారిని ఈ రోజు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ సత్కరించడం నాకు అనందంగా ఉంది. ఇటువంటి కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టు లతో పాటు భాగస్వామ్యం కావడం మంచి అనుభూతిని కలిగించింది పత్రికలో కేవలం వర్తాలతో ఉంటే అందంగా ఉండదు ఫోటోలో కలిపి వార్త ఉంటే ఆనిండుదనం సమకూర్తుంది. నేటి సమాజానికి త్రినేత్రంగా చెప్పబడే ప్రెస్ ఫోటోగ్రఫీ మరింత సమాజాతం కావాలని ఆశిస్తూ ఈసందర్భంగా ఫోటో జర్నలిస్టు లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురుష్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తాన్నానని డా. ఎం ఆర్ ఎన్ వర్మ అన్నారు.అన్నారు.

# బీసీ లందరూ ఒకే తాటిపై రావాలి

## -ఏపీ రాష్ట్ర బీసీ అసోసియేషన్ ఇంచార్జి ఆడారి కుమారస్వామి పిలుపు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



బీసీ లందరూ ఒకే తాటిపై రావాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ అసోసియేషన్ ఇంచార్జి ఆడారి కుమారస్వామి పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలను మార్గదర్శక అయినటువంటి జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీలందరూ పయనించాలని బీసీల ఐక్యతంగా ఉంటేనే సమాజంలో బీసీలకు గౌరవం పెరుగుతుందని ఒకే తాటిపై బీసీలు అందరూ రావాల్సిన సమయం ఆసన్నమైందని, అప్పుడే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ అసోసియేషన్ ఇంచార్జి ఆడారి కుమారస్వామి తెలిపారు. బీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు సూచనల మేరకు విజయనిరెడ్డిస్సి లో శనివారం జరిగిన సమావేశంలో ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను అన్ని ప్రాంతాల ప్రజలను కలుపుకొని అనకాపల్లి జిల్లా బీసీ అసోసియేషన్ కమిటీని ప్రకటిస్తూ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా పందలా గణేష్ బాబుని వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి సోమశేఖర్ పట్నాయక్ ఉపాధ్యక్షులుగా ఆళ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొమ్మోజు రమేష్, కార్యదర్శిగా ఎస్ వి ఎన్ పట్నాయక్, దాడి జగ్గారావు, కోశాధికారిగా బొడ్డేడ ఈశ్వర్, బి భాస్కరరావు, మరో 10మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఈ కార్యక్రమంలో కొణతాల రమణ అప్పారావు, బొడ్డేడ అప్పారావు, ముగడ అప్పారావు, కొణతాల హరినాధబాబు, బొడ్డేడ భాస్కరవర్మ సత్యాలప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం... ఏ చిన్న సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురండి

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఏ చిన్న సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురండి అని మేయర్ గొలగాని హరివెంకటకుమారి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, వార్డు అధ్యక్షులు రేవళ్ళ సత్యనారాయణ ఆధ్వర్యంలో విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి తో కలిసి ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై 59వ వార్డు మలాసి హౌసింగ్ కాలనీ ఆంజనేయస్వామి గుడి ఎదురుగు సుమారు రూ. 20లక్షలతో నిర్మించిన గోకుల యాదవ కమ్యూనిటీ సామాజిక భవనాన్ని వీరు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎవరికైనా ఆడారి ఆనంద్‌కుమార్ ని గెలిపించుకుంటే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా మేయర్ గొలగాని ప్రజలకుతెలిపారు. ఆనంద్‌కుమార్ లాంటి నాయకుడు దొరకడం మీ అదృష్టమని ఆమె అభిప్రాయపడ్డారు. గోకుల యాదవ భవనం నిర్మాణం కట్ల బుర్ర అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సురేష్‌యాదవ్ శ్రీ గోకుల్ యాదవ సేవా సంఘం సభ్యులు పుర్రె అప్పారావు, రేవళ సత్యనారాయణ, కంచరపాలెం యాదవ సంఘం అధ్యక్షులు పల్లా సత్యనారాయణ, వెంకటాపురం యాదవ సంఘం అధ్యక్షులు ఉరుకుటి మహాలక్ష్మి, వియ్యపు మూర్తి, నక్క లక్ష్మణరావు, ఎంకటరావు, ఎలుమలెలి రాంబాబు, సర్కిల్ పెంటారావు, దేవర రమేష్, కూన కొండలరావు, కాకి గౌరీ, సరోజ, దేవి, నసీన, వనిత వైఎస్, సత్యనారాయణ, కిలాడి పైడి రాజు తదితరులు పాల్గొన్నారు. సూరాలమ్మతల్లి అమ్మవారి ఆలయ సింహద్వారానికి శంకుస్థాపన చేశారు. 59వ వార్డు వాయువుత్ర కాలనీలో సూరాలమ్మతల్లి అమ్మవారి ఆలయ సింహద్వారానికి ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు.

# ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్నన్ శెట్టి

అనకాపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాధాన్యత భవనాలైన రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు వెల్నెస్ సెంటర్లు డిజిటల్ లైబ్రరీస్ నిర్మాణాలలో ఆలసత్వం సహించేది లేదని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. మండలాల వారి భవన నిర్మాణాల కు పురోగతికి సంబంధించి సమాచారాన్ని ప్రతిరోజు తెలియజేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అనకాపల్లి సర్కిల్ పట్నం ఈఈలు కె శ్రీనివాసరావు, వి నగేష్‌బాబు, డిఈ ఏఈలు పాల్గొన్నారు.

# గీతం వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరా దేశ్

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



దేశం కోసం అసువులు బాసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు జన్మభూమి పట్ల యువతలో ప్రేమాభిమానాలను పెంచడానికి స్ఫూర్తిని నింపడానికి నిర్ధేసించిన మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని శనివారం గీతం వైద్య విధ్యార్థులు ఘనంగా నిర్వహించారు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆవరణలో జరిగిన కార్యక్రమాలలో విద్యారు ్ధలు సద్భావనా ర్యాలీతో పాటు పెద్దసంఖ్యలో మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి మాట్లాడుతూ జన్మభూమి అన్నింటికన్నా గొప్పదని దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల ఆరోగ్యం మెరుగుపడటానికి వైద్య నిపుణులు తమ వంతు కృషి చేసి రుణం తీర్చుకోవాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి చక్కటి పర్యావరణం తొడ్పాలన్నారు. ఈ సందర్భంగా రక్త దానం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలలో పాల్గొన్న వైద్య విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ జ్యోతి పద్మజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ రమణరావు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ స్థలం కాపాడండి జోనల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన జగదీష్

అనకాపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో టౌన్ సర్వేనంబర్ 348లో మిరియాల కాలనీ అక్రమాలకు గురైన స్థలాన్ని ఇప్పటికే అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు ఫిర్యాదులు చేసినప్పటికీ జీవీఎంసీ అధికారులు టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తునట్లు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ జీవీఎంసీ అధికారులపై విరుచుకుపడ్డారు. ఉదయం జీవీఎంసీ కార్యాలయంలో నాగజగదీష్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కి ఫిర్యాదు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లోకయుక్తను కొంతమంది ఆశ్రయించారని ముని ్సపాలిటీకి చెందిన 16సెంట్లు ప్రభుత్వ భూమిని ఉదో ్యగులకు గృహాలు హౌసింగ్ సొసైటీ సహకారంతో ఎల్‌జీ తరహా గృహాలు నిర్మించారని దాని పక్కనే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ఇప్పుడు సచివాలయాలుగా వాడుకుంటున్నారని పక్కనే వైసీపీ నాయకులు పలక రవి సర్వేనెంబర్ 348లో టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్లాను ఇవ్వడం జరిగిందని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యులు మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో సదర వ్యక్తి అతనికి ఉన్న స్థలం కంటే మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి 11సెంట్లు స్థలం రిజిస్ట్రేషన్ చేసుకొని అధికార దుర్వినియోగంతో రిజిస్ట్రర కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల మధ్య జరిగిన అక్రమ లావాదేవీ ని మున్సిపల్ స్థలాన్ని ఎవరికీ రిజిస్ట్రేషణ్ చేయించలేదని రాష్ట్రంలో ఏ మున్సిపల్ ఉద్యోగికి 11సెంట్లు స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వదని ఇది పూర్తిగా దురాక్రమని భూకబ్జా అయిందని కనుక అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాల సమక్షంలో జీవీఎంసీ సర్వేయర్ తో సర్వే చేయించి అక్రమించడానికి అదికారాన్ని వాడుకోవడానికి చూస్తున్నారని తక్షణమే సదరు విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో ఆళ్ల రామచంద్రరావు, సూరే సతీష్ కోట్ని రామకృష్ణ మల్ల గణేష్,కుప్పిలి జగన్మోహన్, అండిబోయిన త్రినాధ్, బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు బుద్ధ ఈశ్వరరావు, పెంటకోట చంద్రశేఖ్ ఖాదర్ బుద్ధ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో అగ్రవర్ణాల ఆధిపత్యం పెరిగిందని దళితులకు ప్రాధాన్యం తగ్గింది

## -బిజేపీ ఎస్సి మోర్చా ఉత్తరాంధ్ర జనల్ ఇంచార్జి మంచా నాగమల్లేశ్వరి ఆరోపణ

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



బిజెపి పార్టీలో అగ్రవర్ణాల ఆధిపత్యం పెరిగిందని దళితులకు ప్రాధాన్యం తగ్గిందని బిజేపీ ఎస్సి మోర్చా ఉత్తరాంధ్ర జనల్ ఇంచార్జి మంచా నాగమల్లేశ్వరి ఆరోపించారు. 4సంవత్సరాల క్రితం నరేంద్ర మోడీ విధానాలు నచ్చి పార్టీలో చేరి కార్పొరేటర్ అభ్యర్థి స్థాయి నుంచి బీజేపీ ఎస్సి మోర్చా ఉత్తరాంధ్ర జనల్ ఇంచార్జి ఈ స్థాయికి వచ్చాను కానీ పార్టీలోని కొంతమంది సంస్థగత వ్యవస్థలో ఉన్న నాయకుల వల్ల నుడు పార్టీకి రాజీనామ చేయవలసి వచ్చిందని వాపోయారు. పార్టీలో కూడా అగ్రవర్ణాల ఆధిపత్యం పెరిగిందని వెనుకబడిన వర్గాలకు విలువ లేదని అన్నారు. పార్టీ వీడుతున్నాను కాబట్టి ఈ నిందలు వేయటంలేదని గత 3నెలలుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలను దృష్ట్యా ఈ విధంగా నిర్ణయం తీసుకున్నానని చాలా అలోచించి మాకార్యకర్తలు మద్దతు దారులతో చర్చించే ఈ నిర్ణయం తీసుకొన్నాను అని అన్నారు. భవిష్యత్తు కార్యచరణ త్వరలో మీడియా ముందుకు మళ్లీ వస్తానని ఆమె తెలిపారు.

# వైజాగ్ ఫోటో జర్నలిస్టుల ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన నగర కమిషనర్ సాయి కాంత్ వర్మ , జాతీయ జర్నలిస్టులు సంఘం కార్యదర్శి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు పిఎన్ మూర్తి, తిరుపతిరావు దీపక్ రామకృష్ణ విజయ్ నాగేష్‌బాబు, బుజ్జి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటరుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

మాకవరపాలెం అగష్టు 19 ప్రభాతవార్త

విధ్యుత్ వినియోగదారులు తమ కనెక్షన్‌కు అధార్ అనుసందానం చేయాలని మండల విధ్యుత్‌శాఖ ఇంజనీర్ బాలకృష్ణ తెలిపారు. ఈమేరకు శనివారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విధ్యుత్‌శాఖ ఉన్నతాధికారుల అదేశాలు మేరకు ప్రతీ విధ్యుత్ మీటరుకు తప్పనిసరిగా అధార్ అనుసంధానం చేయాలని వినియోగదారులను కోరారు.మండలంలోని ప్రతీ వినియోగదారుడు అధార్ నఖలు తప్పనిసరిగా విధ్యుత్ సిబ్బందికి అందజేసి సహకరించాలని బాలకృష్ణ తెలిపారు. అదే విదంగా పూర్వికులు పేరుమీద విధ్యుత్ సర్వేస్ కనెక్షన్ ఉన్నట్లయితే వారి వారసులు దాన్ని వినియోగించాలంటే వారు వారసత్వం సంబందించిన పూర్తి వివరాలతో ఇరువురి అధార్‌కార్డులు తీసుకొని కార్యాలయంలో సంప్రధించాలని బాలకృష్ణ తెలియజేసారు. దీనికి సంబ్బందించి ఎటువంటి సందేహాలు ఉన్న యెడల 1912 కాల్‌చేసి వివరాలు తెలుసుకునే అవకాసం ఉందని తెలిపారు.

# సీలేరు పంచాయితీ సర్పంచ్ పాంగి దుర్గో గెలుపుతో ప్రజలు మద్దతు వైసిపికే మరోసారి రుజువు

## సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం

## భవిష్యత్ ఏ ఎన్నికలు వచ్చినా సత్తా చాటుతా సీలేరు సర్పంచ్

## గెలుపు సమిష్ట కృషి:

## పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు:

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,ఆగస్టు 19,ప్రభాతవార్త

పాడేరు అసెంబ్లీ నియోజవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలు మద్దతు ఉంటుందని ఈ ఎన్నికలే కాదు భవిష్యత్‌లో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తారని సీలేరు గ్రామ పంచాయితీలో వైసిపి బలపరిచిన సర ్పంచ్ ఘన విజయమే నిదర్శనం అని అల్లూరిసీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేసారు.గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలకు వైసిపి చేపడుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రజలంతా మద్దతు ఇస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ప్రజలు వైసిపి వైపే ఉన్నారని స్థానిక సంస్థల పంచాయితీ సర్పంచ్.వార్డు మెంబర్ల ఎన్నికల ఫలితాలు అద్దంపడుతుందన్నారు.ప్రతిపక్షాలు చెప్పిన మాయమాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయని వైసిపి ప్రభుత్వం,రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన పై ప్రజల్లో ఎంతో విశ్వాసం ఏర్పడిందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం కొనసాగుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జోష్యం చెప్పారు.సీలేరు పంచాయితీ ప్రజలు ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలను నమ్మకుండా వైసిపి బలపరిచిన పాంగి దుర్గోను అత్యదిక మెజార్టీతో గెలిపించినందుకు ఆ పంచాయితీ ప్రజలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.సీలేరు పంచాయితీ ప్రజలు నమ్మకాన్ని వమ్ముచేయకుండా పంచాయితీ అబివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా పాడేరు నియోజవకవర్గంలో అత్యధిక ంగా సర్పంచులను, ఎంపిటిసిలను,ఎంపిపిలను,జెడ్పీటిసిలను గెలిపించుకుని ఆయా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న ఆయా మండలాల,పంచాయితీల గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మరోక సారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.సీలేరు గ్రామ పంచాయితీ సర్పంచ్ గా వైసిపి బలపరిచిన వ్యక్తి గెలుపొందటంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.ఇదిలా ఉండగా సీలేరు సర్పంచ్ గెలుపుకు అలాగే వైసిపి బలపరిచిన వార్డు మెంబర్లు అభ్యర్థుల గెలుపుకు శ్రమించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పార్టీ మద్దతు దారులకు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసారు.సీలేరు సర్పంచ్‌గా గెలుపొందినపాంగి దుర్గోకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా అబినందనలు తెలియజేస్తూ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచి పరిపాలన అందించి పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# అపోలో క్యాన్సర్ సెంటర్‌లో అత్యాధునిక బోన్‌మారో ట్రాన్స్ ప్లాంట్ యూనిట్ ప్రారంభం

## రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని







విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

విశాఖ హెల్త్ సిటీ ఆపోలో క్యాన్సర్ సెంటర్‌లో క్యాన్సర్ వ్యాధులకు అత్యాధునిక చికిత్స అందించే లక్ష్యంగా బోన్‌మారో ట్రాన్స ప్లాంట్ యూనిట్ ని అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేశారు. రక్త సంబంధిత క్యాన్సర్ వ్యాధులు కలిగిన రోగులకు ఈ యూనిట్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి ఈ అత్యాధునిక టెక్నాలజీ కలిగిన బోన్ మారో ట్రాన్స ప్లాంట్ యూనిట్‌ను ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చేతుల మీదుగా శనివారం లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగింది. బాన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ప్రక్రియ అత్యంత కీలకమైందని అత్యాధునిక ప్రమాణాలతో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో క్యాన్సర్ వైద్యాన్ని అందించే దిశగా ఈ యూనిట్ ప్రారంభించడం జరుగుతుందని ఆపోలో కా్యన్సర్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. రాకేష్‌రెడ్డి బోయ పేర్కొన్నారు.అత్యాధునిక ప్రమానాలతో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో క్యాన్సర్ వైద్యాన్ని అందించే దిశగా ఈ యూనిట్ ప్రారంభించడం జరుగుతుందని రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. బోన్ మా్యరో ట్రాన్స్‌ప్లాంట్ అనేది దెబ్బ తిన్న ఎముక మజ్జను భర్తీ చేయడానికి ఆరోగ్యకరమైన ఎముక మజ్జ మూల కణాల మార్పిడిని చేసే ప్రత్యేక వైద్య విధానాన్ని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో రీజనల్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఆపోలో హస్పిటల్ సిఒఓ రామచంద్ర, డా. రాకేష్‌రెడ్డి సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ డా. రవిరాజు, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజీ , డాక్టర్లు , అపోలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణవాయువును ప్రసాదించే వృక్షాలను పెంచాలి

జగదాంబ, ఆగస్టు19, ప్రభాతవార్త



ప్రాణవాయువును ప్రసాదించే వృక్షాలను పెంచండి అని ఎయు విశ్రాంతి ఆచార్యులు పిఎస్ అవధాని పిలుపునిచ్చారు. భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ మరియు ఝానీ ్స లక్ష్మీబాయి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వికాస్ సప్తాహ్లో భాగంగా ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార ్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆచార్యులు పిఎస్ అవధాని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మొక్కలను పెంచడం వలన ప్రాణవాయువును పొందటమే కాకుండా కాలుష్యాన్ని నివారించగలుగుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ భాద్యతగా మొక్కలను నాటి వృక్షాలుగా మలచాలనికోరారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బివి.పి.రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ విదా ్యర్ధులుశక్తివంతులుగా ఎదగాలన్నారు. గౌరవ అతిధులుగా విచ్చేసిన బివిపి జాతీయస్ధాయిపర్యావరణ చైర్మన్‌రమేష్‌చంద్‌జైన ప్రాంతీయ స్థాఇకార్యదర్శి ఎం.వివి సత్యనారాయణ మొక్కల ఆవశ్యకతను తెలిపి భారత్ వికాస్‌పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. శ్రీకృష్ణ విద్యామందిర్‌లో ప్రతిబను కనబరిచిన విద్యార్ధులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో భారత్‌వికాష్‌పరిషత్ వివాఖనగర శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఎంవిరాజశేఖర్, సంస్థ మహిళా అధ్యక్షురాలు సత్యశ్రీ, లక్ష్మీనారాయణ, రఘువీర్, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న ప్లాస్టిక్ నిరోధకంపై వీధి నాటికలు



జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

పర్యావరణ సమతుల ్యతకు హానికలిగించే సింగిల్‌యూజ్డ్ ప్లాస్టిక్‌ని వాడొద్దని నగరంలో జరుగుతున్న వీధి నాటికలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గ్రేటర్‌విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరానికిచెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు నగరంలో ప్రదర్శిస్తున్న వీధి నాటికలు నగరవాసులను ఎంతగానో ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే అనర్థాలపై అవగాహన కల్గిస్తున్నాయి. దీనిలో భాగంగా శనివారం నగరంలోని బంగారమ్మమెట్ట, వెంకటేశ్వరమెట్ట తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖదక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నీటిలో కరగదు, అలాగే లక్షల సంవత్సరాలు గడిచినా భూమిలోకలవదు, ఒకవేళ ప్లాస్టిక్‌ని తగలబెడితే దాని ద్వారా వచ్చే కలుషితమైన పొగ పర్యావరణాన్ని విషమయం చేస్తుందన్నారు. ఆ పొగను పీల్చడం వల్ల మానవాళికి క్యాన్సర్ వంటి వా ్యధులు వస్తున్నాయని కళాకారులు నాటికలో కళ్ళకుకట్టినట్టుగా నటించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా భద్రం ఫౌండేషన్ కళాకారులను ఆయన అభినందించారు. అధేవిధంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తా, చెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నగరాన్ని ఎకో నగరంగా తీర్చిదిద్దాలని కళాకారులు చెప్పారు.తడిచెత్త, పొడిచెత్త వేరువేరు చేసి జివిఎంసి సిబ్బందికి అందచేయాలన్నారు. మారుతున్న వాతావరణ మార్పులు రీత్యా ప్రభలే విషజ్వరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెత్తాచెదారాలు నిల్వ ఉండడం వల్ల ఈగలు, దోమలు వృద్ధి చెంది దాని వల్ల ప్రాణాంతక విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని నాటికలో చూపించారు. జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని జరుగుతున్న ఈ ప్లాస్టిక్ అవేర్‌నెస్ కార్యక్రమాలల్లో భాగంగా జరుగుతున్న వీధినాటికల్లో భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన కళాకారులు డేవిడ్‌రాజ్, సలాదిభవానిరాజు, ఎన్.రంగబాబు, కె.చందు, కె.కుమారి, రోజారాణి తదితరులు ఈ నాటికలో నటిస్తునా ్నరు.శ్రీదండు నాగేశ్వరరావు స్క్రిప్ట్ అందించగా, డేవిడ్‌రాజ్ దర్శకత్వం వహించారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడం 'ప్రతిభకు పట్టాభిషేకమే'

## -బివిఎఫ్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు



జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

బాలవికాష్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర ్యంలో ఎంవిపి కాలనీలో గల ఎస్ఎస్‌విపిఎంసి డిగ్రీ కళాశాల సెమినార్‌హాల్లో ఇటీవల 'కెనడి లూఘర్ యూత్‌ఎకే ్స్ఛేంజ్ అండ్‌స్టడీ ప్రోగ్రాం'కు ఎంపికైన అగ్రదేశం. అమెరికాలో చదివే అవకాశం పొందిన శ్రీకృష్ణపురంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొమ్మాదిలోని సెంటర్‌ఆఫ్‌ఎక్సలెన్స్ ఇంటర్‌లో చదువుతున్న ఆర్.ఇవానింజిలి,ఎస్.జ్ఞానేశ్వర్‌రావులను సంస్థ తరుపున ఘనంగా సత్కరించారు. తొలుత సంస్థ వ్యవస్థాపక కార ్యదర్శి నరవప్రకాశరావు అభినందనలుతెలుపుతూ ఉన్నత స్థాయికి చేరడానికి పేదరికం అడ్డురాదని కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అందుకు నిదర్శనం ఎంపికైన ఈ ఇద్దరు బాలలే అన్నారు.ముఖ్యఅతిధిగా హాజరైన విశాఖపట్నం,అనకాపల్లి జిల్లాల గురుకుల పాఠశాల సమన్వయఅధికారిని ఎస్.రూపవతి బాలలను ఆశీర్వదించి మాట్లాడుతూ ఈ బాలల ఎంపిక ప్రతిభకు పట్టాభిషేకమ అని, రాష్ట్రప్రభుత్వం విదా ్యభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా గురుకుల పాఠశాలలో విద్యను పొందుతున్న విద్యార్థులు జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావడం అభినందనీయమన్నారు. దీనికి ఉపాధ్యాయుల పర్యవేక్షణ. తల్లిదండ్రుల ఆదరణలతోపాటు బాలల శ్రమ,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన మేము అమెరికాలో చదువుకునే అవకాశం రావడం తమ కృషితోపాటు అదృష్టమని,ఇందుకుసహాకారం అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల తల్లిదండ్రులు, గురుకుల పాఠశాల అధ్యాపక బృందం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీశ్వరరావు, డాక్టర్ అప్పారావు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# నేడు సినీ నేపథ్యగాయకుడు స్వర్గీయ వి.రామకృష్ణకు నివాళి

జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త



సినీ నేపథ్యగాయకుడు స్వర్గీయ వి.రామకృష్ణ జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులోగల వైజాగ్ లవ్‌పక్కన ఉన్న ఘంటసాల విగ్రహం వద్ద వి.రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించనున్నామని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ వ్యవస్థాపకకార్యదర్శి చెన్నాతిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలోసెంచూరియన్ యూనివర్సిటి చాన్సలర్ డా.జిఎస్ఎన్ రాజు వుడా అధ్యక్షురాలు అక్కరమాని విజయనిర్మ, ప్రముఖ రచయిత్రి డా.జాలాది విజయ హాజరౌతారని తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన ఎస్ఓ



మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం ముకుందూరు గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారి జి.ప్రభాకర్ రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న గృహ నిర్మాణ లేఔట్లో జరుగుతున్న ఇలా నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నేటికీ ఇంకా ప్రారంభించని ఇలా నిర్మాణాల గురించి మార్పు చేసి అలాంటి వాటిని వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఆంధ్ర సచివాలయం రైతు భరోసా కేంద్రం, సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతుబంధుతున్న సేవలను సమీక్షించి సకాలంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంపద తయారీ కేంద్రానికి తడి చెత్త పొడి చెత్త తరలించే విధంగా గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సిబ్బంది పనితీరుని సమీక్షించి సకాలంలో ప్రజలకు సేవలు అందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శోభకోట పంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో తెదేపా అభ్యర్థి విజయం



హుకుంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

హుకుంపేట మండలం శోభకోట పంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో తెలుగు దేశం అభ్యర్థి పలాసి శశిభూషణ్ నాయుడు విజయం సాధించారు. తన సమీప వైఎస్ఆర్సిపి అభ్యర్థిపై 84 ఓట్లు తేడాతో గెలుపొందారు. తెలుగు దేశం అభ్యర్థికి 406 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థికి 322 ఓట్లు అలాగే బిజెపి అభ్యర్థికి 193ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థికి 90 ఓట్లు వచ్చాయి. బారామసి పంచాయతీలో జరిగిన వార్డు మెంబర్ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి గెలుపొందారు. ప్రస్తుతం తెలుగుదేశం అభ్యర్థి గెలుపొందిన ప్రస్తుత స్థానంలో వైసిపి ఎంపీపీ కూడా రాజబాబు అడ్డాలో టిడిపి అభ్యర్థి గెలవడం గమర్హనీయం. అయితే ఈ ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించడానికి పాడేరు కలెక్టర్, ఎస్పీ ఎస్పీ శనివారం ఎన్నికల పోలింగ్ పరిశీలించారు.

### పంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన

## వార్డు మెంబర్ మత్యబాబును అభినందిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ 8వ వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి నుండి ఎన్నికల ధృవపత్రాన్ని అందుకుంటున్న వైఎస్ఆర్సీపీ పార్టీకి చెందిన దోకుల మత్యబాబును పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యునికి అభినందనలు తెలిపి పార్టీ పటిష్టకు కృషి చేయాలని, సమస్య ఏదైనా తనకు చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచులు వనుగు బసవన్న దొర, వంతాల రాంబాబు, సీనియర్ నాయకులు మాజి సర్పంచులు పాంగి నాగరాజు, సిరగం దశమూర్తి, గెమ్మెలి రాజుబాబు, కూడా కామరాజు, దోకుల లక్ష్మణ్, మసాద మోదన్న, దూసురు వీర్రాజు, మసాద రాంబాబు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5ఎ సైడ్ హాకీ టోర్నమెంట్



యలమంచిలి, ఆగస్టు 19, ప్రభాతవార్త

యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్థానిక లెజెండరీ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో కీ.శే.తమిరి గోపినాథ్, పిడి., (యలమంచిలి హాకీ అసోసియేషన్ సెక్రటరీ) స్మృత్యర్థం 5ఎ సైడ్ హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో అండర్ 15 గ్రూప్లో బాల బాలికలతో 5టీంలు పాల్గొన్నాయని ఈ టోర్నమెంట్లో విజేతగా కొటారు సూర్యజట్టు రన్నర్ అప్గా బంగారి శివ జట్టు, మూడవ స్థానంలో మహేశ్వరీ జట్టు నిలిచిందని లెజెండరీ క్లబ్ కో-ఆర్డినేటర్ టోర్నమెంట్ డైరెక్టర్ లొట్ల ప్రసాద్ తెలిపారు. విజేతలకు స్థానిక ఎంపీపీ గోవింద్ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఆడారి వీరు నాయుడు యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డిని సన్మానం చేశారు. పోలిరెడ్డి ఈ ఆగస్టులో చైనా దేశం చేంగడూ నగరంలో జరిగిన అంతర్జాతీయ విశ్వ విద్యాలయాల క్రీడా పోటీలలో భారత దేశం తరపున షటిల్ బాడ్మింటన్ జట్టుకు చీఫ్ కోచ్గా నియమితులు అవ్వడం యలమంచిలి నుండి ఈ ఘనత సాధించిన పోలిరెడ్డి యలమంచిలి క్రీడా చరిత్రను విశ్వవిను వీధిన నిలిపినందుకు లెజెండరీ హాకీ క్లబ్ తరపున చైర్మన్ ఆడారి వీరు నాయుడు, పోలిరెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ పోలిరెడ్డిని అభినందనలు తెలిపారు.

## రావణాపల్లి రిజర్వాయర్ శివారు పంట పొలాలకు నీరందించడంలో పాలకులు, అధికారులు విఫలం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సూర్యచంద్ర



నర్సీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

రావణాపల్లి రిజర్వాయర్ కింద సాగు చేస్తున్న రైతుల పంట పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందించడంలో పాలకులు, అధికారులు ఘోరంగా విఫలమయ్యారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. నర్సీపట్నం మండలం నీలంపేట సమీపంలో గల రావణాపల్లి రిజర్వాయర్ నుంచి నీరు వచ్చే కాలువలో తుప్పలు, డొంకలు. పెరిగిపోయాయి. దీంతో పంట పొలాలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. ఈ విషయాన్ని స్థానిక రైతులు జనసేన పార్టీ. దృష్టికి తీసుకు రావడంతో శనివారం ఈ పంట ఎండిపోతున్న పొలాలను, కాలువలో పేరుకుపోయిన పూడికతీతలు, డొంకలు, తుప్పలను పరిశీలించారు. సూర్యచంద్ర మాట్లాడుతూ ఇటీవల రావణాపల్లి రిజర్వాయర్ నుంచి ఆయకట్టు రైతులకు నీరు విడుదల చేశారన్నారు. అయితే ఈ నీరు శివారు భూములకు చేరడం లేదన్నారు. రావణాపల్లి రిజర్వాయర్ కాలువలు పూర్తి స్థాయిలో పూడికపోయి తుప్పలు, డొంకలు పెరిగిపోయాయన్నారు. దీంతో శివారు భూములకు నీరు అందక వరినాట్లు ఎండిపోతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే నీటి విడుదలకు ముందు అధికారులతో ఎటువంటి రివ్యూ నిర్వహించకుండా, కాలువల్లో పూడికలు తీయించకుండా రిజర్వాయర్ నీటిని విడుదల చేశారని, దీంతో శివారు భూములకు నీరు అందని పరిస్థితి ఉందన్నారు. దీంతో రైతులు చందాలు వేసుకొని పూడికలు తొలగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమే తప్పా అది ఆచరణలో అమలు కావడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే గణేష్, వైసీపీ నాయకులు విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతుల సమస్యలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. తక్షణమే ఈ కాలువ గుండా పూడికలు తీయించి సాగు నీటిని పంట పొలాలకు అందించేలా, చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దే పల్లి గణేష్, నాయకులు కొత్తకోట రామశేఖర్, పోనుబోతుల నాగు, మారిశెట్టి రాజు, మాక వరపాలెం నాయకులు. రాజు, మాకిరెడ్డి వెంకటరమణ, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ పాల్గొన్నారు.

## మెట్టపాలెం వార్డు మెంబర్గా టీడీపీ అభ్యర్థి గెలుపు



నర్సీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం మెట్టపాలెం గ్రామ పంచాయితీ రెండవ వార్డు మెంబర్ ఉప ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థి పైలా కొండబాబు సమీప వైసిపి అభ్యర్థి బండారు రాంబాబుపై 162 ఓట్లు తేడాతో గెలుపొందారు. ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని ఎంపిడిఒ జయమాధవి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు గ్రామంలో సంబరాలు నిర్వహించారు. గెలుపొందిన కొండబాబుకు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపు మరింత సులభతరం

### ఈస్టర్న్ పవర్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించి సహకరించండి : చింతపల్లి ఏఈఈ ప్రభాకర్ రావు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 19, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు సులభతరంగా బిల్లులు చెల్లించుటకు ఈస్టర్న్ పవర్ యాప్ ను వినియోగించుకోవాలని చింతపల్లి ఏఈఈ ప్రభాకర్ రావు తెలిపారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ అనుసంధానం చేయుటకు తమ ఆధార్ కార్డులను విద్యుత్ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని పూర్వీకులకు పేరు మీద ఉన్న విద్యుత్ కనెక్షన్లను తమ పేర్ల మీద మార్పుకొనుటకు సమీపంలో ఉన్న విద్యుత్ కేంద్రాలను సంప్రదించాలని విద్యుత్ వినియోగదారులకు తెలిపారు.

## ఆ...వార్డుకు బెట్టింగ్ల మీద బెట్టింగ్... ఆశ్చర్యపోయిన గ్రామస్తులు..?

నక్కపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామ సచివాలయం పరిధిలో శనివారం జరిగిన ఒక వార్డ్ ఉప ఎన్నికకు సంబంధించి బెట్టింగ్ల మీద బెట్టింగ్ జోరుగా జరిగినట్లు తెలిసింది. ఈ వార్డు ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి దాడిశెట్టి ఈశ్వరరావు, వైకాపా బలపరిచిన నిలబెట్టిన నాయుడు నానాజీ మధ్య పోటీ రసవత్తరముగా మారింది. ఈ నేపథ్యంలో వారి వారి మద్దతు దారులు నానాజీ గెలుస్తాడని కొంతమంది, ఈశ్వర రావు గెలుస్తాడని కొంతమంది, ఊహించని విధంగా బెట్టింగులు వేసినట్లు తెలిసింది. చివరికి శనివారం జరిగిన ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి కంటే వైకాపా బలపరిచిన అభ్యర్థి పై ఒక ఓటుతో గెలుపొందడంతో బెట్టింగులు వేసినవారు ఖంగు తిన్నారు. ఒక వార్డ్కి ఇంత పెద్ద మొత్తంలో బెట్టింగులు కాయడం పెద్ద చర్చకు దారితీసింది.

## పంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు బకాయి వేతనాలు విడుదల చేయాలి

### 21న పాడేరు జిల్లా కలెక్టర్ ముందు ధర్నాను విజయవంతం చేయండి : సిఐటియు



అరకులోయ, ఆగస్టు 19, ప్రభాతవార్త

గ్రామాలను వీధులను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల నిబంధతతో పనిచేస్తూ పర్యావరణ కాపాడుతూ చాలీ చాలని వేతనాలతో బ్రతుకు బండి లాగిస్తున్న గ్రీన్ అం బాసిడర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఏపీ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తుంది. గత 6 నుండి 24 నెలల వరకు బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు బకాయి వేతనాలు కోసం విడుదలకై 57,132,680 జీవోలు అమలు టెండర్స్ విషయంలో హైకోర్టు తీర్పును అమలు చేయాలని- 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం జివో ఎంఎస్ నెంబర్ 551లో గ్రామపంచాయితీ కార్మికులకు గుర్తింపు కార్డులు కనీస వేతనాలు ఇపిఎఫ్ ఈఎస్ఐ, టెండర్ల విధానం అమలు చేయాలని చెప్పింది. ఇందులో కార్మికులను బలి పశువులను చేసే టెండర్లు తప్ప కార్మికులకు ఉపయోగపడే గుర్తింపు కార్డులు కనీస వేతనాలు వంటి కార్యక్రమాలు నేటి వరకు చేపట్టలేదు నాటి తెలుగుదేశం ప్రభుత్వం జియో నెం.132జారీ చేసింది ఈ జీవోలన్నీ కాగితలకే పరిమితం అయ్యాయి తప్ప ఏ ఒక్కటి అమలు కాలేదు 2023లో కూడా హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వం ఆ దిశగా ఆదేశాలు ఇవ్వడం లేదు కరోనా మహమ్మరి కాలంలో గ్రామ పంచాయితీ కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్లు, నర్సులు, ఆశ వర్కర్లు, మునిసిపల్ గ్రామపంచాయితీ కార్మికులు పోలీసులను ఫ్రంట్ లైన్ వారియర్స్ అనే ముద్దు పేరు పెట్టి వెట్టి చాకిరీ చేయించారు తప్ప కనీసం మాస్కులు, బ్లౌజులు, శానిటైజర్ వంటివి కూడా అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఫలితంగా కార్మికులు మన రాష్ట్రంలో 170 మంది బలయ్యారు. పేరుకే అభివృద్ధిలో ముందు ఉన్న మనే చెప్పుకునే ప్రభుత్వం కరోనాకాలంలో చనిపోయిన మున్సిపల్ కార్మికులకు సుమారు 170 మంది బలి అయ్యారని వారికి ఈరోజు వరకు చిల్లిగావ్వ కూడా చెల్లించలేదని ఇటువంటి పరిస్థితుల్లో గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు పంచాయితీ కార్మికులకు వారి న్యాయమైన డిమాండ్ తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామని జన్ని భగత్ రామ్ సిఐటియు మండల కార్యదర్శి అరకువేలి తెలిపారు.

## నర్సీపట్నంలో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రాఫీ దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

నర్సీపట్నంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతా రామరాజు ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలోని ఎన్టీఆర్ స్టేడియం లో కెమెరా సృష్టికర్త దాగురే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మధ్యాహ్నం బలిఘట్టం సంస్కృతి చారిటబుల్ సేవా సంఘం భవనం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు భాస్కరరావు బాబు, ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రటరీ నూకరాజు, సభ్యులు పాల్గొన్నారు.

## సీలేరు పంచాయితీలో సర్పంచ్ ఉప ఎన్నికలలో వైసిపి విజయకేతనం

### 140 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పాంగి దుర్జో -సంక్షేమ పథకాలు మెచ్చే వైసీపీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలో సీలేరు పంచాయితీ కేంద్రంగా శనివారం జరిగిన ఉప ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థి పాంగి దుర్జో 140 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పంచాయితీ వ్యాప్తంగా 2460 ఓట్లు కాగా 1089 ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లలో వైసిపికి 567, టిడిపికి 427, బిజెపి 65 ఓట్లు పోలైనట్లు 140 ఓట్ల ఆధిక్యంతో వైసిపి బలపరిచిన అభ్యర్థి పాంగి దుర్జో గెలుపొందినట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు. సీలేరు పంచాయితీలో వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్నివేళలా అందుబాటులో ఉంటానని అభివృద్ధి వైపు పంచాయితీ అడుగులు వేయడానికి కృషి చేస్తానని పాంగి దుర్జో అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మెచ్చే వైసీపీ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా ప్రజల సహాయ సహకారాలతో నూటికి నూరుశాతం గెలుపొందుతామని అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, వైస్ఎంపీపీలు ఆనంద్, దేముడు, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, వంతల అరుణ్, అరికట ఆంజనేయులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్కు కుర్చీలు బెంచీలు వితరణ



మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపెన వాసవి మాత ఆలయానికి, వాసవి క్లబ్కు పలువురు దాతలు కుర్చీలు బెంచీలు వితరణగా అందజేశారు. వాటిలో 25 కుర్చీలు ఓమ్మలి గ్రామానికి చెందిన పుట్ట రవి స్వర్గీయ పుట్టా లక్ష్మి జ్ఞాపకార్థం అందజేశారని ఆలయం అధ్యక్షుడు మోహన్ రావు శనివారం తెలిపారు. అలాగే మరో 10 కుర్చీలను ఖండివరం గ్రామానికి చెందిన కొట్టేడ చిన్న నాగ తండ్రి రాము జ్ఞాపకార్థం అందజేశారు అన్నారు. మరో ఐదు కుర్చీలను పాలకుర్తి అఖిల్ అందజేశారన్నారు. అలాగే మూడు బెంచీలను అంతర్జాతీయ ప్రతినిధి ఎస్ శ్రీను ఆధ్వర్యంలో దాతలు అందజేశారని చెబుతూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రంపచోడవరం నియోజవర్గంలో నిర్వీర్యం అయిపోతున్న తెలుగుదేశం పార్టీ

### సాక్షాత్తు మాజీ ఎమ్మెల్యే ప్రచారం చేసినచోటే ఓటమి -నియోజకవర్గం వేధింపులు తాళలేక ఇద్దరు సీనియర్ నాయకులు 25 కుటుంబాలతో వైఎస్ఆర్ సీపీలోకి వెళ్లిన వైనం -సీనియర్ నాయకుల్ని మండల పార్టీ ప్రెసిడెంట్ పక్కనపెట్టి ఎన్నికల ప్రచారాలు, కార్యక్రమాలు -దేవీపట్నం మండలంలో నాలుగు వార్డు మెంబర్లు ఓడిపోవడం చర్చనీయాంసంగా మారింది -నియోజవర్గ స్థాయి సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడుకి కలిసి విన్నవించినా కనిపించని పురోగతి

దేవిపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కంచుకోటగా చెప్పుకునే రంపచోడవరం నియోజకవర్గం రెండు పర్యాయాల నుంచి ఓటమిని చవిచూస్తోంది అయితే వైఎస్సార్సీపి నుంచి వచ్చిన అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ఇప్పటి మాజీ ఎమ్మెల్యే అయినా రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల్ని కార్యకర్తలని పక్కనపెట్టి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారనేది బోగట్ట... అయితే గతంలో మండల పార్టీ ప్రెసిడెంట్ అవకతవకల గూర్చి అలాగే సీనియర్ నాయకుల్ని కార్యకర్తలని పక్కన పెట్టడం గూర్చి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కలిసిన నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ పరిస్థితి, పనితీరు గురించి జాతీయ అధ్యక్షులు వారికి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆయన ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని తెలియజేసి దాదాపు నెలరోజులు దాటేస్తున్న ఇప్పటికీ కమిటీని ఏర్పాటు చేయకపోవడం, నియోజకవర్గంపై అధిష్టానం సీతాకన్ను వేయడం సీనియర్ నాయకులు ఆవేదనకు అద్దం పడుతున్నారనే చెప్పవచ్చు. ఈదిలా ఉంటే నియోజవర్గ స్థాయి నాయకులు నియోజకవర్గంలో ఒక్క కార్యక్రమానికి జరిగిన సీనియర్ నాయకులని దూరం పెడుతున్నారనే ఆవేదన ఇంకా వాళ్లలో మెదులుతూనే ఉంది దానికి నిదర్శనం ఈరోజు జరిగిన ఉప ఎన్నికలే.. కనీసం తెలుగుదేశం పార్టీ ఓట్లను కూడా అడగలేని పరిస్థితుల్లో ఇప్పుడున్న నాయకులు వారు ఉన్నారు. వార్డు మెంబర్ల కోసం సాక్షాత్తు మాజీ ఎమ్మెల్యే ప్రచారానికి వెళ్లిన ఓడిపోయే పరిస్థితి వచ్చిందంటే ఎంతటి దౌర్భాగ్యమో అంటున్న కార్యకర్తలు. పార్టీకి ఎంతో సేవ చేసిన గుర్తింపు లేదని, పార్టీ పదవులు డబ్బులకు అమ్ముకునే పరిస్థితి ఈ మధ్యలో రావడం మరింత దిగజారిందని సీనియర్ నాయకులు బాహాటంగా నియోజకవర్గంలో చెప్పుకోవడం ఈ ఫలితాలకు ఉదాహరణ. కొంతమంది సీనియర్లు నాయకులతో పాటు 25 కుటుంబాలతో రంపచోడవరం హెడ్ కోటర్లో వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రేపు రాబోయే 2024 ఎన్నికల్లో మళ్లీ రంపచోడవరం ఓటమికి గురవుతుందని మెజారిటీ సీనియర్ నాయకులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికి అయిన పార్టీ అధిష్టానం కళ్ళు తెరుస్తుందా అనేది తెలుగు తమ్ముళ్లు ఆవేదన.

## బదిలీలు అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి : కోడా సింహాద్రి



పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు జరిగిన నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని వివిధ పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు మూడు నెలలు అవుతున్న జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణం అన్నారు ట్రాన్స్ ఫర్ అయిన ఉపాధ్యాయులకు ఆ పాఠశాలలో పొజిషన్ ఐడీలు లేకపోవడం వల్ల జీతాలు మార్చే పరిస్థితుల్లో లేదని కావున సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని ట్రాన్స్ఫర్ అయిన ఉపాధ్యాయులకు ఆ పాఠశాలలో పోసిషన్ ఐడీలు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గతంలో ట్రాన్స్ఫర్ అయి నట్లు ఉపాధ్యాయులకు ఒక పాఠశాల నుంచి ఇంకో పాఠశాలకు వెళ్లిన వెంటనే ఎటువంటి ఇబ్బంది లేకుండా జీతాలు మార్చేవారని గుర్తు చేశారు. ఈసారి అలా జరగకపోవడం వలన ఉపాధ్యాయులు గత మూడు నెలల నుంచి జీతాలు లేకుండా రోజువారి పూట గడవడం ఇబ్బందిగా ఉందని పలువురు ఉపా ధ్యాయులు ఆదివాసి జేఏసీ ముందు తమ ఆవేదనను ప్రస్తావించారు. కావున సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని జీతాలు చెల్లించాలని ఆదివాసి సలహాదారులు కోడా సింహాద్రి డిమాండ్ చేశారు.

## యువతిని ప్రేమ పేరుతో గర్భవతిని చేసిన భర్త : గర్భం తొలగించిన భార్య అరెస్ట్

పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

హుకుంపేట మండలం మర్రిపుట్టు గ్రామానికి చెందిన యువతిని ములియపుట్టు గ్రామానికి చెందిన రీమలి సుందరరావు ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి తరువాత పెళ్లి అయిందని చెప్పి నిజం చెప్పి పెద్దలు గట్టిగా అడుగగా పెళ్లి చేసుకుంటానని నమ్మించి భార్యతో కలిపి గర్భం తీయంచిన ఘటన చోటు చేసుకుంది. దీంతో పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి పాడేరు సి.ఐ సుధాకర్ దర్యాప్తులో భాగంగా రేమలి సుందరరావును, అతని భార్య అయిన గనిత కుమారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా జరుగుతుందని ఇంకా కొన్ని విషయాలు వెలుగులోకి రావాలని పాడేరు సిఐ సుధాకర్ తెలిపారు.

## దేవీపట్నం మండలంలో వైసిపి విజయకేతనం జేసిఎస్ కన్వీనర్ కందుల బాబ్జి



దేవీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం దేవిపట్నం గ్రామపంచాయితీలో రెండో వార్డుకు జరిగిన ఎన్నికలలో వైసిపి పార్టీకి చెందిన కారం వెంకటలక్ష్మి మెజార్టీతో నెగ్గడం జరిగింది. డిఎన్ పాలెం పంచాయితీలో ఆరో వార్డ్ నుండి వైసిపి పార్టీ నుండి సన్యాసిరెడ్డి గెలుపొందారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కారణమైన పోలిశెట్టి రామకృష్ణ దేవీపట్నం కరణంసత్తిబాబును సన్మానించారు. ఈ సందర్భంగా జెసిఎస్ కన్వీనర్ కందులు బాబ్జి మాట్లాడుతూ దేవీపట్నం మండలంలో కలిసికట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేస్తామని అందుకు నిదర్శనమే రెండు వార్డులు విజయానికి కారణమని తెలియజేశారు. జేసిఎస్ కన్వీనర్ కందుల బాబ్జి గండి పోచమ్మ తల్లి గుడి చైర్మన్ కట్టా సత్తిబాబు పోలిశెట్టి రామకృష్ణ దేవరకన్నయ్య బండారి శివరామకృష్ణ, వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆధార్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు....



రంపచోడవరం,ఆగస్టు 19, ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆధార్ సమస్యలు లేకుండా ప్రతి మండలంలో ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారి చాంబర్లో పీఎంయు అధికారులతో డిఎల్డిఓతో ఆధార్ కో-ఆర్డినేటర్తో ఆధార్ సెంటర్లు ఏర్పాటు కొరకు ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని ప్రజలకు ఆధార్ ఎన్రోల్మెంట్ ఇబ్బందులు లేకుండా ప్రతి మండలంలోని ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మారేడుమిల్లి మండలంలో ఒక మొబైల్ ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించడం జరిగింది. ఒక వారంలో 50 శాతం ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని మరో వారంలో 50% ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని సంబంధిత అధికారులకు ప్రాజెక్ట్ అధికారి టార్గెట్ ఇవ్వడం జరిగింది. ఏజెన్సీలోని ఆధార్ కోఆర్డినేటర్ ద్వారా 16 ఆధార్ సెంటర్లో పనిచేయుచున్నాయని అదేవిధంగా పంచాయితీ సచివాలయాలలో 36 ఆధార్ సెంటర్లు పనిచేయుచున్నాయని ఈ ఆధార్ సెంటర్ లను ప్రతి మండల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు ఈ కేవైసీ సమస్యలున్న జాబితాను తయారు చేసి సమర్పించాలని పీఎంయు అధికారులను ఆయన ఆదేశించారు. ఏజెన్సీలోని 36 సచివాలయాలలో ఈనెల 22వ తారీకు నుండి 26వ తారీకు వరకు ఒక ప్రత్యేక డ్రైవ్ లాగా నిర్వహించి ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు అదేవిధంగా ప్రస్తుతం ఈ ప్రదేశాలలో ఆధార్ సెంటర్లో నిర్వహించుచున్నది ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు. డివిజనల్ ఆధార్ కో-ఆర్డినేటర్ బి.డేవిడ్, ప్రోగ్రాం ఇన్ఫర్మేషన్ అధికారి, ఎస్జి మానవ్, క్షేత్రస్థాయి అధికారి పి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపాలెం 3వ వార్డులో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి విజయం



కూనవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త

కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామపంచాయితీ 3వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి కుచ్చెలపాటి వెంకటకృష్ణ అరుణ్ మోహన్ గెలుపొందారు. తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి మడకం రవిపై 10 ఓట్ల మెజారిటీతో వైఎస్ఆర్సిపి అభ్యర్థి గెలుపొందారు. వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థికి 72 ఓట్లు రాగా తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థికి 62 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా మండల విద్యాశాఖధికారి లక్ష్మీయ్య వ్యవహరించారు. స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్, తహశీల్దార్ అనసూయ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై వెంకటేష్ బందోబస్తు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి విజయం సాధించడం పట్ల గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జేసిఎస్ మండల ఇన్చార్జి ఆవుల మరియాదాస్, గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## వెంకటాయపాలెంలో వైఎస్ఆర్ సీపీ వార్డు గెలుపుతో విజయోత్సవ ర్యాలీ



కూనవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త

కూనవరం మండలం వెంకటాయపాలెంలో వైఎస్ఆర్ సీపీ వార్డు గెలుపుతో విజయోత్సవ ర్యాలీలో జెసిఎస్ మండల ఇన్చార్జి ఆవుల మరియదాసు జడ్పిటిసి గుజ్జా విజయ ఎంపీపీ పాయం రంగమ్మ కొండలరావు గుజ్జా బాబు ఆరవ దివాకర్ సోందే పాపారావు ఇంటి పూర్ణానందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతి



కోటవురట్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం తంగేడు గ్రామం రాజుల కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజసాగి కృష్ణమూర్తి రాజు సతీమణి వెంకట సుభద్రయ్యమ్మ అనారోగ్య కారణంతో విశాఖలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కృష్ణమూర్తి రాజు పదేళ్ల కిందటే మృతి చెందారు. విశాఖ నుండి భౌతికకాయాన్ని తమ స్వగ్రామమైన తంగేడుకు తీసుకొచ్చి శనివారం మధ్యాహ్నం వారి గ్రామంలో అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



కోటవురట్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ లబ్ధిదారులకు సూచించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా కోటవుట్ల మండలం సంకపూరు గ్రామంలో జగనన్న లేఅవుట్లను సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇళ్లను త్వరితతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకో వాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.

## అణుకులో ప్రభుత్వ పాఠశాల ప్రారంభం



కోటవురట్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త


కోటవురట్ల మండలం గుట్టువాడ శివారు అణుకు గ్రామానికి పాఠశాల మంజూరు అయింది. శనివారం ఉదయం మండల విద్యాశాఖ అధికారులు రామారావు, జోష్ పాఠశాలను ప్రారం భించారు. అణుకు గ్రామానికి ప్రస్తుతానికి నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ మంజూరైనట్లు తెలిపారు. ఈ అణుకు గ్రామానికి పాఠశాల రహదారి సౌకర్యం కల్పించాలని గత 44 రోజుల నుండి గిరిజనులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అయితే పాఠశాల మంజూరైనందుకు ఆశాభావం వ్యక్తం చేశారు. రహదారి సౌకర్యం కల్పించే అంతవరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని సిపిఎం నేత అప్పలరాజు తెలియజేశారు. ఈ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అప్పలరాజు, సత్తిబాబు, దేవిడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, ఆగస్టు 19, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా 20న ఆదివారం సాయంత్రం 6గం.కు లలిత డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## గొడిచెర్ల పిహెచ్సిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ



నక్కపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని గొడి చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ అధికారి హేమంత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన ఆయన ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేయడంతో పాటు మందులు భద్రపరిచే స్టోర్ను పరిశీలించి ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయో లేదో చూశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ను పరిశీలించి ఆయన పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి సంబంధించి డా.మురళీకృష్ణ రెడ్డి పలు విషయాలను ఆయనకు తెలియచేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని, అందులో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు సుకన్య, కిరణ్ ప్రసాద్లకు తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలోని గునుపూడిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా సానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం ఉండకుండా గ్రామస్తులను చైతన్య పరచాలని డా.హేమంత్ కుమార్ చెప్పారు. ఆయనతోపాటు ఎంపీహెచ్ఓ రామకృష్ణ ఉన్నారు.

## ఓటరు సర్వేను ఇంటింటికి పరిశీలించిన తహశీల్దార్ అంబేద్కర్



నక్కపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్వో రామలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటరు ఇంటింట సర్వే కార్యక్రమాన్ని తహశీల్దార్ అంబేద్కర్ శనివారం క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని ఉద్దండపురం, గుడిచర్ల గ్రామాల్లో పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటరులను ఇంటింటికి వెళ్లి కలసి జాబితాలను పరిశీలించారు. వీఆర్వో వసంతరావు ఉన్నారు.

# కుమ్మేసిన కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్

## రెండో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ విజయం

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఏప్రియల్ సీజన్ 2 రెండో మ్యాచ్‌లో కోస్టల్ రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించినది టాస్ గెలిచిన కోస్టల్ రైడరస ముందుగా 20 ఓవర్స్ బ్యాటింగ్ చేసి 7 వికేట్లు కోల్పోయి 160 పరుగులు నమోదు చేసింది. తరువాత కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ 17.3 ఓవర్స్‌కు 7వికెట్ల కోల్పోయి 166 పరుగులతో ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించింది కెప్టెన్ భారత్ కాయల సూరారెడ్డి, కాయల రవికృష్ణరెడ్డి, రామచంద్రరెడ్డి, అఖిల్, క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఉదయం జరగబోయే మ్యాచ్‌కు విజయం సాధించాలని మాట్లాడుకోవడం జరిగింది.

# భారత శిక్షా స్మృతికి (ఐపీసీ)కి 186 ఏళ్ల చరిత్ర

7వ పేజీ తరువాయి

పార్లమెంటులో ప్రారంభమైందన్నారు. స్వతంత్ర భారతంలో ఇది విప్లవాత్మక చర్యగా భావిస్తున్నారని చెప్పారు. ఈనెల 11న ఈ మూడు చట్టాల స్ధానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు (బీఎన్ఎస్) భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిల్లు (బీఎన్ఎసెస్) భారతీయ సాక్ష్య బిల్లు (బీఎస్) లను కేంద్ర హోం మంత్రి అమిత్ ప్రవేశపెట్టారని వెల్లడించారు. కీలకమైన ఈ 3మూడు బిల్లులను సమగ్రంగా లోతుగా అధ్యయనం చేసి వాటిలో అవసరమైన మార్పులు చేర్పులు సూచించడానికి పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లులను తర్వాత నివేదించారు. అయితే ఈ మూడు చట్టాలూ న్యావ్యవస్థ విచారణ ప్రక్రియకు సంబంధించినవి కావడంతో కొత్త బిల్లులపై ఆసక్తి పెరుతోందన్నారు. బ్రిటీష్ వారి పాలనాకాలంలో రూపొందించి అమల్లోకి తెచ్చిన పై మూడు చట్టాలకూ తర్వాత స్వతంత్ర భారతంలో అవసరమైన సవరణలు చేశారన్నారు. అయినా మారిన పరిస్ధితులు అభిప్రాయాల కారణంగా 21వ శతాబ్దాంలో భారతపార్లమెంటు ఈ మూడింటి స్ధానంలో కొత్త బిల్లులు రూపొందించి వాటికి చట్ట రూపం కలి ్పంచే ప్రక్రియను 17వ లోక్‌సభ చివరి సంవత్స రంలో ప్రారంభించడం మంచి పరిణామమని న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారని చెప్పుకోచ్చారు ...ఈసందర్భంగా వాటిలో అత్యంత కీలకమైన భారత శిక్షా స్మృతి (ఐపీసీ) ఎలా అమలులోకి వచ్చింది ఒసారి గుర్తచేసుకుందమన్నారు.

### ఇంగ్లీషు వారి హాయంలో 1862 నుంచి అమలులోకి వచ్చిన ఐపీసీ

తొలుత ఈస్టిండియా కంపెనీ పాలనలో ఇండియాలోని మూడు ప్రధాన ప్రాంతాలను (కలకత్తా, మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలు) కేంద్రీకృత పాలనా వ్యవస్థ పరిధిలోకి తీసుకొచ్చారు. కంపెనీ ఆధీనంలోని అన్ని భూభాగాల ప్రజల కోసం శాషనాలు చయడానికి సెంట్రల్ లెజిస్టేటివ్ కౌని ్సల్ ఏర్పాటయిందని చెప్పారు. కొత్తగా చేసే చట్టాల రూపకల్పనకు కౌన్సిల్ ఓ న్యాయ విభాగం సభ్యుడు ధామస్ బీ మెకాలే అధ్యక్షతన రెండేళ్ల తర్వాత లా కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తమ మాతృదేశం బ్రిటన్లో అమలులో ఉన్న సాధారణ ఇంగ్లీష్ చట్టాల ఆధారంగా ఇండియాలో అమలు చేసే చట్టాలు ఉండాలనేది వారి అప్రకటిత లక్ష్యం మొదట సమగ్రమైన పీనల్‌కోడ్ (శిక్షాస్మృ ్మతి) ను రూపొందించే బాధ్యతను లా కమిషన్ కు అప్పగించారు మెకాలే భృందం హడావుడిగా ఒక ముసాయిదా స్మృ ్మతిని నాటి గవర్నర్ జనరల్ కు 1837లో సమర్పించిందన్నారు. కోన్నేళ్లు అధ్యయనం చేశాక మెకాలే వారసులు డ్రింక్ వాటర బెతూన్ బార్నెస్ పీకాక్ దాన్ని సంపూర్ణంగా సవరించారని చెప్పారు. సవరించిన ముసాయిదాను 1856లో సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు సమర్పించారు. 1857లో తొలి భారత స్వాతంత్ర్య సంగ్రామం కారణంగా ఈ ముసాయిదాను చట్టంగా చేసే పని నిలిచిపోయిందన్నారు. ఈ బెంబేలెత్తిన బ్రిటీష్ సర్కారు భవిష్యత్తులో ఇలాంటి తిరుగుబాటుదారులను అణచివేసే అధికారాన్ని దుఖలు పరచుకుంటూ ఈ ముసాయిదాను మరోసారి సవరించిందని తెలిపారు. భారీ మార్పులతో రూపొందించిన ముసాయిదాను కేంద్ర చట్టసభ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు సమర్పించగా 1860 లో దీన్ని ఆమోదించించారు ఇండియన్ పీనల్‌కోడ్ పేరుతో 1862లో ఇది అమలులోకి వచ్చింది. వెంటనే నాటి న్యాయస్ధానాల భాష అయిన ఉర్దూలోకి దీన్ని అనువాదం చేయించారు. ఉర్దూ తర్జుమా ప్రతికి తాజీరాతే హింద్ అని పేరుపెట్టారు మొదట ఈఐపీసీలో 23 చాప్టర్ల కింద 511 సెక్షన్లు ఉన్నాయి. 11 ఐపీసీ సవరణ చట్టాల పేరుతో దానిలో మార్పులు చేశారన్నారు. చాప్టర్ల సంఖ్య 25కు పెంచారు. సత్వతంత్ర భారతంలో 1959నుంచి ఐపీసీని 12 పర్యాయాలు సవరించారు. 1860 నుంచి దానికి అదనంగా 61 సెక్షన్లు ఉన్నాయి. కోడ అనే మాటకు సంస్కృతంలో స్మృ ్మతి అంటారు. దాన్నే ఇప్పుడు హిందీలో సంహిత అనే పేరుతో కొత్త శాసనం రూపొందిస్తున్నారు. బ్రిటిస్ వారి జమానాలో ఐపీసీని భారతీయ దండ్ సంహిత అని హిందీలోకి అనువదించినప్పటికీ అప్పట్లో అది ప్రాచుర్యంలోకి రాలేదని విజయసాయిరెడ్డి చెప్పారు.

# పోర్టు అధారిటీని సందర్శించిన నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారి సభ్యులు

## -టీంకు సాదర స్వాగతం పలికిన డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

నేషనల్ కమీషన్ ఫర్ సఫాయి కర్మచారి గౌరవ సభ్యులు డా.పిపి వావా శనివారం విశాఖపట్నం పోర్టు ఆధారిటీని సందర్శించారు. పోర్టులో డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే సభ్యుడు, టీంకు సాదర స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు ఎగుమతులు దిగుమతులు, యాంత్రీకరణ మౌలిక వసతులు, ఆర్ధిక స్ధితిగతులు వంటి అంశాలను డిప్యూటీ చైర్‌పర్సన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. డిసెంబర్ 2021లో పోర్టును సందర్శించిన సమయంలో లేవనెత్తిన అంశాల పురోగతిపై సభ్యులు పిపి వావా రివ్యూ ను నిర్వహించారు. పోర్టులో సఫాయి కర్మచారిల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా డిప్యూటీ చైర్‌పర్సన్ గౌరవ సభ్యునికి వివరించారు. క్రమానుగత ఆరోగ్య పరీక్షలు వ్యక్తిగత రక్షణ కోసం ఇస్తు్న్న వస్తువులు వంటి అంశాలతో పాటు గతంలో లేవనెత్తిన అంశాలను పూర్తిగా అమలు చేసినట్లు డిప్యూటీ చైర్‌పర్సన్ వివరించారు. ఈ సందర్భంగా సాఫాయి కర ్మచారిల గుర్తింపు కార్డుపై వారికి సంబంధించిన పీఎఫ్ ఈఎస్ఐ నంబర్లను ముద్రించాలని గౌరవ సభ్యులు సూచించారు. పీఎం ఆయుషా ్మన్ భారత్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీంలో సాఫాయి కర్మచారీలకు అవకాశం కల్పించేలా కృషి చేయాలని డా.పిపి వావా సూచించారు. ఈ సందర్భంగా ఈనెల 23న విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 రోడ్‌షోలో పాల్గొనాల్సిందిగా పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేస్ కుమార్ దూబే ఆహ్వాన పత్రికను డా.పిపి వావాకు అందజేశారు. అక్టోబర్ 17 నుంచి 19 వరకూ ఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో సైతం పాల్గొనాలని ఈ సందర్భంగా డిప్యూటీ చైర్‌పర్సన్ కోరారు. పోర్టులో సఫాయూ కర్మచారిలకు అందుతున్న వసతుల పట్ల డా.పిపి వావా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ చైర్‌పర్సన్, సెక్రటరీ సిబ్బందిని ప్రసంశించారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ మీడియాకు వివరించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం... ఆరోగ్యంగా ఉన్నవాడు ఏదైనా సాధించగలడు

## ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా వున్నవాడు ఏదైనా సాధించగలరు అని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం ఎటిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 57వ వార్డు సాకేతపురంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్యపరీక్ష శిబిరాన్ని ఆడారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని వైదు ్యలకు సిబ్బందికి సూచించారు. అనంతరం వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్యులు మౌనిక ఆధ్వర్యంలో సుమారు 60మంది బీపీ షుగర్, ఆర్బిఎస్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరుగురికి సర్జరీ నిమిత్తం సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముర్రువాణి నానాజీ సచివాలయం కన్వీనర్లు అప్పు, కృష్ణవేణి, దమ్ము గోవింద్, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్‌బాకి శ్యామ్ కుమార్‌రెడ్డి, గృహ సారధులు, స్ధానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ కార్యవర్గంలో విశాఖకు పెద్దపీట

7వ పేజీ తరువాయి

కె.సురేంద్రమోహన్‌ను కార్యదర్శిగా నియమించారు. సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కేశవ్‌కాంత్ ను వేశారు. మాజీ ఎంపీ కొత్తపల్లి గీత (అరుకు)ను ఉపాధ్యక్షురాలుగా నియమించారు. ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా అరకులోయకు చెందిన కురసా ఉమామహేశ్వరరావును నియమించారు. ఈ నియామకాల పట్ల పార్టీ వర్గాలు హార్షం వ్యక్తం చేశాయి.

# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 19,ప్రభాతవార్త

గత పదిహేను సంవత్స రములుగా నిర్విరామంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్స వాన్ని జరుపుతున్న శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ఈ సంవత్స రం కూడా ఛాయాచిత్ర ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో శ్రీ ప్రకాష్ విద్యార్ధులు తీసిన వివిధ ఫోటోలును ప్రదర్శిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రోయల్ ఫ్యామిలి బొబ్బిలి నుంచి సే ్వతా కుమార్, రంగారావు, వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ బిజయ్‌కుమార్ అగర్వాల్, గ్లామర్ ఫోటో గ్రాఫర్, షీలా చాక్సన్ డైరెక్టర్ ఆలివర్ హైస్కూల్, సీనియర్ ఆప్‌తామలజిస్ట్ బొబ్బిలి డా.అప్పారావు, అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఫోటోగ్రఫీ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులను జూనియర్, సీనియర్ అనే రెండు కేటగిరీలుగా విభజించి వివిధ అంశాలపై పోటీలు పెట్టడం జరిగింది. జూనియర్ విభాగానికి గాను వైజాగ్ బీచ్, మధర్ అండ్ చైల్డ్ సీనియర్ విభాగానికి గాను రైతు బజార్, పీపుల్ ఎట్ వర్క్ అనే అంశాలు ఇవ్వడం జరిగింది. ఈ అంశాలను 453 మంది విద్యార్ధులు పోటీ పడుతూ 1450 ఫోటోలు పంపగా 23 ఫోటోస్ ఎంపిక చేయడం జరిగింది. వీరికి ప్రతి విభాగానికి మొదటి రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిధి రంగారావు పవన్ ఫాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ జాతులకు చెందిన పులులు వాటి ఫోటోలు ఏలా తీసింది వివరించారు. బ్లాక్ పాంధర్ పులికి మొట్టమొదటి ఫోటోగ్రఫీ తీసిన భారతీయునిగా గుర్తింపు తనకు అభించిందని చెప్పారు. 2016వ సంవత్స రంలోనే పులులు పై ఒక డాక్యుమెంటరీ చేసి నిరి ్మంచా మని ఇది జాతీయ స్ధాయిలో గుర్తింపు లభించిందని చెప్పారు. ఫోటో గ్రఫీ అనేది చాలా ధైర్యంతో ఓర్పుతో చేపట్టవలసిన అంశం అని జీవితంలో ఒక భాగంగా దీన్ని అలవర్చుకోవాలని చెప్పారు. వివిధ రకాల జంతుజాతులు పక్షులను గూర్చి వివరంగా చెప్పేరు. అగర్వాల్ మాట్లాడుతూ విద్యతో పాటు ఫోటోగ్రఫీ అనేది ఒక ఫ్యాషన్ గా ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ఫోటోగ్రఫీ లో మెలకువలను వివరంగా తెలియజేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వాన్ని జరుపుతున్న ఘనంగా వేరే ఎక్కడా జరపట్లేదని ఇది ఎంతో గర్వకారణం అని అన్నారు.షీలా జాక్సన్ మాట్లాడుతూ ఆర్ట్ మన జీవితంలో ఒక భాగం అని ప్రతీ కళ మనిషి ఎదిగేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. డా. అప్పారావు మాట్లాడుతూ డాకర్లు ఫోటోగ్రాఫర్లు లెన్స్ తోటే పనిచేసినా ఎవరి మెదడులో ఆలోచన వారు సమయోచితంగా వాడాలి అన్నారు.పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ విద్యార్ధులను అభినందించారు ఈ కార్యక్రమం స్ఫూర్తితో విద్యార్ధులు మరింత ఉన్నతంగా ఫోటోగ్రఫీలో రాణించాలన్నారు.

# ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్షంలో దుమారం

7వ పేజీ తరువాయి

పొసగడం లేదు. తనకు సహకరిం చడం లేదని ప్రగడ భావిస్తుండగా మండలాల్లో రెండో వర్గాన్ని ప్రోత్స హిస్తున్నారని మండలాలల బాధ్యులు ఆరోపిస్తున్నారు. చిలికి చిలికి గాలివానలా మారుతున్న ఈ వ్యవహారాన్ని ఎలాగైనా చక్కగదిద్దాలని రంగంలోని పప్పల వ్యాఖ్యలతో టీడీపీ మండలాల బాధ్యులు ఖంగుతిన్నారు.అయితే ముందుగా పప్పల చలపతిరావు ఆయా నేతలకు ఎటువంటి గొడవలు చేయొద్దని నియోజకవర్గం ఇన్‌చార్జికు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించడంతో కొందరు రగలిపోతున్నా భయటకు ఏం మాట్లాడలేకపోయారు మరో గతంలో నియోజకవర్గం టీడీపీ ని నియంత్రించే ఒక వృద్ధ నేత మృతి చెందడం ఆయా కుటుంబీకులు వైఎస్సార్ సీపీలోకి చేరడం రాంబిల్లికి చెందిన కీలక నేత మృతి చెందడంతో టీడీపీ శ్రేణులో ఇప్పటికే ఒకింత అభద్రతా భావం నెలకొంది. ఉన్న సీనియర్లో కాస్త శాంతంగా ఉండే చలపతిరావు సైతం నియోజకవర్గం ఇన్‌చార్జికు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆక్రోశం ఇప్పుడు మండలాలల బాధ్యుల్లో నెలకొంది. అయితే రాజీనామా అంశంపై ఎటూ తేల్చకుండా సమావేశం వాయిదా వేశారు. మరో ఐదు రోజుల్లో సమావేశం వాయిదా వేశారు. మరో ఐదు రోజుల్లో సమావేశమై స్వచ్ఛందంగా రాజీనామా చేయ డమా..? లేక తిరుగుబాటు చేయడమా ...? అనేది మండల బాధ్యులు నిర్ణయించుకోనున్నారు. ప్రస్తుతం యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ మండలాల బాధ్యుల రాజీనామా అంశం తీవ్ర దుమారాన్ని రేపుతోంది.

# మన నేల.... మనదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

మన నేల... మన దేశం కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75 ఏళ్ళ సాతంత్ర్యం అని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. అమర వీరుల కుటుంబాలకు ఘనంగా సత్కరించడం మన బాధ్యత అని అన్నారు. త్రివిధ దళాలలో పనిచేసిన అమరవీరులకు గుర్తుకు తెచ్చుకోవాలని వివరించారు. దేశ సరిహద్దులలో మంచు ప్రాంతాలలో నిద్రహారాలు లేకుండా విధులు నిర్వహించిన సైనికులకు గౌరవం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి సింహాచలం, గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజాన రామారావు, కేబుల్ మూర్తి, మహమ్మద్ ఇమ్రాన్, డిసిఎంయస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, దొడ్డి రమణ, బొద్ద గోవింద ఏపీ డి రాము, సీఈవోలు ఆర్పీలు జీవీఎంసీ సిబ్బంది, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# జగనన్నకు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అంటున్న అవంతి

విశాఖపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మధురవాడ జోన్ కొమా ్మది సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 733 ఇళ్లు గడపగడకు వెళ్లి ఈ నాలుగు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు అవంతి శ్రీనివాసరావు, అవగాహన కల్పించడం జరిగింది. పర్యటనకు వచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అవగాహన కల్పించడం జరిగింది. పర్యటనకు విచ్చేసిన అవంతి కి స్ధానికులు అడుగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. ప్రజలను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాట్లాడుతూ పేదవారికి మంచి చేయాలన్నదే జగనన్న తపన మనము అడగనిదే అమ్మ అయిన అన్నం పెట్టదు అలాంటిది మీరు మాకుక ఇది చేయండి అది చేయండి అని అడగకుండానే మీకు ఏమి చేయాలో చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సినిమాల్లో హీరోలు లంచం లేని పోరాటాలు ఎన్నీ తీస్తారు ఇది కేవలం సినిమా వరుకే నిజ జీవితంలో చేయాలంటే అది ఆసాధ్యమైన పని అలాంటి దానిని కూడా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది వ్యవస్థ ద్వారా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు మీకు అందించిన గొప్ప పాలన దక్షత కలిగిన నాయకుడు జగనన్న అని ప్రజలకు మంచి చేయాలంటే కావల్సింది పెద్ద వయుసు అనుభవం కాదు పెద్దమనసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని మనసున్న నేత జగనన్న అని ఆయన మరల వస్తేనే మరింత సంక్షేమ పథకాలు అమలుపాలన అందించడం జరుగుతుంది అని దీనిని మీరంతా మరువకుండా మీ అభిమానంని వైసీపీ పార్టీపై చూపి 2024లో జగనన్న ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు మొదటిరోజు పర్యటనలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ముత్తంశెట్టి అడగగా సాయిరాం కాలనీ పేజ్ శ్రీనివాస్‌నగర్ డ్రైవర్స్ కోలనీ లలో ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన సమస్యలు తాగునీటి సౌకర్యార్ధం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని అడగగా 2.5 కోట్లు రూ.నిధులు మంజూరు చేయడం జరిగింది. సాయిరాం కోలనీ లైన్ 9లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని డ్రైవర్స్ కోలనీ లైన్‌లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని 4వ లైన్‌లో రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది సమస్యలు పరిష్కారం కై శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వార్డు వైసీపీ శ్రేణులు, పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు సచివాలయం పాల్గొన్నారు.

# 3 వికెట్ల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకున్న రాయలసీమ కింగ్స్

7వ పేజీ తరువాయి

మ్యాచ్‌లు ఉత్సా హంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో బెజవాడ టైగర్స్ రాయలసీమ కింగ్స్ జట్లు తలపడ్డాయి. 3వికెట్ల ఆధిక్యంతో రాయలసీమ కింగ్స్ ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. తొలత టాస్ గెలుచుకున్న రాయలసీమ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుని బరిలోకి దిగారు బ్యాట్స్ మ్యాన్లు 20 ఓవర్లలో 5వికెట్లు నష్టానికి 152 పరుగులు సాధించారు. ఓపెనర్‌గా దిగిన బ్యాట్స్ మ్యాన్ లు సమిష్టిగా రాణించి 79బంతుల్లో 103 పరుగులు చేసి స్కోరును ముందుకి తీసుకొని వెళ్లారు. ఓపెనర్లు ఓట్ అయ్యేసరికి మిగతా వారంతా అంతగా రాణించలేక పోయారు. దీంతో 152 పరుగులు టార్గెట్‌ను ముందు నిలిపారు. రాయలసీమ కింగ్స్ బౌలర్లు సమిష్టిగా రాణించి 5కీలక వికెట్లును తీసి స్కోరును అదపు చేశారు. బ్యాటింగ్ బరిలోకి దిగినరాయలసీమ కింగ్స్ క్రీడాకారులు 153పరుగులు టార్గెట్ ను గడిచిన 19ఓవర్లలో 3వికెట్ల అధిక్యంతో టార్గెట్ ను పూర్తి చేసి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఓపెనర్‌గా దిగిన కె హెచ్ వీరారెడ్డి, 39బంతుల్లో 4సిక్సులు, 5ఫోర్లుతో 61పరుగులతో అర్ధ సెంచరీ పూర్తి చేసి జట్టుకు అధిక సో ్కరు ్న అందించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు ఓపెనర్లు ఇద్దరూ ఔట్ అవ్వడం తో మిడిల్ ఆర్డర్ లో దిగిన ప్లేయిర్‌స రాణించి 30బంతులులో 44 పరుగులు చేశారు. రాయలసీమ కింగ్స్ జట్టు దీనితో గడిచిన 19 ఓవర్లలో 3వికెట్ల అధిక్యంతో టార్గెట్ ను పూర్తి చేసి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఆకస్మిక ఎన్నికలు 2023

జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గతంలో ఎన్నికలు జరగని, సర ్పంచ్/వార్డు సభ ్యల పదవులకు ఏర్పడిన ఆకస్మిక ఖాళీలు భర్తీచేసేనిమిత్తం ఎని ్నకల నిర్వహణకు నోటిఫికేషన్ నెం.150/ఎస్ఇసి-బి2/2023 6.8.2023దిన ఉత్తర్వులు జారీ చేశారు. సదురు నోటిఫికేషన్ ప్రాప్తికి అనకాపల్లి జిల్లాలో 2 సర్పంచ్ పదవులకు, 26 వార్డు పదవులకు మరియు - వార్డు గల ఎన్నికల ప్రక్రియతో కూడిన నోటిఫికేషన విడుదల చేశారు.పై నోటిఫికేషన్ మేరకు నామినేషన్ ప్రక్రియ ముగిసే సమయానికి బుచ్చయ్యపేట మండలం ,బుచ్చయ్యపేట గ్రామపంచాయతీ సర్పంచు పదవితో పాటు వివిధ మండలాల్లో మరో 16 వార్డు సభ్యుల పదవులకు సింగిల్‌నామినేషన్లు మాత్రమే దాఖలు కాబడినందున, ఆయా పదవులకు ఎన్నిక ఏకగ్రీవమైనట్టు ప్రకటంచారు. అదేవిధంగా రాంబిల్లి మండలం కొప్పుగొండపాలెం గ్రామపంచాయతీ 9వ మరియు 10వ వార్డులకు ఏ విధమైన నామినేషన్లు దాఖలు కాబడియుండలేదు. పై విధంగా ఏకగ్రీవాలు, నో-నామినేషన్లు మినహాయించగా, యస్.రాయవరం మండలం కోరుప్రోలు గ్రామపంఆయతీ సర్పర్ పదవికి, మరో 8 వార్డు సభ్యుల పదవులకు, 20 పోలింగ్‌స్టేషన్లలో 19.8.23ది ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించబడగా మొత్తం 5148 (పురుషులు 2523 ప్లస్ స్త్రీలు2625) మంది ఓటర్లకు గాను 3942 (పురుషులు 1937 ప్లస్ 2005)మంది అనగా 76.57శాతం వారి ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లలెక్కింపు నిర్వహించబడి ఎన్నికల ఫలితాలుప్రకటించారు.

### ఏకగ్రీవం కాబడి ఫలితాలు ప్రకటించబడిన సర్పంచు, వార్డు సభ్యుల వివరాలు:

బుచ్చియ్యపేట గ్రామపంచాయతీ బుచ్చియ్యపేట సర్పంచ్ సుంకరలక్ష్మి,అచ్యుతాపురం హరిపాలెం గ్రామపంచాయతీ 11వ వార్డు నెల్లిముక్కు అరుణకుమారి, అచు ్యతాపురం మోసయ్యపేట 8వ వార్డు సూరిశెట్టి గణేష్, 4 చీడికాడ అప్పలరాజుపాలెం, 9వ వార్డు కాకరప్రసాద్, చీడికాడ పెదగోగాడ 3వవార్డు పైలాకృష్ణవేణి, 4వవార్డు నౌడు ప్రశాంతి, దేవరాపల్లి యస్.జి.నగరం 3వ వార్డు ఆదిరెడ్డి సన్యాసమ్మ,దేవరాపల్లి నాగయ్యపేట 7వ వార్డు సింగమపల్లిసత్యవతి, గొలుగొండ సిహెచ్.ఆగపురం 7వ వార్డు జుర్రలోవకుమార్,కె.కోటపాడు ఆర్లి 6వ వార్డు బండారు కిషోర్‌కుమార్, నక్కపల్లి రేబాక 3వ వార్డు సాదిరెడ్డి బుజ్జమ్మ, రాంబిల్లి కుమ్మరాపల్లి 1వ వార్డు బల్లంకి లవతల్లి, రావికమతం కవ్వగుంట 2వ వార్డు కంటముఖి జానకీ, రావికమతంతట్టబంద 8వ వార్డు నమ్మినాగమణి, రోలుగుంట కూసర్లపూడి 8వ వార్డు మద్దువరలక్ష్మి, యస్.రాయవరం చినగుమ్మలలూరు 10వ వార్డు ధూళి అరుణకుమారి.

### నామినేషన్లు దాఖలుకాబడని వార్డుల వివరాలు:

1.రాంబిల్లి మండలం కొప్పగొండపాలెం గ్రామపంచాయతీ 9వ వార్డు నామినేషన్లు దాఖలుకాబడని పదవులు, రాంబిల్లి మండలం కొప్పగొండపాలెం 10వ వార్డు.

### ఎన్నికలు నిర్వహించబడి ఫలితాలు ప్రకటించబడిన సర్పంచ్,వార్డు సభ్యుల వివరాలు:

యస్‌రాయవరం కొరుప్రోలు సర్పంచ్ పదవికి గెలుపొందిన అభ్యర్థి కర్రిసూరివేణి, 2.అచ్చుతాపురం మండలం దిబ్బపాలెం,4వ వార్డు పోలారు ్ప ఉస్తాలు, గొలుగొండ గాదంపాలెం 2వ వార్డు రాజేశ్వరి తరుంబోయిన, మునగపాక మెలిపాక 6వ వార్డు అమర వెంకటసత్యనారాయణగుళ్ళ, నక్కపల్లి చినదొడ్డిగల్లు 1వ వార్డునాయుడు నానాజీ, నర్సీపట్నం మెట్టపలెం 2వ వర్డు పైలాకొండబాబు, పరవాడ కన్నూరు 7వవార్డు అప్పారావు మడక, పాయకరావుపేట శ్రీరాంపురం 8వ వార్డు నూకరాజు మేడిశెట్టి, యస్.రాయవరం లింగరాజుపాలెం 5వ వార్డు నాగనూక గౌరీకుప్పలలు గెలుపొందినట్టు కలెక్టర్, మరియు జిల్లా ఎన్నికల అధారిటి అనకాపల్లి రవిపట్టన్‌శెట్టి,జిల్లా గ్రామ పంచాయతీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం - ఆరోగ్యం లేకపోతే ఎందుకు పనికిరాడు

## ఆరోగ్యంగా ఉంటే అడవిలోనైనా బతికివేయగలడు

## మనిషికేకాదు ప్రపంచంలో ప్రతిజీవికి ఇదే సూత్రము

## వర్ణాంధత్వం(కలర్‌బ్లైండ్‌నెస్) గురించి తెలుసుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం. మనిషికి ఏమిటి ఉన్నా అరోగ్యముగా లేకపోతే ఎందుకు పనికిరాడు. అరోగ్యముగా ఉంటే అడవిలోనైనా బ్రతికివేయగలడు. మనిషికేకాదు ప్రపంచములో ప్రతిజీవికి ఇదే సూత్రము.జీవన మనుగడలో ముఖ్యమైనది. మన అరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. ఏ రోగాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. జబ్బు వచ్చిన వెంటనే తగిన చికిత్స తీసుకోవాలి. బ్రతికి ఉన్నన్నాళ్ళూ హాయిగా అరోగ్యముగా బ్రతకాలన్నదే నిజమైన నిజమైన జీవనవిధానం. ఈ రోజు వర్ణాంధత్వం( కలర్ బ్లైండ్‌నెస్ గురించి తెలుసుకని మన అరోగ్యాన్ని కాపాడుకుందాం. క్రిందనుదహరించిన చికిత్సా విధానాలు మనిషి అవగాహన కోసం వివరించిన ప్రధమ చికిత్సా మాత్రమే మంచి చికిత్స కోసం తగిన వైద్య నిపుణులును సంప్రదించాలి. వర్ణాంధత్వం అంటే ఏమిటి: వర్ణాంధత్వం అంటే కలర్ బ్లైండ్‌నెస్. అంటే రంగులను గుర్తించలేకపోవడం. ఈ వర్ణ దృష్టిలోపాన్ని 1794లో డాల్టన్ అనే శాస్త్రవేత్త గమనించాడు. మనుషులకు ఈ లోపం పుట్టుకతోనే సంక్రమిస్తుంది. దీనికి నివారణోపాయం ఏమీలేదు. ఈ లోపం డాల్టన్‌కి ఉండడంవల్ల గుర్తించగలిగాడు.

### ఇది ఎవరిలో ఎక్కువుగా ఉంటుంది:

ఈ కలర్ బ్లైండ్‌నెస్ మగవారిలోనే ఎక్కువుగా ఉంటుంది. వంశపారంపర్యంగా ఈ దోషం వస్తుందని అనుకునేవారు.అ తరువాత పరిశోధనలలో ఇది ఎక్స్-క్రోమోజోమ్‌వల్ల వస్తుందని తెలుపుకున్నారు. జన్యులోపాల కారణంగా వర్ణద్రవాల్లో సమతుల్యత దెబ్బతిని అకుపచ్చ లేదా ఎరుపు రంగును గుర్తించడంలో విఫలమవుతారు.

### రెటీనా ఏవిధంగా సహాయపడుతుంది:

కంటి నిర్మాణంలో రెటీనా, రాడ్స్, కోన్స్ ముఖ్యభాగాలు. రెటీనా తెరపై వస్తు ప్రతిబింబాలు పడతాయి. రాడ్స్, కోన్స్ ప్రతిబింబాలు రెటీనాపై పడి వాటిని మనం గుర్తించగలిగేలా సహాయపడతాయి.

### ట్రోకోమేట్లు అని వేటిని అంటారు:

తెల్లని కాంతిలో ఏడు రంగులు ఉంటాయి. వీటిలో ఎరుపు, అకుపచ్చ,నీలం,పసుపు ముఖ్యమైనవి. ఈ రంగులను గ్రహించేందుకు వీలుగా రెటీనాలో వీటికి సంబంధించిన పిగ్మెంట్లు ఉంటాయి. వీటిలో ఎరుపు, అకుపచ్చ, నీలము పిగ్మెంట్స్ ఒక నిర్దిష్టమైన నిష్పత్తిలో ఉన్నపుడే అ వర్ణ మిశ్రమం తెల్లగా కనిపిస్తుంది. ఈ రకమైన అమరికగలవారిని సాధారణ ట్రైకోమేట్లు అంటారు.

### మూడు పిగెంట్లు:

ఈ అమరికలో తేడా ఉంటే వారిని అసాధారణ ట్రైకోమేట్లు అంటారు. ఉండాల్సిన మూడు పిగ్మెంట్లులో ఏరెండు ఉన్నా కొందరు తెలుపు రంగును చూడగలరు. వీరిని డైక్రోమేట్లు అంటారు. ఇందులో ఎరుపు పిగ్మెంట్‌లేనివారిని ప్రోటోనోపులు అంటారు. వీరు ఎరుపు రంగు గుర్తించలేరు. అకుపచ్చ పిగ్మెంట్‌లేనివారిని డ్యుటిరోనోపులు అంటారు. వీరు అకపచ్చ రంగు గుర్తించలేరు. నీలము పిగ్మెంటులేనివారిని ట్రైటనోపులు అంటారు. వీరు నీలం రంగును గుర్తించలేరు. అరుదుగా చాలా తక్కువమందిలో మాత్రం ఏదోఒక పిగ్మెంట్ మాత్రమే ఉంటుంది. వారిని మోనోక్రోమేట్లు అంటారు. ఇటువంటి వారే సంపూర్ణ వర్ణాంధులు.వీరు కేవలం తెలుపు,బూడిద రంగులు మాత్రమే చూడగల్గుతారు.

### ఈ రకంగా ఎందుకు జరుగుతుంది:

ఈ వర్ణాంధులలోని కళ్ళలో కోన్స్ పేర్తిగా లేకపోవడం, ఉన్నా లోపభూయిష్టంగా ఉండడం జరుగుతుంది. వర్ణాంధత్వంవల్ల నిత్యజీవితంలో పనులకు పెద్ద ఇబ్బంది ఉండదు. కాని నగరాలు, పట్టణాలలో సిగ్నెల్‌లైట్లు సరిగ్గా గుర్తించలేక ప్రమాదాలకు లోనుకావచ్చు. రైలు, ఇతర వాహనాలు నడిపినవారు రక్షకదళాలలోనివారు ఇటువంటి దోషంవల్ల నష్టాలకు లోనవుతారు. వీరివల్ల వారికేకాక ఇతరులకు కూడా ప్రమాదాలు ఏర్పడతాయి.

### డ్యుటిరోనోపులలో విచిత్ర లక్షణం

డ్యుటిరోనోపులలో ఒక విచిత్రలక్షణాన్ని ఇటీవల శాస్త్రవేత్తలు గుర్తించారు. వీరు అకుపచ్చ రంగును కొంతవరకు గుర్తించగలుగుతున్నారు. ఇదెలా సాధ్యమో శాస్త్రవేత్తలకు ఇంతవరకు అంతుపట్టలేదు. ఎరుపు సిగ్మెంట్ ఎక్కువ తరంగా పొడవుగలిగిన ఎరుపురంగును గుర్తించగలదు. ఎరుపు తర్వాత తక్కువ తరంగ పొడవుగలిగినది అకుపచ్చరంగు. అందుకే ఈ ఎరుపు సిగ్మెంట్ అకుపచ్చ రంగును గుర్తించగలగడంలో సహకరిస్తుందని వీరు అభిప్రాయపడుతున్నారు.

### క్రోమోజోముల గురించి:

మనిషి ప్రతికణంలోను 46 క్రోమోజాములు ఉంటాయి. ఇందులో 22జతలు అటోసోమ్‌లని, మిగిలిన ఒక జతను సెక్స్‌క్రోమోజాంని అంటారు. సెక్స్‌క్రోమోజాములు: సెక్స్ క్రోమోజాములలో ఎక్స్ మరియు వై క్రోమోజాములు ఉంటాయి. స్త్రీలలో సెక్స్‌క్రోమోజాములు రెండూ ఎక్స్ తరగతికి చెందినవే ఉంటాయి. మగవారిలో ఒక ఎక్స్ మరియు ఒక వై క్రోమోజాం ఉంటాయి. తల్లిదండ్రులనుండి గర్భస్థశిశువుకు చెరొక ఎక్స్ క్రోమోజాం సంక్రమిస్తే పుట్టేబిడ్డ అబశిశువు అవుతుంది. తండ్రినుండి వై క్రోమోజాం, తల్లినుండి ఎక్స్ క్రోమోజాం సంక్రమిస్తే పుట్టేబిడ్డ మగశిశువు అవుతాడు. కలర్ బ్లైండ్‌నెస్ అనేది అటోజోముల వల్ల సంక్రమిస్తుంది. తల్లిదండ్రులు ఇద్దరినుండి వర్ణాంధత్వం ఉండే అటోజోంలు బిడ్డకు సంక్రమించినపుడే బిడ్డకు సంపుర్ణ వర్ణాంధత్వం వస్తుంది. ఒక్కరినుండి సంక్రమిస్తే ఈలోపం బహిర్గతంకాదు. అందువలనే ఈ కలర్‌బ్లైండ్‌నెస్ అరుదుగానే వస్తుంది. ఎక్స్ క్రోమోజాం ఈ లోపాన్ని రవాణాచేస్తుంది. అడవారిలో రెండు ఎక్స్‌క్రోమోజాంలు ఉండడంవల్ల ఒకదాని లోపాన్ని రెండవది బహిర్గతంకాకుండా చేస్తుంది. మగవారిలోని ఎక్స్‌క్రోమోజాం లోపాన్ని సరిదిద్దగల క్రోమోజాంలేదు. అందుకే మగవారిలో ఈ కలర్‌బ్లైండ్‌నెస్ అధికంగా కనిపిస్తుంది. స్త్రీలలో పాక్షికంగా చాలా తక్కువ కనిపిస్తుంది. మగవారిలో కలర్‌బ్లైండ్‌నెస్ వచ్చిందంటే అది తల్లిదండ్రులనుండి సంక్రమించినదే అవుతుంది. ఎందుకంటే తల్లి ఎక్స్‌క్రోమోజాం, తండ్రి వై క్రోమోజాం అతడికి వచ్చాయి. అడవారిలో ఈ కలర్ బ్లైండ్‌నెస్ తల్లిదండ్రుల ఇరువురినుండి పంక్రమిస్తుంది. మేనరికాలు చేసుకున్న వారిలో ఇటువంటి ఇబ్బందులు వారి పిల్లలో కనిపించే అవకాశాలు ఎక్కువ.

## ఉత్కంఠత రేపిన ఆ వార్డు ఎన్నిక... ఒక ఓటుతో వైసిపి విజయం..

నక్కపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని ప్రతిష్టాత్మకమైన చిన్న దొడ్డిగల్లు సచివాలయం పరిధిలో ఒకటవ వార్డుకు జరిగిన ఉప ఎన్నిక గ్రామంలో ఉత్కంఠతరేపింది. ఒకటో వార్డు సభ్యునిగా ఉన్న వెలగా ఈశ్వరరావు రాజీనామా చేయడంతో ఈ పదవికి ఎన్నిక అనివార్యమైంది. శనివారం ఎస్ఐ శిరీష బందోబస్తు నడుమ ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ వార్డుకు నాయుడు నానాజీ, దాడిశెట్టి ఈశ్వరరావు పోటీపడ్డారు. మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు తోట సత్తిబాబులు రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో నాయుడు నానాజీ విజయానికి ప్రచారం ముమ్మరంగా చేయగా దాడిశెట్టి ఈశ్వరరావు తరపున టిడిపి, జనసేన, వైకాపాకి చెందిన ఒక వర్గం ప్రచారం చేయగా చివరికి నాయుడు నానాజీ ఒక ఓటు మెజార్టీతో గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థి నానాజీకి (143) ఓట్లు రాగా దాడిశెట్టి ఈశ్వరరావుకు (142) ఓట్లు వచ్చాయి (8) చెల్లని ఓట్లు ఒక ఓటు నోటాకు పడ్డాయి (143) ఓట్లు వచ్చిన నాయుడు నానాజీని వార్డుకు ఎంపిక చేస్తూ ఎన్నికల నిర్వహణ అధికారి సత్యనారాయణ నియామక పత్రాన్ని కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ సమక్షంలో అందజేశారు. ఇంత ప్రతిష్ఠాత్మకంగా జరగడంతో గ్రామంలో పెద్ద చర్చ అయింది ఈ వార్డు మెంబర్ ఈ ఎన్నికతో ఇక్కడ ఉపసర్పంచ్ ఎన్నిక జరగనున్నది. విజయం సాధించిన నానాజీని వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ పార్టీ నాయకులు వెలగా ఈశ్వరరావు తోట సత్తిబాబు తదితరులు అభినందించారు.

## వైకాపా ఖాతాలో రెండు వార్డులు...

నక్కపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని చిన్న దొడ్డిగళ్ళు రేబాక సచివాలయ పరిధిలో జరిగిన ఇరు వార్డుల ఉప ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు విజయం సాధించారు. చిన్న దొడ్డి గళ్ళు ఒకటవ వార్డు ఎన్నికకు సంబంధించి పోలింగ్లో నాయుడు నానాజీ విజయం సాధించగా రేబాక మూడో వార్డు ఉప ఎన్నికల్లో సాదిరెడ్డి చిట్టెమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయింది. రెండు వార్డుల ఉప ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు విజయం సాధించడం పట్ల రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, నానాజీ, పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు (బంగార్రాజు), వెలగ ఈశ్వరరావు, సర్పంచ్లు సాదిరెడ్డి శ్రీను, చంద్రరావులతో పాటు పలువురు పార్టీ నాయకులు అభినందించారు.

## పోలింగ్ను పరిశీలించిన అధికారులు

ఎస్.రాయవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలో కొరుప్రోలు, లింగరాజుపాలెం గ్రామాల్లో జరిగిన ఉప ఎన్నికల ప్రక్రియను రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. కొరుప్రోలులో జరిగిన సర్పంచ్ నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) పి.ఎస్. ఎన్.రావ్, మండల తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో రామచంద్ర మూర్తి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉప ఎన్నిక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉప ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి మద్దతుదారు

### కొరుప్రోలు సర్పంచ్ ఉప ఎన్నికల్లో టిడిపి విజయం -163 ఓట్ల మెజారిటీ -మద్దతుదారులలో ఆనందం

ఎస్.రాయవరం, ఆగస్టు19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలో గల కొరు ప్రోలు పంచాయితీ ఉప ఎన్నికల్లో తెదేపా మద్దతు బరిలో దిగిన కర్రి సూర్యవేణి గెలుపొందారు. మొత్తం 2420 ఓట్లు పోలవగా తన ప్రత్యర్థి వైకాపా బలపరిచిన పోల వరపు హేమపై 163 ఓట్ల మెజార్టీతో విజయం సాధిం చారు. కర్రి సూర్యవేణికి 1260 ఓట్లు రాగా, వైకాపా బలపరిచిన పోలవరపు హేమకి 1097 ఓట్లు, 40 చెల్లని ఓట్లు, 23 నోటా వచ్చాయని ఎన్నికల అధికారి వెంకట నారాయణ తెలిపారు. శనివారం ఉదయం 7గం.ల నుండి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1గం వరకు జరుగగా కౌంటింగ్ 3గం.లకు ప్రారంభించారు. మొత్తం 12 వార్డులకు పోలింగ్ జరుగగా స్థానిక ప్రజలు వరుసలో నిలబడి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసులు సైతం మోసుకొని కేంద్రాన్ని తీసుకొచ్చారు సిఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై ప్రసాదులతోపాటు సిబ్బంది ఇటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉప ఎన్నికలు

ఎస్.రాయవరం, ఆగస్టు19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలోని కొరుప్రోలు, లింగరాజుపాలెం పంచాయితీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 1గం వరకు జరిగిన పోలింగ్లో సుమారు 72%శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి వెంకట నారాయణ తెలిపారు. 3గం.ల నుండి కౌంటింగ్ ప్రారంభించగా కొరుప్రోలు పంచాయతీలో తెదేపా బలపరిచిన అభ్యర్థిని కర్రి సూర్యవేణి 163 ఓట్ల మెజార్టీతో లింగరాజుపాలెం ఐదవ వార్డ్ ఉప ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థిని నాగ నూకా గౌరీ 11 ఓట్ల మెజార్టీతోనూ విజయం సాధించారు. కౌంటింగ్ పూర్తయిన అనంతరం విజేతలకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల ప్రత్యేకాధికారులు వెంకట నారాయణ, వర్మ అందజేశారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సరళిని మండల తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో రామ చంద్రమూర్తి,, నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ రానా, అడిషనల్ ఎస్పీ పి.ఎస్.ఎన్. రావ్ పరిశీలించారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

ఎస్.రాయవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త



పంచాయితీ ఉప ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కొరుప్రోలు గ్రామానికి చెందిన 102 సంవత్సరాల వృద్ధురాలు నడవలేని స్థితిలో కూడా తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడంతో విధుల్లో ఉన్న నక్కపల్లి ఏఎస్ఐ సత్యనారాయణ ఆ ముసలవ్వను ఎత్తుకుని పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకువెళ్లి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులని, వృద్ధులను స్థానిక పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతగా కాకుండా మానవత్వంతో పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకువెళ్లడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రక్తదాన శిబిరం

పీఎం పాలెం, ఆగస్టు 19, ప్రభాతవార్త



డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వారు, రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ వారితో కలిసి సంయుక్తంగా షిఫ్ట్ వేవ్ టెక్నాలజీస్ వారి సహకారంతో శనివారం బుల్లయ్య కళాశాల బ్లాక్ 8 సెమినార్ హాల్లో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేసి రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ అధికారులు తమ భాగస్వామ్యాన్ని, సహకారాన్ని అభినందించారు. డాక్టర్ జి మధు కుమార్, సెక్రటరీ, కరస్పాండెంట్ విద్యార్థులందరినీ అభినందిం చారు. ఒక ఉదాత్తమైన పని కోసం వారి ఉత్సాహం ప్రమేయాన్ని అభినందించారు.

## కింతలి.. గాదిరాయి వాసవి క్లబ్ను సందర్శించిన అంతర్జాతీయ అధ్యక్షురాలు

మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ దేవి తన జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం మాడుగుల మండలం కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జంపన వాసవి మాత ఆలయాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో పండిత అభిర్వచనం జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పలువురు దాతలు సమకూర్చిన కుర్చీలను టేబుల్లను ఆమె కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం సమాజ సేవలో మునిగి తేలుతున్న వాసవి సభ్యులు రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సంఘ అభివృద్ధికి సభ్యుల సంఖ్య వాసవి క్లబ్ నిర్వహిస్తున్న వివిధ పథకాలలో చేరాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ డైరెక్టర్ ఎస్ శ్రీను, ఎస్.మధు, రీజనల్ చైర్మన్ అనపర్తి హరిబాబు, జోన్ చైర్మన్ శ్రీరాజ్ కన్నయ్య శెట్టి, రీజనల్ కార్యదర్శి పి మురళి, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జున్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పుట్ట మోహన్రావు, మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి సర్వారావు, పుట్ట సప్తగిరి, పుట్ట మాధవి, పి పద్మ, ఈ స్వాతి, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరినాట్లకు అనువుగా వాతావరణం : జోరుగా వరినాట్లు

వి.ఆర్.పురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

గడిచిన మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావర్ణం వరి నాట్లకు అనుకూలంగా మారటంతో, జోరు వానలోను కర్షకులు వరినాట్లు వేస్తున్నారు. ఈ ప్రాంతం గోదావరి ముంపు ప్రాతం కావటంతో, సాధారణంగానే ఇతర ప్రాంతాలతో పోల్చితే ఇక్కడ సాగు ఆలస్యంగానే చేపడుతుంటారు. గోదావరి వరదల కాలం గడిచిపోవటంతో, రైతులు సాగుపై దృష్టి కేంద్రీకరించారు. మండలంలో ప్రధాన సాగు వరి. అయితే ఇక్కడి భూములు సగానికి పైనే వర్షాధారంపై ఆధారపడి పండుతుంటాయి. అంటే ఇక్కడ వ్యవసాయ చెరువులు చాలా తక్కువన్నమాట. ఈ నేపధ్యంలో ఇక్కడ వరి సాగు చేసే రైతులు చాలా వరకు ఆకాశంపై ఆధారపడి వరి పంట సాగుచేస్తుంటారు. ప్రస్తుతం వర్షాలు వరి సాగుకు అనుకూలంగా కురుస్తుండటంతో, రైతు, కూలీలు వరినాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

## సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖలవారందరు హాజరు కావాలి : ఎంపిపి లక్ష్మి

వి.ఆర్.పురం, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ సమావేశం 22న మంగళవారం జరుగనున్న నేపధ్యంలో సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులందరు విరివిగా హాజరు కావాలని ఎంపిపి కారం లక్ష్మి సూచించారు. ఈ మేరకు శనివారం సర్వసభ్య సమావేశం సర్కిలర్ను ఎంపిపి ఆదేశాల మేరకు ఎంపిడిఒ రత్నకుమారి పత్రికలకు విడుదల చేశారు. గోదావరి వరదల అనంతరం జరుగుతున్న తొలి సర్వసభ్య సమావేశం కానున్నందున, సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. వరదల నేపధ్యంలో వరద బాధితులను, ఆదుకునేందుకు ప్రభుత్వం ఏమేర నిధులను విడుదల చేసింది? అట్టి నిధులను ఏమేర ఖర్చు చేశారు? వరద బాదితులకు ప్రభుత్వం ఆశించిన మేరకు న్యాయం జరిగిందా? అనే అంశాల పై సర్వసభ్య సమావేశంలో చర్చ సాగనుంది. అదే విధంగా గత సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు, వాటి కార్యరూపం పట్ల ప్రజా ప్రతినిధులు తమ స్వరం వినిపించనున్నారు.

## ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం పరిశీలించిన ఏడి

మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త



మాడుగుల మండలంలోని వీరవిల్లి అగ్రహారం, చింతలూరు గ్రామాల పరిధిలో జరుగుతున్న ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని శనివారం మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం గొట్టివాడ అగ్రహారం రైతు భరోసా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇటీవల పంపిణీ చేసిన మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు నమోదు చేసిన రికార్డులు పరిశీలించారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో గల అన్ని పశువులకు ముద్ద చర్మ వ్యాధి రాకుండా టీకాలు వేయాలని సూచించారు. ఈ నెల 31 వరకు ఈ టీకాల కార్యక్రమం జరుగుతుందని పాడి రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏడీ తెలియజేశారు. ఇప్పటివరకు ఎన్ని పశువులకు టీకాలు వేసినది పశు వైద్య సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు ఆశ, మోది నాయుడు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్పై ప్రత్యేక అధికారి సమీక్ష

మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త



మాడుగుల మండలంలో జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ సర్వే కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారి జి.ప్రభాకర్ రావు శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు బిఎల్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంతవరకు ఓటర్ల సర్వే జరిగిన తీరును ఆయన పరిశీలించారు. ఓటర్ల వెరిఫికేషన్ మార్పులు చేర్పులు నూతన ఓటర్ల నమోదు తదితర పలు విషయాలపై సమీక్ష జరిపి ఈనెల 21 వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ పిఎస్ఎల్వి మీనా కుమారి పాల్గొన్నారు.

## నేడు దుర్గమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

మాడుగుల, ఆగస్టు 19, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గ్రామ దేవత శ్రీ దుర్గలమ్మ తల్లి దేవాలయం పునః నిర్మాణం జరిగి ఆగస్టు 20కి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న నేపథ్యంలో ఆదివారం ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ శనివారం తెలిపింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాబట్టి భక్తులు అమ్మవారు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## ఘనంగా ఫోటోగ్రాఫర్ దినోత్సవం



చోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త

అంతర్జాతీయ 185వ ఫోటోగ్రఫీ దినోత్సవం శనివారం చోడవరంలో ఫోటో వీడియో గ్రాఫర్లు ఘనంగా నిర్వహించుకున్నారు. చోడవరం మాడుగుల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటో గ్రాఫి తీరుతెన్నులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొంగరాల సురేష్, ఉపాధ్యక్షుడు రాజన్న శివకుమార్, కార్యదర్శి స్వామి పట్నాయక్, సంయుక్త కార్యదర్శి జి.సుధా, కోశాధికారి ఏ.తులసిరావు, సభ్యులు ప్రభాకర్, సతీష్ దుర్గారావు పాల్గొన్నారు.

## వలిసెల రైతుల జీవనోపాధికి ప్రత్యేక చర్యలు

### గీతం, డీఎసీ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.శరత్ బాబు

పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఏజెన్సీలో ప్రాంతంలో వలిసెలు సాగు చేసే గిరి రైతుల జీవనోపాధికి ప్రత్యేక చర్యలు చేపడతామని గీతం, డీఎసీ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.ఇమంది శరత్బాబు అన్నారు. పాడేరు మండలంలో వనుగుపల్లి పంచాయితీ జామిగుడ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వలిసెలు విత్తనాల పంపిణీ, క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మన్యంలో వలిసెలు సాగుకు సరైన ప్రోత్సాహం లేక సాగు విస్తీర్ణం తగ్గిపోయిందన్నారు. ఆ పరిస్థితిని గుర్తించిన తాము భారత ప్రభుత్వం డిపార్టుమెంట్ సైన్సు, టెక్నాలజీ, సీడ్ విభాగం ఆర్థిక సహాయంలో వలిసెలు సాగుకు సంపూర్ణంగా ప్రోత్సాహించాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా పాడేరు క్లస్టర్ 500 కుటుంబాలు, అరకులోయ క్లస్టర్ 500 కుటుంబాలకు వలిసెలు సాగు, దానికి అను బంధంగా తేనె టీగల పెంపకానికి ప్రోత్సాహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో వలిసెలు నూనె, తేనే ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న మూడేళ్లు అందుకు అవసరమైన విత్తనాలు, శిక్ష ణలు, యంత్ర పరికరాలను అందిస్తామన్నారు. భవిష్యత్లో గిరిజన కుటుంబాలు వలిసెలు, తేనెలో ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతోనే ఈకార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈసందర్భంగా వలిసెలు సాగు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సందీప్ రైతులకు వివరించారు. అనంతరం గిరిజన రైతులకు ఉచితంగా మేలైన వలిసెలు విత్తనాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గీతం, డీఎస్టీ ప్రోజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.కిరణ్, ప్రాజెక్టు అసిస్టెంట్లు శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వరరావు, నాగేంద్ర, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## గూడూరులో సిపిఎం కొత్తపల్లి తుమ్మలలో వైఎస్సార్ సిపి విజయం

మోతుగూడెం/చింతూరు ఆగస్టు 19, ప్రభాతవార్త



చింతూరు మండలం పరిధిలో గతంలో ఉన్న వార్డు సభ్యులు చనిపోవడంతో ఆకస్మికంగా ఏర్పడిన పంచాయితీ వార్డు సభ్యుల ఎన్నికలను మండలపరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరత్నం శనివారం మూడు వార్డు సభ్యుల ఎన్నికలను నిర్వహించారు. గూడూరు గ్రామ పంచాయితీ 5వ వార్డు నుండి సిపిఎం పార్టీ అభ్యర్థి చూడా సూరయ్య 53 ఓట్లతో ప్రత్యర్థి వైఎస్సార్సీపి అభ్యర్థి కరణం ముత్తయ్యపై విజయం సాధించడం జరిగినది. సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ మండల కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తానని ప్రజాసేవ అందించడంలో ముందుంటానని వార్డు సభ్యులుగా గెలిపించిన ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. మండల కమిటీ సభ్యులు మడకం రమేష్, పొడియం లక్ష్మణ్, బాడిస శేషు, బానిస భూమిక, మడకం నాగేష్, రాములమ్మ సీత తదితరులు అభినందనలు తెలిపారు. మండలంలో కొత్తపల్లి పంచాయి తీలోని వార్డు సభ్యుని ఎన్నికల్లో గతంలో తెలుగుదేశం గెలవగా ఇప్పుడు ఆ సీటుని వైఎస్ఆర్సిపి అభ్యర్థిని కారం సుబ్బమ్మ ఆరోవ వార్డు నుండి 63 ఓట్లతో గెలుచుకుంది. గూడూరు పంచాయితీలో గతంలో సిపిఎం పార్టీ గెలిచింది ఇప్పుడు కూడా సిపిఎం పార్టీ తన సీటుని తాను గెలుచుకుంది తుమ్మల నుండి ఒకటొవ వార్డు అభ్యర్థి కొవ్వాసి బాబురావు 37 ఓట్లతో గెలుపొందారు. గతంలో కూడా ఇక్కడ వైఎస్సార్ సిపి అభ్యర్థి గెలిపోందారు. మొత్తంగా జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తన సీటుని తాను కోల్పోయి ఆ సీటుని వైఎస్ఆర్సిపి గెలుచుకుందని గతంలో కంటే అదనంగా ఇంకొక వార్డు మెంబర్ని వైఎస్ఆర్సిపి గెలుచుకొని తన ఖాతాలో జమ వేసుకుందని ఈ సందర్భంగా చింతూరు మండల వైఎస్సార్సిపి పార్టీ కన్వీనర్ వై.రామలింగారెడ్డి తెలిపారు.

## బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో జాయిన్ చేయాలి

రంపచోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఏజెన్సీలోని బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో జాయిన్ తీసుకొనే విధంగా తగు చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే ఆదేశించారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేపు హాలులో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్తో, ఏటీడబ్ల్యులతో, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, అన్ని మండలాలకు సంబంధించిన గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లతో బడి బయట ఉన్న పిల్లలను స్కూల్లో జాయిన్ చేయుటకు. విద్యార్థులకు ఆధార్ అప్డేట్ చేయుటకు. విద్యార్థులకు నిబంధన ప్రకారం సిలబస్ పూర్తి చేయుటకు తదితర అంశాలపై ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే ఏజెన్సీలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, మండల పరిషత్ పాఠశా లలు, గిరిజన ప్రైమరీ స్కూల్లో బడి బయట ఉన్న విద్యార్థులందరినీ గుర్తించి సంబంధిత పాఠశాలలో జాయిన్ చేయుటకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒక్కొక్క గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ల పరిధిలో ఎంతెంతమంది బడి బయట విద్యార్థులు ఉన్నది ఇప్పటి వరకు ఎంతమందిని స్కూల్లోకి తీసుకువచ్చి జాయిన్ చేసి రిజిస్ట్రేషన్ చేసింది గ్రామ సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలో విద్యార్థులందరికీ ఆధార్ కార్డులు ఉన్నది లేనిది తెలుసుకొని ఆధార్ కార్డు లేనివారిని వెంటనే ఐటీడీఏ ద్వారా ఏర్పాటుచేసిన ఆధార్ సెంట ర్లోకి తీసుకొని వెళ్లి ఆధార్ అప్డేట్ చేయించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ పరిధిలో ఎన్ని స్కూల్స్ ఉన్నవి ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను తెలుసుకునే విధంగా ఎక్కువగా పాఠశాలల పర్యవేక్షించాలని వెల్ఫేర్ అసిస్టెంట్లను ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. ప్రతి పాఠశాలకు ఎన్నిసార్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు పర్యవే క్షించుచున్నది ఒక రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని సచివాలయాలకు ఫైబర్ నెట్ పని చేయుచున్నది లేనిది ఆయన ఆరా తీశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ జగనన్న విద్యా కిట్లు అందజేసింది లేదు తెలుసుకొని ఇంకా ఎంతమందికి కిట్లు రావాల్సి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఎఎ ఆహార పదార్థాలు పెట్టుచున్నది ఆయన ఆరా తీశారు. నెలలో మహిళా పోలీసులు ఎన్ని పాఠశాలల పరివేక్షించు చున్నదని ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ఆశ్రమం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం లెసన్ ప్లాన్ కొరకు ఉపాధ్యాయులతో ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించుచున్నది ప్రధాన ఉపాధ్యాయులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే రీతిలో చెప్పే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు సిలబస్ అనేది చాలా ముఖ్యమైందని తప్పులు లేకుండా ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన సిలబస్ పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు స్కూలుకు రాని వారిని సంబంధిత ఏటిడబ్ల్యుఓలకు తెలియజేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు అదనపు క్లాసులు కూడా తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. నాడు నేడు పథకానికి సంబంధించిన పనులు ప్లీజ్ టు ద్వారా ఎక్కడెక్కడ మంజూరు అయినవి ఆయన ఆరా తీశారు. పాఠశాలలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్న ఎడల మా దృష్టికి తీసుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విద్యను బాగా అభివృద్ధి చేయుటకు ఈ విధంగా చేయించిన ఎడల బాగుంటుందనే అంశం పై కొంతమంది సీనియర్ ప్రధానోపాధ్యాయులను ఆయన ఆరా తీశారు. రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉపాధ్యాయులు ఫేసు రికగ్నైజేషన్ టైం అటెండెన్స్ సిస్టం ద్వారా హాజరు వెయ్యాలని ఆయన అన్నారు. బడి బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి అవగాహన కల్పించి స్కూల్లో జాయిన్ చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో లాంగ్ ఆబ్సెంట్ ఉన్న విద్యార్థులను కూడా స్కూల్లో జాయిన్ చేసు కోవాలని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులను కూడా చదువుపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ నిర్వహించుచున్న వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు ఉపాధ్యాయులు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలకు వచ్చే నిత్యవసర సరుకులు క్వాలిటీ గలవి తీసుకోవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సిబ్బంది పాఠశాలల నుండి బయటికి వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి బయటకు వెళ్లాలని అదేవిధంగా స్కూల్ టైంలో విద్యార్థుల తల్లిదండ్రులను గాని ఇతరులను గాని అనుమతి లేకుండా పాఠశాలలో లోపలికి అనుమతించరాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏటిడబ్ల్యూఓలు రామ తులసి, హాసిని, శాంతి, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ బి.కిషోర్, ప్రధానోపాధ్యాయులు, అన్ని మండలాలకు సంబంధించిన గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త




రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిఈఓ కార్యాలయం ఎదుట సాయంత్రం 5గం.కు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎఫ్ఎపిటిఓ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎపిటిఓ చైర్పర్సన్ రావుల జగన్ మోహనరావు మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్ మెంట్ నిలుపుదల చేయాలని, బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 117జి.ఓ. రద్దు చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్రావుల, జగన్ మోహన రావు, జాయింట్ సెక్రటరీ వి.మహేష్, గిడ్డి వరలక్ష్మి, పలాసి, కర్రాన్న, అంబిడి శ్యాంసుందర్, శెట్టి, శాంతకుమారి, బి.సొంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ పర్యటన



పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈ నెల 23వ తేదీన జిల్లాలో పర్యటిస్తారు. 23వ తేదీ బుధవారం ఉదయం విశాఖపట్నంలో బయలుదేరి 10.30గం.కు పాడేరు చేరుకుంటారు. పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో అవర్ స్టేట్ అవర్ లీడర్ మేధావుల సంఘం ఏర్పాటు చేసిన సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ అనే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2గం.కు కాఫీ అతిధి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారు. 24వ తేదీ (గురువారం) ఉదయం 9గం.కు పాడేరు నుండి బయలుదేరి బొర్రా గుహలు సందర్శిస్తారు. ఒంటి గంటకు అరకు చేరుకొని భోజనానం తరం మధ్యాహ్నం 2.30 గం.కు అనంతగిరి చేరుకుని రాత్రి బస చేస్తారు. 25వ తేదీ (శుక్రవారం) ఉదయం 8గం.కు అనంతగిరిలో బయలుదేరి రాజమహేంద్రవరం చేరుకుంటారు.

## మహిళ సాధికారిక విధులు విద్యార్థినుల్లో అవగాహన

పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టబ్బాయి ఆదేశాల మేరకు మహిళ సాధికారిక శాఖ, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రథమ ద్వితీయ సంవత్స రం విద్యార్థినిలకు మహిళ సాధికారిక విధులు గూర్చి, కళాశాలలో కానీ వారి వ్యక్తిగత జీవితంలో వచ్చే సమస్యలు కానీ మాకు తెలియజేస్తే మహిళా సాధికారిక శాఖ మీకు అండగా ఉంటుందని అశ్విని రెడ్డి తెలియజేశారు. మీ నిజజీవితంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని చదువును మధ్యలో ఆపే యకుండా చదువును కొనసాగించాలని మహిళా సాధికారిక మెంబర్ డా.ఎస్.చంద్రకళ సూచించా రు. మహిళా ఆరోగ్యం బాగుంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటారని చదువు ఎదుగుదల ప్రకృతి, రకర కాల అంశాలపై అవగాహన కల్పిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి సిహెచ్ అనిత తెలియ జేశారు. వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్.రసూల్ ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, సీనియర్ అధ్యాప కులు, మహిళా అధ్యాపకులు డా.శశికళ, రాధాకుమారి, వినీల వారిజ జీవనజ్యోతి హిమబిందు లావణ్య ప్రసన్న పి.విజయలక్ష్మి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రమేష్ జి.గౌరీశంకర్రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా అక్రమ ఇసుక, మట్టి రవాణా..

### సరిహద్దు రాష్ట్రానికి తరలింపు.. -చోద్యం చూస్తున్న అధికారులు.. -అధికారుల అండదండలే అక్రమార్కులకు అండ -అధ్వానంగా ప్రధాన రహదారులు...

ఎటపాక, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని కన్నాయిగూడెం చెన్నంపేట, చదలవాడ, చింతలగూడెం పిచ్చుకలపాడు వంటి తదితర గ్రామాలలో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. సహజ వనరులను కాపాడవలసిన అధికారులే అక్రమార్కులకు అండగా ఉంటున్నారు అనే విమర్శలు కూడా వ్యక్తం అవుతు న్నాయి. అక్రమ మట్టి నిల్వలను ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న కూడా కనీసం అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి ప్రక్కన మట్టి నిల్వలు ఉండడం వల్లనే వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బంది గలుగుతుందని అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి అని వాహనదారులు ప్రయాణీకులు వాపోతున్నారు. అక్రమ మట్టి రవాణా గురించి స్థానికులు సమాచారం ఇచ్చిన అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్లు వ్యవహరి స్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ రవాణా దారులకు వర్షం - వరద, రాత్రి -పగలు అనే తేడా లేకుండా యదేచ్ఛగా మట్టి ఇసుక రవాణా చేస్తూ కాసులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలతో పాటుగా మండల అధికారులు అండదండలు కూడా ఉన్నాయి అనే విమర్శలు కూడా జోరుగా వినిపిస్తు న్నాయి. వరదలు భారీ వర్షాల కారణంగా కన్నాయిగూడెం నుంచి ఎటపాక వరకు ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి చాలా దారుణంగా ఉన్నాయని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు తెలంగాణ రాష్ట్రం తురుబాక నుంచి ఇసుక లారీలు అధిక లోడులతో రాత్రి పగలు అనే తేడా లేకుండా రద్దీగా తిరగడంతో రహదారులు చాలా దారుణంగా అధ్వానంగా లోతైన గోతులు పడి ఉన్నాయని అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు



బూర్జ, ఆగస్టు 19 ప్రభాతవార్త

బాల్య వివాహం చేయడం అనర్ధదాయకమని బూర్జ మండలం ఎస్సై అశోక్‌బాబు అన్నారు. శ్రీకాకుళం ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు శనివారం బూర్జ మండలం ఓనిపేట ఆదర్శ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం పోలీస్‌సర్కిల్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు అవగాహన కల్పించారు. హెడ్‌కానిస్టేబుల్ హరిప్రసాదరావు మాట్లాడుతూ ర్యాగింగ్ పేరుతో బాలికలను వేధిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థులు అందరూ కలిసికట్టుగా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్‌కార్యాలయంలో పని చేస్తున్న పోలీస్ సిబ్బంది ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ చింతాడ కృష్ణారావు, బి.శివప్రసాదరావు, పి.రమణమూర్తి, డి.సంధ్య, సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బలదలో భూహక్కు పత్రాలు పంపిణీ చేసిన తహశీల్దార్ చక్రవర్తి



కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని వంశధార నదీ పరివాహక ఆవలి పంచాయతీ బలదలో స్థానిక తహశీల్దార్ మునగవలస చక్రవర్తి పలువురు రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఆయన రైతులతో మాట్లాడుతూ భూహక్కుపత్రాలను భద్రపర్చుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు తహశీల్దార్ మునగవలస చక్రవర్తితో సహా పలువురు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్య సముదాయాల నిర్మాణానికి భూమిపూజ



కోటబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త

స్థానికమండల పరిషత్ ప్రహారీగోడకు సమీపంలో సుమారు 50లక్షల రూపాయల అంచనాల విలువలతో నిర్మించనున్న వాణిజ్య సముదాయాలకు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్‌లు శనివారం ఉదయం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నిర్మాణాల ద్వారా మండల పరిషత్‌కు కొంత ఆదాయం సమకూరుతుందని అలాగే కొంత మందికి స్వయం ఉపాధి అవకాశం కలుగుతుందన్నారు. అలాగే కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్, ఎంపిడిఓ గది, మండల ఇంజనీరింగ్, ఇఓఆర్‌డి గదులు రూపురేఖలు మార్చారు. సీలింగ్ వేసి అధునాతనంగా చేశారు. రెండు గదులకు శీతలీకరణ, బయట తోట ఆవరణలో కార్యాలయానికి పలు పనులపై వచ్చిన వారు కూర్చునేందుకు గ్రానైట్ పలకలు అమర్చారు. కార్యాలయం చుట్టూ శుభ్రంగా ఉండేందుకు సిమెంట్‌తో నిర్మించారు. తదితర అభివృద్ధి పనులకు ప్రారంభం చేశారు. ఇవన్నీ సుమారు 8లక్షల రూపాయల వ్యయంతో చేసామని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, హరిశ్చంద్రపురం వైసీపీ కార్యకర్త బల్లి కామరాజు, సీనియర్ సహాయకులు వెంకటరావురెడ్డి, పిఆర్ ఉద్యోగి రమేష్ తదితరులు ఉన్నారు.

# అన్నా క్యాంటీన్‌లకు రూ.15వేలు విరాళం



కోటబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు, టెక్కలి ఇందిరమ్మ జంక్షన్‌లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు టెక్కలి పట్టణం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు అభిలాష్ (నాని) పుట్టినరోజు సందర్భంగా క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రి నిమిత్తం 15వేల రూపాయలు విరాళం టీడీపీ కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ఆయన కుటుంబ సభ్యులకు క్యాంటీన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల చివరినాటికి ఇళ్లనిర్మాణాలు పూర్తి చేయాలి



జలుమూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త

జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు ఈ నెల చివరినాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని లింగాలవలస, చల్లవానిపేట గ్రామాల్లోని లేఅవుట్‌లను పరిశీలించారు. కాలనీల్లో తాగునీరు, విద్యుత్, మురికి కాలువల నిర్మాణం, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. నిర్మాణాల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, చల్లవానిపేట పీఎసిఎస్ అధ్యక్షుడు రాజప్పలనాయుడు, ఎంపీటీసీ విజయభారతి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు బుక్కాలక్ష్మణరావు, మండల వైసీపీ అధ్యక్షులు పి.సీతారాం, సీనియర్ వైసీపీ నాయకులు మురళి, తహశీల్దార్ బి.సత్యం, ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, గృహనిర్మాణశాఖ ఎఇ ప్రసాదరావు, డిటీ శ్రీనివాసరావు, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# విద్యుత్ సర్వీస్ కలెక్షన్లుకు ఆదార్ అనుసంధానం

మక్కువ, ఆగస్టు 19 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు అందరూ తమ విద్యుత్ సర్వీసు కనెక్షన్లు నెంబరుకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని విద్యుత్ శాఖాధికారులు తెలియజేశారు. బిల్లు చెల్లించినప్పుడు గానీ, లైన్ మేన్ ద్వారా గాని, సెక్షన్ కార్యాలయంలో గానీ ఆధార్ నెంబర్‌ను అనుసంధానం తప్పనిసరిగా ఆగస్టు 23లోగా చేసుకోవాలని అన్నారు. వినియోగదారుని విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో మీకు అందుబాటులో ఉన్న గూగుల్ సీ, ఫోన్‌పే, ఇసిడిసిఎల్ ఎస్ ద్వారా చెల్లించి విద్యుత్ సంస్థకు చెల్లించవచ్చని అన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి విమర్శలు : జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం,ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో తమ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన ్న శ్రీను) అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్ అభివృద్ధి చెందాలని ఆనాటి కా ంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని అన్నారు. ఇప్పటికీ అనేక పరిశ్రమలు వస్తున్నాయని, కొంత మంది కంపెనీలు స్థాపించకుండా వెనక్కు వెళ్లిపోతున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సిఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. దాని కోసం పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం అనేక సదస్సులు పెట్టి ఆహ్వానిస్తున్నదని, దానిలో భాగంగానే బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలను అభివృద్ధి చేయాలని చూస్తున్నామని చిన్న శ్రీను అన్నారు. జిల్లాలో ఎవరైనా పరిశ్రమలు పెడతామని ముందుకు వచ్చిన వారికి భూములు కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఈ ప్రభుత్వంలో వస్తున్నాయని వివరించారు. ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నదని అన్నారు. అలా వచ్చిన సంస్థలకు భూములు కేటాయిస్తే దానిపై బురద జల్లుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పోలీసీ ప్రకారం భూములను ఎక్కడా అమ్మకం చేయడం జరగదు. చెప్పిన పరిశ్రమలను ఏర్పాటు చేయకపోతే భూములను తిరిగి వెనక్కు తీసుకుంటాం. కనీస విషయం తెలియకుండా టిడిపి నాయకులు మాట్లాడుతున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే తట్టుకోలేని పరిస్థితిల్లో టిడిపి ఉందని విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో ఒక్క పరిశ్రమ అయినా పెట్టారా అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చాలా మందికి భూములు కేటాయించారని, ఒక్కరైనా పరిశ్రమలు పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి ని అడ్డుకునేందుకు మాత్రమే టిడిపి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. టిడిపి హయాంలో ఒక్క ఉద్యోగ నియామకం అయినా చేపట్టారా అని ఆయన ప్రశ్నించారు. కళా వెంకటరావు మంత్రిగా ఉన్నపుడు ఆయన కుమారుడికి పది ఎకరాల ధారాదత్తం చేశారని,ఆ సమయంలో తాము అడ్డుకోకుండా పరిశ్రమలు రావాలని ఆహ్వానించినట్లు ఆయన వివరించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూములను వెనక్కు అడిగితే కళా వెంకటరావు కోర్టుకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. టిడిపి నాయకుల మాటలు వారే పాటించరని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధిని తట్టుకోలేక టిడిపి నాయకులు బురద జల్లుతున్నారని అన్నారు. చంద్రబాబు మళ్లీ జిల్లాకు వచ్చి బురద జల్లి వెళ్లిపోతారని చిన్న శ్రీను అన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున కు అవగాహనలేదని, పై వాళ్లు ఇచ్చిన స్క్రిప్టు చదవడమే ఆయన పని అని చిన్న శ్రీను విమర్శించారు. అవగాహన చేసుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. వైసిపి అభివృద్ధికి కట్టు బడి ఉందని అన్నారు. తమ గురించి మాట్లాడేటప్పుడు టిడిపి నాయకులు వారేంటో తెలుసుకుని మాట్లాడాలని చిన్న శ్రీను అన్నారు.విమర్శలకు బెదిరిపోమని, అభివృద్ధికి కట్టుబడి ముందుకు వెళ్తున్నామని అన్నారు.మంత్రి బొత్సపై వక్రీకరించి వార్తలు రాస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కిమిడి నాగార్జున జన్మదినోత్సవ వేడుకలు

## పట్టణంలో కార్యకర్తల భారీ ర్యాలీ -కనకమహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు -అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు -ట్విటర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

విజయనగరం,ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ యువనేత కిమిడి నాగార్జున జన్మదినోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత, మాజీముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. చీపురుపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు ర్యాలీగా కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అభిమానుల సమక్షంలో నాగార్జున తన నివాసం వద్ద కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఇంత మంది కుటుంబ సభ్యులను సంపాదించుకోవడం తన అదృష్టంగా పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అందరి ప్రేమాభిమానాలు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను ఆశీర్వదిస్తూ పండితులు, పాస్టర్లు,ముస్లిం పెద్దలు సర్వమత ప్రార్ధనలు చేశారు. నాగార్జునను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లాలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు, పైల బలరామ్, వెన్ని సన్యాసినాయుడు, చనమల్లు మహేశ్వరరావు, సారేపాక సురేష్‌బాబు, దన్నాన రామచంద్రుడు, తాడ్డి సన్యాసినాయుడు, రెడ్డి గోవింద, ముల్లు రమణ, కంది మురళీ నాయుడు, నెల్లిమర్ల నియోజక వర్గ నాయకులు కర్రోతు బంగార్రాజు, కంది చంద్రశేఖర్, కడగల ఆనంద్‌కుమార్, గేదెల రాజారావు, బొబ్బిలి నియోజక వర్గ నాయకులు అల్లాడ బొస్కరరావు, గెంబలి శ్రీనివాసరావు, సుంకరి రమేష్, పతివాడ తమ్మినాయుడు, కిమిడి అశోక్, కుమరాపు రవి, కూర్మారావు, విజ్జి ప్రసాద్, చంటి రాజు, గోవింద, ఎస్ఎంభాషా, మహంతి శంకరరావు, ఆరతి సాహూ, వాయునంద శర్మ, మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి కోసం మరింత బాధ్యతగా పనిచేద్దాం

## శత శాతం ఇ క్రాప్ నమోదు చేయాలి -శివారు భూములకు కూడా సాగు నీరు అందాలి -జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు

విజయనగరం,ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి



మరింత బాధ్యతాయుతంగా పనిచేసి అభివృద్ధికి రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చేందుకు అధికారులు కృషిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడిముత్యాల నాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో బొబ్బిలి నియోజక వర్గ అభివృద్ధికి కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం ,నీటిపారుదల, నాడు నేడు, వైద్యారోగ్యం, గృహ నిర్మాణం, డ్వామా, పంచాయితీ రాజ్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, తదితర అంశాలపై చర్చించి సమీక్ష చేశారు.ఆయా శాఖల అధికారులు, తమ శాఖా పరంగాబొబ్బిలి నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ,ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మంత్రి ముత్యాల నాయుడు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి యంత్రాంగం చేస్తున్న కృషి ని అభినందించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సమన్వయంతో ముందుకు వెళ్లినపుడు ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు.నియోజక వర్గంలోనిసమస్యలను ముందుగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. రాష్ట్ర స్థాయి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అధికారులు ప్రతి పనికి నివేదికలు, అనుమతుల కోసం వేచి చూడకుండా తమ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితి పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు.శత శాతం ఇ క్రాప్ నమోదు కావాలని లేదంటే రైతు నష్టపోతారని సూచించారు. శివారు భూములకు సైతం సాగు నీరు అందేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అక్టోబర్ నాటికి అన్ని సచివాలయాలు, రైతు భరోసాకేంద్రాలు, వెల్ నెస్ సెంటర్‌ల నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోనికి తేవాలని మంత్రి స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని ,గడప గడపకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సి లు, సిహెచ్‌సి భవనాలు త్వరగా పూర్తిచేయాలని అన్నారు ఆసుపత్రి లైట్లు, ఫ్యాన్‌లు పూర్తి స్థాయిలో బిగించాలని , కిటికీలు, మెష్‌లను ఏర్పాటుచేయాలని అన్నారు. ఉన ్నతాధికారులు తరచూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను పక్కకు తప్పించి ప్రమాదాలను నిరోధించాలని అన్నారు. పాత విద్యుత్ స్థంబాలను మార్పు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈసమావేశంలో జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎంఎల్‌ఎ శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు, కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ గణపతిరావు, సిపిఓ పొదిలాపు బాలాజీ, బొబ్బిలి మునిసిపల్ చైర్‌పర్సన్ మురళీకృష్ణ, అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# బార్నాన ఇంద్రవేణికి సన్మానం

నందిగాం, ఆగస్టు 19 ప్రభాతవార్త



నందిగాం మండలం అన్నాపురం పంచాయతీకి శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్ధతుతో పోటీ చేసి గెలుపొందిన బార్నాన ఇంద్రవేణిని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సన్మానించారు. ఇంద్రవేణి 89 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన అనంతరం అన్నాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీతోపాటు పలువురు మండల స్థాయి నాయకులు, సర ్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు ఇంద్రవేణిని దుశ్శాలువతో సన్మానించి అభినందించారు.

# బాలబాలికలు బయటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తపడాలి



హిరమండలం, ఆగస్టు 19 ప్రభాతవార్త

హిరమండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ వారు స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలబాలికలు పాఠశాలలో చాలా క్రమశిక్షణతో ఉండాలని బయటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్త పడాలని, ఎటువంటి చెడు వ్యసనాలకు లోనవ్వకుండా చక్కగా చదువుకుని తమ కుటుంబానికి తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని శ్రీకాకుళం జిల్లా స్ఫూర్తి టీం మెంబర్స్ తెలిపారు.చెడు స్నేహితులకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిగరెట్ తాగడం, మద్యపానం వంటివి ఆరోగ్యానికి హానికరమని అలాగే ఆడపిల్లలు బయట వ్యక్తులకు ఎవరిని నమ్మకూడదని కుటుంబానికి మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఎస్ఐ ఎం.సుధాకర్ పాల్గొని గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, సైబర్ క్రైమ్ మొదలైన విషయాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్ఫూర్తి టీం మెంబర్ ఎం.బాబూరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన స్ఫూర్తి టీం మెంబర్లు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.కేశవరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కేశవరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచుతుందని, మంచి స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

# జగనన్నకు చెబుదాం మరింత సమర్ధవంతంగా నిర్వహించాలి



మెళియాపుట్టి, ఆగస్టు 19 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమం మరింత సమర్ధవంతంగా నిర్వహిం చాలని మండల ప్రత్యేక అధికారి భవానీ శంకర్ మండలస్థాయి అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి జగనన్నకు చెబుదాం కార్యక్రమం మీద పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కనుక అందరు పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 129 ఓట్లు మెజార్టీతో గెలుపొందిన బొమ్మాళి అసిరమ్మ

సారవకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త



సారవకోట మండలం బద్రి గ్రామ పంచాయతీ సర్పంచ్‌కి జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన బొమ్మాళి అసిరమ్మ 129 ఓట్లు మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి సిహెచ్.భీమారావు ప్రకటించారు. పంచాయతీలో 1248 ఓట్లు ఉండగా 934 ఓట్లు పోలయ్యాయి. 490 మంది మహిళలు, 444 మంది పురుషులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బొమ్మాళి అసిరమ్మకు 394 ఓట్లు పోలయ్యాయి. కూన ఆదిలక్ష్మికి 253 ఓట్లు పోలయ్యాయి. కూన ఆదిలక్ష్మికి 253 ఓట్లు పోలయ్యాయి. చెల్లని ఓట్లు 18కాగా నోటాకు 4 ఓట్లు పడ్డాయని ఎన్నికల అధికారి చెప్పారు.

# విద్యార్థి రవితేజ మృతికి కారకుడైన వాహన చోదకుడిని పట్టుకున్న పోలీసులు

రాజాం, ఆగస్టు 19 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో గురువారం రాత్రి శ్రీకాకుళం రహదారిలో ఉన్న టాటా మోటార్స్ కార్లు కంపెనీ దగ్గరలో గుర్తు తెలియని వాహనంతో ఢీకొట్టి విద్యార్థి రవితేజ మృతికి కారకుడైన లారీ డ్రైవర్‌ను పాలకొండ రహదారిలో ఉన్న సిసి కెమెరాలు ఆధారంతో 24 గంటల్లో చేధించి పట్టుకుని అరెస్ట్ చేశామని స్థానిక సిఐ కె.రవికుమార్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. మృతుడు తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని ఈ సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో ఎస్సై రవికిరణ్, రామకృష్ణ, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



20-8 Pg 9cheli:Layout 1 1/1/02 6:23 AM Page 1





# బూజు రాకుండా జాగ్రత్తలు

**వర్షా కాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింట్లో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్, వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం .**

◆ బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలా వరకు ప్యాకెట్లలో నిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి. కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ బూజు పడతాయి కూడా! కాబట్టి స్నాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది. ◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నిత్యావసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని ఒకే జార్‌లో నిల్వ చేయ కుండా విడి విడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పో కుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

◆ పప్పులు, ధాన్యాలు, మసాలాలు, వంటి ఫుడ్ ఐటమ్స్‌ని ఇంటికి తెచ్చాక బాగా ఆరబెట్టి లేదంటే ఎండలో పెట్టి నిల్వ చేయడం కొంతమందికి అలవాటు ! అయితే ఈ సీజన్‌లో వాతావరణంలోని తమ ఆ పదార్థాలు పైకి చేరి అవి మరింత మెత్తబడే అవకాశం ఉంటుంది. ఫలితంగా అవి త్వరలో పాడవుతాయి. కాబట్టి దీనికి ప్రత్యామ్నా యంగా వాటిని బాగా వేయించడం, ఆవెన్‌లో వేడి చేసి చల్లారాక గాలి చొరబడని గాజు జార్లలో భద్రపరచడం మంచిది.◆ తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు. ◆ గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాల్లో భద్రపరచి.. అందులో కొన్ని బిరియానీ ఆకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసుకుంటాయి. ◆ బియ్యం, గోధుమలు, ఇతర ధాన్యాల్ని కూడా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయాల్సి ఉంటుంది. అలాగే వాటిలో కొన్ని వేపాకులు వేయడం వల్ల తేమ చేరకుండా ఉండడంతో పాటు పురుగులు పట్టకుండా కాపాడుకోవచ్చు.◆ డ్రైఫ్రూట్స్, నట్స్‌ని గాలి చొరబడని, పొడిగా ఉండే గాజు జార్లలో నిల్వ చేయాలి. ❑

# తరగనిది విద్య, విజ్ఞానాలే..

**ఎంత పంచినా తరిగిపోని విద్య, విజ్ఞానాలే..రాధిక అత్త ఆమెకు పెళ్లైన రోజు నుంచి నూరిపోసిన విషయమిది. ఆ మాటలు ఆమెను ప్రభావితం చేయడమే కాదు. కరమ్ ట్రస్ట్ స్థాపనకు కారణమయ్యాయి. ఇదేం అంత సులువుగా జరగలేదు. ఒక ఘటన దానికి కారణం అంటున్నారు రాధికా భరత్‌రామ్. ఆ ఘటనేంటో అదిఆమె జీవితాన్ని ఎలా మలుపు తిప్పిందో తెలుసుకుందాం..**

**కరోనా..** పేరు తలచుకున్నా అప్పటి పరిస్థితులన్నీ కళ్ల ముందు కదులుతుంటాయి. ముఖ్యంగా ఎన్జీఓలు మహమ్మారి కారణంగా కార్పొరేట్ సంస్థలు ఇచ్చే ఫండింగ్ ఆగిపోయి నానా కష్టాలు పడ్డాయి. అనాథ, అంధ, దివ్యాంగులకు సరైన భోజన సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితినీ ఎదుర్కొన్నాయి. ఆ బాధలే కరమ్ ట్రస్ట్ స్థాపించడానికి కారణం. మాది ఢిల్లీ, వ్యాపారవేత్తల కుటుంబం. దేనికీ లోటూ లేకుండా పెరిగాను. మెట్టినిట్లూ ఆ కోవకు చెందినదే. కానీ మా అత్త కోరిక, ఆశయం పేదవారికీ విద్య చేరాలని. అందుకోసం ఆమె చేయని ప్రయత్నాలు లేవు. ఆమె తర్వాతి తరంగా నేను ఆ బాధ్యతలు చేపట్టాలని కోరుకున్నారు. మొదట 'ఊ'కొట్టినా, అప్పటికి నా చుట్టూ ఉన్న వాతావరణం అందుకు సహకరించలేదు. కానీ సందర్భం వచ్చిన ప్రతిసారి ఆమె ఈ విషయాన్ని ప్రస్తావించేవారు.

శ్రీరామ్ స్కూల్స్‌కి వైస్‌ఛైర్‌పర్సన్‌గా, అనంత అస్పెన్ సెంటర్‌ట్రస్టీగా, సిఐఐ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కో-ఛైర్‌గా పనులతో సతమతమవుతున్న రోజులవి. ఇవి సరిపోవన్నట్టు కాన్సర్ అవగాహనా కార్యక్రమాలు, హస్తకళలను కాపాడే సంస్థలో వాలంటీర్‌ని కూడా. సమాజానికి నావంతు బాధ్యతగా ఇవన్నీ నిర్వహిస్తున్నా చాలనుకున్నాను. కొవిడ్ నా అభిప్రాయాన్ని మార్చింది. ఆ సమయంలో సీఎస్ఆర్ నిధులు ఆగిపోయాయి. అన్నీ కరోనా రిలీఫ్ ఫండ్స్‌కు తరలించారు. ఎన్జీఓలను పట్టించుకునే వారే లేకపోయారు. పరిస్థితులు తెలిసొచ్చాయి. ఈ ఫండ్స్ పేరుతో మా ఆదాయంలో, నా జీతంలో చాలా మొత్తం డొనేషన్లుగా ఇచ్చేవాళ్లం. అదే డబ్బును విద్య, నైపుణ్యాలను అందించడానికి వాడి ఉంటే ఇప్పుడు వీళ్ల పరిస్థితి ఇలా అయ్యుండేది కాదు కదా అనిపించింది.



**ఫెలోషిప్ కోసం....** అత్తగారి మాటలు గుర్తొచ్చాయి. ఎప్పటి నుంచో ఆమె ఏర్పాటు చేయాలనుకుంటున్న ట్రస్ట్ నా భర్త సహాయంతో అప్పుడు చేశాను. పేద, మధ్యతరగతి ఆడపిల్లల్ని చేరదీశాం. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫెలోషిప్ ప్రకటించాం. చదువుకోవాలని ఆసక్తి ఉండి ఆర్థిక కారణాల రీత్యా విద్యకు దూరమైన ఆడపిల్లల్ని చేరదీశాం. 40 మందికిపైగా యువతులు దీనిలో శిక్షణ పొందుతున్నారు.



**ఆ కోవకు చెందినవారే....** ట్రస్ట్ పిల్లల్లో ఒక్కక్కరిది ఒక్కో కథ. వీరిలో సమాజం వెలివేసిన వారు కొందరు. ఆడపిల్లలంటూ నిరాదరణకు గురైనవారు. రోజు కూలీల పిల్లలు, ఖైదీలకు పుట్టారన్న కారణంతో ఆదరణకు నోచుకోని వారు, ఇలాంటి భిన్న సామాజిక నేపథ్యాల వారే ఎక్కువ. వీరందరిని కలిపింది ఒకే విషయం చదువుకోవాలనే కోరిక. ఇలాంటి వారికి సహాపడుతూ ఒక కొత్త తరాన్ని రూపొందిస్తున్నా అన్న సంతృప్తి నాకు దక్కింది. ఈ సేవలు ఇంకా విస్తృతం చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నా. ❑

# తోటపనితో మానసిక ఒత్తిడి దూరం



**తోటపని మానసికా రోగ్యాన్ని పెంపొందిస్తుందని ఓ అధ్యయనం తేల్చింది. మొక్కల పెంపకమే అలవాటు లేని వారిని ఎంపిక చేసిమరీ చేపట్టారీ పరిశోధన. దీని వల్ల వీరంతా ఒత్తిడికి దూరమైనట్లు గుర్తించారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ అధ్యయనంలో ఏం తేలిందంటే..**

తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నవారు. పలు రకాల సవాళ్లను ఎదుర్కొన్న వారిపై చేసిన ఈ అధ్యయనంలో తోటపనితో వారిలో ఆందోళన, ఒత్తిడి దూరమయ్యాయని గుర్తించారు. ఈ సారి తోటపనివైపు అసలు కన్నెత్తని 26-49 వయోవర్గం నుంచి కొందరిని ఎంపిక చేశారు. వీరంతా పొగాకు. మత్తుపదార్థాల వినియోగం, ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి చికిత్సలు పొందుతున్నారు. మానసికపరమైన చికిత్సలు అందుకుంటున్న వీరిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపును తోటపని నేర్చుకోవడానికి, మిగతా వారిని ఆర్ట్‌లో శిక్షణకు కేటాయించారు. ఈ శిక్షణా తరగతుల్లో వీరందరినీ కొత్త ఆలోచనలను చెప్పడం, సృజనాత్మకతను ప్రదర్శించడం నుంచి ప్రణాళికాబద్ధంగా పని చేసేలా ప్రోత్సహించారు. వారానికి రెండుసార్లుగా, నాలుగు వారాల పాటు ఈ మహిళలందరూ తరగతులకు హాజరయ్యారు వీరి ప్రవర్తనను కూలంకషంగా పరిశీలించడమే కాకుండా వైద్య పరీక్షల ఆధారంగా కూడా వీరి మానసిక్థితిని అంచనా వేశారు.

**తగ్గింది..** తోటపనిలో ఉన్నవారు ఆయా మొక్క బట్టి పెంచే విధానం, విత్తనాలు నాటడం, రెండు రకాల మొక్కలను అంటుకట్టడం, తినదగ్గ మొక్కలను రుచి చూడటం వంటివాటిలో ఉత్సాహంగా కనిపించారు. ఆసక్తి ఉన్న మహిళలు పేపర్, ప్రింట్ మేకింగ్, చిత్రలేఖనం వంటి కళల్లో నైపుణ్యాలను నేర్చుకున్నారు. శిక్షణ ముగిసిన తర్వాత వీరందరిలో ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి, మానసిక స్థితిని పరిశీలించగా, ఇందులో కళలను సాధన చేసిన వారి కన్నా తోట పని చేసిన వారిలో ఒత్తిడి, ఆందోళన వంటివి బాగా తగ్గినట్టు గుర్తించారు. తోటపనిలో మానసికారోగ్యం పెంపొందుతుందని, దీన్నే 'థెరప్యూటిక్ హార్టికల్చర్'గా 19వ శతాబ్దం నుంచి పిలుస్తున్నారని అధ్యయనవేత్తలు చెబుతున్నారు. అంతేకాదు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వారంతా ఇకపై తాము తోట పెంపకాన్ని కొనసాగిస్తామని చెప్పడం విశేషం.

# నటించే భక్తిజీవితం వద్దు..

'ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన చూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును' (గలతీ 1:10). ఇది అపొస్తలుడైన పౌలు సాక్ష్యం. నిజమే మనం ఏదీ చేస్తున్నా దేవుడు చూస్తున్నాడు అనే స్పృహతో చేయాలి. కానీ చాలాసార్లు ఈ విషయంలో తప్పిపోతుంటాం. ఆఫీసుల్లో పని చేస్తున్నప్పుడు దేవుడు చూస్తున్నాడు అనేవిధానంలో కాక, మన పైఅధికారులు చూస్తున్నారని భావిస్తూ నటించేలా పని చేస్తుంటాం. వారు ఉన్నప్పుడు ఒకవిధంగా లేనప్పుడు మరోవిధంగా ఉంటాం. అలాగే ఇంట్లో, సంఘాల్లో కూడా ఇలాగే చేస్తుంటాం. ఒకవిధంగా చెప్పాలంటే విశ్వాసుల్లో అసలైన జీవితం ఒకలా ఉంటుంది, రహస్యమైన జీవితం మరోలా ఉంటుంది. ఆదివారం మన ప్రవర్తన ఒకలా ఉంటే సోమవారం నుంచి శనివారం వరకు మరోలా ఉంటుంది. దేవుడిని సంతోషపెట్టేందుకు బదులుగా అధికారులను, సేవకులను, తోటివిశ్వాసులను, ఇంట్లో వారిని సంతోషపెట్టేందుకు అనేక విషయాల్లో రాజీధోరణితో జీవిస్తుంటాం. కానీ పౌలు చెప్పుకున్నట్లుగా కొందరు విశ్వాసులు, సేవకులు మాత్రమే చెప్పుకోగలరు. తాము దేవుడిని సంతోషపెడుతున్నామని, మనుష్యులను కాదని, అవును మన రహస్యజీవితం ఏ విధంగా ఉంటుందో అది ముఖ్యం. మనం ఒంటరిగా ఉన్నప్పుడు మన ఆలోచనలు ఏవిధంగా ఉంటాయి, సెల్‌ఫోన్లు, టీవీల్లో వేటిని చూస్తున్నాం అనేవి చాలాముఖ్యం. 'నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు' (కీర్తన 139:2,3). అందుకే ప్రతిరోజు మనకు దేవుడి వాక్యాన్ని చదువుకునే అలవాటు ఉండాలి. అప్పుడే మనం చేస్తున్న తప్పులను దేవుడి వాక్యం ద్వారా గద్దించబడి, సరిచేసుకుని, క్షమాపణ వేడుకుని, దేవుడి సహవాసంలో అన్యోన్యంగా ముందుకు సాగిపోగలం. ప్రార్థన, పరిశుద్ధులతో సహవాసం తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే మన అనుదిన జీవితంలో చేస్తున్న పొరపాట్లను సరిచూసుకుంటూ, సరిచేసుకుంటూ ఉండగలం. పరిశుద్ధంగా జీవించగలం. ఒక్కొక్క సంవత్సరం గడిచేకొద్దీ దేవుడి నీతి, పరిశుద్ధత, విశ్వాసంలో బలపడుతూ ముందుకు సాగిపోగలం. కాబట్టి మన గురి ఎప్పుడూ దేవుడిని సంతోషపెట్టేలా ఉండాలి. మనుష్యులు ఏం అనుకున్నా పర్వాలేదు, కానీ దేవుడి ఎదుట మన జీవితం సరిగ్గా ఉంటే చాలు అనుకునే ధోరణిలో ముందుకు సాగిపోదాం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కాకర రుచులు





ముదురాకుపచ్చ రంగులో నొక్కులు నొక్కులుగా ఉండే కాకరకాయని చూస్తేనే ముచ్చటేస్తుంది కదూ! చేదుగా ఉంటుందని కొందరు నాలుక చప్పరిస్తారు కానీ నిజానికి కాకరతో ఘుమఘుమలాడే వంటలు చేసి మనసులు దోచుకోవచ్చు. ఆ రుచీ పరిమళాలూ ఎంత ఆమోఘంగా ఉంటాయంటే.. మనకు తెలియకుండానే నాలుగు ముద్దలు ఎక్కువ తినేస్తాం. చిన్న చిట్కాలు పాటిస్తే సరి. చేదంతా విరిగిపోయి కమ్మటి రుచి వస్తుంది మరి. నోరూరించే కూర, మది దోచే ఇగురు, పసందైన స్వీటు, ఇడ్లీ దోశల్లోకి కారం, ఇవన్నీ కాకరకాయలతో అద్భుతంగా చేయొచ్చు. వీటిని ప్రయత్నించారంటే ఇంకా ఇంకా కావాలని అడిగి మరీ తినేస్తారు చూడండి. కాకర రుచికరమే కాదు ఆరోగ్యపరంగా ఔషధం కూడా.

## కాకర కారం



**కావలసిన పదార్థాలు :** కాకరకాయలు-అరకిలో, ఉప్పు-తగినంత, మినపప్పు, శనగపప్పు, ధనియాలు-2 చెంచాలు చొప్పున, జీలకర్ర, నువ్వులు-చెంచా చొప్పున, చింతపండు నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు-8, కరివేపాకు-నాలుగు రెబ్బలు మిరపకాయలు-20, నూనె-2 గరిటెలు.

**తయారీ :** కాకర కాయలను కడిగి, తడి లేకుండా తుడిచి, తొడిమలు తీసి తురమాలి. అందులో ఉప్పువేసి కాసేపు పక్కనపెడితే నీరు దిగుతుంది. బాణలిలో గరిటెడు నూనె వేసి పచ్చి శనగపప్పును సన్నసెగ మీద వేయించాలి. కాస్త వేగిన తర్వాత మినపప్పు. అది రైడా పూగార ధనియాలు వేయాలి. మూడూ వేగాక జీలకర్ర, చింతపండు, వెల్లుల్లి రెబ్బలు వేసి వేయించాలి. తర్వాత నువ్వులు, కరివేపాకు, మిరపకాయలు వేసి కొన్ని క్షణాలు వేగనిచ్చి, ఈ దినుసులన్నీ ఒక పాత్రలోకి తీసి చల్లారనివ్వాలి. అదే బాణలిలో నూనె వేసి నీళ్లు లేకుండా తీసిన కాకరకాయ తురుమును పావుగంట సేపు చెమ్మంతా పోయి పొడిపొడిలాడేలా చక్కగా వేయించి దించాలి. దినుసులన్నీ జార్‌లో వేసి గ్రైండ్ చేసి అందులో ఉప్పు, వేయించిన కాకర తురుము కలిపితే సరి.. ఘుమఘుమలాడే కాకరకాయ కారం సిద్ధం. ఇడ్లీ, అట్టు, అన్నం.. ఎందులోకైనా బాగుంటుంది.

## కాకర పచ్చడి..



**కావలసిన పదార్థాలు :** కాకర కాయలు- అరకిలో, ఇంగువ, కొద్దిగా, జీకల్రర, మెంతులు, ఆవాలు-2 చెంచాల చొప్పున, ఉప్పు, కారం-3 స్పూన్ల చొప్పున, పసుపు-చెంచా, నిమ్మకాయలు-2, ఆవనూనె- కప్పు.

**తయారీ :** పొట్టిగా వెడల్పుగా ఉండే వాటికి బదులు పొడుగ్గా సన్నగా ఉండే తాజా కాకరకాయలను ఎంచి తెచ్చుకోవాలి. బాగా కడిగి తడి లేకుండా ఆరబెట్టాలి. మొదలు, చివర తీసేసి గుండ్రటి ముక్కలుగా తరిగి, పొడి పాత్రలో వేసి చెంచా ఉప్పు వేయాలి. కాసేపటికి అందులోంచి నీళ్లు దిగుతాయి. ఆ నీటిని తీసేసి, ఐదు నిమిషాలు ఉడకబెట్టాలి. నీళ్లలోంచి ముక్కలను తీసి రెండు మూడు గంటలు ఎండలో శుభ్రమైన వస్త్రం మీద ఆరబెట్టాలి. జీలకర్ర, మెంతులు, ఆవాలు, ఇంగువలను గోధుమ రంగు వచ్చేవరకూ వేయించి పొడి చేసుకోవాలి. ఎండిన ముక్కలను తడి లేని జాడీలో వేసి, గ్రైండ్ చేసిన పొడి, ఉప్పు, కారం, పసుపు, నిమ్మరసం వేసి కలిపి మూత పెట్టాలి. మూడో రోజున మూత తీసి కలిపితే పచ్చడి సిద్ధమైపోతుంది. ఇది దోశలు, అన్నం ఎందులోకైనా రుచిగా ఉంటుంది.

## వేపుడు

**కావలసిన పదార్థాలు:** కాకర కాయలు-పావుకిలో, నూనె, ఒకటిన్నర టేబుల్ స్పూన్, ఉప్పు, కారం, తగినంత, కొబ్బరికోరు- చెంచాలు, పసుపు-పావు చెంచా, కరివేపాకు-2 రెబ్బలు, పంచదార-2 చెంచాలు, ధనియాల పొడి-చెంచా, నెయ్యి-చెంచా, తాలింపుకోసం- ఆవాలు, మినపప్పు-జీలకర్ర, ఇంగువ.

**తయారీ :** బాణలిలోనూనె వేసి తాలింపు దినుసులు, వెల్లుల్లి వేగిన తర్వాత కరివేపాకు, ఇంగువ వేసి తరిగిన కాకరకాయ ముక్కలు వేయాలి.

కాస్త వేగిన తర్వాత ఉప్పు, పసుపు వేసి తిప్పి మూత పెట్టి సన్నటి సెగ మీద మగ్గనివ్వాలి. ధనియాల పొడి, కారం పంచదార వేసి అడుగంటకుండా మధ్యలో కలియ తిప్పుతుండాలి. చివర్లో కొబ్బరికోరు వేసికాస్త వేయించి నెయ్యి వేసి దించేస్తే సరి. ఘుమ ఘుమలాడే కాకరకాయ వేపుడు సిద్ధం.

## కాకర స్వీట్ ..



**కావాలసిన పదార్థాలు :** కాకరకాయలు-పావుకిలో, నెయ్యి-4 చెంచాలు, పంచదార- కప్పు, కోవా-100 గ్రాములు, ఇలాచీ పొడి-పావుస్పూన్, జీడిపప్పు-15, కొబ్బరిపాలు- కప్పు.

**తయారీ :** కాకరకాయల్లో గింజలను తీసేసి బరకగా గ్రైండ్‌చేసి బౌల్‌లోకి తీసుకోవాలి. పాన్‌లో నెయ్యివేసికరిగాక జీడిపప్పు వేయించి పక్కకు తీసిపెట్టుకోవాలి. అందులోనే కాకర తురుము వేసి 8 నిమిషాలు వేయించాలి. తర్వాత పంచదార, ఇలాచీ పొడి, తురిమిన కోవా వేసికొద్దిసేపు కొబ్బరిపాలు, వేయించిన జీడిపప్పు వేసి రెండు నిమిషాలు సన్న సెగ మీద మగ్గనిస్తే సరి.. తీయని కాకరకాయ స్వీట్ సిద్ధం.

## కాకర టొమాటోతో పులుసు..

**కావలసిన పదార్థాలు :** కాకరకాయలు-పావుకిలో, టొమాటోలు-పావు, ఉల్లిపాయలు-2, నూనె-ఒకటిన్నర టేబుల్ స్పూన్, ఉప్పు, కారం। తగినంత, నువ్వులపొడి।4 చెంచాలు, పసుపు-పావు చెంచా, చింతపండు-కొద్దిగా, కరివేపాకు-2 రెబ్బలు, తాలింపుకోసం-ఆవాలు, మినపప్పు, జీలకర్ర, ఇంగువ.



**తయారీ :** కాకరకాయలు కాస్త పెద్ద ముక్కలుగా కోసి కొద్దిగా రాళ్ల ఉప్పు, కాస్త పసుపు, చింతపండు వేసి నాలుగు నిమిషాల పాటు ఉడికిస్తే చేదు విరుగుతుంది. ఆ నీళ్లు పారబోసి చింతపండు రెబ్బలు తీసేయాలి. మూకట్లో తాలింపు వేసి ఉల్లిపాయ ముక్కలు దొరగా వేగాక.. టొమాటో ముక్కలు వేయాలి. అవి కాస్త మగ్గిన తర్వాత కాకరకాయ ముక్కలు వేసి కొంతసేపు వేగనివ్వాలి. కొంచెం ఎసరు వేసి మరికాసేపు

## చెలి చిట్కా

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

## స్వీట్ తినాలనిపిస్తే?

ఒత్తిడి, అలసట, నిద్రలేమి.. తీపి తినాలనిపించటానికి ప్రధాన కారణాలు. శక్తి తగ్గినప్పుడు శరీరానికి తక్షణ శక్తి అందించటం కోసం తీపి మీదకు మనసు మళ్లుతుంది. ఈ ఫీలింగ్ రాగానే తీపి పదార్థాలు కోసం వెతకండి. ఒకసారి తీపి తినటం మొదలుపెడితే అది అలాగే అలవాటు అవుతుంది. కాబట్టి స్వీట్ల జోలికి వెళ్లకుండా మూల కారణాల్ని సరిదిద్దటం మీద మనసు పెట్టండి.

◗ స్వీట్ల మీద ఇష్టం పెరగటానికి వ్యాయామం లేకపోవటం మరో కారణం. శరీరం చురుగ్గా లేనప్పుడు బద్ధకం చేయడం తప్పని సరి. ◗ షుగర్ క్రేవింగ్‌కు డీహైడ్రేషన్ మరో కారణం. శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు చక్కెర పదార్థాలు తినాలని పిస్తుంది. ఈ కోరిక కలగకూడదంటే వెంటనే నీళ్లు తాగాలి. ❑

## రోగనిరోధక శక్తితోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : ఇన్‌చార్జ్ హెచ్‌ఎం



కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త

శరీరంలో రోగ నిరోధకశక్తి మెరుగైనప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం తూతిక సురేష్ అన్నారు. శనివారం కొత్తూరు మండలం కడుము జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడ్ వైద్యురాలు యల్లబిల్లి విమలాదేవి మాట్లాడుతూ ధనుర్వాతం వంటి వ్యాధులు రాకుండా టిడి ఇంజక్షన్లు పని చేస్తాయని అన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, నిరంతరం వేడి నీటినే త్రాగాలని ఆమె విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే ఎఎన్ఎం రొక్కం మాలతీదేవి మాట్లాడుతూ నిత్యమూ చేతులు శుభ్రం చేసుకుంటూ ఉండడం వలన అనేక రోగాలను దరి రానీయకుండా చేసుకోవచ్చని ఆమె సూచించారు. మరో ఎఎన్ఎం మిరియాల సరస్వతి మాట్లాడుతూ ఆహార పదార్థాలకు మూతలు వేసి ఉండేలా జాగ్రత్త వహించాలని గుర్తు చేశారు. అనంతరం జెడ్పీ పాఠశాలలోని ఐదో తరగతి, పదో తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు వై.విమలాదేవి, ఆర్.మాలతీభాయి, ఎం.సరస్వతి, ఆశ కార్యకర్తలు రౌతు సరోజిన, దార సరోజిని, టిడి ఇంజక్షన్లను వేశారు. దీంతో పాటు పాఠశాలలో గల విద్యార్థులందరికీ హెచ్‌బి టెస్టులను చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో సహా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు తూతిక సురేష్, ఉపాధ్యాయులు దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మంనాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్, రబికుమార్ మహాపాత్రో, సస్మితా పాడి, సింగంశెట్టి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్బ ఏరియాలో పెద్దపులి అడుగుల జాడతో బెంబేలెత్తిపోతున్న గిరిజనులు

కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త



గడచిన కొన్ని రోజులుగా మన్యం పార్వతీపురం జిల్లా సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి సంచారం చేస్తుందన్న సమాచారంతో కొరమ, కాట్రగడ, చిన్నదిమిలి తదితర గ్రామాల ప్రజలతో పాటు శ్రీకాకుళం జిల్లా సరిహద్దు గిరిజన గ్రామాల ప్రజలు భయంతో బిక్కుబిక్కు మన్న విషయం పాఠకులు మరువక ముందే కొత్తూరు మండలం లబ్బ ఈత మానుగూడ ఎగువ దిగువ దొండమానుగూడ గిరిజన ప్రాంతాల్లో శుక్రవారం పులి అడుగుల జాడలు కనిపించినట్లు సంబంధిత అటవీశాఖాధికారులు కొత్తూరు తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించినట్లు తహశీల్దార్ మునగవలస చక్రవర్తి స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న లబ్బ ఈతమానుగూడ గిరిజన గ్రామాల ప్రజలతో పాటు మెట్టూరు, నేరడి, కొత్తూరు శివారు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా బెంబేలెత్తిపోతున్నారు. పెద్దపులి సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు తహశీల్దార్‌తో సహా అటవీశాఖాధికారులు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే ఆయా గ్రామాలకు సమాచారం అందించి ప్రజలంతా అప్రమత్తం అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపినట్లు తెలిసింది. అలాగే ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఒంటరిగా బయటకు వెళ్లొద్దని కొత్తూరు ఎమ్మార్వో చక్రవర్తి ప్రజలకు సూచనలు చేశారు. దీంతో పాటు పెద్దపుల్లి ఆచూకీ గాని, పాదముద్రలు కనిపించినట్లయితే తక్షణమే అటవీశాఖాధికారులకు లేదా కొత్తూరు తహశీల్దార్ కార్యాలయానికి గాని సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి

ఆమదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త



ప్రజలు తమ యొక్క ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులు ఇతర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుల సూచనలు, సలహాలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఉచితంగా తనిఖీలు నిర్వహించి 60 మందికి మందులు పంపిణీ చేశారు. అందులో ఆపరేషన్‌కు అవసరమైన 20 మందికి ఆసుపత్రికి తరలించారు. బార్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో ఎజిపి సీపాన గోవిందరావుతో పాటు న్యాయవాదులు, వైద్యులు టి.రమ్యశ్రీ, పి.సుదీష్ణదేవి, మార్కెటింగ్ మేనేజర్ పి.రాజేశ్వరరావు, కె.దిలీప్, కె.కుమారస్వామి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కష్టపడే ప్రతిఒక్కరికి గుర్తింపు

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త



జగన్ పాలనలోనే రాజ్యం సుభిక్షమని స్థానిక శాసనసభ్యులు, ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం శారద కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సచివాలయం, జెసిఎస్ కన్వీనర్ల సదమావేశంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ పార్టీ ప్రత్యేక పరిశీలకులు, ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలోద సభాపతి పలు సూచనలు చేశారు. పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే గ్రామస్థాయిలో పటిష్టమైన క్యాడర్ రూపకల్పనకు దోహదపడ్డ గ్రామస్థాయి నాయకులకు, మండలస్థాయి నాయకులకు పార్టీ అధిష్టానం నుంచి తప్పక గుర్తింపు లభిస్తుందని అన్నారు. పార్టీ నియమించిన సచివాలయ కన్వీనర్లు, జెసిఎస్ కన్వీనర్లు సంయుక ంగా పని చేసి వార్డుల వారీగా ప్రజానీకంతో మమేకం కావాలని సభాపతి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వారికి వివరించాలన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుంటున్న పలు సంక్షేమ నిర్ణయాలను ప్రజలు స్వాగతించేలా వారిలో చైతన్యం తీసుకు రావల్సి న బాధ్యత ఉందన్నారు. ప్రమాదవశాత్తు పార్టీ కార్యక్రమాలలో జరగరానిది ఏదైనా జరిగితే అందుకు బీమా చెల్లించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలు గ్రామస్థాయిలో విజయవంతం కావడంలో సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ల పాత్ర కీలకంగా నిలిచిందన్నారు. ఈ రెండు కార్యక్రమాలు ప్రకటించక ముందే వీరికి బీమా పథకం వర్తింపుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అనుకున్నదే తడువుగా అమలు చేసి చూపారన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తీసుకు వచ్చిందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ తమకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని బాధపడే సమస్య ఉండకూడదన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పార్టీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు ప్రజలు బాగా సద్వినియోగం చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్ర ఎంతో ధృడసంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు మరిము మున్సిపాలిటీకి సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## మశాఖపురంలో భూహక్కు పత్రాలు పంపిణీ

ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త



మశాఖపురం పంచాయతీలో ఇటీవల పూర్తి చేసిన భూముల రీసర్వేకు సంబంధించి భూహక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మలు 458 మంది రైతులకు భూహక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బలివాడ శ్రీహరి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రావణ్‌కుమార్, వీఆర్వోలు ఉప్పాడ రాజారెడ్డి, తారకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయం సందర్శించిన ఎంఈఓ

మందస, ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు సందర్శించారు. బాలికలకు ఉన్నటువంటి మౌళిక సదుపాయాల పట్ల ఆరా తీశారు. అసెంబ్లీ ప్రాంగణంలో మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలను బోధించారు. వసతి గృహంలో ఉన్న రికార్డులు మరియు రిజిస్టర్లను పరిశీలించారు. వంటగది శుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి అడిగిన పాఠ్య ప్రశ్నలకు విద్యార్థులు చక్కని సమాధానాలు చెప్పారని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ సుభాషిని పాల్గొన్నారు.

## తాతారావుకు ఘన సన్మానం



మందస, ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రముఖ సామాజిక విద్యావేత్త, విశ్రాంత గ్రూప్ వన్ అధికారి, మత్స్యకార నాయకులు జుత్తు తాతారావుకి మామిడిపల్లి గ్రామంలో సన్మానించారు. ఒక ప్రైవేటు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళ్లిన తాతారావుకి రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోదండకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ సమక్షంలో ఘనంగా సన్మానించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో తాతారావు ప్రజల సమస్యల పట్ల పోరాడుతున్నారని తెలిపారు. తాతారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాతారావు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు సాగండి



సంతకవిటి, ఆగస్టు 19 ప్రభాతవార్త

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని మండల ప్రత్యేక అధికారిని పద్మలత సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు నేడు పనులు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సామూహిక గృహాలు జగనన్న గృహాలను వేగవంతం చేయాలని పూర్తి చేసి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. జ్వరాల సీజన్ కావడంతో వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు జ్వరాల సర్వే, మందుల పంపిణీ, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని చక్కగా పని చేయాలని హితవు పలికారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగ్గా లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ గ్రామంలోనైనా జ్వరాల తీవ్రత ఉంటే వెంటనే స్పందించి వైద్యసేవలు అందించడంతో పాటు జ్వరాల నివారణకు కృషి చేయాలని వైద్యసిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘునాదాచారి, తహశీల్దార్ సులోచన రాణి, ఆర్‌డబ్ల్యుసీ జెఇ సంతోష్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవు : ఎస్సై

వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలో ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం.వి.రమణ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకర్లఓ మాట్లాడారు. ఇప్పటికే మండలంలోని గ్రామాల్లో తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయించినా తమకు తెలియజేయాలని ఆయన సూచించారు. మండలాన్ని సారా రహిత మండలంగా తయారు చేయాలన్నదే తమ సంకల్పమని, ఇందుకు అందరు సహకరించాలని ఆయన అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, బెల్టుషాపులు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేవారు అందుకు సంబంధించిన పత్రాలు అన్నీ తమ వెంట ఉంచుకోవాలన్నారు. లేదంటే పెనాల్టీలను విధించడం జరుగుతుందన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వేగంగా కాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వాహనాలు నడపాలన్నారు. అతిక్రమిస్తే వేటు తప్పదన్నారు. అలాగే ప్రస్తుం దమ్ముల సీజన్ కావడంతో దమ్ము చేసే ట్రాక్టర్లు ప్రధాన రహదారులపై వెళ్లకూడదని, దీని వల్ల రహదారులు పాడవుతాయని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్దంగా ఎవరైనా ట్రాక్టర్లు మెయిన్‌రోడ్డుపై నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులను పాడు చేయకుండా కాపాడుకోవల్సి న బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంజీఆర్



పాతపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం గోకర్ణపురం గ్రామస్తులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రముఖ సామాజికవేత్త, పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు ఆవిష్కరించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటుచేసి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న ఎంజీఆర్. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే గ్రామానికి, గ్రామస్తులకు ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదిస్తే తప్పక తన వంతు సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సేనాపతి రవికుమార్, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు, సనపల తిరుపతిరావు, పైల కూర్మారావు, ఎద్దు దాసునాయుడు, ఆరుబోలు దశరథ, అంపిలి పోలినాయుడు, పిండి వెంకట రామారావు, ముగడ భద్రయ్య, బోను వెంకటరమణ, భరండి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పాతపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వ వేడుకలు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తూలుగు భుజంగరావు అధ్యక్షతన ఫోటోగ్రాఫర్స్‌తో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భుజంగరావు మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వం ప్రతి ఏటా ఆగస్టు 19న ఆచరించబడుతుందని, ఫోటోగ్రఫీ యొక్కగొప్ప చరిత్ర, కళారూపం, శాస్త్రీయ విజయం రెండింటిలోనూ దాని పాత్రను ఉత్స వంగా సూచిస్తుందని అన్నారు. ఆధునిక ఫోటోగ్రఫీకి మార్గం సుగమం చేసిన లూయిస్ డాగ్యూరే 1837లో అభివృద్ధి చేసిన తొలి ఫోటో గ్రాఫిక్ ప్రక్రియ అయిన డాగ్యురే టైప్ ఆవిష్కరణను ఈ రోజు గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. కొంత సమయం అన్ని ఫోటో స్టూడియోలు స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25



## ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభించిన సర్పంచ్ ప్రతినిధి

సంతబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలో మరువాడ గ్రామ పంచాయతీ పరిధిలో చొక్కా రవానిపేట, గుడ్డిమీదపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించే పనులను సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాస్‌రాజు శనివారం ప్రారంభించారు. ఈ గ్రామాల్లో శుద్ధమైన త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం మంజూరు చేసింది. ఈ సందర్భంగా దాసురాజు మాట్లాడుతూ చొక్కారవానిపేట, గుడ్డిమీదపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా త్వరలోనే గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు కుళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూరాడ రాజారావు, మాజీ ఎంపీపీ సూరాడ బీమారావు, వార్డు మెంబర్ సూరాడ రాజారావు, మాజీ ఎంపీపీ సూరాడ భీమారావు, వార్డు మెంబర్ సూరాడ కమల పాల్గొన్నారు.

## పెద్దలంకాం సర్పంచ్‌గా గోవిందరావు



బూర్జ, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని పెద్దలంకాం గ్రామంలో శనివారం జరిగిన పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు ఇచ్చిన కాగితాపల్లి గోవిందరావు విజయం సాధించారు. ఈ పంచాయతీలో మొత్తం 531 ఓట్లు ఉండగా 429 ఓట్లు పోలయ్యాయని, వీటిలో కాగితాపల్లి గోవిందరావు 250 ఓట్లు సాధించగా తెలుగుదేశం పార్టీ బలపర్చిన కె.అచ్చంనాయుడుకు 170 ఓట్లు వచ్చాయి. 9 నోటా ఓట్లుగా గుర్తించారు. దీంతో 80ఓట్లతో గోవిందరావు గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల కేంద్రాన్ని శ్రీకాకుళం డిఎస్పీ వై.శృతి సందర్శించారు. తహశీల్దార్ సనపల రమణారావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఉరిటి శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారిని మౌనిక, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎపిఓ రాజ్‌కుమార్ లెక్కింపు పూర్తయిన వరకు ఎన్నికల బూత్ వద్ద ఉండి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎస్సైలు అశోక్‌బాబు, శ్రీనివాసరావు తమ పోలీస్‌సిబ్బందిని మోహరించారు. వైద్యసిబ్బంది స్థానికులు ఓటర్లు, రాజకీయ నాయకులు పూర్తి సహాయ సహకారాలు అందించారు.

## ప్రశాంతంగా ఎన్నికలు

ఆమదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలంలో ప్రశాంతంగా సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు జరిగాయి. శనివారం జరిగిన ఎన్నికల్లో కొరపాం 4వ వార్డు మెంబర్‌కు వైకాపా సానుభూతిపరులైన మజ్జి లక్ష్మి తమ సమీప అభ్యర్థి మజ్జి సుశీలపై 3 ఓట్లుతో గెలుపొందారు. అలాగే కలివరం 2వవార్డుకు చింతాడ సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అక్కివరం సర్పంచ్‌గా గురుగుబెల్లి జయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో జయ అత్త జి.సూరమ్మ సర్పంచ్ ఎన్నికయ్యారు. సూరమ్మ మరణించడంతో ఆమె కోడలు జయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సరుబుజ్జిలి మండలం బొప్పడాంలో జరిగిన ఉప ఎన్నికల్లో తమ సమీప అభ్యర్థి వైకాపా సానుభూతిపరురాలైన పేడాడ అరుణకుమారిపై టీడీపీ సానుభూతిపరులు పేడాడ వెంకట నర్స మ్మ 127 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.

## 27న రెడ్డి వివాహ పరిచయ వేదిక

ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త

జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సౌజన్యంతో శ్రీకాకుళం రెడ్డి మెట్రిమోని ఆధ్వర్యంలో ఈ నెల 27 ఆదివారం జిల్లా కేంద్రం హోటల్ విజేతలో రెడ్డి వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వధువరుల పూర్తి వివరాలు, ఫోటోలతో పాటు తల్లిదండ్రులు, అభ్యర్థులు 1016 రుసుం చెల్లించి హాజరు కావాలని చెప్పారు. పూర్తి వివరాలకు ఇచ్ఛాపురం, కవిటినకు సంబంధించి ఆశి గౌరీశంకర్‌రెడ్డి 9676763545, దక్కత కృష్ణమూర్తిరెడ్డి 9440113194 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త



ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ కోరారు. కొళిగాం పిహెచ్‌సి పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటా సర్వే చేసి రోగులకు వైద్యసేవలు అందించాలని కోరారు. మందులు సిద్ధంగా ఉంచుకో వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ సంతోష్ మండల్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి పురుషోత్తం, దక్కత నూకయ్య, లోపింటి దీనబందురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

పాతపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త

పాతపట్నం మండలం గంగువాడ పంచాయతీ సచివాలయంకు చెందిన గొల్లపేట, కొండలపేట, బి.గోపాలపురం, జెసిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, వైస్‌చైర్మన్ ఎం.తాతయ్య, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, తాతయ్య మాస్టర్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మళ్లీ సన్‌రైజర్స్‌జట్టులోకి కేన్‌విలియమ్సన్

**చెన్నై:** సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలిమ్సన్‌ణు మళ్లీ జట్టులోకి తీసుకువస్తున్నారు. 2022 వరకూ సన్‌రైజర్స్‌కు ఆడిన కేన్ విలియమ్సన్‌ను సీజన్‌కుముందు కావ్యమారన్ వదిలేసింది. ఐపిఎల్ 2022 సీజన్‌లో జట్టు వైఫల్యానికి ఆతడిని కారణంగా భావించి సన్‌రైజర్స్ వేటువేసింది. హెడ్‌కోచ్‌బ్రియాన్ ఆలారాపై వేటువేసిన కొత్తకోచ్ న్యూజిలాండ్ దిగ్గజం డేనియల్ వెటోరీని నియమించింది. జట్టులోను, సహాయక సిబ్బందిలోకూడా మార్పులుచేస్తోంది. ఇక ఐపిఎల్ మినీ వేలం కోసం వెటోరీ బ్లూప్రింట్ సిద్ధంచేస్తున్నాడు. ముందు జట్టులోని ఆటగాళ్లను పరిశీలిస్తున్న వెటోరీ వివిధటోర్నీల్లో వారి ఆటతీరుపైనా పరిశీలిస్తున్నాడు. 2023మినీ వేలంలో తక్కువధరకే అందుబాటులో ఉన్నా తీసుకోలేదు.దాంతో గుజరాత్ టైటాన్స్ కేన్ విలిమ్సన్‌ను రెండుకోట్ల కనీసధరకే కొనుగోలుచేసింది. అయితే ఆతడు తొలిమ్యాచ్‌లోనే బౌండరీలైన్‌వద్ద క్యాచ్ అందుకునేక్రమంలో తీవ్రంగా గాయపడ్డాడు.కాలు విరగడంతో ఐపిఎల్‌తోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయ్యాడు. ఇపుడు భారత్‌లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు.

## ఆసియాకప్‌లో టాప్ శ్రీలంక బౌలరే!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం పాల్గొనే దేశాలన్నీ రెడీ అవుతున్నాయి. ఈనెలాఖరునుంచి ఈ టోర్నీ మొదలవుతుంది. ఈతరుణంలో ఆసియాకప్ హిస్టరీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల వివరాలపై ఫ్యాన్స్ ఎక్కువ చర్చిస్తున్నారు. వీరిలో శ్రీలంక బౌలర్లే ఎక్కువ ఉన్నారు. శ్రీలంక లెఉజెండ్ మత్తయ్య మురళీధరన్ ఈ జాబితాలో టాప్‌ప్లేస్‌లో




ఉన్నాడు. 24 మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో 30 వికెట్లు తన ఖాతాలో వేసుకుని ఒకేసారి ఐదు వికెట్ల హాల్‌కూడా తీసుకున్నాడు. అదేవిధంగా రెండో టాప్ వికెట్ టేకర్‌గా లసిత్‌మలింగ నిలిచాడు. ఈ టోర్నీ చరిత్రలో 14 మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లుతీసాడు.మూడుసార్లుఐదు వికెట్ల హాల్ అందుకున్నాడు. ఇక అజంతా మెండిస్ ఆసియాకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్. టోర్నీలో ఎనిమిది మ్యాచ్‌లు ఆడి రెండుసార్లు ఐదు వికెట్ల హాల్ తీసుకున్న మెండిస్ ఓవరాల్‌గా 26 వికెట్లుతీసాడు. ఇక సయీద్ అజ్మల్ పాక్ లెజండరీ స్పిన్నర్‌గాపేరున్న ఈక్రికెటర్‌ఆసియాకప్‌లో 12 మ్యాచ్‌లు ఆడి 25 వికెట్లుపడగొట్టాడు. ఇక ఐదో ప్లేయర్ లంక పేసర్ చమిండా వాస్‌కూడా ఉన్నాడు. 19 మ్యాచ్‌ల్లో 23 వికెట్లుతీసాడు. మొత్తంగాచూస్తే ఆసియాకప్‌లో టాప్ బౌలర్ల జాబితాలో ఐదుగురు శ్రీలంక క్రికెటర్లే ఉన్నారు. ఇక ఆసియాకప్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ బౌలర్‌గా ఇర్ఫాన్‌పఠాన్ ఉన్నారు. ఈటోర్నీలో 12 మ్యాచ్‌లు ఆడినపఠాన్ 22 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

## అంతిమ్‌పంగాల్‌కు అండర్20 ఛాంపియన్‌షిప్

**అమ్మాన్‌సిటీ(జోర్డాన్):** భారత యువ మహిళా రెజ్లర్లు కొత్తచరిత్రను రాసారు. తొలిసారి ప్రపంచ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో టీమ్ టైటిల్ సొంతంచేసుకున్నారు. హరియానా రెజ్లర్ అంతిమ్ పంఘాల్‌వరుసగా రెండో ఏడాది 53 కిలోల విభాగంలో విశ్వవిజేతగా నిలిచి ఈ ఘనత సాధించిన తొలి భారతీయ రెజ్లర్‌గా గుర్తింపు పొందింది. ఫైనల్‌లో అంతిమ్ 4-0తో మరియా యెఫ్రెమోవా (ఉక్రెయిన్)పై గెలిచింది. ఒకవరాల్‌గా ఈ టోర్నీలో అంతిమ్ తన




ప్రనత్యర్థులకు కేవలం రెండు పాయింట్లేకోల్పోయింది. సవితా దలాల్ 62 కిలోల విభాగంలో కూడా ప్రపంచ ఛాంపియన్ అయింది. ఫైనల్‌లో సవిత 10-0తో వెనిజులా రెజ్లర్ చిరినోస్‌పై గెలిచింది. అంతిమ్‌కుందు 65 కిలోల విభాగంలో రజతం సాధించింది. రీనా 57 కిలోల విబాగంలోనూ, అర్జు 68 కిలోల విభాగంలోనూ, హర్షిత 72 కిలోల విబాగంలోను కాంస్యపతకాలుసాధించారు. గురువారం ప్రియా మాలిక్ 76 కిలోల విభాగంలో స్వర్ణం గెలిచింది. ఓవరాల్‌గా మొత్తం భారత్‌కు ఏడుపతకాలువచ్చాయి. 140 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది.




## రెండో టి20కి బుమ్రా టీమ్ రెడీ

### నేడు ఐర్లాండ్‌వర్సెస్ టీమిండియా మ్యాచ్

**డబ్లిన్:** ఐర్లాండ్‌పర్యటనను తొలి విజయంతోప్రారంభించిన భారత్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఆదివారం జరిగే రెండో టి20లో ఆతిథ్య ఐర్లాండ్‌తో పోటీపడుతోంది. తొలి టి20 విజయంతో జోరుమీదున్న బుమ్రా టీమ్ అదే పట్టుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటోంది. మరోవైపు రెండో మ్యాచ్‌లోనైనా గెలిచి సిరీస్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలని ఐర్లాండ్ భావిస్తోంది. తొలి టి20కి వర్షం అంతరాయం కలిగించి మ్యాచ్‌ఫలితం డక్‌వర్త్‌లూయిస్ ప్రకారం తేల్చారు. మెరుగైన బౌలింగ్‌ప్రదర్శనతో పాటు ఓపెనర్లు సత్తా చాటడంతో టీమిండియా రెండుపరుగుల తేడాతో విజయంసాధించింది. ఆసియాకప్‌ముందు మెరరగైన ప్రదర్శన చేయాలనుకున్న బ్యాటర్లకు నిరాశే ఎదురయింది. రెండో టి20కి కూడా వర్షసూచన ఉంది. ఇక 11 నెలల సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇచ్చినజస్‌ప్రీత్‌బుమ్రా 2/24తో తన పునరాగమనం ఘనంగా ప్రారంభించాడు. కెప్టెన్‌గా కూడా సత్తా చాటాడు. రెండో టి20లో టీమిండియాకు పెద్దగా మార్పులుచేసే అవకాశంలేదు. అర్ష్ దీప్‌సింగ్ దారుణంగా విఫలం అయినా ఆతడికి మరో ఛాన్స్ ఇవ్వనున్నారు. ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లలో ఒకరు రావచ్చు. తొలి టి20తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన రింకూసింగ్‌కు తొలిమ్యాచ్‌లో బ్యాటింగ్‌ఛాన్స్‌రాలేదు. మొదటి ఇంటర్నేషనల్ టి20లో ప్రసిద్‌కృష్ణ చెలరేగాడు. గాయంతో జట్టుకు దూరం అయిన ఆతడు ఇదే మ్యాచ్‌తోరీ ఎంట్రీ ఇచ్చి సత్తాచూపించాడు. సంజూశాంసన్, తిలక్‌వర్మ,శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్‌లకు మరో ఛాన్స్‌రానుంది. స్పెషలిస్టు స్పిన్నర్‌గా రవిబిష్ణోయ్ సత్తాచూపించాడు. ఆతడికి ఢోకాలేదు. ఛాన్స్‌కోసం చూస్తున్న జితేశ్‌శర్మ, షెహ్‌బాజ్ అహ్మద్‌మరో మ్యాచ్‌వరకూ నిరీక్షించాల్సిందే. ఇక తుది జట్టుపరంగాయశస్విజౌఇస్వాల్,రుతురాజ్‌గైక్వాడ్, తిక్‌వర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే,రింకూసింగ్, వాషింగ్టన్‌సుందర్, రవిబిష్ణోయ్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, అర్ష్‌దీప్‌సింగ్‌లు ఉంటారని అంచనా.

## ఒత్తిడి తట్టుకునేందుకు
# నిప్పులపై నడిచిన క్రికెటర్

### బంగ్లా స్టార్‌పేసర్ నయీమ్ షేక్ విడియో వైరల్

**ఢాకా:** ఆసియాకప్ మరికొన్ని రోజుల్లోనే ప్రారంభం అవుతున్న క్రమంలో బంగ్లాదేశ్‌క్రికెటర్ స్టార్ ఓపెనర్ నయీమ్‌షేక్ చేసిన పని ఇపుడు నెట్టింట హల్‌చల్‌చేస్తోంది. ఆసియాకప్, వరల్డ్‌కప్ టోర్నీల్లో ఒత్తిడికి గురయితే ఓటమి తప్పదు. ఇలా చాలాసార్లే రుజువయింది. ఎవరు ముందుగా ఒత్తిడికి తలొగ్గితే వాళ్లే ఓటమి చవిచూస్తారు. ఒత్తిడిని తట్టుకుని చివరివరకూ పోరాడటాన్ని ఆటగాళ్లు ఆలవాటుచేసుకోవాలి. ఇందుకోసం చాలామందిప్లేయర్లు మైండ్‌ను ప్రిపేర్‌చేసుకుంటున్నారు. నయీమ్‌షేక్‌కూడా అదే పనిచేసాడు.

బ్రెయిన్ ఒత్తిడికి తట్టుకునేందుకుగాను ఆతడు నిప్పులపై నడిచాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. తన ట్రైనర్‌తోకలిసి ఉన్న నయీమ్ చెప్పులు విప్పేసి ప్యాంటుపైకిమడుచుకుని రెడీగా కనిపిస్తున్నాడు. ఒకఫుట్‌బాల్‌మైదానంలో ఈఏర్పాట్లుచేసినట్లు కనిపిస్తోంది. నెమ్మదిగా నిప్పులపై నడిచిన నయీమ్ ఆవలివైపు నేలపై వేసి ఉన్న గోనెసంచిమీదకు వెళ్లాడు. అక్కడ ఆతని కాళ్లపై నీళ్లుచల్లినట్లు తెలుస్తోంది. ఈ విడియోచూసిన నెటిజన్లు నోరెళ్లబెడుతున్నారు. కాగా హైబ్రిడ్‌మోడల్‌లోజరిగే ఆసియాకప్ ఈనెల 30న పాకిస్థాన్ నేపాల్‌మధ్య మ్యాచ్‌తోప్రారంభం అవుతుంది.పాక్ గడ్డపై నాలుగుమ్యాచ్‌లు జరిగినతర్వాత టోర్నీ పూర్తిగా శ్రీలంక మారుతుంది. అక్కడే భారత్ సహా మిగిలిన దేశాల మ్యాచ్‌లు జరుగుతాయి. వచ్చేనెల 17న కొలంబోవేదికగా ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది.






## ముంబయి ఇండియన్స్ బౌలింగ్‌కోచ్‌గా లసిత్‌మలింగా

**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ బౌలింగ్‌కోచ్‌గా శ్రీలంక దిగ్గజ పేసర్‌ముంబయి ఇండియన్స్ మాజీ బౌలర్ లసిత్‌మలింగాను నియమించింది. అయితే అధికారికంగాప్రకటించాలి. ముంబయి ఇండియన్స్ ఈమార్పులుచేస్తోందని ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ వెల్లడించింది. గతంలోముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన లసిత్‌మలింగా 2021లో ఫ్రాంఛైజీ క్రికెట్‌కు వీడ్కోలుపలికాడు. ఐపిఎల్ 2022 సీజన్‌నుంచి రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్‌కోచ్‌గా ఉన్నాడు. 2018లో ముంబయి ఇండియన్స్ మెంటార్‌గా మలింగా పనిచేసాడు. ఆ తర్వాత మైదానంలోకి రీ ఎంట్రి ఇచ్చిన మలింగడా జస్‌ప్రీత్‌బుమ్రాతోకలిసిముంబయి ఇండియన్స్ పేస్ బాధ్యతలుపంచుకున్నాడు. 2019లో ముంబయి ఇండియన్స్ టైటిల్ గెలవడంలో కీకంగా ఉన్నాడబు. ముంబయి ఇండియన్స్ నాలుగు ఐపిఎల్ టైటిల్స్ 2013, 2015, 2017, 2019 సంవత్సరాల్లో గెలిచింది. ఈ విజయంలో మలింగా కూడా భాగస్వామి. ఛాంపియన్స్ లీగ్‌జట్టులోను మలింగా ఉన్నాడు. ముంబయి ఇండియన్స్ తరపున 139 మ్యాచ్‌లు ఆడిన మలింగా 7.12 ఎకానమితో 195 వికెట్లుతీసాడు. ఐపిఎల్‌లో 170 వికెట్లు తీసాడు. 2015లో ముంబయి ఇండియన్స్ జట్టుతోకలిసి షేన్‌బాండ్, గతసీజన్‌వరకూ బౌలింగ్‌కోచ్గఆ సేవలందించాడు. ఈ ఏడాది ఐపిఎల్ టి20 లీగ్‌లోముంబయి ఇండియన్స్ ఎమిరేట్స్ టీమ్‌కు ఆతడు హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు.

## ఆంక్షల ఎత్తివేతకు భారత్‌పై అమెరికా ఒత్తిడి

**వాషింగ్టన్, ఆగస్టు 19:** ఆపిల్, ఇంటెల్, గూగుల్, లెనోవో, డెల్ టెక్నాలజీస్, హెచ్‌పి వంటి గ్లోబల్ ఐటి, ఎలక్ట్రానిక్స్ తయారీ మేజర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్‌లు, వ్యక్తిగత దిగుమతిపై కొత్తగా విధించిన పరిమితిని పునఃపరిశీలించాల్సిందిగా భారత్ పరిపాలనను కోరాలని అమెరికా ప్రభుత్వాన్ని ఆశ్రయించాయి. కంప్యూటర్లు, అల్ట్రా-స్మాల్ ఫారమ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లు దిగుమతిపై భారత్ పరిమితులు విధించింది. ఐటి దిగ్గజాలు జో బైడెన్ అందుబాటులో ఉన్న ప్రతి ఫోరమ్‌ను ఉపయోగించాలని, భారతదేశాన్ని ఆదేశాన్ని పునఃపరిశీలించమని కోరినట్లు శనివారం ఒక నివేదిక వెల్లడించింది. కన్స్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ కౌన్సిల్, సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్, యునైటెడ్ స్టేట్స్ కౌన్సిల్ ఫర్ ఇంటర్నేషనల్ బిజినెస్‌తో సహా అమెరికాకు చెందిన ఎనిమిది వాణిజ్య సంస్థలు ఒక లేఖలో యుఎస్ ట్రేడ్ ప్రతినిధి, యుఎస్ సెక్రటరీ ఆఫ్ కామర్స్‌ను కోరినట్లు నివేదిక పేర్కొంది. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూ నికేషన్స్ టెక్నాలజీ (ఐసిటి) రంగంలో దాని చర్యలు భారతదేశఅంతర్జాతీయ వాణిజ్య బాధ్యతలు, కట్టుబాట్లకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోవడానికి భారత ప్రభు



త్వంతో అందుబాటులో ఉన్న ప్రతి చర్చా వేదికను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ నెల ప్రారంభంలో ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, కంప్యూటర్‌ల దిగుమతిపై కేంద్రం తక్షణమే ఆంక్షలు విధించింది. పరిమితి విధించిన దిగుమతుల కోసం చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌పై దిగుమతి అనుమ తించవని పేర్కొంది. భారత ప్రభుత్వం లైసెన్సింగ్ చర్యలను అనుసరించడం వల్ల వాణిజ్యం, సరఫరా గొలుసు భాగస్వామిగా భారత్ విశ్వసనీయత గురించి ఆందోళనలు తలెత్తాయని అమెరికా వాణిజ్య సంస్థలు పేర్కొన్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థికసంబంధాన్ని మరింతగా పెంచుకోవాలనే భాగస్వామ్య లక్ష్యాన్ని ఇటీవలి అడ్డంకులు బలహీనపరిచాయని కంపెనీలు పేర్కొన్నాయి. అయితే తన నిర్ణయాన్ని భారత ప్రభుత్వం సమర్థించుకుంది.

## 'బ్లాక్' ఫీచర్‌కు మస్క్ గుడ్‌బై!

**వాషింగ్టన్, ఆగస్టు 19:** 'ఎక్స్' అధినేత ఎలాన్‌మస్క్ తన యూజర్లకు మరో షాక్ ఇచ్చారు. 'ఎక్స్' ప్లాట్‌ఫాంలో అకౌంట్లను బ్లాక్ చేసే ఫీచర్‌కు స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించారు. ఆ ఆప్షన్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, అందుకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సమర్థించుకున్నారు. భద్రతా పరమైన ఫీచర్లలో ముఖ్యమైన బ్లాక్ ఫీచర్‌ను తొలగించడంతో యూజర్లు మస్క్‌పై గుర్రుమంటున్నారు. దీంతో ఆన్‌లైన్ వేధింపులు పెరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. 'టెస్లా ఓనర్ సిలకాన్ వ్యాలీ' పేరుతో ఉన్న ఓ యూజర్ బ్లాక్ ఫీచర్ గురించి అడిగిన ప్రశ్నలకు మస్క్ ఈ విధంగా బదులిచ్చారు. 'ఎక్స్ ప్లాట్‌ఫాంలో బ్లాక్ ఫీచర్‌ని తొలగిస్తున్నాం. త్వరలోనే ఆ ఫీచర్‌ను డిలీట్ చేస్తాం. దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. అయితే డైరెక్ట్‌గా మెసేజ్ చేసే వారిని మాత్రం బ్లాక్ చేయవచ్చు అని మస్క్ సమాధానం ఇచ్చారు. దీంతో ఇకపై ఎక్స్‌లో బ్లాక్ ఫీచర్ ఉండదు. దానికి బదులుగా మ్యూట్ ఫీచర్‌ని వినియోగించవచ్చు. మీరు ఏదైనా ఖాతాను మ్యూట్ చేస్తే, ఆ ఖాతాదారు చేసే పోస్టుల్ని మనం వీక్షించకుండా ఉండేందుకు వీలుంటుంది. కానీ మనం చేసే పోస్టులను మ్యూట్ చేసిన వ్యక్తి మాత్రం



చూడవచ్చు. ఆ పోస్టులను తన ఫాలోవర్లకు రీపోస్ట్ చేయొచ్చు. అంతేకాకుండా డైరెక్ట్ మెసేజ్‌లు కూడా చేయవచ్చు. ఇలా డైరెక్ట్ మెసేజ్‌లు చేస్తే వాటిని బ్లాక్ చేసుకోవచ్చు. ఎక్స్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి అందులో అనేక మార్పులను తీసుకొచ్చారు. మస్క్ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించడం దగ్గర నుంచి ట్విట్టర్‌ను ఎక్స్‌గా మార్చడం వరకూ అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

## 5 నెలల దిగువకు బంగారం ధరలు

**ముంబై, ఆగస్టు 19:** దాదాపు రెండు వారాలుగా బులియన్ మార్కెట్లో ఎలాంటి చప్పుడు లేదు. రోజురోజుకూ గోల్డ్ ధర క్షీణిస్తూనే ఉంది. తాజాగా తగ్గిన ధరలతో పసిడి ధరలు ఐదు నెలల కనిష్టానికి దిగజారాయని వెల్లడైంది. ప్రధానంగా అమెరికాలో ఆర్థిక పరిస్థితుల వల్ల వడ్డీరేట్ల పెంపు ఉంటుందనే మూడ్



ఆధిపత్యం చెలాయిస్తోంది. దీంతో బంగారం ధరలు చతికిలపడ్డాయి. యూరో జోన్‌లోని దేశాలు కూడా ఒకదాని తర్వాత మరొకటి మాంద్యంలోకి జారుకోవడం పసిడి పరుగులకు బ్రేకులు వేసింది. డాలర్ స్థిరత్వం, ట్రెజరీ దిగుబడులు పెరగడం కూడా పసిడి మెరుపులను తగ్గిస్తున్నాయి. ఈ క్రమంలో యుఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.7శాతం తగ్గి ఔన్స్‌కు 1,915.20 డాలర్ల రేటు వద్ద స్థిరపడ్డాయి. దీనికి తోడు బాండ్ ఈల్డ్స్ పెరగడం, యుఎస్ వడ్డీరేట్లు ఎక్కువగా ఉండవచ్చనే అంచనాలు పసిడి పెట్టుబడిదారులకు తక్కువ ఆకర్షణీయంగా మారింది. ఇది బంగారం ధరలను దెబ్బతీసింది. పైగా డాలర్ కూడా రెండు నెలల గరిష్టానికి చేరింది. నిరుద్యోగ ప్రయోజనాల కోసం కొత్త క్లెయిమ్‌లను దాఖలు చేసే అమెరికన్ల సంఖ్య గత వారం పడిపోయిందని డేటా చూపించింది. ఇది ఇప్పటికీ గట్టి లేబర్ మార్కెట్‌ను సూచిస్తోందని నిపుణులు చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన పసిడి ధరలను గమనిస్తే శనివారం స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఏపిలోని విజయవాడ, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురం, తిరుపతి, నెల్లూరుల్లో 22 క్యారెట్ల పసిడి ధర 54,100 రూపాయల వద్ద ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 59,020 రూపాయలుగా రిటైల్ విక్రయాలు జరిగాయి. ఇక తెలంగాణలోని హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజాంబాద్‌లలో 22 క్యారెట్ల పసిడి ధర 54,100 రూపాయల వద్ద ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 59,020 రూపాయలుగా ఉన్నాయి. వెండి ధర పరిశీలిస్తే 1000 రూపాయలు పెరిగిన తర్వాత కేజి 76,700 రూపాయలుగా కొనసాగింది.

## వాణిజ్యం

## 50 కోట్లు దాటిన జన్‌ధన్ యోజన ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశంలో ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన (పిఎంజెడివై) ఖాతాల సంఖ్య 50 కోట్ల మార్క్‌ను దాటాయని, వాటిల్లో 56శాతం మహిళలవేనని కేంద్ర ఆర్థిక శాఖ అధికారికంగా ప్రకటించింది. మొత్తం 50కోట్ల అకౌంట్లలో 67 శాతం రూరల్, సెమి-అర్బన్ ప్రాంతాల ప్రజలు ఓపెన్ చేసినట్లు పేర్కొంది. ఇక ఈ అకౌంట్లలో మొత్తం రూ.2.03 లక్షల కోట్లు డిపాజిట్ చేసినట్లు తెలిపిన ఆర్థిక శాఖ, 34 కోట్ల మందికి రూపేకార్డులను ఉచితంగా అందించి నట్లు వెల్లడించింది. జన్‌ధన్ యోజన ఖాతాల్లో సగటు బ్యాలెన్స్ రూ.4,076 కాగా, వీరిలో 5.5 కోట్లకుపైగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పొందుతున్నారని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలు కూడా బ్యాంకింగ్ సేవల్ని వినియోగించేందుకు 2014లో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా ఎలాంటి మినిమం బ్యాలెన్స్ లేకుండా జన్‌ధన్ బ్యాంకు ఖాతాల్ని వినియోగించుకోవచ్చు. రూపే డెబిట్ కార్డ్ తీసుకున్నవారికి 2 లక్షల రూపాయల వరకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కవరేజీ లభిస్తుంది. ఇక జన్‌ధన్ అకౌంట్‌లో 10 వేల రూపాయల వరకు ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం ఉంది.



## క్యారట్‌లేన్‌లో టైటాన్‌కు మరిన్ని వాటాలు




**ముంబై, ఆగస్టు 19:** క్యారట్‌లేన్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అదనంగా 27శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు టైటాన్ కంపెనీ లిమిటెడ్ శనివారం ప్రకటించింది. కంపెనీ క్యారట్‌లేన్ వ్యవస్థాపకుడు, అతని కుటుంబ సభ్యుల వద్ద ఉన్న 27.18 శాతం వాటా కొనుగోలు చేయడానికి ఒప్పందంపై సంతకం చేసినట్లు తెలిపింది. కంపెనీ మొత్తం రూ.4,621 కోట్లతో అదనపు వాటాలను కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందంతో క్యారట్‌లేన్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో టైటాన్ వాటా 71.09శాతం నుంచి 98.28 శాతానికి పెరగనుంది. టైటాన్ అక్టోబర్ 31, 2023 నాటికి క్యారట్‌లేన్‌లో అదనపు వాటాల కొనుగోలును పూర్తిచేసే అవకాశం ఉంది. ఈ లావాదేవీ సంప్రదాయ నియంత్రణ ఆమోదాలు, ముగింపు షరతులకు లోబడి ఉంటుంది. నగదు నిల్వలు, అంతర్గత జమలు, రుణాల కలయిక ద్వారా ఫైనాన్స్ చేస్తున్నారని భావిస్తున్నారు. 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.1,267 కోట్ల నుంచి 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.2,177 కోట్ల టర్నోవర్‌ని క్యారట్‌లేన్ నివేదించింది. క్యారట్‌లేన్ 2008లో స్వచ్ఛమైన ఆన్‌లైన్ బ్రాండ్‌గా ప్రారంభమైంది. టైటాన్ మొదటిసారిగా 2016లో క్యారట్‌లేన్‌లో పెట్టుబడి పెట్టింది. గత ఎనిమిది సంవత్సరాలలో తనిష్క్ భాగస్వామ్యంతో, బ్రాండ్ వేగంగా అభివృద్ధి చెందింది. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో, కొవిడ్-ప్రభావిత సంవత్సరంలో తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, దాని అమ్మకాలు 74శాతం కార్గ్ వద్ద పెరిగాయి.

## దేశంలో తొలి హైడ్రోజన్ బస్సు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** విరివిగా వాడుతున్న శిలాజ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయ ఇంధనాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అన్ని దేశాలూ ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలోనే ఓ వైపు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న కేంద్రం, అటు హైడ్రోజన్‌తో నడిచే వాహనాలకూ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా హైక్రోజన్‌తో నడిచే బస్సు కమర్షియల్ ట్రయల్స్‌కు సిద్ధమైంది. సముద్రమట్టానికి అత్యంత ఎత్తులో ఉండే శీతల ప్రాంతమైన లడఖ్ రోడ్లపై పరుగులు పెట్టేందుకు సన్నద్ధమైంది. హైడ్రోజన్ ప్రాజెక్ట్‌లో భాగం గా ప్రభుత్వరంగ విద్యుదుత్పత్తి సంస్థ ఎన్‌టిపిసి అశోక్ లేలాండ్‌తో కలిసి ఈ బస్సులను రూపొందించింది. ఒక్కో బస్సు ఖరీదు రూ.2.5 కోట్లు. మొత్తం ఐదు బస్సులను లేహ్ అడ్మినిస్ట్రేషన్‌కు ఎన్‌టిపిసి అప్పగిస్తోంది. ఇందులో భాగంగా తొలి బస్సు తాజాగా లేహ్ చేరుకుంది. ఈ బస్సుల కోసం లేహ్‌లో ఎన్‌టిపిసి రీఫిల్లింగ్ స్టేషన్‌తో పాటు, గ్రీన్ హైడ్రోజన్ ఫ్యూయల్ ఉత్పత్తికి 1.7 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేసింది. త్వరలో కమర్షియల్ ట్రయల్స్ ప్రారంభం కానుంది. మూడు నెలల పాటు ఈ ట్రయల్స్ నిర్వహించనున్నారు. సాధారణ బస్సుల మాదిరిగానే ఈ బస్సులోనూ టికెట్ ధరలు వసూలు చేయనున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.